# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, జూలై 8, 2004

12 వ శా. స. I (II) స. వాల్యూం -- IV నంబరు -- 1

శక సంవత్సరము - 1926, ఆషాఢం - 17

## THURSDAY, THE 8th JULY, 2004

**12 L.A. I (II) S. VOL-- IV No. - 1**

**17 - Ashada , 1926 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు పదమూడవ రోజు )

**గురువారము, జూలై 8, 2004**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**8-7-2004**

విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. సభా సమక్షములో ఉంచిన పత్రములు

5. జీరో అవర్

6. సభా కార్యక్రమము

7. చట్టబద్ధ తీర్మానము

రాష్ట్రంలో శాసన మండలి ఏర్పాటు గురించి

8. ప్రభుత్వ బిల్లులు

   1. 2004, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసులకు నియామకముల క్రమబద్ధీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధముచేయు (సవరణ) బిల్లు

----------

## సభా కార్యక్రమము

MR. SPEAKER: The Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding admission of meritorious medical students in P.G Courses against Constitution violating reservation quota causing concern among the SC/ST students is disallowed.

శ్రీ ఎన్. నర్సిం హయ్య(నక్రెకల్): అధ్యక్షా, మన కొత్త గవర్నమెంట్ వచ్చిన తరువాత యాభై రోజులకు వచ్చింది. ఎన్‌టిఆర్ యూనివర్సిటీకి సంబంధించి రిజర్వేషన్ పెట్టాలి అని లెటర్ వ్రాశాను. కౌన్సిలింగ్ సిస్టమ్‌లో రిజర్వేషన్ ఉన్న వారికి రావడం లేదు. కోర్టుకు వెళ్లి ఆర్డర్ తెచ్చుకొని కంటిన్యూ అవుతున్నారు. రోశయ్యగారు అనుభవశాలి. మెడికల్ దానికి సంబంధించి బలేరావుగారికి

MR. SPEAKER: The Government will look into it. The concerned Minister will have a meeting with you. మీతో మాట్లాడుతారు.

శ్రీ ఎన్.నర్సింహయ్యః తమరి దగ్గరికి పిలవమనండి.

శ్రీ టి.దేవేందర్ గౌడ్(మేడ్చల్)ః మేము కూడా వస్తాము.

శ్రీ కె.రోశయ్యః మిమ్మలను శ్రమ పెట్టదలచుకోలేదు. ప్రిన్సిపల్ సెక్రటరి గారిని పిలిచి ఎవరికి ఆసక్తి ఉన్నా డిస్కషన్ చేద్దాము. What best we can do we will see. అందరికి ఇన్‌ఫార్మ్ చేస్తాను.

శ్రీ ఎన్.నర్సింహయ్యః డిలే కానివ్వకండి.

SRI K. ROSAIAH: Provided he is available ఈ రోజు పిలిపిస్తాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## స్వాతంత్ర్య సమరయోధుల పింఛను

Q.No.101 (345)

Sri G. Chinna Reddy(Wanaparthy), Sri Nandyala Varadarajulu Reddy(Proddutur), Smt. Gummadi Kuthuhalamma(Vepanjeri), Sri Saminenu Udayabhanu(Jaggayyapet), Sri Gandi Babji (Paravada) - Will Minister for Revenue be pleased to state:

a) Whether there is any proposal to increase the pension being paid by the State Government to Freedom Fighters; and
b) if so, the time by which it will be implemented?

**REVENUE MINISTER:(SRI D. PRASADA RAO):**

a) No, Sir.
b) Does not arise.

డా.జి. చిన్నారెడ్డిః కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధులకు నేరుగా రు.3 వేలు పెన్షన్ ఇస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం అయితే నేరుగా రు.1000 లు మాత్రమే ఇస్తుంది. కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర సమరయోధులకు రైళ్లలో ఉచితంగా ప్రయాణం చేయడానికి పాస్ ఇవ్వడం జరిగింది. వారితో పాటు స్పౌస్‌కు కాని అటెండెంట్‌కు కాని అవకాశం కల్పించింది. రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉండే ఆర్‌టిసి బస్సులో ప్రయాణం చేయడానికి వీరికి ఎలాంటి సౌకర్యం కల్పించలేదు. స్వాతంత్ర సమరయోధులకు ఉచితంగా వైద్య సేవలు కల్పిస్తుందా? వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చే ఏర్పాటు చేస్తుందా? ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రిగారి జన్మదినం సందర్భంగా దేశ స్వాతంత్ర్యం గురించి పోరాడిన స్వాతంత్ర సమరయోధులకు కేంద్ర ప్రభుత్వంలాగే రాష్ట్ర ప్రభుత్వంకూడా ఆదరిస్తుందని తెలుపుతారా? అలాగే చేయాలని కోరుతున్నాను. 1947లో స్వాతంత్ర్యం వచ్చింది. ఇప్పటికి 57 సంవత్సరాలు అయింది. ఆనాటికి కనీసం 18 సంవత్సరాలు పైబడిన వారు పాల్గొని ఉండాలి. ఆ విధంగా చూస్తే ఇప్పుడు వారికి 75 సంవత్సరాలు పైబడి ఉండాలి. అందుకని మన రాష్ట్రం నుండి మొత్తం స్వాతంత్రసమర యోధులు ఎంతమంది ఉన్నారు?

ఎంతమందికి ఈ వసతి కేంద్రం నుండి, రాష్ట్రం నుండి అందుతుంది? రాష్ట్రం నుండి వచ్చే వారికి పెన్షన్, రవాణా సౌకర్యం, ఆసుపత్రి వసతి, ఇళ్ల స్థలాలు ఇచ్చే విధానం ఉందా? గౌరవ మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, స్వాతంత్ర సమరయోధులంటే ఈ ప్రభుత్వానికి పూర్తి గౌరవం ఉంది. వారి త్యాగాల ఫలితమే ఈ దేశంలో మనం అనుభవిస్తున్న సౌకర్యాలు. వారిని ఈ ప్రభుత్వం మరచిపోదు. ఫ్రీడమ్ ఫైటర్స్ అసోసియేషన్ కూడా ఒక రిప్రజంటేషన్‌ను ప్రభుత్వానికి అందచేసింది. దానిలో పెన్షన్‌ను రు.1000 ల నుండి రు.2 వేలకు చేయాలని, ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలన్నారు. పాస్ సౌకర్యం అటెండెంటుకు కూడా ఇవ్వాలన్నారు. మెడికల్ రీఇంబర్స్‌మెంట్ ఇవ్వాలని, ఎన్‌హాన్స్ చేయాలని అన్నారు. వాటిని కన్‌సర్న్డ్ డిపార్ట్‌మెంట్సుకు పంపించి ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ ఎంత ఉంటుందో, రిమార్క్సు కు వ్రాశాము. అవి వచ్చిన తరువాత పరిశీలించడం జరుగుతుంది. ముఖ్యమంత్రిగారు సభలో లేరు. కాబట్టి వచ్చిన తరువాత పెడతాము. సరైన సందర్భంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని సముచితమైన నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు(సిరిసిల్ల): అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర సమరయోదుల పట్ల వ్యక్తమవుతున్న గౌరవానికి నిదర్శనం అనడానికి ముదావహం . ఏ ప్రభుత్వం అయినా స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను మరచిపోదు. చిన్నారెడ్డిగారు చెప్పినట్లుగా వారి వయస్సు 70 నుండి 75 సంవత్సరాలు దాటిన వారున్నారు. స్వాతంత్ర సమరయోధుల సంస్థ తరపున ప్రభుత్వానికి మెమోరాండం ఇచ్చాము. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే విధంగా కొన్ని రాష్ట్రాలలో ఇస్తున్నారని చెప్పాము. కేంద్రం దాదాపు సుమారు రు.4 వేలు ప్రతి నెల పెన్షన్ ఇస్తుంది. రైల్వే పాస్ ఇస్తున్నారు. పూర్తిగా వైద్య సౌకర్యాలు బస్‌పాస్ అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ మాదిరిగా ఇవ్వాలని కోరాము. ప్రతి సంవత్సరం ఈ వయస్సులో వారు 45 శాతం చనిపోతున్నారు. దురదృష్ట వశాత్తు వారి భార్యలు బ్రతికి ఉండే అవకాశం ఉంది. కాబట్టి వారి కుటుంబాల పట్ల సంపూర్ణమైన వినమ్రతతో ఈ అవకాశం కల్పించాలని కోరుతున్నాను. బడ్జెట్ పరిశీలన అనే మాట చెబుతున్నారు. దీనిని సాధ్యమైనంత త్వరలో వారి కోరికలను అంగీకరించి సంపూర్ణంగా న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి(ఇందుర్తి):అధ్యక్షా, స్వాతంత్ర సమర యోధులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే పెన్షనర్లకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చే వారికి వ్యత్యాసం ఉంది. 75, 80 సంవత్సరాల వయస్సు దాటిన వారున్నారు. ఆ తరం పోతుంది. అప్పుడప్పుడు గ్రామాలకు వెళితే స్పెషల్ పెన్షన్ కల్పించండి, బియ్యం ఇప్పించండి అని అంటుంటే హృదయం తరించక తప్పదు. మంత్రిగారు సానుభూతితో చేస్తామన్నారు సంతోషం . మాటలు కాకుండా ఫ్రీడమ్ ఫైటర్స్ సంఘంతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వంలో ఎలా సదుపాయాలు కల్పిస్తున్నారో అదే విధమైన ఫెసిలిటీస్ కల్పించాలి.
ఉ.8.40

బస్ సౌకర్యం కల్పించడం అనేది మన చేతిలో వుంది. మెడికల్ రియంబర్స్‌మెంట్ కూడా కల్పించాలి. వృద్ధాప్యంలో చెకప్‌కు, మెడిసిన్స్‌కు యిబ్బందిగా వుంది. ఈవిధమైన కనీస సౌకర్యాలను కల్పించడం ద్వారా వారిని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. కేంద్రం యిస్తున్న పెన్షన్ ఏ రకంగా వుందో, ఇతర రాష్ట్రాలలో ఏ రకంగా యిస్తున్నారో ఉదాహరణగా తీసుకొని మన రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ అందించాలని, పెన్షనర్స్‌కు న్యాయం చేకూర్చాలని, వారి విషయంలో కనీస చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

డాక్టర్ జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, తమ ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఇప్పుడు బ్రతికి వున్న స్వాతంత్ర్య సమర యోధుల సంఖ్య చాలా తక్కువ . వారికి సంబంధించిన సమాచారం లేకపోతే తరువాత పంపించమని చెప్పండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: గౌరవనీయులు రాజేశ్వరరావు గారు, వెంకటరెడ్డి గారు, చిన్నారెడ్డి గారు చెప్పిన విషయాలతో ప్రభుత్వం విబేధించడం లేదు. ఫలానా సౌకర్యాలు ఎక్స్‌టెండ్ చేయవలసిందిగా అసోసియేషన్ కోరిన దాన్ని, ఆయా డిపార్ట్‌మెంట్స్‌కు ఎంత కమిట్‌మెంట్ వుంటుందో తెలుసుకోవడం కోసం పంపడం జరిగింది. పూర్తి సమాచారం వచ్చిన తరువాత సమగ్రంగా ఆలోచించడం జరుగుతుంది. సభా నాయకుని ఆధ్వర్యంలో సముచిత నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. గోవిందనాయక్(ఖానాపూర్): అధ్యక్షా, ఈ యిస్యూ రెండు,మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో వుంది.

శ్రీమతి జి. కుతూహలమ్మ: స్వాతంత్ర్య సమరయోధులు జిల్లాలవారీగా ఎంతమంది వున్నారు? వారిలో మహిళలు ఎంతమంది? వారికి యిచ్చే ప్రత్యేక సౌకర్యాలు ఏమిటో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. రంగనాయకులు(హిందూపూర్): అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం . సభలోని అన్ని పార్టీలు కలిసి యునానిమస్‌గా రిజొల్యూషన్ పాస్ చేయవలసిన అవసరం వుంది. మనం మన దేశంలో యింత హాయిగా స్వేచ్ఛా పవనాలను అనుభవించడానికి కారణం ఆనాటి స్వాతంత్ర్య సమరయోధుల కృషి, త్యాగం . వారికి ఈనాడు సంఘంలో వున్న ఆర్థిక వనరులు ఏమిటి? ప్రభుత్వం వీరి పెన్షన్ ఎప్పటిలోగా పెంచుతుంది? పెన్షన్ పెంచే విషయంలో సభ యునానిమస్‌గా రిజొల్యూషన్ పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి వి. సునీత లక్ష్మారెడ్డి(నర్సాపూర్): రోజు రోజుకు పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో వుంచుకొని, స్వాతంత్ర్య సమర యోధులకు పెన్షన్ పెంచవలసిందిగా కోరుతున్నాను. చాలామంది స్వాతంత్ర్య సమరయోధులు పెన్షన్స్ కొరకు అప్లయ్ చేశారు. మన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ప్రతి స్వాతంత్ర్య సమరయోధునికి పెన్షన్ యివ్వాలనే ఆలోచనతో స్టేట్ పాలసీని 21.4.98 నాడు ఎనౌన్స్ చేశారు. అప్పటి నుండి ఎంతమంది అప్లయ్ చేశారు? ఎవరెవరికి పెన్షన్స్ యిచ్చారు? ఇంకా యివ్వవలసిన వారు ఎంతమంది వున్నారు? వారందరికీ పెన్షన్స్ యిస్తారా? మంత్రిగారిని సవివరమైన జవాబు చెప్పవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఇంతకుమునుపు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా వుండగా స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించి పెన్షన్స్ విషయంలో కొంత కృషి చేశారు. కానీ కేంద్ర మాజీ హోంమంత్రి దీనికి పూర్తిగా అనుకూలంగా లేకపోవడం వల్ల వారికి నష్టం జరిగిందని స్వాతంత్ర్య సమరయోధులు ఘోషిస్తున్నారు. అప్పటి ముఖ్యమంత్రి, యిప్పటి ప్రతిపక్ష నాయకులు చంద్రబాబునాయుడు గారికి అనేక విషయాలతో కూడిన రిప్రజెంటేషన్‌ను వారు అందజేశారు. ధర్మాన ప్రసాదరావుగారి పేరులో ధర్మం వుంది. మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను. పెన్షన్స్‌ను పెంచాలి. అసలు పెన్షన్స్ లేక ఆకలిచావులకు గురి అవుతున్న స్వాతంత్ర్య సమరయోధులను ఆదుకోవడానికి యిమీడియేట్‌గా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. కాలయాపన చేస్తే వారి వయసు అందుకు అనుమతించదు. అందువల్ల యిమీడియేట్‌గా పెన్షన్స్ యిస్తారా? వాగు దాటిన తరువాత తెప్ప తగల వేసిన విధానం గతంలో వుండేది. దాన్ని అధిగమిస్తారా లేక అదే విధానానికి వస్తారా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, పెన్షన్స్ కోరుతున్న వారి సంఖ్య గురించి కొంతమంది గౌరవసభ్యులు అడిగారు. 9.3.04 తేదీన వచ్చిన జీవో ప్రకారం చనిపోయినటువంటి ఫ్రీడం ఫైటర్స్ యొక్క కుటుంబాలకు వర్తింపజేసే పవర్స్ జిల్లా కలెక్టర్స్‌కు యివ్వడం జరిగింది. వివరాలను జిల్లా కలెక్టర్ల నుండి తెప్పించుకోవడం జరుగుతుంది. వివరాలన్నింటిని కన్సాలిడేట్ చేసి సంబంధిత సభ్యులకు చెప్పడం జరుగుతుంది. ఇతర సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. స్వాతంత్ర్య

సమరయోధులు తమ సమస్యల పరిష్కారం కోసం యిచ్చిన రిప్రజెంటేషన్‌కు సంబంధించి సాధ్యమైనంతవరకు పూర్తి చేయాలనే కృతనిశ్చయంతో ఈ ప్రభుత్వం వుంది. ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత వారి దృష్టికి తీసుకురావడం జరుగుతుంది. సంబంధిత డిపార్ట్‌మెంట్స్ నుండి సమాచారం వచ్చిన తరువాత ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

## కరీంనగర్ జిల్లాలో రాళ్లవాగు ప్రాజెక్టు

ప్రశ్న నం . 46(102)

శ్రీ రాములు, కొమిరెడ్డి (మెట్‌పల్లి)– గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) కరీంనగర్ జిల్లా ఖతాలపూర్ మండలంలోని రాళ్లవాగు ప్రాజెక్టు సర్వే పూర్తి అయిందా?
ఆ) అయితే, ఈ ప్రాజెక్టు నిర్వహణను ఎప్పుడు అమలుచేస్తారు?

**చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి ( శ్రీ ఎ. చంద్రశేఖర్ )ః**

అ) అవునండీ .
ఆ) సుమారు 30 ఎకరాల అటవీ భూమి ముంపు క్రిందకు వస్తున్నందున బెంగుళూరు లోని అటవీ సంరక్షణ అధికారి (సి) నుండి అటవీ ఆమోదం అందిన తరువాత ప్రాజెక్టును అమలుపర్చడమవుతుంది.

శ్రీ కొమిరెడ్డి రాములు: అధ్యక్షా, ఇది చాలాముఖ్యమైన క్వశ్చన్. మెట్‌పల్లి నియోజకవర్గంలోని ఖతాలపూర్ మండలం పూర్తిగా నెగ్లెక్ట్ చేయబడిన మండలం . అక్కడ ఎలాంటి మైనర్ యిరిగేషన్ సోర్స్ లేదు. అక్కడి ప్రజలు చాలా పేదరికంలో వున్నారు. అక్కడ గ్రౌండ్ వాటర్ లెవెల్ తగ్గింది. రాళ్లవాగు ప్రాజెక్టు పక్కన గొర్రెగుండం ప్రాజెక్ట్ అనే చిన్న ప్రాజెక్ట్ వుంది. గట్టుపూడ్చిన వాగు అనే వాటర్ బాడీ వుంది. గొర్రెగుండం, రాళ్లవాగు,గట్టుపూడ్చిన వాగుతో వాటర్ బాడీ చేసి, ఫారెస్ట్ క్లియరెన్స్ విషయంలో ప్రభుత్వం కౌంటర్ గ్యారంటీ యిచ్చి, 15 ఆగస్ట్ లోపల ఫౌండేషన్ స్టోన్ వేస్తారా? కౌంటర్ గ్యారంటీ యిస్తే ఫారెస్ట్ క్లియరెన్స్‌కు సమస్య వుండదు. ఇది చాలా సంవత్సరాలుగా పెండింగ్‌లో వుంది. గొర్రెగుండం, రాళ్లవాగు, గట్టుపూడ్చినవాగు, ఈ మూడింటిని కలిపి వాటర్ బాడీ క్రింద క్రియేట్ చేసి ఆగస్ట్ 15 లోపల ఫౌండేషన్ స్టోన్ వేస్తారా? మా నియోజకవర్గంలో చంద్రశేఖర్, ఎంపి వున్నారు. గౌరవ సభాపతిని, మంత్రిగారిని, ఫౌండేషన్ స్టోన్ వేయవలసిందిగా రిక్వెస్ట్ చేస్తున్నాను. ఆగస్ట్ 15 లోపల మంత్రిగారు ఫౌండేషన్ స్టోన్ వేయాలని, ఖచ్చితమైన సమాధానం కావాలని తమ ద్వారా కోరుతున్నాను. పదవ శాసనసభలో నా శ్రీమతి కొమిరెడ్డి జ్యోతక్క ఎంఎల్ఏ కాగా వీరారెడ్డి గారు మంత్రిగా వున్నారు. అప్పుడు కూడా ఆయన ఫౌండేషన్ వేస్తామని చెప్పారు. అప్పుడు అధికారుల సహకారం లేక ఫారెస్ట్ క్లియరెన్స్ సమస్య అయింది. ఇప్పుడు మీరు ఈ రకంగా చేయనట్లయితే ఇంకో 50 సంవత్సరాల తరువాత కూడా ఫారెస్ట్ క్లియరెన్స్ రాదు. ఆ మండల ప్రజలు నష్టపోతున్నారు. ఎలాంటి వాటర్ రిసోర్సెస్ అక్కడ లేవు. మీ ద్వారా మంత్రిగారికి , ప్రభుత్వానికి అప్పీల్ చేస్తున్నాను, రిక్వెస్ట్ చేస్తున్నాను. ఆగస్ట్ 15 లోపల ఫౌండేషన్ స్టోన్‌వేస్తారా?

మిస్టర్ స్పీకర్: కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల మధ్య వుంది. వారు రాళ్ల వాగుకు క్లియరెన్స్ రావాలని అడుగుతున్నారు. గట్టుపూడ్చిన వాగు నిజామాబాద్ జిల్లా, కమ్మరపల్లి మండలంలో వుంది. కంబైన్డ్‌గా చేస్తారా అని అడుగుతున్నారు.

శ్రీ ఎ. చంద్రశేఖర్: గౌరైగుండం, రాళ్లవాగు ప్రాజెక్టు చాలా చక్కటి ప్రాజెక్టు. వెనుకబడిన ప్రాంతంలో తక్కువ భూమి ముంపుకు గురి అవుతూ ఎక్కువ ఆయకట్ వచ్చే స్కీమ్ అది. దీనికొరకు ఎస్టిమేట్స్ రెడీ అయినాయి. ఇంచుమించు 3671 ఎకరాల ఆయకట్ దీని క్రింద సాగులోకి వచ్చే అవకాశం వుంది. 289 ఎకరాల భూమి మాత్రమే ముంపుకు గురి అవుతుంది. అందులో 30 ఎకరాలు ఫారెస్ట్ క్రింద వుంది. మిగతాది గవర్నమెంట్ భూమి, పట్టా భూమివుంది. దానికి యిబ్బంది లేదు. ఫారెస్ట్ ల్యాండ్ కొరకు ఫారెస్ట్ కన్జర్వేటర్ ఆఫీస్‌కు బెంగుళూరు పంపించాము. రీసెంట్‌గా 21.6.04 తేదీనాడు వాడు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ పంపించారు.

ఉ.8.50

వివిధ అంశాలపై జస్టిఫికేషన్ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి వారు లెటర్ పంపారు. కాబట్టి దానికి మేము వెంటనే గవర్నమెంట్ అండర్‌టేకింగ్ ఇస్తూ, దానిని ఇమ్మీడియేట్‌గా క్లియర్ చేయవలసిందిగా కోరుతాము.

మిస్టర్ స్పీకర్ : గట్టు పొడిచిన వాగు క్లియర్ అయిపోయింది. దానిని ఎప్పటిలోగా స్టార్ట్ చేస్తారు అని అడుగుతున్నారు.

డా. ఎ.చంద్రశేఖర్ : దానికే వస్తున్నాను సార్. అయితే దీనికి ఫారెస్టు క్లియరెన్స్ రాగానే మనం టేకప్ చేయడానికి అవకాశం ఉంది. దీనికి సుమారు రూ.10 కోట్ల 50 లక్షల వరకు అవుతుంది. ఇది నాబార్డు స్కీమ్. అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ నిమిత్తం రెడీగా ఉంది. దానికేమి ఇబ్బంది లేదు. ఫారెస్టు క్లియరెన్స్ రాగానే ఇమ్మీడియేట్‌గా దానిని టేకప్ చేస్తాము. కాకపోతే, గట్టుపొడిచిన వాగు ఏదయితే ఉందో అది పూర్తిగా ఫారెస్టు ల్యాండ్‌లోనే ఉంది. కాబట్టి ఫారెస్టు వాళ్లే టేకప్ చేస్తామని అంటూ మనల్ని రిక్వెస్టు చేశారు. కాబట్టి వారి ద్వారా అయినా సరే దానిని టేకప్ చేయడానికి అవకాశం ఉంది. దానికి సుమారు నాలుగైదు కోట్ల రూ.లు ఎస్టిమేట్స్ వేశారు. దానిని వెంటనే క్లియర్ చేసి ఫారెస్టు డిపార్టుమెంట్ వాళ్లతో టేకప్ చేసే విధంగా తప్పకుండా వాళ్లకు పంపిస్తాము.

శ్రీ కె. రాములు : ఎప్పటిలోగా రెండింటికి ఫౌండేషన్స్ వేస్తారు?

శ్రీ డా.చంద్రశేఖర్ : ఫౌండేషన్స్ వేయడానికి ఇబ్బంది లేదు. బెంగళూరు నుండి క్లియరెన్స్ రావాలి. ఒక వారం లోపల వేరే ఆఫీసర్‌ను ఎవరినైనా డెప్యూట్ చేసి, దానిని క్లియర్ చేపించుకుని, మీరు అనుకున్న డేట్‌ను ఫిక్స్ అప్ చేసే దానికి కృషి చేస్తాను.

శ్రీ కె. రాములు : ఫారెస్టు క్లియరెన్స్ కోసం చాల లేట్ అవుతుంది. మీరు కనుక వెంటనే కౌంటర్ గ్యారంటీ ఇస్తే, ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టినట్లయితే, ఆ డేట్ లోపల ఫారెస్టు క్లియరెన్స్ అయిపోతుంది. ఇది చాలా సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉంది. కాబట్టి ఏదైనా ఒక డేట్ ఫిక్స్ చేస్తారా?

డా.ఎ. చంద్రశేఖర్ : ఆల్‌రెడీ గవర్నమెంట్ అండర్‌టేకింగ్ ఇస్తూ లెటర్స్ పంపాము. వారి నుండి రీసెంట్‌గా ఒక లెటర్ వచ్చింది. అందులో వారు ఏదైతే అడిగారో వాటన్నింటికి సమాధానాలు పంపిస్తాము. ఒక ఆఫీసర్‌ను డెప్యూట్ చేసి, ఎంత

తొందరగా అయితే అంత తొందరగా తెప్పించుకుని, ఫౌండేషన్ వేయిస్తాము. ఇది మంచి స్కీమ్ కాబట్టి డెఫినెట్‌గా తీసుకుంటాము.

## డిస్కాముల ప్రయివేటీకరణ

ప్రశ్న నెం.103(273)

సర్వశ్రీ గాదె వెంకటరెడ్డి(బాపట్ల), గుమ్మడి కుతూహలమ్మ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు(మంథెని), కోమటిరెడ్డి వెంకటరెడ్డి(నల్గొండ), పట్టి వసంతకుమార్ (ఉంగుటూర్) - గౌ.ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) వినియోగదారుల నుండి విద్యుత్ టారిఫ్ వసూలు చేస్తున్న 4 డిస్ట్రిబ్యూటరీ కంపెనీలు (డిస్కామ్‌లు) ఎ.పి.ట్రాన్స్‌కోకు రూ. 1400 కోట్ల బకాయి ఉన్నమాట వాస్తవమేనా?
(ఆ) అయితే, అందుకు గల కారణాలేమిటి?
(ఇ) డిస్కామ్స్‌ను ప్రయివేటీకరించే ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా?

**ముఖ్యమంత్రి తరపున ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య ):**

(అ) ట్రాన్స్‌కోకు చెల్లించాల్సిన డిస్కామ్స్ బల్కు సప్లయ్ టారిఫ్ (బిఎస్‌టి)లోని విద్యుత్ టారిఫ్ బకాయిలు 31-5-2004 తేదీ నాటికి రూ. 1396 కోట్లు
(ఆ) నిరంతర అనావృష్టి పరిస్థితుల వల్ల డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు వ్యవసాయదారులు/ఇతర వినియోగదారుల నుండి టారిఫ్ బకాయిలను వసూలు చేయలేకపోయాయి. న్యాయపరమైన వివాదాలు/కోర్టు కేసుల వల్ల కొన్ని బకాయిలు కూడా ఉండిపోయాయి.
(ఇ) డిస్కామ్స్‌ను ప్రయివేటీకరణ చేసే విషయంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

శ్రీ గాదె వెంకట రెడ్డి : స్పీకర్ సార్, ఎలక్ట్రిసిటీ టారిఫ్‌కు సంబంధించినంతవరకు రూ. 1396 కోట్లు ఉందని చెప్పారు. ఇందులో agriculturists ఎంత పే చేయవలసి ఉంది? ఇతర consumers ఎంత పే చేయాలి? తరువాత లీగల్ డిస్‌ప్యూట్స్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అవి ఏ రకమైన డిస్‌ప్యూట్స్ ? ఈ కారణం చేత బకాయిపడ్డ పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలు ఎవరు, కంపెనీల పేర్లు ఏమిటో తెలియచేయాలి . రెండవది, సంస్కరణల పేరుతో ప్రపంచ బ్యాంక్ నుండి అప్పు తీసుకుని మనం ఎలక్ట్రిసిటీ బోర్డును ట్రాన్స్‌మిషన్ కార్పోరేషన్‌గానూ, జనరేషన్ కార్పోరేషన్‌గానూ విభజించడం జరిగింది. డిస్ట్రిబ్యూషన్ కార్పోరేషన్ కింద నాలుగు డిస్కామ్‌లను మనం ఏర్పాటు చేసుకున్నాము. ఈ డిస్కమ్‌లకు కావలసిన సబ్ స్టేషన్స్ కానివ్వండి, ట్రాన్స్‌మిషన్ లైన్స్, డిస్ట్రిబ్యూషన్ లైన్స్ కానివ్వండి ఈ విధంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసుకున్నాము. దానిని లెక్కలో తీసుకుంటే it will cost approximately..I am not sure about the correct estimate.. but it will cost about Rs.40000 crores. దానిని ప్రపంచ బ్యాంక్ ఆదేశానుసారం అనండి లేకపోతే రిఫామ్స్ పేరుతో అనండి, ప్రయివేటీకరణ చేయాలని నిర్ణయించడం దరిగింది. 2003 నాటికి ఈ నాలుగు కంపెనీలను కూడా ప్రయివేటీకరణ చేయాలని నిర్ణయం చేశారు. అట్లాగే జెన్‌కోను 2007 సంవత్సరం నాటికి ప్రయివేటీకరణ చేయాలని నిర్ణయించారు. మనం మొట్ట మొదటి నుండి కూడా వాదిస్తున్నాము. So far as GENCO is concerned we are for privatisation. We allow these things. ట్రాన్స్‌మిషన్‌కు సంబంధించినంతవరకు ప్రయివేటీకరణ ఉండకూడదనే

మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ చెపుతున్నది. ఇప్పుడేమి చేయబోతున్నారు? డిస్కామ్స్‌కు సంబంధించినంత వరకు నాలుగు కంపెనీలను అమ్మబోతున్నట్లు, టెండర్లు పిలుస్తున్నట్లుగా పేపర్లో చూశాము. రూ. 3200 కోట్లకు ఆస్థులను అమ్మబోతున్నట్లుగా చూశాము. కాని వాస్తవానికి 40 వేల కోట్ల రూ.ల విలువ చేసే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఈ నాలుగు కంపెనీలకు ఉన్నాయి. కాబట్టి 40 వేల కోట్ల రూ.ల ఆస్థులను 3200 కోట్ల రూ.లకే ప్రయివేటీకరణ పేరుతో అమ్మబోతుంటే ఇప్పటి ప్రభుత్వం ఏమి చేయబోతున్నది? A decision has to be taken. What decision are you going to take? What is the agreement entered between the State Government and the World Bank to get the loan? These answers have to be given by the Hon'ble Minister.
ఉ.9.00

శ్రీ కె. రోశయ్య : బకాయిలకు సంబంధించినంతవరకు the total dues receivable from consumers in respect of all categories are Rs.2649.55 crores as on 31.3.2004. An amount of Rs.1155.29 crores is receivable from irrigation and agriculture in LT category-5 and Rs.7,74,00,000/- in HT category-4. Rs.687.2 crores is due from domestic catgegory-1 and Rs.456.14 crores from HT industrial category-1. It is informed that out of total dues of Rs.2694.54 crores of DISCOMS an amount of R.1435.18 crores are due from live services and Rs.109.9 crores pending dues in Court cases. Rs.720.54 crores are locked up in disconnected services. Rs.256.03 crores are due from the Central Government Departments and undertakings. R.114.6 crores are due from State Government Departments and State Government undertakings. ఇవి ఉన్నాయి అధ్యక్షా. దీంట్లో వారు అడిగింది, agriculturists నుండి ఎంత బకాయి ఉందనే మాట అడిగారు. రఫ్‌గా రూ. 1100 కోట్ల వరకు ఉంటుంది. ఎగ్జాట్ ఫిగర్ రూపాయిలు, అణాలతో నేను చెప్పలేను కాని, రఫ్‌గా రూ. 1100 కోట్లు. తరువాత ఇంకొక మాట అడిగారు--డిస్కామ్స్‌ను ప్రయివేటీకరణ చేసే దానికి రిఫామ్స్ పేరుతో గాని, మరొక పేరుతో కాని ఇది వరలో ఆలోచన జరిగింది, ప్రస్తుత పరిస్థితి ఏమిటి అనే మాట అడిగారు. అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ యాక్ట్ చేసిన తరువాత అన్ని రాష్ట్రాలకు యూనిఫామ్‌గా ఈ సంస్కరణల్లో భాగంగా ఒక విధానపరమైన నిర్ణయం ఆ చట్టంలో చేయబడింది. ట్రాన్స్‌మిషన్ కార్పోరేషన్ యాక్టివిటీస్‌ను, డిస్కామ్స్‌కు రెండింటికీ లింక్ లేకుండే చేసే నిమిత్తం ట్రాన్స్‌మిషన్ కార్పోరేషన్‌ను కేవలం బల్క్, అంటే ఎక్కడ నుండి పర్చేజ్ చేసి, ఎట్లా పంపిణీ చేయాలి అనే దాని వరకు ట్రాన్స్‌మిషన్‌ను పెట్టుకుని, మిగిలిన కార్యక్రమాలను అంటే consumers కు డిస్ట్రిబ్యూట్ చేసే పనిని డిస్కామ్స్‌కు ఇవ్వాలని అనుకోవడం జరిగింది. ఇది ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క రకంగా ఉంది. మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు 2004 మార్చి నెలాఖరుకు ఈ పని పూర్తి కావాలని నిర్దేశిస్తే, గతంలో ఉన్న ప్రభుత్వం అది సాధ్యం కాదు అని వ్యవధి కోరారు. రెండు మాసాలు ఇవ్వడం జరిగింది. దాని తరువాత లేటెస్టుగా అధ్యక్షా, కేంద్ర స్థాయిలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేకమైన రాష్ట్రాలు దీనిపైన సమయం కోరింది అనే మాట కూడ వింటున్నాము. 2004 మార్చి 31 వరకు ఈ ప్రక్రియ పూర్తి కావాలని చట్టంలో ఉన్నా, దానిని ఒక సంవత్సరం పాటు ఫర్దర్‌గా ఎక్స్‌టెన్షన్ అడిగితే, ఇంకొక సంవత్సరం గడువు ఇచ్చే విషయాన్ని కేంద్రప్రభుత్వం పున: పరిశీలన చేస్తున్నట్లుగా సమాచారం .

డా.జి. కుతూహలమ్మ : అధ్యక్షా, మన రాష్ట్రంలో మొత్తం ఎన్ని డిస్కామ్‌లున్నాయి? ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విద్యుత్ బకాయిల తోసివేతలో ఎంత మంది వ్యవసాయదార్లు లబ్ది పొందారు, ఆ అమౌంట్ ఎంతో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య :అధ్యక్షా, మన రాష్ట్రంలో నాలుగు డిస్కామ్‌లున్నాయి. అవి 1. Eastern Power Distribution Company Ltd., 2.Southern Power Distribution Company Ltd., 3. Central Power Distribution Company Ltd. and 4. Northern Power Distribution Company Ltd. నేను ఇప్పుడే నా సమాధానంలో చెప్పాను వ్యవసాయదార్ల నుండి పాత బకాయిల కింద సుమారు 1100 కోట్ల రూ.లు రావలసి ఉంది. వీటిని రద్దు చేసే దానికి

ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రెగ్యులేటరీ కమీషన్ వారు--సరే దాని రద్దు విషయాన్ని పక్కన పెడితే, ఈ సంవత్సరం బకాయిలు వసూలు చేయని కారణంగా వడ్డీ కింద 56 కోట్ల రూ.లు పై చిలుకు వారికి చెల్లించమని ఆదేశించారు. దానిని చెల్లించడానికి బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టిన సంగతి సభకు తెలుసు.

శ్రీ కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో నాలుగు డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు రూ. 1396 కోట్ల రూ.లు బకాయిలు పడిన మాట వాస్తవం అని చెప్పారు. దీనికి కారణం గత ప్రభుత్వ హయాంలో బలవంతంగా వసూలు చేయకపోవడమే కారణమా? లేక ఇంకొక కారణం ఏదైనా ఉందా? మంత్రిగారు దీని మీద దృష్టి పెట్టాలి. ఈ రోజుకి డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు రూ. 1396 కోట్లు బకాయిలు ఉంటే, ఈ మధ్య కాలంలో మీరు గవర్నమెంట్‌లోకి వచ్చిన తరువాత రూ. 1200 కోట్లు బకాయిలు మాఫీ చేశారు. అదే విధంగా రూ. 450 కోట్లు ఉచితంగా విద్యుత్‌కు ప్రకటించారు. అంటే అది ఒక 1650 కోట్లు రూ.లు, ఇదొక రూ. 1400 కోట్ల రూ.లు ఈ రోజు ఎ.పి. ట్రాన్స్‌కోకు అవసరం ఉన్న డబ్బు అది. ఈ రోజు గ్రామాల్లో చూస్తుంటే ఈ విషయం మీద మీ పర్యవేక్షణ లేదు. ఎవరికి ఇష్టం వచ్చినట్లుగా వారు ప్రకటనలు చేస్తున్నారు. అసలు మన గ్రామాల్లో కరెంట్ ఉందా, ఎన్ని గంటలు ఉంటున్నది అనే విషయాలపె పర్యవేక్షణ లేదు. ఇది వాస్తవం . గ్రామాల్లో ఈ రోజున రోజుకి 10,12 గంటలు మీరు కోత విధిస్తున్నారు. ఇంతవరకు విద్యుత్ శాఖ మంత్రి లేరు. ముఖ్యమంత్రిగారు దీని మీద దృష్టి పెట్టడం లేదు. మీరు ఇష్టం వచ్చినట్లు చేయడం వల్ల గ్రామాల్లో కరెంట్ ఉండటం లేదు......

(అంతరాయం )

MR.SPEAKER: You have to be specific. మీ పేరు లేకపోయినా మీకు అవకాశం ఇచ్చాను. Your name is not there in the list. But I gave you an opportunity.

శ్రీ కె. అచ్చన్నాయుడు : ఈ 1396 కోట్ల రూ.లు, మీరు బకాయిల కింద రద్దు చేసిన 1200 కోట్ల రూ.లు , ఉచిత విద్యుత్ కొరకు ప్రకటించిన 450 కోట్ల రూ.ల ను మీరు ట్రాన్స్‌కోకు చెల్లించకపోతే ఈ రోజు ట్రాన్స్‌కో ఎక్కడి నుండి డబ్బు తెస్తుంది? ఏ రకంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది అనేది మీరు ఆలోచించాలి.

శ్రీ వి. వసంత్‌కుమార్ : స్పీకర్ సార్, ఈ రాష్ట్రంలో ఉన్న వివిధ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు రైతులకు ఉచితంగా విద్యుత్ ఇచ్చే విధంగా మీరు ఏదైనా పాలసీ డెసిషన్ తీసుకున్నారా? గతంలో చాలా మంది చిన్నకారు, సన్నకారు రైతులు విద్యుత్ బకాయిలు చెల్లించలేదనే నెపంతో కాని, బిల్లులు కట్టలేదన్న కారణంతో గాని డిస్‌కనెక్టుకు గురికాబడ్డారు. ఈ రోజున ప్రభుత్వం పాత బకాయిలన్నింటిని రద్దు చేసింది. గతంలో డిస్‌కనెక్టు కాబడిన రైతులను కూడా ఈ మాఫీ క్యాటగిరి కిందకు తీసుకొని వచ్చి, తిరిగి వారికి రీ-కనెక్షన్ ఇవ్వడానికి ఆలోచిస్తారా? గత ప్రభుత్వ హయాంలో బకాయిలు పడినపుడు ట్రాన్స్‌కో వారు వచ్చి ఫీజులు తీసేసి, మీటర్లను పీక్కొని పోయారు. అటువంటి రైతులందరికీ తిరిగి ఈ యొక్క కంట్రోల్ ప్యానల్స్‌ను, బోర్డులను, మీటర్లను తిరిగి ఇప్పించడం జరుగుతుందా?

శ్రీ ఎం .ఏ. గఫూర్ (కర్నూలు): సార్ ఇప్పుడు మంత్రిగారు చెప్పిన సమాధానంలో ఎవరెవరు ఎంతెంత బకాయి పడ్డారో చెప్పారు. నా రిక్వెస్టు ఏమిటంటే ఒక సామాన్య వినియోగదారుడు, నెలా, రెండు నెలలపాటు బకాయి పడితే ఫీజు డిస్‌కనెక్టు చేస్తారు. కొంత మంది వినియోగదార్లు వందల కోట్ల రూ.లు బకాయి పడ్డారని చెప్పారు. దీంట్లో సామాన్యులు చాల తక్కువ మంది ఉంటారు, అత్యధికులు పెద్ద పెద్ద వాళ్లే ఉంటారు. అందువల్ల నా రిక్వెస్టు ఏమిటంటే, హెచ్.టి. క్యాటగిరి, ఇతర క్యాటగిరిల్లో కోటి రూపాయలకు పైగా బాకీ పడ్డ బకాయిదార్ల లిస్ట్‌ను టేబుల్ మీద పెడతారు. ఉదాహరణ చెప్పమంటే

చెపుతాను--నా నియోజకవర్గంలో ఒక పెద్ద మనిషి ఉన్నాడు. అతను 20 సంవత్సరాల నుండి 10 కోట్ల రూ.ల బకాయిలు చెల్లించడం లేదు. ఒక చిన్న లీగల్ డిస్‌ప్యూట్ పెట్టేసి, పోయిన ప్రభుత్వం ఆశీర్వాదం తీసుకున్నాడు, ఈ ప్రభుత్వం ఆశీర్వాదం తీసుకున్నాడు. ఈ భారమంతా చివరకు వినియోగదార్ల మీద పడుతుంది. అందుకోసం కోటి రూ.ల పైగా బకాయి పడ్డ వారి పేర్లు తెలుపుతూ ఒక లిస్ట్‌ను తీయారుచేసి టేబుల్ మీద పెడతారా? రెండవది, మనకు ఉన్న అనుభవం ఏమిటంటే ఒరిస్సా రాష్ట్రంలో డిస్కామ్‌లను ప్రయివేటీకరణ చేయడం వల్ల ఏర్పడిన గందరగోళం మనకు తెలిసిందే. గత ప్రభుత్వం ఏ కారణం చేతనైనా కాని .....అందుకే ప్రజలు వాళ్లను శపించారు, ఇక్కడకు వచ్చారు....... అందుకే డిస్కామ్‌లను ప్రయివేటీకరణ చేయకుండా ప్రభుత్వం లేదా ప్రభుత్వం యొక్క అజమాయిషీలో గాని నిర్వహిస్తామని మీరు కమిట్‌మెంట్ ఇస్తారా లేదా?

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, మిత్రులు అచ్చన్నాయుడుగారు మాట్లాడుతూ ఈ బకాయిలన్నీ రద్దు చేస్తే ట్రాన్స్‌కో ఏమవుతుంది, ఎట్లా అన్నారు. అధ్యక్షా, బకాయిలు అన్నది నిన్న మొన్న వచ్చినవా? లేకపోతే మేము వచ్చిన ఈ 50 రోజుల్లో రద్దు చేసినవా? ఆరేడు సంవత్సరాల నుండి బకాయిలు పెరుగుతూ ఉంటే, రూపాయి కూడా వసూలు కాకుండా ట్రాన్స్‌కో నడుస్తున్నదా లేదా? ఎవరి పరిపాలన కాలంలో? అధ్యక్షా, అచ్చన్నాయుడు ఒక మాట అన్నాడు, అసలు గ్రామాల్లో కరెంట్ ఏమి లేదని . నేను మిత్రుల్ని సలహా అడుగుతున్నాను--ఈ 50 రోజుల్లో గ్రామాల్లో మెషినరీ అంటూ లేకుండాపోయిందా? లేదా అంతకు ముందే లేకుండా పోయిందా?

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యుల నుండి అంతరాయం )

అధ్యక్షా, అచ్చన్నాయుడులాంటి మిత్రులు ఏదైనా మెరుగుపరచడానికి ......

(శ్రీ కె. అచ్చన్నాయుడు నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్‌గారు చెపుతున్నారు. మీరు కూర్చొండి. ఇం ...హీ ఈజ్ ......

శ్రీ కె.రోశయ్య :అధ్యక్షా, వారు ఏదైనా వాస్తవ పరిస్థితిని చెప్పి, ఇదిగో ఇలా ఉంది, దీనిని ఇట్లా మెరుగుపరచుకుందాము అంటే తప్పకుండా ఆలోచిస్తాము కాని all of a sudden ఏదో ప్రమాదం వచ్చినట్లుగా చెప్పడం న్యాయం కాదు. గఫూర్‌గారు ఒక మాట చెప్పారు. ఒరిస్సాలో రిఫామ్స్‌లో భాగంగా ప్రయివేటీకరణ చేసినందు వల్ల చాలా ఇబ్బందులు వచ్చాయని. ఏమైనా కూడా అధ్యక్షా, ఎలక్ట్రిసిటీ యాక్ట్ 2003 ప్రకారం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలన్నింటికి వర్తించే విధంగా చట్టం చేయడం జరిగింది. ఈ చట్టాన్ని అమలు చేయడానికి మన రాష్ట్రంలో ఉన్నటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం గతంలో కొంత వ్యవధి కోరింది. ఆ వ్యవధి ఇచ్చారు. ఆ వ్యవధి కూడా అయిపోయింది. అయినా కూడా, కొత్తగా ఏర్పడిన కేంద్ర ప్రభుత్వం మరల పునరాలోచన చేస్తున్నట్లుగా భావిస్తున్నాము. వారు ఒక సంవత్సరం వరకు గడువు ఇచ్చారు. ఈ లోపల మేము తప్పకుండా ప్రక్క రాష్ట్రాల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, మెరుగైన విధానాలను మేము ఆలోచిస్తాము. అన్నిటి కంటే ముఖ్యంగా ఇది కేంద్ర చట్ట పరిధిలోకి వస్తుంది. వారు ఎన్నో చర్చలు చేసారు. సౌకర్యవంతమైన రీతిలో ఉండాలే తప్ప, ఈ రంగం అస్తవ్యస్థం కావడానికి కాని, ఇబ్బందికరం కావడానికి కాని మేము అంగీకరించము. మరొక మాట అన్నారు. కోటి రూపాయిలు పై చిలుకు బకాయిలు ఉన్న వారి పేర్లుతో కూడిన లిస్ట్ పెట్టమన్నారు. నేను లేరని చెప్పడం లేదు. దీంట్లో ఆ క్లాసిఫికేషన్ లేదు. చాలా సందర్భాల్లో పెద్ద పెద్ద కంపెనీలు అనండి, పెద్ద పెద్ద వ్యక్తులు అనండి, ఆర్థిక స్థోమతు కలిగిన వాళ్ల బిల్లులు చెల్లించే దానికి ఏదో ఒక మిషతో కోర్టుకు వెళ్లడంతో కోర్టుల్లో కేసులు లాకప్ అయిపోతున్నాయి. నేను ఇందాకే ఆన్సర్‌లో చెప్పాను కోర్టు కేసుల ద్వారా ఎంత

డబ్బు రావలసి ఉందో . గవర్నమెంట్‌కు సంబంధించినంతవరకు విద్యుత్ రంగాన్ని కొంచెం మెరుగుపరచాలి, ఉన్నటువంటి ఇబ్బందుల్ని అధిగమించేందుకు ప్రయత్నం చేయాలని చెప్పి సిన్సియర్‌గా ఎఫెర్ట్స్ చేస్తున్నాము.

శ్రీ ఎం .ఎ.గఫూర్ : లిస్ట్‌ను టేబుల్ మీద పెట్టండి.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, కోటి రూపాయలు పై చిలుకు బకాయిపడ్డ వారి లిస్ట్ పెట్టమని గఫూర్‌గారు చెపుతున్నారు. No objection. It will be placed.

## గిరిజన యజమానులకు భూములను తిరిగి స్వాధీన పరచుట

ప్రశ్న నెం.104(326)

సర్వశ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం), నోముల నరసింహయ్య, పాటూరు రామయ్య(గిద్దలూరు), కొలక లక్ష్మణమూర్తి(నాగూరు), మస్కు నర్సింహ(ఇబ్రహీంపట్నం), ఎం .అబ్దుల్ గఫూర్, తమ్మినేని వీరభద్రం(ఖమ్మం), జూలకంటి రంగారెడ్డి(మిర్యాలగుడ), కట్టా వెంకట నర్సయ్య(మధిర) – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) అక్రమ ఆక్రమణదారుల నుండి క్లెయిం చేసిన తరువాత వాస్తవ గిరిజన యాజమానులకు భూములను తిరిగి ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలను తీసుకుంటుందా?
(ఆ) అయితే, వాటి వివరాలేమిటి?

**ముఖ్యమంత్రి తరపున సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ ):**

(అ)అవునండీ
(ఆ)సంబంధిత సిబ్బంది దృష్టికి ఇట్టి కేసులు వచ్చినపుడల్లా అక్రమ ఆక్రమణదారుల నుండి క్లెయిం చేసిన తరువాత వాస్తవ గిరిజన యజమానులకు భూమిని తిరిగి ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలను తీసుకుంటున్నది. చర్యలలో ఈ క్రిందివి చేరి ఉన్నాయి :

1. ఐటిడిఎ భూమి బదిలీ నిబంధనావళి (ఎల్‌టిఆర్)పై కార్యాచరణ ప్రణాళికను తయారుచేయడం, త్రైమాసిక వారీగా లక్ష్యాలను నిర్ణయించడం, గిరిజనులకు భూములను తిరిగి ఇవ్వడంపై నెలవారీగా పనితీరు పురోగతిని పరిశీలించడం.

ఉ.9.10

2. ఎస్‌టిల పేరిట పరిష్కార మైనపుడు భూమిని భౌతికంగా అప్పగించనందుకు అధికారుల పై కఠిన చర్య తీసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్లను కోరడమయినది. ఎస్.టి.లకు భూములను కేటాయించేందు కోసం లభ్యమయ్యే భూములను గుర్తించేందుకు అనుసూచిత ప్రాంతాల ఎంఆర్‌ఓలు, డిఆర్‌ఓ లకు అవసరమైన ఆదేశాలు జారీ చేయవలసిందిగా కూడా జిల్లా కలెక్టర్లను కోరడమయినది.

3. ఎస్‌టిలకు భూమిని కేటాయించినప్పుడు నూటికి నూరు శాతం భౌతికంగా తనిఖీని చేపట్టవలసిందిగా ఐటిడిఎల ప్రాజెక్టు అధికారులను, గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక డెప్యూటీ కలెక్టర్లను ఆదేశించడమయింది.

4. 1978లో 1వ నిబంధనావళిలోని 3(పి) విభాగం ప్రకారం, అనుసూచిత ప్రాంతాలలో గిరిజనేతరుల పేరిట డాక్యుమెంట్ల రిజిస్ట్రేషనును నిషేధించడమయినది.

శ్రీ ఎస్. రాజయ్య : అధ్యక్షా, గౌరవ మంత్రి గారు సమాధానం చూస్తే చాలా డోలాయమానంగా ఉంది. మన రాష్ట్రంలో ఉన్న 9 ఏజెన్సీ ప్రాంతాలలో రకరకాల పద్ధతులలో గిరిజనుల భూములను చట్టవిరుద్ధంగా ఆక్రమించారు. రాష్ట్రంలో 18,53,000 ఎకరాలుంటే అందులో 7,48,000 ఎకరాలను గిరిజనేతరులు ఆక్రమిస్తే ఇంతవరకూ చట్టం చుట్టమై కూర్చుంది. ఇదా గిరిజనులకు? ఎందుకంటే గిరిజనులు శాంతియుతంగా మా భూమి మాకు కావాలని అడిగితే అశాంతి పేరుతో వందల కేసులు ముఖ్యంగా పశ్చిమ గోదావరి జిల్లా ఏజెన్సీలో 400 అక్రమ కేసులను 307/25 భారత ఆయుధాల చట్టం కింద దుర్మార్గమైన కేసులు పెట్టారు. ఈవేళ లెక్కలు చెబుతున్నారు మంత్రి గారు. ఆ లెక్కలకు పొంతన లేదు. ఐటిడిఎలు , స్పెషల్ డెప్యూటీ కలెక్టర్లు ఉన్నారు. ఐటిడిఎ అధికారులు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఎవరికి చేస్తున్నారో వారికే తప్ప ఎక్కడా ఒక సెంటు భూమి, 20-15 సంవత్సరాల కాలంలో ఎక్కడా అమలు చేయలేదు.

నా భద్రాచలం నియోజకవర్గంలో పెద్ద నల్లపల్లి అనే గ్రామంలో గత 4 సంవత్సరాల నుంచి గిరిజనుల చేతులలో పట్టాలున్నాయి. భూములు మాత్రం గిరిజనేతరుల చేతులలో ఉన్నాయి. అధికారుల వద్ద ఎంత మొత్తుకున్నా, ఎంత మొర పెట్టుకున్నా అవి గిరిజనులకు దక్కలేదు. భూములు పెత్తందారుల చేతులలో ఉన్నాయి. రామచంద్రపురం అనే గ్రామం భద్రాచలం నియోజకవర్గంలో ఉంది. 50 ఎకరాల భూమిని ఒక భూస్వామి బలుసు రాఘవేంద్ర అనే ఆయన అనుభవిస్తున్నాడు. దీని కోసం కోర్టు చుట్టూ తిరిగినప్పటికీ ఒక్క సెంటు భూమి కూడా అమలు కాలేదు. దీనితోనే కాదు. గిరిజనులు అనేక సంవత్సరాల నుంచి తమకు భూములు కావాలని కోరుతున్నారు. చట్టం ఉంది కాని అది చుట్టమై కూర్చుంది. ఏజెన్సీ ప్రాంతం మొత్తం అంతా అశాంతి పేరుతో తప్పుడు కేసులతో ఉంది.

అధ్యక్షా, మీ ద్వారా కోరేది, తప్పుడు కేసులు పెట్టినవి ఎప్పటిలోగా పరిష్కరిస్తారు? టైం బౌండు ప్రోగ్రాం పెట్టండి. అట్లాగే భూమి ఆక్రమించిన వారిని విచారించడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటారా? ఎందుకంటే, అధికారులు స్పెషల్ డెప్యూటీ కలెక్టరు ఉన్నారు, వారు డీగ్రేడు అయ్యారు. పి.ఓ.లు నామమాత్రం గా ఉన్నారు. చెయ్యాలన్న తపన కొంతమంది సిన్సియర్ అధికారులకు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం కొంత నిర్లక్ష్యం చేసింది. ఈ ప్రభుత్వమైనా చేస్తుందా? గిరిజన ప్రజాప్రతినిధులతో ఒక కమిటీ వేయాలి. అన్యాక్రాంతమైన గిరిజన భూములను ఎప్పటిలోగా అప్పజెబుతారు? గిరిజన ప్రాంతాలలో నాన్ ట్రైబల్ పెత్తందారులు ఆక్రమిస్తే, మరొక పక్క ఫారెస్టు అధికారులు జులుం చేస్తున్నారు. నా నియోజకవర్గంలో చింతూరు మండల కేంద్రంలో పాం డ్రు నారాయణ అనే గిరిజనుడు 50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూమిని ఫారెస్టు అధికారులు డిపో పేరు మీద ఆక్రమించారు. 716 నెం. జీవో కేంద్ర ప్రభుత్వం 2000లో జారీ చేశారు. గిరిజనుల భూములను ఒక పక్క గిరిజనేతరులు, మరొక పక్క ఫారెస్టు అధికారులు ఆక్రమించి ఇబ్బంది పెడుతున్నారు. వీటిని ఎప్పటిలోగా ఇప్పిస్తారో మంత్రి గారు స్పష్టంగా చెప్పాలి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలి. చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. చాలా ప్రాధాన్యత కలిగినది. 60 లక్షల జనాభా ఈ రాష్ట్రంలో 9 జిల్లాలలో చెట్టు పుట్ట చదును చేసుకుని, కొండ కోనల్లో నివశిస్తూ, వారి భూములకు రక్షణ లేని పరిస్థితి. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించాలి. సరైన సమాధానం చెప్పాలి.

శ్రీ జి. దేముడు (చింతపల్లి): అధ్యక్షా, మంత్రి గారు కాస్త జాగ్రత్తగా వినాలి. విషయం అదే అయిప్పటికీ ఇది కాస్త రివర్సులో ఉంటుంది. వన్ ఆఫ్ సెవెంటీ కింద ఈ షెడ్యూల్డు ఏరియాలలో కొంత భూమి గిరిజనేతరులకు మొకాసాల్‌లో అప్పటి ప్రభుత్వం ఇచ్చింది. మొకాసాల్‌లో ట్రైబల్సు నివసిస్తున్నారు. పట్టా మాత్రం గిరిజనేతరుల పేరు మీద ఉంది. భూములు గిరిజనుల చేతులలో ఉంది. ఉదాహరణకు, నా నియోజకవర్గంలో నాతారం మండలం సరుగుడు పంచాయతీ ఉంది. అలాగే కొయ్యూరు మండలం అడ్డాకుల పంచాయతీలో ఉంది. మంత్రి గారిని అడిగేది, ఈ భూమి ఆల్‌రెడీ గిరిజనుల వద్ద ఉంది కాబట్టి వన్ ఆఫ్ సెవెంటీ కి ముందే వాడు పట్టా పొంది ఉన్నాడు కాబట్టి, గిరిజనేతరుడికి డబ్బు చెల్లించి, గిరిజనులకు భూములను అప్పజెబుతారా? లేదా ఆల్‌రెడీ షెడ్యూల్డు ఏరియాలో ఉంది కాబట్టి, ట్రైబల్ చేస్తున్నాడు కాబట్టి డైరెక్టుగా ప్రభుత్వమే పట్టా ఇప్పిస్తుందా?

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజయ్య గారు అసలు ప్రభుత్వం ఏ చర్యలూ తీసుకోవడం లేదని, గిరిజనులకు భూమి ఏ మాత్రం అప్పగించడం లేదని, గిరిజనేతరులే అనుభవిస్తున్నారని, వారు చెప్పినట్లే అధికారులు పని చేస్తున్నారని, చట్టం చుట్టమైపోయిందని అన్నారు. కాని గౌరవ సభ్యులు రాజయ్య గారు చెప్పిన దానిలో వాస్తవం లేదు. ఏదైనా స్పెసిఫిక్‌గా ఫలానా కేసులో గిరిజనులకు అన్యాయం జరిగిందని అంటే ప్రభుత్వం పరిశీలించడానికి, తగు చర్యలు తీసుకోడానికి సిద్ధంగా ఉంది. కాని పూర్తిగా ఎల్‌టిఆర్ వన్ ఆఫ్ సెవెంటీ యాక్టు ప్రకారం అధికారులు పని చేయడం లేదని అనడం వాస్తవం కాదు. ఈ ప్రభుత్వం గిరిజనుల హక్కులను కాపాడటానికి కంకణబద్ధమై ఉంది. దృఢ సంకల్పంతో ఉంది. కాబట్టి, దయచేసి, సభ్యులు అర్థం చేసుకోవాలి.

నా వద్ద చాలా వివరాలు ఉన్నాయి. చెప్పమంటే, గౌ. స్పీకరు గారు టైము ఇస్తే చెబుతాను. ఈ రాష్ట్రంలో మొత్తం 9 ఐటిడిఏలు కింద గిరిజనుల భూములను గిరిజనేతరులు అనుభవిస్తున్న వాటిలో ఇంతవరకూ 71,740 కేసులు నమోదు చేసుకోవడం జరిగింది. అందులో ఇన్‌వాల్వు అయిన భూమి 3,15,221 ఎకరాలు. ఇప్పటి వరకూ పరిష్కరించిన కేసులు 66,049. ఈ కేసులలో సుమారు 2,72,483 ఎకరాల భూమి పరిష్కారం చేయబడింది. మొత్తం 66,049 కేసులలో 30,891 కేసులు గిరిజనులకు అనుకూలంగా పరిష్కరించబడినాయి. ఈ గిరిజనులకు అనుకూలమైన 30,891 కేసులలో 1,15,879 ఎకరాలు ఇన్‌వాల్వు అయి వుంది. వీటిలో 29,765 కేసులలో గిరిజనులకు భూమి హేండోవరు చేయడం జరిగింది. ఈ భూమి విస్తీర్ణం 1,12,666.83 ఎకరాలు గిరిజనులకు హేండోవర్ చేయబడింది.

ఇంకా కావాలంటే, ఐటిడిఏ ల వారీగా గిరిజనులవైపు, గిరిజనేతరుల వైపు ఎంత పరిష్కారం అయిందో వివరంగా చెప్పమంటే చెబుతాను. గౌరవ సభ్యులు మరి ఆరోపణలు చేశారు. శ్రీకాకుళం జిల్లా సీతంపేట ఐటిడిఏలో మొత్తం డిటెక్ట్ చేసినవి మొదటి నుంచి ఏప్రిల్, 2004 వరకూ 427 కేసులు. ఇందులో పరిష్కారం చేసినవి 426. ఇందులో 982 ఎకరాలు ఇన్‌వాల్వు అయి వుంది. పరిష్కారం అయిన భూమి 965 ఎకరాలు. అయితే గిరిజనుల వైపు పరిష్కారం జరిగినవి 395 కేసులు. ఇందులో ఇన్‌వాల్వు అయినవి 613 ఎకరాలు. గిరిజనేతరుల కేసులు 31. ఇన్‌వాల్వు అయిన భూమి 352 ఎకరాలు. విజయనగరంలో కేసులు 240. ఎక్స్‌టెంట్ 7,215 ఎకరాలు. టోటల్ డిస్పోజ్డ్ కేసులు 1238. ఎక్స్‌టెంట్ 7,209 ఎకరాలు.
ఉ 9 . 20

అదేవిధంగా ఎస్‌టిలకు అనుకూలంగా వచ్చిన కేసులు 1210, 6913 ఎకరాలు వారికి అనుకూలంగా పరిష్కారం అయింది . నాన్ ట్రైబ్స్ 28 కేసులలో ఉన్నారు . ఇన్‌వాల్వ్ అయిన భూమి 296 ఎకరాలు . విశాఖపట్టణం పాడేరు ప్రాంతంలో మొత్తం కేసులు 7088 ఇందులో ఇన్‌వాల్వ్ అయిన ల్యాండ్ 23,527 ఎకరాలు . పరిష్కారం అయిన కేసులు 3176 . ఇందులో ఇన్‌వాల్వ్ అయిన ల్యాండ్ 9466 ఎకరాలు . రెస్టోర్డ్ టు ట్రైబల్స్ 8263 ఎకరాలు, నాన్ ట్రైబల్స్‌కు 393

ఎకరాలు . తూర్పు గోదావరి జిల్లాలో 7684 కేసులలో 45,230 ఎకరాల భూమి డిస్పోజ్ అయిన కేసులు 7591 ఇందులో వున్న భూమి 35045 ఎకరాలు . ట్రైబల్స్‌కు అనుకూలంగా 3264 కేసులలో 16,889 ఎకరాల భూమి ఉంది . నాన్ ట్రైబల్స్‌కు 4262 కేసులలో 27364 ఎకరాలు వచ్చింది . ఇంకా వివరాలు కావాలంటే సభ్యులకు ఫర్నిష్ చేస్తాను .

మిస్టర్ స్పీకర్ : సభ్యులకు వివరాలు పంపండి .

శ్రీ డిఎస్ రెడ్యానాయక్ : దయచేసి సభ్యులు తెలుసుకోవాలని కోరుతున్నాను . ఇంకా పూర్తి వివరాలు ఉన్నాయి . హైకోర్టులో 467 కేసులు పెండింగ్‌లో వున్నాయి . ఈ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నది . దేవుడు గారు చెప్పిన కేసు గిరిజనుల దగ్గర భూమి ఉండి, గిరిజనేతరుల దగ్గర పట్టా వారి పేరుమీద ఉంది . దీనిని పరిశీలిస్తారా లేదా అన్నారు . తప్పకుండా ఎగ్జామిన్ చేస్తాను . వారు ఆ వివరాలు ఇస్తే ఏ మాత్రం అవకాశం ఉన్నా న్యాయం చేయడానికిప్రభుత్వం సిద్ధంగా ఉంది .

శ్రీ కోలాక లక్ష్మణమూర్తి : అధ్యక్షా, గిరిజనభూములు ఆక్రమణకు గురికావడానికి ప్రధాన కారణం మీ దృష్టికి తెస్తున్నాను . ఓటా చట్టం ప్రకారం గిరిజనుల భూమి గిరిజనులకే చెందాలని క్లియగా ఉన్నా దానిని ఇగ్నోర్‌చేసి కొన్ని ప్రాంతాలలో గిరిజనేతరులే భూమిని అనుభవిస్తున్నారు . నాగూరు నియోజకవర్గం గుమ్మలేశ్వరం మండలంలో 1970 తరువాత గిరిజనేతర భూస్వాముల నుండి గిరిజనులకు అప్పగించే క్రమంలో కొంతమంది గిరిజనేతరులు కోర్టుకు వెళితే స్టే ఇచ్చి ఆ భూమి సాగుచేసుకునే దానికి అవకాశం ఇచ్చారు . దీనివలన 1/70 చట్టాన్ని అతిక్రమించినట్లు అయింది . ఇది ఖచ్చితంగా అమలు జరిగితే ఆక్రమణలు తగ్గుతాయి . కొన్ని గిరిజన ప్రాంతాలను షెడ్యూలు ఏరియాలో చేర్చకపోవడం, ఐటిడి ఎ పరిధిలో వున్న కొమరాడ, జిఏ వసల 2 మండలాలు నా నియోజకవర్గంలో వున్న ఈ మండలల్లో వున్న కొన్ని గిరిజన గ్రామలను షెడ్యూలు ఏరియాలో చేర్చకపోవండం వలన 1/70 చట్టం అమలు కావడానికి అవకాశం లేకుండా పోయి, తద్వారా గిరిజనేతరులు, ఈగిరిజనుల భూములను ఆక్రమించుకునే దానికి అవకాశం వచ్చింది . ఇందులో చూస్తే కొమరాడ, జిఏ వసల మండలాల్లో పెనుశిల, మాదలింగి, కోనేరు మొదలైన గ్రామాలలో ఇదే పరిస్థితి ఉంది . జిఎం వలసలో ఇదే పరిస్థితి ఉంది . గిరిజన ఏరియాలను షెడ్యూలు ఏరియాలో చేర్చాలని కోరుతున్నాను . ఎల్‌టిఆర్ యాక్ట్ ఇంప్లిమెంట్ చేయడానికి స్పెషల్ డెప్యూటీ కలక్టరును ఏర్పాటు చేశాము . అక్కడ ఆలనపాలన లేకుండా ఆ కార్యాలయం ఎత్తివేసే పరిస్థితి వచ్చింది . దీనిని పునరుద్ధరించి సక్రమంగా పని చేయంచడానికి చర్యలు తీసుకోవాలి . రీబ్యాక్ పాలసీ గత ఎన్‌డిఏ ప్రభుత్వం తెచ్చిన తరువాత 2 లక్షల ఎకరాల నుండి గిరిజనులను వెళ్లగొట్టే ప్రయత్నం జరిగింది . మరి ఔటా చట్టం ఇంప్లిమెంట్ అయినప్పుడు పోడుభూములను కూడా ఈ పరిధిలోకి తేవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను . ఈ సమస్య పరిష్కారం కావాలంటే గిరిజన ప్రాంతాలను షెడ్యూలు ఏరియాలో చేర్చడం, సమస్యలు పర్కిరించడానికి స్పెషల్ డెప్యూటీ కలక్టరు కార్యాలయాన్ని పునరుద్ధరించడం, రీబ్యాక్ పాలసీని రద్దుచేసి పోడుభూములపై గిరిజనులకు హక్కు ఉండేవిధంగా చర్య తీసుకోవాలని కోరుతున్నాను . వీటిపై ప్రభుత్వం స్పష్టంగా ఒక నివేదిక ఇవ్వాలని కోరుతున్నాను .

శ్రీ జె . రంగారెడ్డి : స్పీకర్‌సర్, మా నియోజకవర్గంలో మంగంపల్లి మండలంలో నాగార్జునసాగర్ డ్యాం నిర్మాణం జరిగేప్పుడు నందికొండ ప్రాంతం నుండి భూములు, ఇండ్లు ఖాళీచేసి డ్యాం నిర్మాణానికి త్యాగం చేసినాళ్లకు మఠంపల్లి మండలంలో రీహ్యాబిలిటేషన్ సెంటరుగా భూములు ఇవ్వడం జరిగింది . అక్కడ పెద్ద పెద్ద భూస్వాములు గిరిజనులకు చెందిన వందల ఎకరాలు ఆక్రమించుకోవడం జరిగింది . దీనివిషయంలో, జిల్లా కలక్టరు, అధికారులకు అనేకసార్లు చెప్పినా ఇంతవరకు ఎలాంటిచర్య తీసుకోలేదు . ఆ భూములు తిరిగి భూస్వాముల చేతినుండి తప్పించి గిరిజనులకు ఇప్పించడానికి తగినచర్యలు

ఇప్పటికైనా తీసుకుని గిరిజనులకు ఆ భూములు చెందే విధంగా నిర్ణయం తీసుకుంటారా లేదా అని తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ గండి బాబ్జీ : అధ్యక్షా, గిరిజనులకు న్యాయం జరగడంలో ప్రభుత్వం సహకరించాలి . విశాఖ జిల్లా పాడేరు, అరకు ప్రాంతాలలో గత 30, 40 సంవత్సరాల నుండి గిరిజనులకు కేటాయించిన స్థలాలు, గిరిజనేతరులకు అమ్మిన తరువాతల వారు ఇండ్లు కట్టుకుని వ్యాపారాలు , అరకు ప్రాంతంలో హోటల్స్ ఇతర వ్యాపారాలు చేస్తున్నవారు చాలామంది ఉన్నారు . ఇప్పుడు వారిని కొంతమంది స్థానిక నాయకులు, ప్రభుత్వం గానీ ఇండ్లు ఖాళీచయమని వత్తిడి తెస్తున్నారు . దయచేసి ప్రభుత్వం అరకు, పాడేరు, భద్రాచలం టౌన్లలో గిరిజనేతరులు ఏదయితే వ్యాపారాలు చేసుకుని బ్రతుకుతున్నారో వారు అదే ప్రాంతంలో ఉండేవిధంగా చేయాలని కోరుతున్నాను .

శ్రీ పి భాంజదేవ్(సాలూర్) : అధ్యక్షా, గత ప్రభుత్వం, గతంలో ఎన్నడూ జరుగని విధంగా చట్టపరంగా అనేకచర్యలు తీసుకుని అనేక గిరిజనేతరుల భూములను నిరుపేద గిరిజనులకు ఇవ్వడం జరిగింది . అయినా పరిష్కారం కాని కొన్ని సమస్యలు వున్నాయి . భౌతికంగా భూమి అప్పగించని పరిస్థితులు చాలా వున్నాయి . కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఇటువంటి భూముల విషయంలో ఒక టైంబౌండ్ పెట్టుకుని ఆ భూములను నిరుపేద గిరిజనులకు అప్పగించాలి . ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ప్లాంటేషన్ పేరుతో అనేక భూములను ఆక్రమిస్తున్నారు . పర్యావరణ పరిరక్షణ పేరుతో పోడు వ్యవసాయం గిరిజనుల నుండి మానిపిస్తున్నారు . దీనివలన నిరుపేద గిరిజనులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు కాబట్టి సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ దళితులకు ఏవిధంగా అయితే భూములు కొనుగోలు చేసి ఇస్తున్నారో అదేవిధంగా ఐటిడిఏ ద్వారా గానీ, వేరే డిపార్ట్‌మెంట్స్ ద్వారా గానీ భూములను కొని భూమిలేని నిరుపేద గిరిజనులకు ఇవ్వాల్సిన అవసరం ఉంది . దీనిపై వెంటనే చర్య తీసుకుని భూమిలేని నిరుపేద గిరిజనులను ఆదుకోవాలని కోరుతున్నాను .

శ్రీ డి శ్రీధర్‌బాబు : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఈ చట్టవిరుద్ధ ఆక్రమణదారుల నుండి భూములను తిరిగి స్వాధీన పరచడానికి ప్రత్యేకమైనచర్యలు తీసుకు ని, ఆ ప్రాంతంలో స్పెషల్ డెప్యూటీకలక్టరును గానీ , కలక్టరును గానీ వేసి వాటిపై చర్యలు తీసుకుంటామని ఖచ్చితంగా కమిట్‌మెంట్‌తో ఉందని అన్నారు . వారికి నిజంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈనాడు గౌరవ మంత్రిగారు 9 ఐటిడిఎ లకు సంబంధించిన విషయాలు చెప్పారు . నా మనవి కూడా ఐ టి డి ఎ ప్రాంతాలలో వున్న గిరిజన సోదరుల గురించే కాదు .

ఉ.9.30

అయితే ఐ.టి.డి.ఎ. నుంచి మినహాయించబడిన ఇతర ప్రాంతాలలో వున్న గిరిజనుల భూములను గురించి ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఉదాహరణకు 'మాడా' ప్రాంతం వుంది. అక్కడ కూడా 90 శాతం మంది గిరిజన సోదరులు నివసిస్తూ వుంటారు. ఉదాహరణకు నా నియోజక వర్గంలోని 3 మండలాలకు సంబంధించి 'మాడా' ప్రాంతం వుంది. మహదేవపూర్, మహాముత్తారం, కాటారం ప్రాంతాలలో వున్న గిరిజన మిత్రులను, వారి భూములకు సంబంధించి, ఒకవైపున పెద్ద భూస్వాములు, ఇంకొక వైపున మరొక ప్రభుత్వ శాఖ అయిన అటవీ శాఖ వారు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

అటవీశాఖ వారు ప్లాంటేషన్స్ పేరుతో ఒక ప్రక్కన, ఇంకొక ప్రక్కన సెంట్రల్ ఫారెస్ట్ యాక్ట్ క్రింద గిరిజన సోదరులను ఇబ్బంది పెడుతున్నారు. మా ప్రాంతంలో వుండే గిరిజనులను అటవీ శాఖ వారు ఎన్నో ఇబ్బందులు పెడుతున్న దృష్ట్యా, సెంట్రల్ ఫారెస్ట్ యాక్ట్‌ను సవరించేందుకు సెంట్రల్ గవర్నమెంట్‌ను కోరుతున్నారా ? లేకపోతే ల్యాండ్ అసైన్‌మెంట్‌లో ప్రభుత్వం ప్రత్యేక చొరవతో 30 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న వారికి పట్టాలు ఇస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు లక్ష్మణ మూర్తి గారు వారి ప్రాంతంలో ఇంకా కొన్ని ఐ.టి.డి..ఎ.లో చేర్చవలసిన ప్రాంతాలు వున్నాయని చెప్పారు. వాటికి సంబంధించి ప్రపోజల్స్ ఇచ్చినట్లయితే, వాటిని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపించడానికి మాకు అభ్యంతరం లేదు. అట్లాగే స్పెషల్ డెప్యూటీ కలెక్టర్లు కాని, ఎం.ఆర్.ఒ.లు కాని సక్రమంగా పనిచేయడం లేదని అన్నారు, అది వాస్తవం కాదు, వారందరూ సవ్యంగానే పనిచేస్తున్నారు, స్పెసిఫిక్‌గా ఏమైనా ఇబ్బందులు వున్నట్లయితే, మా దృష్టికి తీసుకు వచ్చినట్లయితే మేము దాని మీద తగు చర్య తీసుకుంటాము. రంగారెడ్డిగారు మాట్లాడుతూ నాగార్జునసాగర్ డ్యామ్ క్రింద మునిగిపోయిన భూములకు సంబంధించిన పరిహారపు నిధులను స్వాహా చేసారని అన్నారు. ఆ వివరాలను మాకు పంపించండి, వాటిపై తగు చర్య తీసుకుంటాము.

బాబ్జీ గారు మాట్లాడుతూ, పాడేరు ప్రాంతంలో గిరిజనేతరులు టీ బంక్‌లు, కిరాణా షాప్‌లు వంటి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారు వున్నారని, అటువంటి వారిని వెళ్లగొట్టాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. అటువంటి పరిస్థితి వుండదు. గిరిజనుల భూములు గిరిజనేతరుల దగ్గర వుంటే చట్ట ప్రకారంగా పరిష్కరించి వారికి అప్పగించడం జరుగుతుంది. గిరిజనేతరులను ఆ ప్రాంతం నుంచి వెళ్లగొట్టడమనే పరిస్థితి వుండదు.

భాంజ్‌దేవ్ గారు మాట్లాడుతూ, ఫిజికల్ వెరిఫికేషన్ చేసి ల్యాండ్ ఇవ్వాలని అన్నారు. నేను గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను, ఇప్పటి వరకూ గిరిజనుల కోసం పరిష్కారమైన భూమి 1,15,879 ఎకరాలు. అందులో గిరిజనులకు ఫిజికల్ వెరిఫికేషన్ చేసి, సర్వే చేసి హాండోవర్ చేసింది, 1,12,666 ఎకరాలు. 3,112 ఎకరాల భూములు మాత్రం ఇంకా సర్వే చేసి, డీ-మార్కేషన్ చేసి గిరిజనులకు హాండోవర్ చేయవలసి వుంది, ఆ కార్యక్రమం ప్రస్తుతం కొనసాగుతోంది.

శ్రీధర్‌బాబు గారు చెప్పారు, ప్లెయిన్ ఏరియాలలో వున్న ట్రైబల్స్‌కు చట్టాన్ని తీసుకు రావాలని అన్నారు. అయితే ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పరిధిలో వుంది, మన రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేదు కాబట్టి అందుకు అవకాశం లేదు. అట్లాగే ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారు ఇబ్బంది పెడుతున్నారని, ఆ భూములు కబ్జాలో వున్నాయని అన్నారు. అది కూడా మన పరిధిలో లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన ఆన్సర్ మొత్తం 5, 6 సంవత్సరాలనాడు వచ్చింది. వారు పరిపాలన మొదలు పెట్టి కొద్ది రోజులు మాత్రమే అయింది. నేను మనవి చేసేది, నేను లక్షల ఎకరాల భూములను గురించి చెబితే, వారు వందల ఎకరాలలో చెప్పారు. పాపం, ఆయనకు పనిభారం ఎక్కువ అయింది, వారికి 2 శాఖలు అయిపోయాయి. పశ్చిమ గోదావరి జిల్లా ప్రాంతంలో నేను తిరిగి వచ్చాను. అక్కడ వుండే గిరిజనులను గిరిజనేతరులు తరిమివేసి, ఆ భూములలోకి రానీయకుండా కేసులు పెడుతున్నారు. ఇప్పటికీ ఆ పరిస్థితి వుంది.

నేను స్పెసిఫిక్‌గా చెబుతున్నాను, అటువంటి వారిని ఏ రకంగా ప్రొటెక్ట్ చేస్తారనే మా ప్రశ్నకు సంబంధించి మీరు అనేక విషయాలు చెప్పారు. మీరు అటువంటి దాడులను, అన్యాయాలను ఎప్పుడు ఆపుతారు? Till today, the attrocities are going on. గిరిజనులపై జరుగుతున్న దాడులను ఆపడానికి ఎటువంటి ప్రయత్నం చేస్తారు, ఆ సంఘటనల గురించి మీ అధికారుల దృష్టికి వచ్చిందా, వచ్చినట్లయితే ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్)ః అధ్యక్షా, 1997లో కూడా పశ్చిమ గోదావరి జిల్లాలో గిరిజనులపైన దాడులు చేయడం జరిగింది, ఒకరు చనిపోవడం కూడా జరిగింది. అప్పుడు నేను ఆ ప్రాంతానికి వెళ్లడం కూడా జరిగింది. అప్పుడు యాక్చువల్‌గా గిరిజనుల భూములను లాక్కున్నందువల్ల అటువంటి సంఘటన జరిగింది. మనకు చరిత్ర చెబుతోంది, ఇటువంటి సంఘటనల వల్లే నక్సలైట్ మూవ్‌మెంట్ పుట్టింది.

ఇప్పటికైనా ప్రభుత్వం ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని తగు చర్యలు తీసుకుంటారా ? మంత్రిగారు ఇందాక చెప్పారు, కలెక్టర్స్ యాక్షన్ తీసుకుంటారని. మేము గతంలో కూడా అడగడం జరిగింది, ప్రభుత్వం ఇదే సమాధానాన్ని చెప్పడం జరిగింది కాని ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. గిరిజనులు తినడానికి తిండి లేక, పనిచేసుకోవడానికి తగిన పనులు లేక, వుండడానికి ఇల్లు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. వారు అనారోగ్యానికి గురవుతున్నారు. 1997లో, పశ్చిమ గోదావరి జిల్లాలో దాడులు జరిగాయి. ఇన్ని రోజులలో సరియైన చర్య తీసుకుంటామని మీరు ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని చర్య తీసుకుంటారా ?

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ ః అధ్యక్షా, నోముల నర్సింహయ్య గారు మాట్లాడుతూ, నాకు పని భారం పెరిగిందని అన్నారు. సర్, నేను 23 సంవత్సరాల నుంచి రాజకీయాలలో వున్నాను. నేను ఎం.ఎల్.ఎ.గా 4 సార్లు ఎన్నికయ్యాను, పంచాయతి సమితి ప్రెసిడెంట్‌గా, మండల ప్రెసిడెంట్‌గా వున్నాను. అందువల్ల మీరు ఆ ఇబ్బంది ఏమీ పడవలసిన అవసరం లేదు. మీరు అడిగిన దానికి సమాధానం చెబుతాను.

పశ్చిమ గోదావరి జిల్లా ఏజన్సీ ప్రాంతంలో జరిగే విషయాల గురించి చెప్పారు. అక్కడ 101 గ్రామాలున్నాయి. అక్కడ నూటికి నూరు శాతం ట్రైబల్ జనాభా వున్న గ్రామాలు 30. నాన్ ట్రైబల్స్, ట్రైబల్స్ కలిసి వున్న గ్రామాలు 64 వున్నాయి. ఇప్పటి వరకూ సర్వే చేసిన గ్రామాలు 53, ఇంకా సర్వే జరుగుతున్న గ్రామాలు 11 వున్నాయి. మిగతా గ్రామాలలో సర్వే చేయిస్తాము. ఈ సర్వేలో ఎల్.టి.ఆర్. యాక్ట్ క్రిందకు వచ్చిన భూమి 1594 ఎకరాల 90 సెంట్లు. రికార్డ్ చూపని ఏరియా 372 ఎకరాలు. ఇంకా మిగిలిన భూములలో సర్వేలు జరుగుతున్నాయి.

కోర్ట్‌లో వున్న కేసులు, అందులో ఇన్‌వాల్వ్ అయి వున్న భూమి 12,384 ఎకరాలు. 1,819 కేసులు కోర్ట్‌లో వున్నాయి. దయచేసి గౌరవ సభ్యులు అర్ధం చేసుకోవాలి. జనార్ధన రెడ్డిగారు చెప్పారు, తప్పనిసరిగా ఒక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి ఈ కేసులను అన్నిటినీ పరిష్కారం చేసి, గిరిజనులకు ల్యాండ్ హాండోవర్ చెయాలని సూచించారు, తప్పకుండా దానిని పరిశీలిస్తాము. అక్కడ గిరిజన ప్రాంతాలలో జ్వరాలు వస్తున్నాయని చెప్పారు. స్పెషల్ టీమ్స్‌ను పంపించి ట్రైబల్స్‌ను మొత్తం చెకప్ చేయించి, ట్రీట్‌మెంట్ ఇప్పించే విధంగా తగు ఆదేశాలను జారీ చేయడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ ః ఒక చిన్న అనౌన్స్‌మెంట్. ఈ రోజు లీడర్ ఆఫ్ ది హౌజ్, రాజశేఖర రెడ్డిగారి 55వ జన్మదిన సందర్భంగా నేను వారికి ఈ హౌజ్ తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి ః థాంక్ యు వెరీమచ్.

## రంగారెడ్డి జిల్లాలో విలువైన భూమిని పరిశ్రమలకు కేటాయించుట

**L.A.Q. No.105 (337):**

Sri Malreddy Ranga Reddy (Malakpet) -Will the Minister for Revenue be pleased to state:

(a) Whether it is a fact that prime lands in Ranga Reddy District have been allotted to various persons at nominal rate for establishing industries;
(b) If, so, the details thereof; and
(c) Whether all the allotees have established industries in the said lands?

**HON'BLE MINISTER FOR REVENUE ( SRI DHARMANA PRASADA RAO):**

(a) No, sir.
(b) Does not arise.
(c) Does not arise.

ఉ.9.40

మిస్టర్ స్పీకర్: 9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీ..

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: ఇది చాలా ముఖ్యమయిన ప్రశ్న. మంత్రిగారు అసలు అది జరగలేదు, అలా ఇవ్వలేదని అంటారు. రంగారెడ్డి జిల్లాలో వేలాది ఎకరాల భూమిని అడ్రస్‌లేని వ్యక్తులకు అప్పజెప్పిన పరిస్థితి ఉంది. నేను అనుకునేది ఏమిటంటే, మంత్రిగారికి సమాచారం ఇవ్వలేదో లేక అక్కడ ఏమయినా మేనేజ్ జరిగిందో తెలియదు. రంగారెడ్డి జిల్లా పరిసర ప్రాంతాలంతా కోట్లాది రూపాయల విలువయిన భూములు ఉన్నాయి. ఆ భూముల్లో పరిశ్రమల స్థాపన కో లేనట్లయితే వేరే విధంగానో రకరకాలుగా అక్కడ భూమలు అలాట్ చేయడం జరిగింది. చేసిన వాటి గురించే అడగడం జరిగింది. అసలు రంగారెడ్డి జిల్లాలో ఎంతమందికి ఈ భూములను అలాట్ చేశారు. అలాట్ చేసిన భూములు ఏ పేర్లతో రిజిష్టర్ చేశారు. చేసిన భూములు ఏ ఉద్దేశ్యంతో చేశారో, ఆ ఉద్దేశ్యంతో అక్కడ పని జరుగుతోందా , లేనట్లయితే అలాట్ చేయించుకున్న తరువాత అది ప్లాట్స్‌గా మార్చి అమ్మారా? అక్కడ జరుగుతున్న కార్యక్రమాల గురించి అడిగాము. మంత్రిగారు సమాధానంలో అసలు లేనే లేదు, రంగారెడ్డి జిల్లాలో భూములు ఇవ్వలేదన్నారు. చాలా ఉన్నాయి, అయితే ఒకే ఒక సంస్థ పేరు ఉదాహరణకు చెప్పదలచాను. ఆ సంస్థకు ఆంధ్రప్రదేశ్‌లో పేరూ, ఊరు లేదు. అక్కడ దాదాపు 850 ఎకరాల భూమిని ఆ సంస్థ పేరుతో అలాట్ చేశారు. అక్కడ అలాట్ చేసిన ఉద్దేశ్యం ఏమి? కేవలం రు.50,000 చొప్పున ఎకరానికి అలాట్ చేశారు. రు.50,000 అలాట్ చేస్తే, అక్కడున్నది రు.4,000కి గజం. అంటే దాదాపు రు.2 కోట్లు ఒక ఎకరం విలువ. దాని పక్కన కూడా పూర్తిగా ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసింది. రు.4,000 చొప్పున గజానికి రిజిస్ట్రేషన్ చేశారు. అక్కడ 50,000 అంటే రు.5 కూడా గజం కాదు. అలాంటి పరిస్థితిలో సరయిన సమాధానం ఇవ్వవలసిన అవసరం ఉంది.

( తెలుగుదేశం పార్టీ నుండి కొంత మంది సభ్యులు మాట్లాడసాగారు )

రన్నింగ్ కామెంటరీ వారెందుకు చేస్తున్నారో తెలియదు, బండారం బయట పడుతుందనా?

మిస్టర్ స్పీకర్: ఇన్ఫర్మేషన్ పాసాన్ చేయండి...

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డిః 850 ఎకరాల భూమి అంటే దాదాపు రు.2 కోట్ల భూమి అది. అహోబిల్‌రావు అలియాస్ బిల్లిరావు అనే వ్యక్తికి ఇచ్చారు. అతను మాజీ ముఖ్యమంత్రిగారికి సన్నిహితుడు. ఆయన ఒక సంస్థ ఐ.యం.జి.అకాడమీ పేరుతో తీసుకున్నారు.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః సమాచారం ఉంటే పాసాన్ చేయండి, ప్రశ్న స్పెసిఫిక్‌గా అడిగితే, జవాబు వస్తుంది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డిః ఐ.యం.జి. అకాడమీ, భారత్ ప్రైవేట్ లిమిటెడ్‌కి 850 ఎకరాలు ఏ మత్‌లబ్‌తో ఇచ్చారు. 5.08.2003న దానిని స్థాపించారు. స్థాపించిన నాలుగు రోజులకు 850 ఎకరాలు ఇవ్వడంలో ఉద్ధేశ్యం ఏమిటి? ఒక పేద వాడికి 100 గజాలు ఇవ్వడానికి రెండు సంవత్సరాల తరబడి అవుతుంది. ఇక్కడ మూడు, నాలుగు రోజులకు 850 ఎకరాల భూమిని రు.2 కోట్లకు ఎలా ఇచ్చారు. ఇది పూర్తిగా హైదరాబాదు నడిబొడ్డున రంగారెడ్డి జిల్లాలో ఉంది. ఈ భూమిని దుర్వినియోగం చేశారు. ఇది కొత్త కాదు. దీనితోబాటు వేలాది ఎకరాల భూమికి సంబంధించి కూడా ఇలాగే ఉంది. ఇదంతా ప్రభుత్వం బయటకు తీయాలి. దీనిని బయటకు తీయకపోవడం సమంజసం కాదు. ఎట్టి పరిస్థితిలో అయినా దీనికి సంబంధించి సభలో వైట్ పేపర్ ప్రకటించమనండి.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః ఐయామ్ సారీ, 9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీ ...మినిస్టర్‌గారు జవాబు చెప్పకుండా అందరూ నిలబడితే ఎలా? మంత్రిగారిని ముందుగా జవాబు చెప్పనివ్వండి. 9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీ .

( తెలుగు దేశం పార్టీ నుండి కొందరు సభ్యులు ఈ ప్రశ్నను పోస్ట్‌పోన్ చేయండని అనసాగారు )

శ్రీ ధర్మాన ప్రసాదరావుః నేను చెప్పే జవాబు వినమనండి. అవసరమయితే డిసీషన్ తీసుకుందాము. గౌరవ సభ్యులు రంగారెడ్డిగారు రంగారెడ్డి జిల్లాలో విలువయిన భూములను పరిశ్రమల ఏర్పాటు కోసం నామ మాత్ర రేటుకు వివిధ వ్యక్తులకు కేటాయించిన విషయం వాస్తవమాఅని ప్రధాన ప్రశ్న వేశారు. ఈ భూమిని వ్యక్తులకు కేటాయించే పని లేదు. కాబట్టి జవాబులో ' నో 'అని చెప్పాను. ఆ సమాధానం కరెక్ట్ కాదని అనుకుంటున్నారు. వ్యక్తులకు ఇచ్చారాఅని అడిగారు. ప్రభుత్వ సంస్థలకు ఇచ్చింది ఎలా వ్యక్తులకు ఇచ్చినట్లు అవుతుంది. ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కి ప్రభుత్వం భూమి ఇచ్చింది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఇన్‌టర్న్ అనేక సంస్థలకు ఒక పాలసీగా ఇచ్చారు. ఆ సంస్థల వివరాలు ఉన్నాయి, ఇస్తాను. రెండవది, ఒక వ్యక్తికి 850 ఎకరాల భూమి ఇచ్చారని అన్నారు. ఇచ్చారు, అయితే ఇది స్పోర్ట్స్ అథారిటీకి ప్రభుత్వం ఇచ్చింది. వారు ఇన్‌టర్న్ ఐ.యం.జి.కి ఇచ్చారు. షేర్‌లింగంపల్లి సమీపంలో 400 ఎకరాలు, సరూర్ నగర్‌లో 450 ఎకరాలు టోటల్ అడ్వాన్స్ పొజిషన్ ఇచ్చారు. అప్పుడు దాన్ని ఐయంజికి రిజిస్టర్ చేశారు.

వ్యక్తులకు ఇచ్చింది కాదు. సంస్థలకు ప్రభుత్వం ఇవ్వడం జరిగింది. ఇవి కేటాయించినప్పుడు అవకతవకలు జరిగాయన్నారు. అవసరం లేని వ్యక్తులకు ఇచ్చారని అన్నారు. మెమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్‌ని డీవియేట్ అయినారని అన్నారు. గత కొంత కాలంగా ఇటువంటి ఆరోపణలు పత్రికలలో వివిధ వర్గాలకు వచ్చాయి. ప్రభుత్వం ఇప్పటికే ఆదేశించింది. ఎవరికయితే భూములు కేటాయించారో వారికి 5 ఎకరాలపైన ఉన్న గత రెండున్నర సంవత్సరాలలో ఇచ్చిన సంస్థలకు, ఏ అండర్‌స్టాండ్‌తో ఇచ్చారో, ఆ వివరాలు ప్రభుత్వం ముందు ఉంచమని యంత్రాంగం ఆదేశించింది. అది క్షుణ్ణంగా పరిశీలన

చేయడం జరుగుతుంది. ఈ విషయాలు విడిచి పెట్టమనండి. ప్రభుత్వం సమీక్షించిన తరువాత అభిప్రాయం చెబుతుంది. తరువాత అవసరం అయితే, ఈ సభలో దాని మీద చర్చిద్దాము. అంతవరకూ ఈ విషయాలను విడిచిపెట్టమనండి.

ఉ.9.50

మిష్టర్ స్పీకర్: మినిష్టర్‌గారు చాలా స్పష్టంగా చెప్పారు. మీరు ఇండస్ట్రీస్ మీద అడిగారు. వారు దానిగురించే చెప్పారు.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: మంత్రిగారి సమాధానంలో క్షుణ్ణంగా పరిశీలిస్తామని అన్నారు. ఇది వేల కోట్ల రూపాయలతో కూడుకున్న వ్యవహారం. పరిశీలించటం కాదు, దీనిపై హౌస్ కమిటీ వేయండి. మేము పూర్తిగా నిరూపిస్తాము. ఎక్కడెక్కడ ఏమి జరిగిందో మేము చెబుతాము. హౌస్ కమిటి వేయమని మంత్రిగారిని డిమాండ్ చేస్తున్నాను. ఎట్టి పరిస్థితుల్లోనూ హౌస్ కమిటి వేయమని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ఇప్పటికే చెప్పాను. ప్రభుత్వం వివిధ పరిశ్రమలకుగాని, వ్యక్తులకుగాని ప్రభుత్వభూమిని కేటాయించినప్పుడు వారితో ఏర్పరచుకున్న మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ ఎక్కడైనా డీవియేట్ అయితే, నిబంధనలకు వ్యతిరేకంగా ఎక్కడైనా ఇవ్వటం జరిగితే అవన్నీ సమీక్షించాలని భావించి అటువంటి కేటాయింపులన్నీ ప్రభుత్వం ముందు పెట్టాలని ఆదేశించటం జరిగింది. కేబినెట్ పరిశీలించటం జరుగుతోంది. పరిశీలించిన తరువాత ప్రభుత్వం తదుపరి చర్య తీసుకుంటుంది. ఇప్పుడు దీనిపై హౌస్ కమిటి వేయవలసిన అవసరం లేదని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే ప్రభుత్వం దీనిపై యాక్షన్ ఇనిషియేట్ చేసిందని మనవిచేస్తున్నాను.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, ............. (అంతరాయం)

MR. SPEAKER: Rangareddy garu, please take your seat. ప్రభుత్వం పరిశీలిస్తోందని చెప్పారు కదా.

SRI AKBARUDDIN OWAISI: Speaker sir,.................. (INTERRUPTIONS)

శ్రీ ఎస్. రామలింగారెడ్డి(దొమ్మాట) : అధ్యక్షా, ............... (అంతరాయం)

శ్రీ శశిధర్‌రెడ్డి: అధ్యక్షా, 6,000 ఎకరాలకు సంబంధించిన ఆస్తి ఇది.

MR. SPEAKER: Please take your seat.....................

శ్రీ కె. రాములు: అధ్యక్షా,....................... (అంతరాయం)

శ్రీ ఇ. ప్రతాప్‌రెడ్డి(ఆత్మకూరు): అధ్యక్షా,....................... (అంతరాయం)

శ్రీ యు. పురుషోత్తంరెడ్డి(రామన్నపేట): అధ్యక్షా,....................... (అంతరాయం)

MR. SPEAKER: I am not allowing anybody.

శ్రీ శశిధర్‌రెడ్డి: అధ్యక్షా, పోస్ట్‌పోన్ చేయమనండి సర్. పేదల ఇళ్లకు స్థలాలు ఇవ్వలేదు.

MR. SPEAKER: I cannot postpone it. The Government has made it's stand very clear. ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని చెప్పారు.

శ్రీ శశిధర్‌రెడ్డి: ఇది ప్రైమ్ సబ్జెక్ట్ సర్.

మిస్టర్ స్పీకర్: రెవెన్యూ డిమాండ్స్ రాబోతున్నాయి. అప్పుడు దీనిపై మరలా చర్చించండి.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: హౌస్ కమిటి వేయాలి సర్.

MR. SPEAKER: The whole issue is under consideration of the Government.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, సభ్యుల ఆవేదనను అర్థంచేసుకున్నాను. ఈ విషయంపై కేబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటుచేయటం జరిగింది. అది వారు పరిశీలిస్తారు. అయినప్పటికీ సభకు సంబంధించి ఇంకా పరిశీలించాలని భావిస్తే అప్పుడు నిర్ణయం తీసుకుందాము. సబ్‌కమిటి కాన్‌స్టిట్యూట్ అయినది. ఈ పరిస్థితుల్లో హౌస్ కమిటి వేయటం సాధ్యం కాదు. ఈ డిమాండ్‌ను వదులుకోమని చెబుతున్నాను.

MR. SPEAKER: Question No.106 (516) postponed at the request of the Member. Now question No. 107 (267).

## ఫార్ములా – 1 కార్ రేసింగ్‌కు భూమికేటాయింపు

LAQ.NO. 267 (Starred)

Sri P. Janardhan Reddy - Will the Minister for Revenue be pleased to state:

(a) Whether it is a fact that the Government has decided to provide hundreds of acres land for Formula I Car Racing Course in Serilingampally Mandal, Ranga Reddy District;
(b) Whether it is also a fact that in addition to allotting Government land, private lands worth crores of rupees are also being acquired for this purpose; and
(c) If so, the details thereof?

**SRI DHARMANA PRASADA RAO (MINISTER FOR REVENUE):**

(a) No, Sir.

(b) No. Sir,
(c) Does not arise.
ఉ.10.00

శ్రీ పి. జనార్ధన రెడ్డి : అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్. దయచేసి సింగిల్ సప్లిమెంటరీతో చేయడం కాదు. మంత్రి గారు తమ సమాధానంలో లేదు లేదు అని చెప్పడం జరిగింది. ఇంతకు ముందు చెప్పిన రిప్లయిలో ఎలాగు చెప్పారో అలాగే చెప్పారు. సింగిల్ సప్లిమెంటరీ ద్వారా డీటేయిల్డుగా చెప్పలేము. దయచేసి రేపటికి పోస్ట్‌పోన్ చేయండి.

MR. SPEAKER: As you want it postponed, Question No. 267 is postponed at the request of the Member.

## కడప జిల్లాలో గండికోట ప్రాజెక్టు నిర్మాణం

ప్రశ్న నెం. 108 (52)

శ్రీ జి. వీర శివా రెడ్డి(కమలాపురం), శ్రీ గాదె. వెంకట రెడ్డి – గౌరవనీయులైన పెద్ద తరహా సాగు నీటి శాఖ మంత్రి గారు, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

ఎ) గాలేరు – నగరి సుజల స్రవంతిలో భాగంగా కడప జిల్లాలో నిర్మించాలని ప్రతిపాదించిన గండికోట ప్రాజెక్టు ఎత్తును ప్రభుత్వం నిర్ణయించిందా?

బి) గండికోట ప్రాజెక్టు వాటా, కాలువల అంచనా వ్యయం ఎంత?

సి) సదరు ప్రాజెక్టును పూర్తి చేయడానికి ప్రభుత్వం ఏదేని కాలపరిమితిని నిర్ణయించిందా?

**భారీ సాగునీటి శాఖ మంత్రి ( శ్రీ పి. లక్ష్మయ్య ) :**

ఎ) అవునండీ. రిజర్వాయిరు ఎత్తును + 209 ఎం . వరకు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

బి) ప్రభుత్వం మొదటి దశలో రూ. 560.00 కోట్ల మొత్తానికి పరిపాలనా ఆమోదాన్ని మంజూరు చేసింది. వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి.

| | | రూపాయలు |
|---|---|---|
| 1) గండికోట రిజర్వాయరు | -- | 277.41 కోట్లు |
| 2) రెండు సబ్సిడరీ రిజర్వాయర్లు, వాటి అంశాలు | -- | 151.00 కోట్లు |
| 3) పంపిణీ కాలువలతోపాటు 33.17 కి.మీ పొడవు వరకు కాలువలు | -- | 117.86 కోట్లు |
| 4) భవనాలు మొదలైనటువంటి ఇతర అంశాలు | -- | 13.73 కోట్లు |
| ఒకటవ దశ మొత్తం | | 560.00 కోట్లు |

సి) రెండేళ్లలో 1 వ దశ పథకాన్ని పూర్తి చేయాలని ప్రతిపాదించడమైంది.

శ్రీ జి. వీర శివారెడ్డి : అధ్యక్షా, గాలేరు – నగరి, సుజల స్రవంతి ప్రాజెక్టు కోసం, హంద్రీ నీవా ప్రాజెక్టు కోసం రాయలసీమ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం కొరకు రైల్వే లైన్‌ను జరప వలసి ఉంది. దానిని జరిపేందుకు ఎంత ఖర్చు అవుతుంది? ఈ రూ. 560 కోట్లలో రైల్వే లైన్ ఖర్చు ఎంతన్నది ఇందులో చేర్చలేదు. దీనికి అదనంగా వేరే ఏదైనా కేటాయిస్తారా? ఆ లైన్ జరిపేందుకుగాను కేంద్ర ప్రభుత్వం అనుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వం సంప్రదింపులు ఏమైనా జరుపుతున్నదా? దానికిగాను ఎంత ఖర్చు అవుతుంది? అందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎంత? అది చెల్లించారా? భవిష్యత్తులో చెల్లిస్తారా? మంత్రి గారు తమ సమాధానంలో రెండు సబ్సిడరీ రిజర్వాయర్స్‌ను నిర్మించాలని చెప్పారు. వాటి పేర్లు ఏమిటి? కేసు ఒకటిలో ప్రతిపాదిత ఆయకట్టు ఎంత? దీనిని బుగ్గవంక వరకు పొడిగిస్తున్నారా? ఈ బడ్జెటులో దాదాపు 50 కోట్ల రూపాయలు కేటాయించారు. ఆ మొత్తాన్ని ఈ వార్షిక సంవత్సరంలోనే ఖర్చు చేస్తారా? పనులు ఎప్పుడు మొదలు పెడతారు? గండికోట ప్రాజెక్టు పనులు వెంటనే మొదలు పెట్టి సత్వరం ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

డా. పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు రెయిల్ వే ట్రాక్ షిఫ్టింగ్ కొరకు ప్రభుత్వం ప్రయత్నాలు చేసిందా అని, ఎంత ఖర్చు పెడుతున్నదని, ఈ బడ్జెట్‌లో ప్రొవిజను పెట్టడం జరిగిందా లేదాని అడిగారు. 330.00 కి.మీ నుంచి 336 కి.మీ లోపు సుమారు నాలుగున్నర కిలోమీటర్స్ చెన్నై, ముంబయ్ బ్రాడ్ వే లైన్ ను మార్చవలసిన అవసరం ఉంటుంది. ఈ పనులకు సుమారు 40 కోట్ల రూపాయలు అవసరం అవుతుందని అంచనా వేయడం జరిగింది. ఇందు నిమిత్తం కేంద్ర ప్రభుత్వం రైల్ వే శాఖతో సంప్రదింపులు జరుపుతున్నది. ఆ సంప్రదింపుసలు జరుగుతున్నాయి. ఈ మొత్తాన్ని రైల్వే శాఖకు అప్పగించడానికి గాను ప్రభుత్వం నిర్ణయించింది. బడ్జెట్ ప్రొవిజనులోదీనిని పెట్టడం జరిగింది.

అలాగే రెండు రిజర్వాయర్స్ ఏవని వారడిగారు. ఒకటి గండికోట రిజర్వాయర్. 33 కి.మీ కాల్వలు ఏవయితే ఉన్నాయో అవి 23 కి.మీ వద్ద ' వామి కొండ రిజర్వాయరు ', అలాగే 33 వ కి.మీ వద్ద ' సర్వ రాజ సాగర్ రిజర్వాయర్ '. వాటిని ఏర్పాటు చేయాలి అని నిర్ణయించడమైంది. ఈ పనులు వెంటనే ప్రారంభించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంది.

శ్రీ జి. వీర శివా రెడ్డి : అధ్యక్షా, 40 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంటున్నారు. ' గండికోట రిజర్వాయరు ' నిర్మాణానికి రూ. 277 కోట్లు, రెండు సబ్సిడరీ రిజర్వాయర్స్‌కు రూ. 151 కోట్లు, పంపిణీ కాల్వలతోబాటు ఇతం ఖర్చు రూ. 117 కోట్లు, భవనాలకు రూ. 13 కోట్లు అని ఇక్కడ సమాధానంలో చెప్పారు. అధ్యక్షా, ఇందులో రైల్ వే లైన్‌కు సంబంధించి మంత్రి గారు చెప్పిన రూ. 40 కోట్లు లేదు. ఎంత ఆయకట్టు ఉంది? ఆయకట్టు స్థిరీకరణ ఎంత? ప్రతిపాదిత ఆయకట్టు ఎంత ? ప్రత్యేకంగా ఈ రూ. 40 కోట్లు ఇస్తున్నారా? ఈ బడ్జెటులో రైల్వే లైన్ నిమిత్తం ఖర్చుకు సంబంధించి ఎక్కడా లేదు. దయచేసి వారు వివరించాలని కోరుతున్నాను. ' బుగ్గ వంక కాల్వ ' వరకు దీనిని పొడిగిస్తారా? అది ఎంతవరకు వస్తున్నది అన్న విషయాలను మంత్రి గారు స్పష్టంగా తెలియజేయాలి.

మరొక విషయమండీ. మంత్రి గారు హామీ ఇవ్వాల్సి ఉంది. పనులు వెంటనే మొదలు పెడతారా? గౌ. మంత్రి గారు ఈ బడ్జెటులో రూ. 40 కోట్లను ఖర్చు చేయడం జరుగుతుందో లేదో అన్న విషయమై వివరంగా చెప్పవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

డా. పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ' వామికొండ రిజర్వాయర్ ' వద్ద 10 వేల ఎకరాలు, సర్వరాజసాగర్ రిజర్వాయర్ వద్ద 26 వేల ఎకరాలు కలిపి మొత్తం 36 వేల ఎకరాల ఆయకట్ ఇరిగేషన్ ప్రొటెన్షియల్ క్రియేట్ చేయడానికి నిర్ణయించడం

జరిగింది.  అదే విధంగా త్రాగు నీటికి ఈ  ప్రాజెక్ట్‌లో కాల్వల ద్వారా ఉపయోగించడం జరుగుతుంది.  50 వేల జనాభాకి, 64 గ్రామాలకు త్రాగు నీటిని సరఫరా చేయడానికి ఈ ప్రాజెక్టులో పొందుపరచడం జరిగింది.   రూ. 50 కోట్లను ఈ సంవత్సరమే ఖర్చు పెడతారా అని వారడిగారు.  తప్పనిసరిగా ఖర్చుపెట్టడం జరుగుతుంది. ప్రభుత్వం  త్వరితగతిని పనులు పూర్తి చేయాలన్న కృతనిశ్చయంతో  ఉంది.  దీనికి కావలసిన నిధులు తప్పని సరిగా కేటాయించడం జరుగుతుంది.

ఆయకట్ మొత్తం 36 వేల ఎకరాలు ఉంది.   50 వేల జనాభాకు, 64 గ్రామాలకు మంచినీరు ఇవ్వడం జరుగుతుంది. ఈ 40 కోట్ల రూపాయల విషయమ్మై కేంద్ర ప్రభుత్వ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నది.  దానికై బడ్జెట్‌లో కేటాయింపులు ఉంటున్నాయి.

శ్రీ గాదె వెంకట్ రెడ్డి :  అధ్యక్షా, తమరు సింగిల్ సప్లిమెంటరీ అని అంటున్నారు.  మొదటి క్వశ్చన్ కు టైం వస్తే వస్తుంది. లాస్ట్ క్వశ్చన్‌లో సింగిల్ సప్లిమెంటరీ అంటున్నారు.  అందులో మేము ఇద్దరం ఉన్నాము.  సప్లిమెంటరీ ఒక సభ్యునికి ఇస్తే, మిగతా వారు క్వశ్చన్  వేసినప్పటికీ వారికి  అవకాశం రాకపోతే ఎలాగండీ?

ఉ.10.10

## ఏరియా ఆసుపత్రులలో సిబ్బంది భర్తీ

ప్రశ్న నెం .109 (157)

సర్వశ్రీ ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు), ఆనం రామనారాయణ రెడ్డి (రాపూర్)– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) రాష్ట్రంలోని వివధ జిల్లాలలో వున్న ఏరియా ఆసుపత్రులలో తగినంతమంది వైద్య సిబ్బంది లేని విషయం వాస్తవమేనా,
బి) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలు ఏమిటి?

**ముఖ్యమంత్రిగారి తరుపున ఫైనాన్సు మరియు లెజిస్లేటివ్  ఎఫైర్సు మంత్రి ( శ్రీ కె.రోశయ్య):**

ఎ) అవునండీ.
బి) సాధ్యమైనంత త్వరలో ఖాళీలను భర్తీ చేయడమవుతుంది.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా,  మంత్రిగారు అన్నీ ఖాళీలు ఉన్నాయని అన్నారు.  డాక్టర్సు, ఫిజిషియన్సు ఉన్న వాటిల్లో గైర్ హాజరు అవుతున్నారు. లేని వాటిల్లో  అసలు ఖాళీగా వుంటున్నాయి. ఖాళిగా ఉన్న అన్నిటిని కూడా ఒక టైమ్ బౌండ్ ప్రకారం భర్తీ చేస్తే బాగుంటుంది. కొన్ని పిహెచ్‌సిలు అప్‌గ్రేడ్ చేశారు, జి.ఒ.లు కూడా ఇష్యూ చేశారు, ఇప్పటికి 4 సంవత్సరాలు అయినా వాటిని అప్‌గ్రేడ్ చేయలేదు.  నాకు తెలిసినంతవరకు జీతాలు చాలినంత ఇవ్వనందుకు కొరత ఏర్పడుతుంది.  ఫిజిషియన్సును

చాలా సార్లు పిలవడం జరిగింది, అయినా కూడా ఎవరు రావడం లేదు. బికాజ్ శ్యాలరీస్ చాలా తక్కువ. కాంట్రాక్టు బేసెస్ క్రింద కూడా వాళ్లురావడం లేదు. అంటే జీతాలను బట్టే అని మనం అంచనా వేయవచ్చు. స్పెషలైజేషన్ చేసిన ఎం .డి., ఎం .ఎస్. వాళ్ల బేసిక్, 9,700 రూపాయాలు వుంటుంది. కేవలం 900 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. ఇవి అన్ని కాకుండా దాదాపు 3 సంవత్సరాలుగా ఈ ఎం .డి.లకు, ఎం .ఎస్‌లకు ఇన్‌క్రిమెంట్సు కూడా ఇవ్వడం లేదు. దీనివల్ల ఏరియా ఆసుపత్రులలో డాక్టర్సుగా వచ్చే వాళ్లు తగ్గిపోతున్నారు. డాక్టర్సుగా చేసే వాళ్లకు ఏమైనా అప్‌గ్రేడ్ చేసే అవకాశం వుందా? లేదా? దాని తరువాత పార్టుటైమ్‌గా వచ్చే వాళ్లు చాలా మంది సంసిద్ధంగా ఉన్నారు. అవర్ బేసిస్‌గా పనిచేసే దానికి అవకాశం ఏదైనా వున్నదా? 3 నెలలకు ఒకసారి అభివృద్ధి కమిటీలు సమావేశం జరగడం ఆనవాయితీగా వున్నది, జి.ఒ. కూడా వున్నది. కాని గత ప్రభుత్వంలో ప్రతిపక్షంలో ఉన్న ఎంఎల్ఏలు అందరు కూడా సగం ఎంఎల్ఏలు, అంటే కాగితాల మీద మాత్రమే వాళ్లు ఉండే వాళ్లు. వాళ్లను అభివృద్ధి కమిటీలకు పిల్చే వాళ్లు కాదు అటువంటి అవకాశం ఇవ్వకుండా ప్రజాప్రతినిధులందరని దీంట్లో భాగస్వామ్యం చేసే పరిస్థితులు ఉండాలి. ఏరియా ఆసుపత్రులలో అత్యవసరమైన పరిస్థితులలో సిలైన్, ఆక్సిజన్ లేని పరిస్థితులు ఉన్నాయి. వాటిని సరిచేయాల్సిన అవసరం వున్నది. నెల్లూరులో అర్బన్ సెంటర్సులో డాక్టర్సు కొరత వున్నది. ఏరియా ఆసుపత్రులలో 2 ఉన్నాయి., మాకు జిల్లాలో మాత్రం కొరత లేదు. అర్బన్ హెల్తు సెంటర్సు చాలా తక్కువ ఉన్నారు. నెల్లూరులో జూబ్లి మెటర్నటి ఆసుపత్రి వున్నది. అందులో మేల్ డాక్టరు ఉన్నారు, లేడీ డాక్టర్సు ఉన్నప్పుడు మేల్ డాక్టర్సును వేస్తున్నారు. అలా లేకుండా చూడమని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఏరియా ఆసుపత్రులలో బాగా ఉన్న దగ్గర కూడా రాత్రి పూట డాక్టర్సు ఉండడం లేదు. లేని దగ్గర ఎలాగు లేరు, వాళ్లు స్టే చేసే అవకాశం వుందా? లేదా? తూర్పు గోదావరి జిల్లాలో జగ్గంపేట గ్రామంలో 30 బెడెడ్ ఆసుపత్రిగా జి.ఒ.ఎం .ఎస్. నెం .408, 9-7-1999 ప్రకారం అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. అది ఇప్పటి దాకా ఆచరణలో పెట్టలేదండి, అది ఎప్పటి లోపల దానిని అప్‌గ్రేడ్ చేస్తారు అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, గౌరవ సభ్యులు రాష్ట్రంలో పరిస్థితిని అంతా కూడా ప్రస్తావన చేస్తూ ప్రత్యేక రిఫరెన్సు జగ్గంపేట ఆసుపత్రి గురించి చెప్పారు. దానికి సంబంధించిన సమాచారం నా దగ్గర రెడీగా లేదు, నేను కనుక్కొని వారికి తెలియపరుస్తాను. ఆసుపత్రులలో ఉన్న ఖాళీలను భర్తీ చేసే దానికి జి.ఒ.ఎం .ఎస్ . నెం .217, తేదీ 26-2-2001 జారీ చేశారు. అలాగే దానిని కొంచెము మాడిఫై చేసి మే, 2002 మరొక జి.ఒ. జారీచేయడం జరిగింది. లేటస్టుగా కాంట్రాక్టు బేసెస్ మీద అపాయింట్ అయిన వారిని వాళ్ల టర్మ్ అయిపోయినా కూడా వారిని కంటిన్యూ చేయమన చెప్పి 5-1-2004 జి.ఒ. జారీ చేయడం జరిగింది. ఇవాళ స్టాఫ్ ప్యాటరన్ చూస్తే నర్సెస్, ఫార్మాసిస్టుస్ గ్రేడ్ –1, గ్రేడ్ –2, ల్యాబ్ టెక్నీషియన్సు, ల్యాబ్ అసిస్టెంట్సు, రేడియా గ్రాఫర్సు, సివిల్ అసిస్టెంటు సర్జెన్సు, సివిల్ సర్జెన్సు, దాదాపుగా అన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మరొక మాట చెప్పారు,ఖాళీ ఉండడం ఒకటి, మీరు అపాయింటు చేసినటువంటి వారు అక్కడ నివాసం ఉండకుండా విధులు సక్రమంగా నిర్వర్తించలేదు అన్నారు, జనరల్‌గా కూడా వస్తుంది. మరొకసారి ఎవరిని ఎక్కడైతే పోస్టు చేశామో అక్కడ ఉండేటట్లుగా ఇదివరకటి నుంచి గట్టి ప్రయత్నం జరుగుతుంది. మరొకసారి కూడా ప్రయత్నం చేస్తాము. ఖాళీలు భర్తీ చేసే దానికి ప్రభుత్వం జారీ చేసినటువంటి జి.ఒ.ల్లో ఉన్నటువంటి గైడ్ లైన్సు ప్రకారంగా చేసేందుకు ప్రయత్నం చేస్తాము.

## ఇ – టెండర్ వ్యవస్థ రద్దు

L.A.Q.No.110 (406)

Sri Y. Ramakrishnudu(Tuni), Sri S.Maruthi(Choppadandi), Sri K.Atchannaidu and Smt. A.Uma Madhava Reddy (Bhongir)- Will the Minister for Major Irrigation be pleased to state:-

a) Whether the Government is abolishing the system of E.Tenders and
b) if so, the reasons therefore?

**Minister for Major Irrigation ( Sri P.Laxmaiaha):**

a) It is submitted that there is no such proposal of abolishing E-tenders
b) Does not arise.

శ్రీ సానమూర్తి: అధ్యక్షా, e-tenders రద్దు చేసే ప్రతిపాదనలు లేవని మంత్రిగారు చెప్పారు, సంతోషం . మనకు తెలుసు టెండర్సు ఇంటర్‌డ్యూస్ చేసిన తరువాత క్యాప్టిల్ ఫార్మేషన్, టెండర్సు బాక్సు లేకుండా జరుగుతాయి. గతంలో అల్లర్లు జరిగేవి. అది ప్రహసనంగా ఉండేది. ఇంజనీరింగ్ ఆఫీసర్సు టెండర్సు పిలవడానికి భయపడే పరిస్థితి ఉండేది. మాకు ఉన్న సమాచారం ప్రకారం ఉన్న కాంట్రాక్టర్సును ప్రీ క్వాలిఫై చేసిన తరువాత వాళ్లు ఎంటరెస్టు చేసే ఉద్దేశ్యంతో మళ్లీ మామూలు పద్దతిలో తీసుకోవాలని ప్రతిపాదన ఉన్నట్టు మాకు సమాచారం వుంది అది నిజమా కాదా? మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, గౌరవ సభ్యులకు తెలిసిన సమాచారం ఎక్కడ నుంచి వచ్చిందో తెలియదు కాని నేను స్పష్టంగా చెప్పాను. ఎబాలిష్ చేయాలని ప్రతిపాదన ప్రభుత్వానికి లేదు. ఈ దిశ లోపలనే ఇంకా మెరుగుపర్చాల్సిన అవసరం వున్నది. 6వ తేదీన దీనికి సంబంధించిన జి.ఒ.ఎం .ఎస్.నెం .20 కూడా ఇవ్వడం జరిగింది. సర్వీసెస్ మెరుగుపర్చడానికి ఆటోబిడ్ ఎవాల్యువేషన్ చేయడానికి ఈ సమయాన్ని ఇంకా తక్కువ చేయడానికి ప్రాజెక్టులు మేనేజ్‌మెంటు మానటరింగ్ చేయడానికి చర్యలు తీసుకోబడుతున్నాయి. అందుకే ప్రభుత్వ పరంగా ఇ-ప్రొక్యూర్‌మెంటు పథకాన్ని కంటిన్యూ చేస్తాము.

ఉ.10.20

## బి.సి. బాలికల వసతి గృహాలు

పోస్ట్‌పోన్డ్ ప్రశ్న నెం.11(113)

శ్రీ జి.శ్యామ్ సుందర్ శివాజి (సోంపేట)–గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ. రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు చెందిన బాలికల హాస్టళ్ల సంఖ్య బాలికల దామాషాకు తగినట్లుగా లని విషయం వాస్తవమేనా?

బి. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకోవాలని ప్రతిపాదించిన చర్యలు ఏమిటి ?

**వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు )ః**

ఎ. అవునండి. 1427 హాస్టళ్లలో బాలికల కోసం 285 హాస్టళ్లను ఉద్దేశించడమయింది.

బి. 17.9.2003 తేదీగల వెనుకబడిన తరగతుల సంక్షేమ (బి2) శాఖ ఎం.ఎస్. నెం. 32 జి.ఓ. ద్వారా 41 ఆశ్రమ పాఠశాలలను ఇటీవలనే బి.సి. బాలికల హాస్టళ్లలోకి మార్చడమయింది. ఆ విధంగా రాష్ట్రంలో ప్రస్తుతం 326 బాలికల హాస్టళ్లు ఉన్నాయి. ప్రభుత్వం బాలికల విద్యా విషయానికి కట్టుబడి ఉంది. భవిష్యత్తులో బాలికల హాస్టళ్ల సంఖ్యను దశల వారిగా పెంచడమవుతుంది.

శ్రీ జి.శ్యామ్ సుందర్ శివాజి :– అధ్యక్షా, . రాష్ట్రంలో వెనుకబడిన తరగతులకు చెందిన బాలికల హాస్టళ్ల సంఖ్య బాలికల దామాషాకు తగినట్లుగా లని విషయం వాస్తవమేనా? అంటే మంత్రి గారు సమాధానం చెపుతూ అవునండి అని వాస్తవాన్ని తెలియజేశారు. మహిళా సాధికారతకు మన ప్రభుత్వాలు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నాయి. హాస్టళ్లు కేవలం1427 ఉన్నాయి.

ఇవి చాలా తక్కువని నేను ప్రశ్నవేశాను. అందులో 1/3 చూసుకొన్నా 476 హాస్టళ్లు బాలికలకు రావాల్సి ఉంది. ఈ మధ్య కాలంలో కొన్ని బి.సి. బాయస్ హాస్టళ్లను, బాలికల హాస్టళ్లుగా మార్చాము. అవి కూడా కలుపుకొంటే 326 ఉన్నాయి. ఇప్పుడు ఉన్న హాస్టళ్ల సంఖ్య చాలదు. పక్కా హాస్టల్ భవనాలు లేక బాలికలు ఇబ్బందులకు గురౌతున్నారు. మంత్రి గారు బాలికల హాస్టళ్ల సంఖ్యను దశలవారిగా పెంచుతామని చెప్పారు. దశల వారిగా అంటే ఎప్పటిలోపని అడుగుతున్నాను. నిన్న అప్పయ్యదొరగారు చెప్పినట్లు త్వరలో అన్న దానికి నిర్వచనం లేదని చెప్పారు. ఆ విధంగానే, ఫేజ్డ్ మ్యానర్ అంటే ఎప్పటి లోపో తెలియజేయాలి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, బాలికల కోసం ఎన్ని పక్కా భవనాలను కట్టించి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం చేయడం జరిగింది. ఇంకా పక్కా భవనాలు లేని హాస్టల్స్ ఎన్ని ఉన్నాయి. కాంపౌండ్‌వాల్స్ లేని బాలికల భవనాలు ఎన్ని ఉన్నాయి. బాలికల హాస్టల్స్ కాబట్టి పక్కా భవనాలు, కాంపౌండ్ వాల్స్ తప్పకుండా ఉండాలి. ఎప్పటిలోపు వీటిని కంప్లీట్ చేస్తారు. ఈ సంవత్సరం బి.సి. స్కాలర్‌షిప్స్ చాలా మంది విద్యార్థులకు ఇవ్వలేదు. దీని వల్ల పేద విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉంది. ఎప్పటిలోపు ఇస్తారు. ఎంతమందికి ఇచ్చారు. ఎంత మంది డ్యూస్ ఉన్నాయో తెలియజేయాలి.

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు (నర్సీపట్నం):- అధ్యక్షా, వెనుకబడిన తరగతుల కుటుంబాలకు చెందిన ఆడ పిల్లలు చదువుకోడానికి ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా చూస్తే ఆడపిల్లల ఉత్తీర్ణతా శాతం బ్రహ్మాండంగా ఉందని తెలియజేస్తున్నాను. ఎంత మంది బి.సి. ఆడ పిల్లలు మన రాంష్టంలో చుదువుకొంటున్నారు. వారికి సరిపోయే విధంగా హాస్టళ్లు ఉన్నాయా? ఉంటే ఎన్ని ఉన్నాయి. ఈ రోజు రాష్ట్రంలో ఉన్న జనాభాలో నూటికి 50% బి.సి.లు ఉన్నారు. ప్రయివేటు కాలేజీలలో పేద వారు, మధ్య తరగతి వారు చదువుకొంటున్నారు. వారికి స్కాలర్‌షిప్స్ ఇవ్వాలి. విద్యార్థులు స్కాలర్‌షిప్స్ మంజూరు చేయాలని అడుగుతున్నారు. రూ. 30 కోట్లు కావాల్సి ఉం టుందని చెపుతున్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే స్కాలర్‌షిప్స్‌ని మంజూరు చేస్తామని చెప్పింది. మరి ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదు. బి.సి.లను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు. స్కాలర్‌షిప్స్ ఇస్తారా? లేదా?

శ్రీమతి పి. అరుణ(గజపతినగరం):- అధ్యక్షా, రాష్ట్రంలో బి.సి. లు 70% ఉన్నారు. వెనుకబడిన ప్రాంతాలైన, విజయనగరం, విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాల్లో బాలికల హాస్టల్, బి.సి. బాయస్ హాస్టల్స్ 120 వరకు మెరు సీట్స్ పెంచడం జరిగింది. 120 సీట్స్ ఇస్తున్నారు. గత మూడు సంవత్సరాల నుండి కరువు జిల్లాలుగా ఉన్నాయి. హాస్టల్ సీట్లను పెంచే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? బి.సి. హాస్టల్స్, ఆశ్రమ పాఠశాలలను గర్ల్స్ హాస్టల్స్‌గా మారుస్తూ క్రింద గత ప్రభుత్వం చేసి, జి.ఓ. జారీ చేసింది. ఆశ్రమ పాఠశాలలను ఆడపిల్లలకు ఇచ్చారు. బి.సి.హాస్టళ్లు, వడ్డెర, గొల్ల తదితర ఆశ్రమ పాఠశాలలు ఏవైతే ఉన్నాయో, వాటిని బాయస్ హాస్టల్స్‌గా మార్చడం చేశారు. సీట్లు ఎక్కువగా లేక పిల్లలుఇబ్బంది పడే పరిస్థితి వచ్చింది. 120 నుండి 150వరకు పెంచే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? స్కాలర్‌షిప్స్ ఇవ్వకపోవడం వల్ల ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులు ఇబ్బందిపడే పరిస్థితులు ఉన్నాయి. ఎంత త్వరలో రిలీజ్ చేస్తారని అడుగుతున్నాను. జిల్లాలో ప్రభుత్వ హాస్టల్ బిల్డింగ్స్ లేక ప్రయివేటు హాస్టల్ బిల్డింగ్స్‌లో ఉంటున్నారు. స్నానాలకు ఇబ్బంది పడుతున్నారు. అతి త్వరలో హాస్టల్ బిల్డింగ్స్ కట్టించి ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి గౌరు చరిత (నందికొట్కూరు):- అధ్యక్షా, మా నందికొట్కూరు నియోజకవర్గంలో బి.సి. బాలికల డిమాండ్‌కి తగినంతగా సీట్స్ లేవు. ఒకటే, బి.సి. హాస్టల్ ఉంది. బి ఆ హాస్టల్లో స్ట్రెంథ్ కూడా ఎక్కువగా ఉంది. దీని వల్ల చాలా మంది బి.సి. బాలికలకు హాస్టల్లో సీట్లు దొరక్క ఎన్నో ఆర్థిక పరమైన ఇబ్బందులను ఎదుర్కొంటూ, ఇతర ప్రాంతాలకు పై చదువులు చదువుకోలేక డ్రాప్ అవుతున్నారు. కేవలం 5 సీట్లే ఉంటాయి. దీనికి గాను 200 అప్లికేషన్స్ వస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో బి.సి. హాస్టళ్ల డిమాండ్ చూసుకొని, కొత్త బి.సి. గర్ల్స్ హాస్టల్‌ని మా నియోజకవర్గంలో ప్రారంభం చేసే ఆలోచన ప్రభుత్వం పైన ఉంది. బి.సి. హాస్టల్లో సీట్స్ పెంచే ఆలోచన ప్రభుత్వం దగ్గర ఉన్నదా? ఉంటే, ఎప్పటిలోపు హాస్టల్ స్టార్టు చేస్తారని మంత్రి గారు తెలియజేయాలి.

ఉ. 10.30

శ్రీ వి. లక్ష్మీకాంతా రావుః అధ్యక్షా, బీసీ విద్యార్థినీ విద్యార్థులకు హాస్టల్ సదుపాయాలను కల్పించడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి వుంది. ప్రస్తుతం 10 వతరగతి వరకు చదువుకునే విద్యార్థులకే కాకుండా ఆ పై తరగతులు చదువుకునే వారికి కూడా హాస్టల్ సదుపాయాలున్నందున 10వ తరగతి కంటే పై చదువులు చదువుకోవడానికి వెళ్లే వారి వల్ల ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయడానికి 17.7.2004 లోపల చర్యలు తీసుకోవడానికి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. వారి నుండి నివేదిక రాగానే ఏయే జిల్లాల్లో ఎంతమంది విద్యార్థినీ విద్యార్థులను అదనంగా చేర్చుకోవడానికి , బాల బాలికలకు ఎంతమందికి హాస్టల్ వసతులు కల్పించాలో అధ్యయనం చేసి అందుకు అనుగుణంగా కొత్త హాస్టళ్ల ఏర్పాటు కోసం తగిన చర్యలు తీసుకోవడానికి ప్రయత్నాలు చేయడం జరుగుతుంది. దాదాపు గత పది సంవత్సరాలుగా కొత్త హాస్టళ్లను నెలకొల్ప లేదు కాబట్టి తప్పకుండా కనీసం పది వేల మంది బాల బాలికలకు హాస్టల్ వసతి కల్పించడానికి చర్యలు తీసుకుంటాము. ఇక గత సంవత్సరం మంజూరు చేసిన స్కాలర్‌షిప్పుల గురించి మరియు ఈ సంవత్సరం చెల్లించబోయే స్కాలర్ షిప్పుల గురించిన సమాచారాన్ని సేకరించిన అనంతరం ఆ సమాచారాన్ని సభ ముందు పెట్టడం జరుగుతుంది మరియు గౌ.సభ్యులకు అందించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

02-07-2004 తేదీ నుండి 08-07-2004 నాటికి వాయిదా పడిన ప్రశ్న

## ఎల్లంపల్లి బ్యారేజి నిర్మాణం

ప్రశ్న నెం.77(88)

శ్రీ జి.ముకుంద రెడ్డి (పెద్దపల్లి)– పెద్ద తరహా నీటి పారుదల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరాః

అ. రాబోయే ఐదు సంవత్సరాలలో నిర్మించబడే ప్రాజెక్టుల జాబితాలో ప్రభుత్వం గోదావరి నదిపై ఎల్లంపల్లి బ్యారేజి నిర్మాణాన్ని చేర్చిన విషయం వాస్తవమేనా?

ఆ. లేనిచో, ఎస్ ఆర్ ఎస్ పి నుండి ఎన్ టి పి సి కి 6.5 టి ఎం సిల నీటిని సరఫరా చేసేందుకు గాను ప్రభుత్వం చేసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏవి?

ఇ. డి-83, డి-86 క్రింద స్థిరీకరించబడ్డ ఆయకట్టుకు నీరు అందించడానికై ప్రభుత్వం తీసుకున్న చర్యలేవి?

**భారీ సాగునీటి శాఖ మంత్రి(శ్రీ పి.లక్ష్మయ్య):**

అ. ప్రభుత్వం ఎల్లంపల్లి ప్రాజెక్టును సత్వరం చేపట్టాలని కార్యక్రమాన్ని రూపొందించింది.

ఆ. అవసరమైన నీటిని 1982 నుండి ఎస్ ఆర్ ఎస్ పి కాకతీయ కాలువలోని డి-83 కి చెందిన 12- ఎల్ మైనర్ ద్వారా ఎన్ టి పి సి కి సరఫరా చేయడమవుతున్నది.

ఇ. డి -86, డి -83 లకు నీటిని అందించడానికి తీసుకున్న చర్యలు ఈ క్రింది విధంగా ఉన్నాయిః

1. డి-83, డి -86 లపై ఏ పి3 కింద పునరావాస పనులను చేపట్టడం జరిగింది. అవి దాదాపు పూర్తి కావస్తున్నాయి. ఈ పునరావాస పనులు చిట్టచివరి ఆయకట్టు ప్రాంతాల సమస్యలను పరిష్కరిస్తాయి.

2. నీటి క్రమబద్దీకరణ కాలంలో నీటిని సమర్థవంతంగా క్రమబద్దీకరించేందుకు పోలీసు, రెవిన్యూ, వ్యవసాయ శాఖ, రైతు ప్రతినిధులతో కూడిన టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడమవుతుంది.

శ్రీ జి.ముకుంద రెడ్డిః అధ్యక్షా, గోదావరి నదిపై తలపెట్టిన ఈ ఎల్లంపల్లి బ్యారేజి చాలా ముఖ్యమైనది మరియు అత్యంత ప్రయోజనాత్మకమైనది. దీని గురించి మంత్రి గారి సమాధానం స్పష్టంగా లేదు. ఈ సందర్భంగా కొన్ని ముఖ్య విషయాలను మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. ముఖ్యంగా 63 టి ఎం సిల నీరు నిల్వ చేసుకునే సామర్థ్యం ఈ బ్యారేజికి వుండడం వల్ల నూ, ఈ ప్రాజెక్టు నుండి పది టిఎం సిల నీరు సరస్వతీ కెనాల్ కు తరలించడం వల్ల ఆదిలాబాద్ జిల్లలోని లక్సెట్టిపేట, చెన్నూర్ పాత తాలూకాలకు నీరు అందించడానికి, అదేవిధంగా 58 వేల ఎకరాలకు సాగు నీరు అందించడానికి అవకాశముంది. అదేవిధంగా కరీంనగర్ జిల్లాలోని కాకతీయ కాలువ క్రింద వున్న నాలుగు లక్షల 40 వేల ఎకరాలకు ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలోనిటేలెండ్ ఏరియాలకు, నీరు అందని ప్రాంతాలకు నీరు ఇవ్వవచ్చు. అదేవిధంగా కరీం నగర్ జిల్లాలోని మంథని, పెద్దపల్లి, రామగుండం, కమాన్‌పూర్, ముత్తారం ప్రాంతాలలోని టేలెండ్ ఏరియాలకు, నీరు అందని ప్రాంతాలకు డి -86 కింద సాగు నీరు ఇవ్వవచ్చు. మిగతా జలాలను ఎల్ ఎమ్ డి ద్వారా పంప్ చేసి కాల్వ శ్రీరాంపూర్, సుల్తానాబాద్, ఓదెల టేలెండ్ ప్రాంతాలకు ఈ ఆయకట్టును స్టెబిలైజ్ చేయవచ్చు. ఆవిధంగా ఎన్ టి పి సికి 6.5 టి ఎమ్‌సి నీటిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి ఇవ్వడమే కాకుండా ఈ ఎల్లంపల్లి బ్యారేజి నిర్మాణానికి అనేక అనుకూలాంశాలున్నాయి. ముఖ్యంగా దీనికి అంతర్రాష్ట్ర సమస్యలు లేవు. ముంపు సమస్యలు లేవు. అడవుల మునక లేదు. కేవలం రెండు గ్రామాలలో 711 కుటుంబాలు మాత్రమే ముంపుకు గురవుతాయి. అదేవిధంగా నాలుగు గ్రామాలలో 1738హెక్టార్లు మాత్రమే పార్షియల్ సబ్‌మెర్జ్‌కు గురయ్యే అవకాశముంది.రాబోయే ఐదు సంవత్సరాల్లో వరద కాలువ నిర్మాణం ఎస్ ఆర్ ఎస్ పి స్టేజ్‌టు నిర్మాణం పూర్తి చేస్తామని, తద్వారా వరద కాలువ కింద 2.20 లక్షల ఎకరాలు, ఎస్ ఆర్ ఎస్ పి స్టేజ్ టు కింద 4.40 లక్షల ఎకరాలను ప్రభుత్వం సాగులోకి తెస్తామని చెబుతున్నది. ఎస్ ఆర్ ఎస్ పి స్టేజ్ టు లో ఇప్పటివరకు నీటి నిల్వ సామర్థ్యం 112 టి ఎమ్ సీలుగా భావించినప్పటికీ పూడిక వల్ల కేవల, 90 టి ఎమ్ సీ ల నిల్వసామర్థ్యం మాత్రమే వుంది. చాలా సంవత్సరాలుగా దాని పూర్తి నిల్వ సామర్థ్యం మేరకు నిల్వ వుండడం లేదు. అందుకే ఈ బ్యారేజి నిర్మాణం పూర్తి చేయవలసిన అవసరముంది. ఈ బ్యారేజి నిర్మాణానికి రు.4886 కోట్లు అవసరమౌతాయని ఎస్టిమేషన్ వేయడం జరిగింది. మొదటి దశ నిర్మాణానికి కేవలం రు. 1250 కోట్లు మాత్రమేఅవసరమని డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టును 2003లో కేంద్ర జల సంఘానికి సమర్పించడం కూడా జరిగింది. అటువంటిది ఈ బ్యారేజి మొదటి దశ నిర్మాణం కోసం ఈ సంవత్సర బడ్జెట్‌లో కేవలం రు.5 కోట్లు మాత్రమే కేటాయించడం సమంజసం కాదు. కనీసం వంద కోట్ల రూపాయలైనా ఈ బడ్జెట్‌లో కేటాయించాలని కోరుతున్నాను. అంతే కాకుడా ఎన్ టి పి సి కూడా తన షేర్‌ను ఇస్తుంది కాబట్టి ఆ డబ్బుతో ఈ బ్యారేజి మొదటి దశ నిర్మాణం పనులు చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. దివాకర్ రావు(లక్సెట్టిపేట్)ః అధ్యక్షా, మందాకిని అనే కాలువను 1988లో అప్పటి ముఖ్యమంత్రి గారు ఆదిలాబాదు జిల్లాలో ఫౌండేషన్ వేశారు ఆ పనులు జరిగినట్లయితే మా ప్రాంతం సస్యశామలమవుతుందని ప్రజలు ఆశించారు. కాని ఆ రాయి అలాగే నిలిచిపోయింది కాని పనులు మొదలుపెట్టలేదు. అందువల్ల మా జిల్లాకు ఈ ఎల్లంపల్లి బ్యారేజి నిర్మాణం అత్యంత ఆవశ్యకమైంది. ఈ బ్యారేజి వల్ల దాదాపు పది టిఎమ్‌సీల నీరు మా జిల్లాకు అందుతుంది. దాని వల్ల జిల్లాలోని చెన్నూరు ప్రాంతం ఇరిగేట్ అవుతుంది.అంతే కాకుండా ఈ బ్యారేజి నిర్మాణం వల్ల ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలలోని ప్రాంతాలు కూడా ఇరిగేట్ అవుతాయి. దీనికి ఎన్‌టి పి సి కూడా రు.251 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా వుంది.ఫలితంగా ఆరున్నర టి ఎమ్ సి ల నీరు వారికి ఇవ్వాల్సి వుంటుంది. ఈ బ్యారేజి నిర్మాణానికి రు.2100 కోట్లు అవసరమౌతుంది.దీని నిర్మాణానికి ఎలాంటి అబ్జెక్షన్స్ లేవు. ఈ బ్యారేజి నిర్మాణం అప్రూవల్ కోసం రు.900 కోట్లు కావాలని నివేదిక పంపడం జరిగింది. ఇది అత్యంత ప్రాధాన్యత వున్న బ్యారేజి కాబట్టి దీని నిర్మాణానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్ . మారుతిః అధ్యక్షా, ఈ ఎల్లంపల్లి బ్యారేజి నిర్మాణం గురించి రెండు ముఖ్య విషయాలు చెప్పదలచుకున్నాను. ఈ బ్యారేజి వాటర్ మరియు ఫ్లడ్ ఫ్లో కెనాల్ వాటర్ సమన్వయం చేయడం ద్వారా కరీంనగర్, మెదక్ జిల్లాలలోని మెట్ట ప్రాంతాలకు నీరివ్వడానికి ఆదేశాలు జారీ చేశారు. డీటెయిల్డ్‌గా ఇన్‌వెస్టిగేషన్ చేయడానికి సంబంధిత చీఫ్ ఇంజనీరుకు ఆదేశాలు జారీ

చేయడం జరిగింది. దాని గురించి what is the status as on today? ఈ ఎల్లంపల్లి బ్యారేజికి ఏలాంటి అనుమతులు అవసరం లేదు. ఈ బ్యారేజి దగ్గర తీసుకునే వాటర్ మొత్తం మన క్యాచ్‌మెంట్ ఏరియాస్‌లోనే అంటే నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలలోనే వుంది. దీనికి ఎటువంటి అంతర్రాష్ట్ర అనుమతులు అవసరం లేదు. డ్యామ్ డిజైన్ కూడా పూర్తయ్యింది. ప్రభుత్వం రాబోయే ఐదు సంవత్సరాల్లో చేపట్టబోయే 26 ప్రాజెక్టుల గురించి ప్రకటించినప్పటికీ అందులో కేవలం ఒకటి రెండింటికి మాత్రమే అనుమతులున్నాయి.క్లియరెన్స్‌లున్నాయి. అలాంటిది ఈ బ్యారేజి నిర్మాణానికి ఎటువంటి అనుమతులు అవసరం లేదు కాబట్టి ఈ బ్యారేజి నిర్మాణాన్ని తక్షణమే చేపట్ట వలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. ఈ బ్యారేజి నిర్మించడం వల్ల తెలంగాణా జిల్లాలలోని మహబూబ్‌నగర్ మరియు రంగారెడ్డి జిల్లాలు తప్ప మిగతా అన్ని జిల్లాలకు ప్రయోజనం కలుగుతుందని మనవి చేస్తున్నాను.

ఉ.10.40

శ్రీ ఎం . సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ) ః అధ్యక్షా, గౌరవ సభ్యులు ముకుందరెడ్డి గారు మాట్లాడుతూ రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో నిర్మించే ప్రాజెక్టుల జాబితాలో గోదావరిపై నిర్మించే ఎల్లంపల్లి బ్యారేజీ నిర్మాణాన్ని చేర్చిన మాట వాస్తవమా అని అడిగితే, గౌరవ మంత్రివర్యులు సమాధానం చెబుతూ, ప్రభుత్వం ఎల్లంపల్లి ప్రాజెక్టును సత్వరమే చేపట్టాలనే కార్యక్రమాన్ని రూపొందించిందని చెప్పారు. ఐదేళ్లు కాదు, రెండేళ్లలో పూర్తి చేస్తారని అనుకుంటున్నాం, అది నిజమైతే మంత్రిగార్కి మా అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ చాడ వెంకటరెడ్డిః అధ్యక్షా, మన రాష్ట్రంలో గోదావరి జలాలు చాలా వరకు వృధాగా పోతున్నాయి. గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. ఎల్లంపల్లి ప్రాజెక్టు కట్టకపోవడం వల్ల 65 టిఎంసి ల నీరు వృధాగా పోతోందనే విషయం రికార్డుల్లో వుంది. ఎస్ఆర్ఎస్‌పి – 2 క్రింద వున్న వరద కాలువకు దీనికి ఇంటర్‌లింక్ వుంటుంది, సమన్వయం వుంటుంది. ఈ ఎల్లంపల్లి ప్రాజెక్టు వల్ల మెట్టప్రాంతాలకు నీరు వచ్చే అవకాశం వుంది. సాగునీరే కాదు త్రాగు నీటి సమస్య కూడా పరిష్కారం అవుతుంది. అందువల్ల ఎల్లంపల్లి బ్యారేజ్ యొక్క ప్రాధాన్యతను గుర్తించి ఐదు సంవత్సరాల కాలంలో పూర్తి చేసే ప్రాజెక్టుల జాబితాలో చేర్చడం ద్వారా, ప్రాధాన్యతా క్రమంలో దీన్ని పూర్తి చేయడానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః అధ్యక్షా, ప్రభుత్వం కంటె గౌరవ సభ్యులే ఎక్కువ విషయాలు చెప్పారు. చాలా సంతోషం, వారికి ఈ ప్రాజెక్టు గురించి చాలా అవగాహన ఉంది. గౌరవ సభ్యుల ఆందోళనకు, ఆ ప్రాంత అవసరాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును సత్వరమే చేపట్టడానికి ప్రభుత్వం ఒక కార్యాచరణ పథకాన్ని రూపొందిస్తోంది. అయితే ఇందులో కొంతమంది సభ్యులు మాట్లాడుతూ, ఈప్రాజెక్టు యొక్క స్టేటస్ గురించి చెప్పాలని కోరారు. ఈ ప్రాజెక్టు విషయమై కన్సల్టింగ్ ఇంజనీరింగ్ సర్వీసెస్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ వారికి డీటెయిల్డ్ రిపోర్టు ఇవ్వాలని అడిగాం . ఈ ప్రాజెక్టుకు సెంట్రల్ వాటర్ కమిషన్ కూడా క్లియరెన్స్ ఇచ్చింది. అయినప్పటికీ ఈ బ్యారేజీ ఎత్తు 143 మీటర్ల నుంచి 148 మీటర్ల వరకు పెంచి నట్లయితే ఇప్పుడున్న నీటి సామర్థ్యం 20 టిఎంసి లకు పెంచే అవకాశం వుంది. ఈ విషయంలో పూర్తి వివరాలు సేకరించడానికి, మిగతా విషయాలు ప్రాజెక్టు కార్యాచరణ పథకంలో రూపొందించడానికి అధ్యయనం నిమిత్తం వ్యాప్కో సంస్థకు ఇచ్చే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర వుంది. ఈ 63 టిఎంసిలలో 56 టిఎంసిల యుటిలైజేషన్ ప్రపోజల్ వుంది. దీంట్లో 39.5 టిఎంసిలు ఎస్ఆర్ఎస్‌పి –2 ఫ్లడ్‌ఫ్లో కెనాల్‌కు, సరస్వతీ కెనాల్ – 10 టిఎంసిలు, ఎన్‌టిపిసి కు 6.5 టిఎంసిలు యుటిలైజేషన్ వుంది. ఈ ప్రాజెక్టు మూలంగా లభిస్తున్న సాగునీరు, త్రాగునీరుకు వున్న డిమాండ్‌ను ఆధారంగా చేసుకుని ప్రభుత్వం ప్రతిపాదనలు సానుకూలంగా తయారుచేస్తోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్‌: అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన, అత్యంత కీలకమైన ప్రాజెక్టు . గోదావరిపై మీరు నిర్మించ బోయే ప్రాజెక్టుల విషయంలో తయారు చేసిన లిస్టులో చాలా ప్రాజెక్టులకు వాటర్ ఎలోకేషన్ లేదు, క్లియరెన్సెస్ లేవు. కాని ఈ ఎల్లంపల్లి ప్రాజెక్టుకు ఎటువంటి క్లియరెన్స్ అవసరం లేదు. ఆల్‌రెడీ మేము టెక్నికల్ క్లియరెన్సెస్ తీసుకరాగలిగాం . అంతే గా కుండా ఎన్‌టిపిసి వాళ్లు రూ. 250 కోట్ల కాస్ట్ షేరింగ్‌కు కూడా ఒప్పుకున్నారు, వారికి ఈ ప్రాజెక్టు నుంచి నీరు ఇచ్చే అవ కాశం వుంది. కావున ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఇమ్మీడియేట్‌గా టేకప్ చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. డీటె యిల్డ్ ఇన్వెస్టిగేషన్ అయిపోయింది. At any point. of time, it can be started. You can start immediately. ఈ ప్రాజెక్టు నిర్మాణ ఖర్చుకు కూడా సమస్య లేదు. కావున ఇమ్మీడియేట్‌గా దీన్ని స్టార్ట్ చేస్తే తెలంగాణా జిల్లాలకు లాభం చేకూరు తుంది. స్పెసిఫిక్‌గా ఎప్పటిలోగా ఈ ప్రాజెక్టును స్టార్ట్ చేస్తారో చెప్పవలసిందిగా గౌరవ మంత్రివర్యులను కోరుతు న్నాను.

శ్రీ జి. ముకుంద రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు రెండోసారి ఇచ్చిన సమాధానంలో ఈ ప్రాజెక్టును సత్వరమే చేపడతాము న్నారు గాని ప్రయారిటీ బేసిస్ మీద చేస్తామని స్పష్టంగా చెప్పలేదు. కావున దీనికి ఒక కాలపరిమితి విధించి రానున్న రెండు, మూడు సంవత్సరాలలో ఫస్ట్ ఫేజ్, ఐదు సంవత్సరాల లోపు సెకండ్ ఫేజ్ పూర్తి చేస్తే గాని ఎస్‌ఆర్‌ఎస్‌పి – 2 ఫ్లడ్‌ఫ్లో కెనాల్ గాని ఫలవంతం అయ్యే అవకాశం వుండదు. కావున ఈప్రాజక్టును ప్రయారిటీ మీద తీసుకుని దానికి ఒక షెడ్యూల్ ప్రకటించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, అత్యధిక ప్రాధాన్యతను సంతరించుకున్న ఈ ప్రాజెక్టు ఎంతో కీలకమైనదని చెప్ప డంలో ఎటువంటి సందేహం లేదు. ప్రాజెక్టు యొక్క ప్రాధాన్యతను ఈ ప్రభుత్వం గుర్తించింది కాబట్టే దాన్ని వెంటనే తీసుకోవా లనే కార్యక్రమాన్ని చేపట్టింది. గౌరవ మాజీ మంత్రిగార్కి, గత పది సంవత్సరాల నుంచి ఈ ప్రాజెక్టు గురించి ఆలోచించినట్లు లేదు. ఈ ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో 26 ప్రాజెక్టులను దశల వారీగా పూర్తి చేయాలని నిశ్చయించినది. రెండు సంవత్సరాల కాలంలో 8 ప్రాజెక్టులు, అలాగే ఐదు సంవత్సరాల కాలంలో 18 ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఈ ప్రభుత్వం సంకల్పించింది. దానికి అనుగుణంగా మిగతా నాలుగు ప్రాజెక్టులు ఎల్లంపల్లితో సహా గోదావరి జలాలను ఉపయోగించు కోవడానికి ఇచ్చంపల్లి, దుమ్ముగూడెం, పోలవరం ప్రాజెక్టులకు సంబంధించి కార్యక్రమాలు రూపకల్పన చేశాం . ఉన్నటువంటి ఆందోళనను, ఆవేదనను ఈ ప్రభుత్వం గుర్తించింది కాబట్టే నీటిపారుదల రంగంలో అవసరాలకు అనుగుణంగా ఇలాంటి కార్యాచ రణ పథకాలను తీసుకున్నాం . ఎల్లంపల్లి బ్యారేజ్ కు సంబంధించి కాలపరిమితి గురించి అడిగారు. తప్పనిసరిగా ఆశించిన మేరకు , ఇది స్టెబిలైజేషన్ ప్రాజెక్టు కాబట్టి, త్వరలోనే పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను. అధ్యక్షా, ఎల్లంపల్లి, ఎస్‌ఆర్‌ఎ స్‌పి-2 ఫ్లడ్‌ఫ్లో కెనాల్, గోదావరి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము, మిగతా ప్రాజెక్టుల గురించి ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు సంబంధిత శాసనసభ్యుల కోరిక మేరకు ఒక సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నాం .

(ఈ సందర్భంగా సభ్యులు శ్రీ టి. దేవేందర్ గౌడ్ లేచి ఎప్పటిలోగా ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్మాణాన్ని మొదలు పెడతారో స్పెసిఫిక్‌గా చెప్పాలని గట్టిగా డిమాండ్ చేశారు.)

మిస్టర్ స్పీకర్ : మీరు స్పెసిఫిక్‌గా టైము అడిగారు, ప్రయారిటీ మీద కంప్లీట్ చేస్తామని వారు చెప్పారు. More over, the Minister has convened a meeting with the Members concerned in this regard. This is a postponed question. You cannot go on like this. I have called Minister.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యుల ఆందోళనను, ప్రాజెక్టు ప్రాధాన్యతను ప్రభుత్వం గుర్తిస్తోంది, గతంలో ఇది గుర్తించబడకపోయినా ఈనాడు ఈ ప్రభుత్వం దాని ప్రాధాన్యతను గుర్తించి చేబట్టపోతోందని తెలియజేస్తున్నాను.

(Even at this juncture also, Sri T. Devender Goud did not relent and demanded the Minister to spell out a specific date as to when the Government would start the said project.)

MR. SPEAKER : Devender Goud garu, you cannot go on like this. Everybody has a point to make. I cannot keep on allowing like this. మీరు అడిగేది అడిగారు, వారు చెప్పేది చెప్పారు. What more you want ?

శ్రీ టి . దేవేందర్ గౌడ్‌: అధ్యక్షా, ఇది పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్, చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్. ఈ ప్రాజెక్టుకు సంబంధించి lot of work has already been done. వారేదో చెబుతున్నారు, త్వరలో ప్రారంభిస్తామని అంటున్నారు. ఈ ఎల్లంపల్లి బ్యారేజ్ కు సంబంధించి ఇదివరకే చాలా మీటింగులు కూడా జరిగాయి. ఎన్‌టిపిసి వాళ్లు కూడా కాస్ట్ షేరింగ్‌కు ఒప్పుకున్నారు. ఎటువంటి క్లియరెన్స్ ప్రాబ్లం లేదు. ఇన్వెస్టిగేషన్స్ అయిపోయాయి, వాటర్ వుంది, ఎటువంటి ఇబ్బందులు లేవు వెంటనే స్టార్ట్ చేయడానికి. తెలంగాణా లో ఆరేడు జిల్లాలకు ఉపయోగపడే ప్రాజెక్టు ఇది. తెలంగాణాలో అత్యంత కీలకమైన ప్రాజెక్టు ఇది. ఎన్‌టిపిసి వాళ్లను గతంలో మేము రూ. 250 కోట్ల కాస్ట్ షేరింగ్‌కు ఒప్పించాం . అత్యంత కీలకమైన ఈ ప్రాజెక్టు కు సంబంధించి ఎప్పటిలో దాన్ని స్టార్ట్ చేస్తారో ఒక డేట్ చెప్పలేకపోతున్నారు. మీరు ఎప్పటిలోగా ఈ ప్రాజెక్టును స్టార్ట్ చేస్తారో స్పెసిఫిక్‌గా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఇది అత్యంత కీలకమైన ప్రాజెక్టు . ఎస్‌ఆర్‌ఎస్‌పి –2 ఫ్లడ్‌ఫ్లో కెనాల్, మిగతా వాటికి అనుబంధంగా తీసుకునే కార్యక్రమం ఇది. సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ కూడా దీనికి వచ్చింది.
ఉ.10.50

ఈ బ్యారేజి యొక్క సామర్ధ్యం పెంచడానికి అతి త్వరలో నిర్మాణం చేపట్టేందుకు ప్రాధాన్యతను గుర్తించామని, మేము ఆ కార్యక్రమాలు చేస్తున్నామని సభ్యులు గుర్తించాలని కోరుతున్నాను.

## ప్రకాశం జిల్లాలోని చేవూరు చెరువు చట్టవిరుద్ధ ఆక్రమణ

ప్రశ్న నెం .110–ఎ(83–జె)

శ్రీ ఎం .మహీధర్ రెడ్డి (కందుకూరు)– గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ. ప్రకాశం జిల్లాలోని చేవూరు చెరువులో కొంత భాగాన్ని రామధూత స్వామి అక్రమంగా ఆక్రమించుకున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, దానిని తిరిగి తీసుకోవడానికి తీసుకున్న చర్య ఏమిటి?

**చిన్నతరహా సాగునీటి శాఖామాత్యులు( శ్రీ ఎ.చంద్రశేఖర్)**

అ. అవునండీ.

ఆ. రామదూత ఆశ్రమ ట్రస్టు 7.38 ఎకరాలను క్రమబద్దీకరించాలని కోరినట్లు ప్రకాశం జిల్లా కలెక్టరు ఒక నివేదికను అందచేశారు. భూపరిపాలన శాఖ ప్రధాన కమీషనరు సాగునీరు, అడవులు, రెవిన్యూ అధికారుల నుండి నివేదికలను

కోరినారు. కందుకూరు రెవిన్యూ డివిజనల్ అధికారి ఉమ్మడి తనిఖీని నిర్వహించవలసి ఉంది . ఆ నివేదిక అందిన తరువాత తగిన చర్య తీసుకోవడమవుతుంది.

శ్రీ ఎం .మహీధర్ రెడ్డిఃఅధ్యక్షా, ఈ చెరువు 1137 ఎకరాలకు నీటి పారుదల ఇచ్చే చెరువు. ఇంత వరకు నేషనల్ హైవేస్ వారు రెండున్నర ఎకరాల స్థలాన్ని రోడ్డు ఫార్మేషన్ చేయడం జరిగింది. 7 ఎకరాల 38 సెంట్సును ఆశ్రమం పేరిట 70, 80లక్షల రూపాయల కట్టడాలు కడుతుంటే గత కొన్ని సంవత్సరాలుగా నిరాటంకంగా ఈ కార్యక్రమం చేస్తుంటే అధికారులు కాని, జిల్లా కలెక్టర్లకు కాని చీమ కుట్టినట్లుగా లేదు. బాబాల పేరిట, ఆశ్రమాల పేరిట ఈ విధంగా దోపిడీలు చేస్తున్నారు. నలుగురు కలెక్టర్లు మారినా స్థానిక ప్రజలు భారీయెత్తున ఆందోళనలు చేపట్టినా అక్కడి అధికారులకు, పత్రికల ద్వారా తెలియచేశాము. చీఫ్ సెక్రటరీగారికి అర్జీలు పెట్టడం జరిగింది. అక్కడి నుండి ఎండార్స్ అయి వచ్చిన తరువాత దానిని బుట్టదాఖలు చేసి కేవలం రామదూత స్వామీజిని రక్షించడం కోసం ఈ భూమిని దారాదత్తం చేసే కార్యక్రమం చేపట్టారు. అప్పటి ఫారెస్టు మినిస్టరుగా ఉన్న అయ్యన్నపాత్రుడుగారు వచ్చినప్పుడు వారికి నివేదించడం జరిగింది. వారు ఫారెస్ట్ భూమిని ఆక్రమించారని తెలుసుకొని ఇద్దరు గార్డులను సస్పెండ్ చేశారు. కాని ఆ భూమి తిరిగి తీసుకోవడానికి అప్పటి నుండి ఇప్పటి వరకు ఎలాంటి విధానం జరగలేదు. ఎప్పటి నుండి ఈ ఆక్రమణలు మొదలయ్యాయి? దీని క్రమబద్ధీకరణకు సిఎల్ఆర్‌కు ఎప్పుడు పంపించారు? దీని వెనుక సిఫారసులు చేయడానికి గల కారణాలేమిటి? చెరువులను క్రమబద్ధీకరణ చేస్తూ ఉంటే అవి మిగలవు. చెరువులు, కుంటలను ఆక్యుపై చేయకూడదని 1998లో జాయింట్ కలెక్టర్ల ద్వారా అన్ని శాఖలకు మార్గదర్శక నిర్దేశకాలు పంపించారు. దానిలో పర్మిషన్ ఇవ్వకూడదు. చెరువులను ఆక్రమిస్తే అధికారులు బాధ్యత వహించవలసింది పోయి దీనిని క్రమబద్ధీకరిస్తామంటే చెరువులకు రక్షణ ఏమి ఉండదు. ఈ చెరువును ఆక్రమించి మెరకదోలి రు.80 లక్షలతో కట్టడాలు గత కొన్ని సంవత్సరాలుగా కడుతుంటే సంబందిత అధికారులపై తీసుకున్న చర్య ఏమిటి? దీనిలో రెవిన్యూ వారి పాత్ర ఎంత? ఫారెస్టు వారి భూమి ఎంత? దానికి సంబందించి అధికారులపై తీసుకున్న చర్యలు ఏమిటి?

శ్రీ ఎ.చంద్రశేఖర్ః అధ్యక్షా, అక్కడున్న ప్రజా ప్రాముఖ్యతను బట్టి ఎమ్ఆర్ఒగారు రికమెండ్ చేశారు. వారికి 7 ఎకరాల 38 సెంట్సులో వ్యవసాయం చేయాలన్నారు. అక్కడి గ్రామ పంచాయితీ సర్పంచ్‌గారు కన్‌స్ట్రక్షన్ కొరకు రికమండ్ చేశారు. అక్కడ చిన్న ఆశ్రమము, ఒక హాల్ కట్టడానికి పర్మిషన్ ఇచ్చారు. తద్వారా కలెక్టరుగారు ప్రత్యేకంగా దీనిపై ఎంక్వైరీ చేయాలని జాయింట్ ఇన్‌స్పెక్షన్‌కు పంపారు. ఆ రిపోర్ట్స్ సిసిఎల్ఎ వారికి పంపిన తరువాత అక్కడి నుండి ఫైనల్ రిపోర్టు అడిగారు. అది ఇంకా రాలేదు. జాయింట్ ఇన్‌స్పెక్షన్ వచ్చిన తరువాత యాక్షన్ తీసుకుంటాము. అది నిజంగా ప్రజాప్రాముఖ్యత లేని పక్షంలో దీనిపై యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ ఎం .మహీదర్ రెడ్డిః అధ్యక్షా, సాగునీటి చెరువును రికమెండ్ చేస్తే ఇచ్చే విధానం ఉందా? ప్రభుత్వం స్పష్టమైన జిఒ ఇచ్చారు. ఆక్రమణ చేయకూడదని ఉంది. గ్రామ సర్పంచ్‌కు ఇవ్వడానికి ఎవరు? స్థానిక ఎమ్ఆర్ఒకు ఏ మేరకు అధికారం ఉంది? చెరువు పోరంబోకు. దానిని ఎమ్ఆర్ఒ ఎలా ఇస్తాడు? ఇదేమి పద్ధతి? ఇటువంటి అధికారిపై చర్య తీసుకోరా? చెరువు ఈ విధంగా ఆక్రమణకు గురౌతుంటే అధికారులు ఏమి చేస్తున్నారు? వారు శాఖాపరమైన యాక్షన్ ఎందుకు తీసుకోలేదు?

శ్రీ ఎ.చంద్రశేఖర్ః ఎమ్ఆర్ఒ, ఆర్‌డిఒ, కలెక్టర్ లెవెల్ నుండి సిసిఎల్ఎ దగ్గరికి వచ్చింది. వారు జాయింట్ ఆన్‌స్పెక్షన్ చేసి రిపోర్టు అడిగారు. ఆ రిపోర్టు నేను తెప్పించుకొని కరెక్టుగా ఉంటే దానిని డెఫినెట్‌గా ఆపిద్దాము.

## చిత్తూరు పట్టణంలో త్రాగునీటి సరఫరా

ప్రశ్న నెం .110-బి(83-ఐ)

శ్రీ ఎ.ఎస్.మనోహర్ (చిత్తూరు)- గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచెస్తారాః

అ. చిత్తూరు పట్టణంలో శాశ్వతంగా త్రాగునీరు సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం 19-2-2004 తేదిన ఎం .ఎస్.నెం .44 జి.ఒ.ను జారి చేసిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే సదరు పథకం ఎప్పటి నుండి ప్రారంభమవుతుంది?

ఇ. చిత్తూరు పట్టణం చుట్టు ప్రక్కల ఇప్పటికి ఎటువంటి నది లేనందున ప్రభుత్వం ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు ఏమైనా చేపట్టిందా?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు (శ్రీ కోనేరు రంగారావు)ః**

అ. అవునండీ.

ఆ. ఈ సంవత్సరం చివరి నాటికి ఈ పథకాన్ని ప్రారంభించడమవుతుంది.

ఇ. లేదండీ.

శ్రీ ఎ.ఎస్.మనోహర్ః అధ్యక్షా, చిత్తూరు మున్సిపాలిటీలో గత 20 సంవత్సరాలుగా వర్షాలు లేకపోవడం వల్ల త్రాగునీటి సమస్య చాలా జటిలంగా ఉంది. మా జిల్లాను సెలెక్షన్ గ్రేడ్ మున్సిపాలిటీగా గత కొన్ని సంవత్సరాలుగా ఉంది. ఇక్కడ జనాభా ఒక లక్షా అరవై ఏడు మంది. ఈ చిత్తూరు పట్టణంలో బోర్లు వేసినా నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. వర్షాలు లేకపోవడం వల్ల 700 నుండి 1000 అడుగులు వేసినా నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. అందుకని వాటర్ ట్యాంక్సు ద్వారా వాట ర్ సప్లై చేస్తున్నారు. దూర ప్రాంతాలలో బోర్లు వేసి తీసుకు వస్తున్నారు. 50 లక్షల గ్యాలన్ల నీరు కావలసి వస్తే మనం 24.20 లక్షల గ్యాలన్లు మాత్రమే సప్లై చేస్తున్నాము. ఇంకా మనం 26 లక్షల గ్యాలన్ల నీటిని ప్రజలకు త్రాగునీరు సప్లై చేయవలసిన అవసరం ఉంది. దీని కోసం రోజుకు లక్ష రూపాయలు వాటర్ ట్యాంకర్ల కోసం, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంటుకు కడుతున్నాము. గత ప్రభుత్వంలో చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్టిఆర్ జలాశయం సంస్థాపన చేసి రు.67 కోట్లు ఖర్చు పెట్టి కట్టడం జరిగింది. మాకు అక్కడ నదులు లేకపోవడం వల్ల రెండు వంకలు కలిసిన ప్రాంతంలో కట్టిన ప్రాజెక్టుకు మూడు, నాలుగు సంవత్సరాలు నీళ్లు లేక ఖాళీగా ఉంది.

ఉ. 11.00

అందుకని తరువాత 30 కిలో మీటర్ల దూరంలో వున్న బంగారుపాలెంలో బోర్లు వేసి తీసుకురావాలని అనుకుంటే అక్కడి రైతాంగం అడ్డు చెప్పినందువలన ఆ ప్రాజెక్టును కంప్లీట్ చేయలేదు. ఆ పైప్లైన్ను కూడా అక్కడి నుండి తీసుకు రాలేకపోయింది. తరువాత ప్రభుత్వం ఈ మధ్యనే ఒక జీవోను ఇచ్చింది. జీవో యం.యస్. నెంబరు 44, తేది 19.2.2004 ప్రకారం 67 కోట్ల రూపాయలతో తెలుగు గంగ నుండి ఒక పైప్ లైన్ ద్వారా చిత్తూరు పట్టణానికి తీసుకురావాలని జీవో ఇవ్వడం జరిగింది. ఈ పైప్లైన్ను గాని తీసుకువస్తే తిరుపతి పట్టణానికి, చిత్తూరు పట్టణానికి సరిపోతుందనే ఉద్దేశ్యంతో ఒక జీవోను ఇవ్వడం జరిగింది. ఆ పైప్లైన్ ద్వారా 76 గ్రామాలకు నీటి సరఫరా ఇవ్వవచ్చు. దగ్గర, దగ్గర ఒక లక్షా ఇరవై వేల గ్రామాలలో వున్న

ప్రజానీకానికి త్రాగు నీటి సమస్య వుంది. కాబట్టి ఈ పైప్‌లైన్ త్వరగా తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వానికి వుంది. దీనికి సర్వే చేయడం జరిగింది కాబట్టి తొందరగా ఈ ప్రాజెక్టు కంప్లీట్ చేయాలని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, 1997లో ఒక ప్రాజెక్టు ప్రారంభించారు. ఆ ప్రాజెక్టు ఈ సంవత్సరం ఆఖరుకి డిశెంబరు నాటికి పుర్తవుతుంది. కాని ఆ ప్రాజెక్టు వల్ల తిరుపతి పట్టణానికి, చిత్తూరు పట్టణానికి ఏ విధమైనటువంటి ప్రయోజనం లేదు. 66 కోట్ల రూపాయలతో ఆ మంచినీటి సరఫరా ప్రాజెక్టును నిర్మాణం చేయడం జరుగుతుంది. దాని వల్ల కూడా ప్రయోజనం లేదని మరలా 2004వ సంవత్సరంలో మరొక ప్రాజెక్టు కట్టాలని మరలా ఒక జీవోను ఇస్యూ చేశారు. ఈ ప్రాజెక్టును 67 కోట్ల రూపాయలతో కట్టాలని, దాని వలన 77 గ్రామాలకు మరియు చిత్తూరు పట్టణానికి కూడా మంచి నీటి సరఫరా చేయాలని, అది శాశ్వితంగా సమస్య పరిష్కారం కావడానికి ఉపయోగపడుతుందనే ఆలోచనతో ఈ ప్రాజెక్టును కట్టాలని అనుకుంటున్నారు. కాని గౌరవసభ్యులు అడిగినట్లు ఈ ప్రాజెక్టు శాశ్విత పరిష్కారానికి ఉపయోగపడుతుంది గాని గ్రాంట్స్ కొరత వుంది. హడ్కో వారు ఈ ప్రాజెక్టుకు డబ్బులు ఇవ్వడానికి అవకాశం లేనందువల్ల ప్రభుత్వం స్వచ్ఛంద సేవా సంస్థలు, సత్యసాయి సంస్థ వారు గాని లేదా దేవాలయాల సంస్థల ద్వారా గాని నిధులను సమకూర్చుకొని ఈ ప్రాజెక్టును నిర్మాణం చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది.

శ్రీమతి గల్లా అరుణ కుమారి(చంద్రగిరి) : అధ్యక్షా, ఈ తెలుగుగంగ నీళ్లను చంద్రగిరి ద్వారా తీసుకువెళుతున్నారు. ఇంతకు ముందు కళ్యాణి డ్యాం కట్టి త్రాగునీటికి నీళ్లు ఇవ్వడం జరిగింది. చంద్రగిరి వాసులు ఎంతో త్యాగాలు చేశారు. అప్పటి ముఖ్యమంత్రి గారికి మేము ఎన్నో రిప్రజంటేషన్స్ ఇచ్చాము. కళ్యాణి డ్యాం కట్టినందువలన చంద్రగిరి, దాని చుట్టు ప్రక్కల 70 గ్రామాలలో కనీసం బోర్లు వేస్తే కూడా నీళ్లు లేకుండా, పర్కులేషన్ లేకుండా ఎండిపోయి ఎడారిలాగా కావడం జరిగింది. ఈ విషయంలో నేను చేప్పేదేమిటంటే తెలుగుగంగ నీరును చంద్రగిరి ద్వారానే చిత్తూరుకు తీసుకువెళుతున్నారు కాబట్టి చంద్రగిరికి తప్పనిసరిగా నీళ్లు కావాలి. చిత్తూరుకు, తిరుపతికి చంద్రగిరి ద్వారా నీళ్లు ఇచ్చే దానికి మాకు అభ్యంతరం లేదు కాని ఎవరైతే త్యాగాలు చేశారో, ఆ చంద్రగిరిలో త్రాగడానికి నీళ్లు లేనటువంటి పరిస్థితి వచ్చింది. చంద్రగిరి, దాని చుట్టుప్రక్కల గ్రామాలకు నీరు అందివ్వడానికి అప్పటి ముఖ్యమంత్రిగారు 11 కోట్ల రూపాయలతో ఎస్టిమేషన్ వేశారు. కాబట్టి చంద్రగిరి వాసులకు నీరు ఇవ్వాలని కోరుతున్నాము. తెలుగు గంగకు నీరు వెళ్లేటప్పుడు చంద్రగిరికి కూడా ఇచ్చి తరువాత చిత్తూరుకు తీసుకువెళ్లాలని మీ ద్వారా కోరుతున్నాను.

డాక్టర్ జి. కుతూహలమ్మ : అధ్యక్షా, చిత్తూరు పట్టణానికి త్రాగునీటి సమస్య పరిష్కారం కొరకు గతంలో యన్.టి.ఆర్. జలాశయం అనే కల్వకుంట ప్రాజెక్టు నా నియోజక వర్గములో వుంది. చిత్తూరుకు నీరు అందించడానికి కట్టిన ప్రాజెక్టు అది. 67 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాలని అనుకుంటున్నారని ఇప్పుడే మంత్రిగారు సెలవిచ్చారు. డబ్బులు అయితే ఖర్చు అవుతున్నాయి కాని చుక్క నీరు రావడం లేదు. అది కాంట్రాక్టర్లకు నీళ్లు అందిస్తుంది గాని జనాలకు గాని, త్రాగునీటికి అల్లాడే ప్రజలకు దాహార్తిని తీర్చే అవసరానికి మాత్రం ఉపయోగపడడం లేదు. దానికి అనుబంధంగా ఇప్పుడు మరలా 66 కోట్ల రూపాయలతో చిత్తూరు పట్టణానికి త్రాగునీటి కొరకు ఈ పథకం ఒకటి ప్రవేశపెడుతున్నారు. ఆ జీవో ఇస్యూ అయినదని అంటున్నారు. జీవో ఇస్యూ చేసే ముందు గవర్నమెంట్ దాని మీద ఎస్టిమేషన్ వేసినట్లు మాకు దాఖలాలు లేవు. దానిపైన ఒక్క పైసా కూడా శాంక్షన్ కాకుండా, చిత్తూరు పట్టణానికి త్రాగునీరు ఈ ప్రాజెక్టు ద్వారా ఇస్తామని మొన్న జరిగిన ఎలక్షన్స్‌లో చాలా పెద్దయెత్తున ప్రచారానికి మాత్రం ఉపయోగపడింది. సత్యసాయి ట్రస్ట్ ద్వారా చాలా భారీయెత్తున నీళ్లు ప్రవహిస్తాయని ఎన్నికల సమయంలో ప్రచారం చేయడం జరిగింది కాని ఇప్పుడు మంత్రిగారు దానికి డబ్బులు లేవని చెప్పడం జరిగింది. త్రాగునీరు ఇచ్చేదానికి ఎవరికీ ఏలాంటి అభ్యంతరం లేదు, ఇవ్వాలి. చిత్తూరు పట్టణంలో ఎప్పుడూ నీళ్ల కొరత వుంటుంది. వర్షాలు వచ్చినా, రాకపోయినా ఈ ప్రాజెక్టులు కట్టిన

తరువాత కూడా తీరే సదుపాయం కనిపించడం లేదు. డబ్బులు ఇచ్చే పని ప్రారంభించిన తరువాత ప్రజలకు హామీ ఇస్తే బాగుంటుందని మీద్వారా తెలియజేసుకుంటున్నాను.

శ్రీ ఎ.యస్. మనోహర్ : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లుగా ఈ పైప్ లైన్ ద్వారా నీరు తీసుకొని వస్తే చిత్తూరు పట్టణానికి చంద్రగిరిలో వున్న ముఖ్యమైన మండల హెడ్‌క్వార్టర్స్ ఉదాహరణకు చంద్రగిరి, పాకాల, పూతలపట్టు గ్రామాలకు అన్నిటికీ కూడా నీరు తీసుకువచ్చే అవకాశాలు చాలా వున్నాయి. అయితే ఇంతకు ముందు ఈ యన్.టి.ఆర్. జలాశయానికి నీళ్లు రావడం కోసం కౌండిన్య ప్రాజెక్టు కూడా డైవర్షన్ తీసుకురావడం జరిగింది. దానికి ఆ రోజులలోనే సుమారు 4,5 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. అదింకా కంప్లీట్ కాలేదు. అవి కర్నాటక నుండి రావలసిన నీళ్లు. అక్కడ అంతా చెక్ డ్యాంలు కట్టారు. అక్కడ వర్షాలు పడినా, క్యాచ్‌మెంట్ ఏరియాలలో వర్షం పడినా కూడా ఈ ప్రాజెక్టుకు నీళ్లు వచ్చే అవకాశాలు వున్నాయి. కాబట్టి కౌండిన్య ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, గౌరవసభ్యురాలు అరుణ గారు అడిగినటువంటి సమస్య చంద్రగిరి కూడా ఈ 77 గ్రామాలలో ఇంక్లూడ్ అయినది. ఇది దాదాపు 66 కిలో మీటర్ల పొడవున కళ్యాణి డ్యాం నుండి ఈ పైప్‌లైన్ వేయవలసిన అవసరముంది. దానికి కావలసినటువంటి కార్యక్రమం మార్చి నాటికి అన్ని ఇన్వెస్టిగేషన్స్, డీటైల్డ్ రిపోర్టు తయారుచేసి తప్పకుండా తొందరగా శాశ్వత పరిష్కారానికి ఈ ప్రాజెక్టు పని ప్రారంభిస్తామని చెప్పి గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

MR. SPEAKER : All the papers are deemed to have been laid.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

1. 19th Annual Report of A.P.State Housing Corpn. Ltd., for 97-98:

"A copy of the 19th Annual Report of Andhra Pradesh State Housing Corporation Limited for the year 1997-98 as required under Section 619-A (3) of the Companies Act, 1956."

2. Notification issued in G.O Rt. No.215, I & C Dept., dt. 20.3.04:

"A copy of the Notification issued in G.O Rt. No. 215, Industries & Commerce (Tex.) Department dated 20.3.2004 as required under Section 3 of the Andhra Pradesh Relief Undertaking (Special Provision) Act, 1971."

3. 28th Annual Report of A.P. Fisheries Corpn. , Ltd for 2002-03:

"A copy of the 28th Annual Report of Andhra Pradesh Fisheries Corporation Limited for the year 2002-2003 as required under Section 619-A of the Companies Act, 1956."

MR. SPEAKER: Now, Zero-Hour.

## జీరో అవర్

శ్రీ జి.యస్.యస్. శివాజి : అధ్యక్షా, నిన్ననే ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వ సహకార పరిశ్రమల ప్రైవేటీకరణపై వచ్చిన ప్రశ్నకు గౌరవ మంత్రిగారు రామకృష్ణ గారు సమాధానం చెప్పారు. ఈ సమాధానం ఉత్తమ సమాధానమని ఒక దినపత్రికలలో రావడం జరిగింది. ఇటువంటి క్రెడిట్‌ను మంత్రిగారు దక్కించుకున్నారు.

MR. SPEAKER : He is making a note.

SRI G. S.S. SIVAJI : Just I will repeat one word. అధ్యక్షా, ఇటువంటి క్రెడిట్‌ను దక్కించుకున్న మంత్రి గారి సమాధానంలో సహకార పరిశ్రమల ప్రైవేటీకరణను పరిశీలించేందుకు సబ్ కమిటీని నియమిస్తామని, అన్ని రాజకీయ పక్షాల సలహాలను తీసుకుంటామని చాలా స్పష్టంగా చెప్పారు.

ఉ.11.10

అయితే వారు సమాధానం చెప్పిన 24 గంటల లోపలే ఈరోజు పత్రికల్లో ఒక న్యూస్ ఐటమ్ వచ్చింది. దాని ప్రకారం కడప జిల్లాలో మూతపడిన చక్కెర కర్మాగారాన్ని చెన్నయ్‌కి చెందిన సాగర్ సుగర్స్‌కు ప్రభుత్వం అప్పగింతలు చేసినట్లుగా వచ్చింది అధ్యక్షా. ఈ కర్మాగారానికి రు. 40 కోట్ల విలువైన ఆస్థులు వున్నాయి. అదేవిధంగా 500 ఎకరాల భూములు కూడా వున్నాయి. మూతపడిన పరిశ్రమలను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం చేసిన విషయం తమకు తెలిసిందే. ఈ ఫ్యాక్టరీని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించిన విషయంలో ఆలోచించవలసిన అవసరం వుంది. కడప జిల్లా వ్యవహారం కాబట్టి ఈ విషయం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ వ్యవహారంలో వాస్తవం ఎంత? ఈ వ్యవహారం జరిగి వుంటే ముఖ్యమంత్రిగారి ఆమోదంతో జరిగిందా, లేదా? టెరమ్స్ అండ్ కండిషన్స్‌ను సభముందు వుంచవలసిన అవసరం వుంది. మినిష్టర్ గారు చెప్పిన 24 గంటల లోపలే ఈవిధంగా జరిగింది. మీ రూలింగ్ ప్రకారం మూడు రోజుల్లో సమాధానం రావలసి వుండగా రావడంలేదు. కడప జిల్లా వ్యవహారం కాబట్టి యింకా ముందే తెలియజేస్తే బాగుంటుందని మీ ద్వారా సూచిస్తున్నాను. వారు ఎలాంగ్ విత్ టెరమ్స్ అండ్ కండిషన్స్ స్టేట్‌మెంట్ చేస్తే బాగుంటుంది.

SRI KONATHALA RAMAKRISHNA: Sir, I have noted down the issue. I will get back to the Hon'ble Member shortly.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఇది రెవిన్యూ మంత్రిగారికి సంబంధించిన విషయం. వారు సభలో లేరు. మీరు చెప్పినట్లుగా మూడు రోజులకు ఆన్సర్స్ రావడం లేదు. తమరి ఆదేశాలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. గతంలో లాగానే యిప్పుడు కూడా అవుతే ఎలా? తమ ద్వారా ఒక విషయం మనవి చేస్తున్నాను. 55 వేలమంది గ్రామసేవకులకు సంబంధించిన తీవ్రమైన ఆందోళనతో కూడిన సమస్య యిది. పార్ట్ టైమ్ అనే ముద్దుపేరు పెట్టి వీరికి రు. 900 మాత్రమే నెలకు యిస్తున్నారు. గ్రామానికి ఎవరు ఏ టైమ్‌లో వచ్చినా వీరు వుండాలి. వుండకపోతే అప్పట్లో దెబ్బలు, యిప్పుడు చీవాట్లు పడుతున్నాయి. గతంలో పోరాటాలు చేశారు. అయినప్పటికి వారి వేతనంలో కానివ్వండి, ప్రమోషన్ విషయంలో కానివ్వండి మార్పులు రాలేదు. ఈ 55 వేలమందిలో 98 శాతం వరకు యస్‌సి, యస్‌టి, బిసిలు వున్నారు. వీరి విషయంలో గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం ఖచ్చితంగా చొరవ తీసుకొని చేస్తుందని వారు భావిస్తున్నారు. ఆ మేరకు అనేక వాగ్దానాలు కూడా చేశారు. ఒకసారి సభలో మా ప్రభుత్వం వచ్చిన తరువాత చేస్తామని కూడా చెప్పారు. మేము మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ఉలుకు, పలుకు లేదు. వీరు యిబ్బందులకు గురియగుచున్నారు. విఏవోలు అప్పట్లో గ్రామ పట్వారీలుగా, పటేల్‌గా వుండేవారు. వీరికి ఫుల్ టైమ్ శాలరీ యిచ్చి ఇతరత్రా ఆబ్జార్బ్ చేస్తున్నారు. యస్‌సి, యస్‌టి, బిసిల విషయంలో వివక్ష చూపిన పెద్దలు గత ప్రభుత్వంలో వున్నారు. ఈ ప్రభుత్వం ఏ దారిలో పోతోందో అర్థం కావడంలేదు. నేను సూటిగా చెబుతున్నాను. నా మైక్ ఆపుచేసే పరిస్థితి వస్తే, నా గొంతు నొక్కే పరిస్థితి వచ్చినట్లవుతుంది. ఐ యాం ఎక్స్‌ట్రీమ్లీ సారీ ఫర్ ఇట్. సమస్య తీవ్రత అటువంటిది. విఏవో లకు కల్పించిన పరిస్థితులను గ్రామ సేవకులకు కూడా కల్పించవలసిందిగా కోరుతున్నాను. వీరిలో అర్హత కలిగిన వారికి గ్రామ కార్యదర్శులుగా యివ్వవలసిందిగా కోరుతున్నాను. వారు విలేజ్ రికార్డులు కూడా మెయిన్‌టెయిన్ చేస్తున్నారు. పహానీలు వ్రాస్తున్నారు, అన్ని పనులు చేస్తున్నారు. ఈ ప్రభుత్వం ఖచ్చితంగా సెట్ రైట్ చేయవలసిన అవసరం వుంది. వారు డ్యూటీలో చనిపోతే వారి కుటుంబ సభ్యులకు కంపేషనరీ గ్రౌండ్స్ మీద అపాయింట్‌మెంట్స్ యివ్వడంలేదు. 2/ 94 యాక్ట్ ఒకటి వుంది. కృష్ణా, ప్రకాశం జిల్లాలలో గ్రామ సేవకులను తొలగించారు. వీరిని తీసుకునే ప్రయత్నం వుందా, లేదా? కర్నూలు జిల్లాలో

నీరుడుగాళ్లకు వేతనాలు యిస్తారా, లేదా? వారు రు. 2600కి వేతనం పెంచమంటున్నారు. కనీస వేతనాలు అమలుచేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. రెవిన్యూ మంత్రిగారు లేనందున ఆర్థిక మంత్రిగారు రియాక్ట్ కావలసిన అవసరం వుంది. గ్రామసేవకులు గ్రామాల్లో ఊడిగం చేస్తున్నారు. వీరి విషయంలో ప్రభుత్వం లిబరల్‌గా వుండాలని మనవిచేస్తున్నాను.

SRI KONATHALA RAMAKRISHNA: I have noted down. I will get back to the Hon'ble Member.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్(దేవరకొండ): అధ్యక్షా, ఇది హైయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన సమస్య. డిగ్రీ, జూనియర్ కళాశాలలు మొదలై దాదాపు 15 రోజులు కావస్తున్నా , కాలేజెస్‌లో విద్యార్థులకు సీట్స్ లేక అనేక యిబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్ట్ లెక్చరర్స్‌ను సెప్టెంబర్‌లో తీసుకునే విధానం గత సంవత్సరం నుండి కొనసాగుతోంది. మన రాష్ట్రంలోని కాంట్రాక్ట్ లెక్చరర్స్ ధర్నాలు నిర్వహిస్తున్నారు. గతంలో గౌరవ ముఖ్యమంత్రిగారు, అదేవిధంగా విద్యాశాఖమంత్రిగారు కూడా హామీ యిచ్చారు, రెన్యూ చేస్తామని. కానీ యింతవరకు రెన్యూ చేయలేదు. వారిని తీసుకునే సరికి సెప్టెంబర్ మాసం చెరిసగం అవుతుంది. పిల్లలందరూ చక్కగా చదువుకోవాలని ఆశిస్తున్నారు. లెక్చరర్స్ లేక విద్యార్థులు చదువులో వెనుకబడుతున్నారు. ప్రభుత్వ కళాశాలలలో వున్న విద్యార్థులకు అనేక సమస్యలు వున్నాయి. మా దేవరకొండ నియోజకవర్గంలో ఒకే డిగ్రీ కళాశాల వుంది. అక్కడ బిఏ, బికాం, బియస్‌సి వున్నాయి. బిఏలో 60 సీట్లు, బికాంలో 60 సీట్లు, బియస్‌సిలో 30 సీట్లు మాత్రమే ప్రభుత్వం ప్రకటించింది.బిఏలో 360, బికాంలో 250, బియస్‌సిలో 200 అప్లికేషన్స్ వచ్చాయి. ప్రభుత్వ కళాశాలలలో సీట్స్ పెంచే విషయంలో గత ప్రభుత్వం గత సంవత్సరం ఒక జీవో యిచ్చింది. ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన కాలేజెస్‌కు సంబంధించి ప్రతి గ్రూప్‌కు రు. 5 వేలు పే చేస్తే 40 శాతం వరకు సీట్స్ పెంచడానికి అవకాశం వుందని విసి గారు చెప్పారు. ప్రభుత్వ కళాశాలలలో రు. 5000 ఎక్కడి నుండి చెల్లించాలి? ప్రభుత్వ కళాశాలల్లో లెక్చరర్స్ కాని, ప్రిన్సిపాల్ కాని విద్యార్థుల నుండి వసూలు చేయడానికి వీలులేదు. విద్యార్థులు రోడ్ల మీద తిరుగుతున్నారు. గ్రూప్‌కు రు. 5000 చొప్పున చెల్లించవలసిన అవసరం వుంది. విద్యార్థుల నుండి మాత్రం తీసుకోవద్దు. యూనివర్సిటీ నుండి స్పష్టమైన హామీ లేదు. పిల్లలు యిబ్బందులు పడుతున్నారు. మా నియోజకవర్గంలోని కాలేజ్‌లో బియస్‌సి, యంఇసియస్ కోర్స్ వుంది. దేవరకొండ వెనుకబడిన ట్రైబల్ ప్రాంతం . ఈ కోర్స్ చదవడానికి ఎవరూ యింటరెస్ట్ చూపించడం లేదు.

శ్రీ డి.యస్. రెడ్యానాయక్: వివరాలు నోట్ చేసుకున్నాను. హైయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టర్ గారికి అందజేస్తాను.

శ్రీ పి . బోస్(రామచంద్రాపురం): అధ్యక్షా, ఇది ఆర్థిక శాఖ మంత్రిగారికి సంబంధించిన విషయం . మా నియోజకవర్గంలోని కె.గంగవరం మండలంలోని కోళ్ల గ్రామంలో రాత్రి పూట విద్యుత్ తీగలు తెగి ఇంటిమీద పడి భార్యాభర్తలు యిరువురు – పలివెల ఏసురత్నం, నాగమణి – చనిపోయారు. కోస్తా జిల్లాలలో తుఫానులు తరచు వస్తాయి. ఈ ప్రాంతాలలో విద్యుత్ వైర్స్ తెగి తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. రామచంద్రాపురం మండలంలోని అంబికావల్లి గ్రామంలో నివాస ప్రాంతంలో 11 కెవి వైర్స్ పోతున్నాయి. షిఫ్ట్ చేయమని అడుగుతే షిఫ్టింగ్ ఛార్జెస్ పే చేయండని అంటున్నారు. పంచాయతీలు షిఫ్టింగ్ ఛార్జెస్ పే చేసే పరిస్థితిలో లేవు. అటువంటివి ఐడెంటిఫై చేసి, రోడ్‌సైడ్ వెళ్లే విధంగా , పంచాయతీలు భరించే అవసరంలేకుండా వుండే విధంగా ఆదేశాలు యివ్వవలసిందిగా కోరుతున్నాను. చనిపోయిన కుటుంబాన్ని ఆదుకోవాలి. వారికి ఐదుగురు పిల్లలు. వారికి జీవనాధారం లేదు. ఆపద్బంధు పథకం క్రింద వారికి సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి.యస్. రెడ్యానాయక్: అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి అందజేస్తాను.

ఉ.11.20

శ్రీ డి. శ్రీనివాసరావు(చెన్నూరు): అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రభుత్వ ఆసుపత్రులలో బడుగు, బలహీన, పేద వర్గాలకు యూజర్ ఛార్జెస్ రద్దుచేయడం వల్ల ప్రజలు హర్షిస్తున్నారు. తెలంగాణాలో వున్నటువంటి గాంధీ హాస్పిటల్, ఉస్మానియా హాస్పిటల్, వరంగల్‌లోని యంజెయం హాస్పిటల్స్‌లో తగిన సిబ్బంది లేరు. ముఖ్యంగా వరంగల్‌లోని యంజెయం హాస్పిటల్ తెలంగాణాలోని నాలుగు జిల్లాలకు కేంద్రమైన పెద్ద హాస్పిటల్. 3.6.04 తేదీనాడు 17 విభాగాలలోని 78 మందిని తొలగిస్తూ హాస్పిటల్ సూపరింటెండెంట్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎమర్జన్సీ విభాగాల్లో సిటి శ్కానింగ్,ఇసిజి, ఒపిలోని యూనిట్స్‌లోని మొత్తం ఎంప్లాయీస్ లేకపోవడం వల్ల ప్రజలు అసౌకర్యానికి గురియగుచున్నారు. అసిస్టెంట్స్, కాంపౌండర్స్, ఆపరేటర్స్, ఎలక్ట్రీషియన్స్, ప్లంబర్స్ మొదలైన అనేకరకాల వారు వున్నారు. 690 బెడెడ్ హాస్పిటల్ నుండి 1000 బెడెడ్ హాస్పిటల్‌గా గత ప్రభుత్వం అప్‌గ్రేడేషన్ యిచ్చింది కాని సిబ్బందిని యివ్వలేదు. అందువలన ఈ కొరత ఏర్పడింది. జీవో నంబర్ 163 ద్వారా గవర్నమెంట్ యూజర్ ఛార్జెస్ తీసివేస్తూ, జీవో లోని పేరా మూడులో "Government will, however, provide necessary funds to the hospitals on annual basis to meet the purposes for which the user charges were being utilised" అని యిచ్చారు. ప్రభుత్వం క్లియర్‌గా ఉత్తర్వులు యిచ్చింది. యూజర్ ఛార్జెస్ రద్దు చేసినందువల్ల హాస్పిటల్స్‌లో ఆర్థిక యిబ్బందులు వస్తే , ప్రభుత్వానికి సమాచారం తెలుపుతే పాజిటివ్‌గా స్పందించడానికి సిద్ధంగా వున్నట్లు ఉత్తర్వులలో వుంది. కానీ వరంగల్‌లోని యంజెయం హాస్పిటల్‌లో పనిచేస్తున్న చదువుకున్న యువత రోడ్ల మీద టెంట్స్ వేసుకొని నిరాహార దీక్ష చేస్తున్న సందర్భం వుంది. అదే విధంగా, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులలో కూడా యిదేవిధంగా జరుగుతున్నట్లుగా దృష్టికి వచ్చింది. దయచేసి సంబంధిత హాస్పిటల్ సూపరింటెండెంట్‌కు, జిల్లా కలెక్టర్‌కు, సంబంధిత అధికారులకు ఆదేశాలు యిచ్చి , ఆ ఎంప్లాయీస్‌ను కంటిన్యూ చేయవలసిందిగా, ప్రజలు ఎదుర్కొంటున్న యిబ్బందులను పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా ఆయుర్వేదం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియో, అల్లోపతి, ఈ డిపార్ట్‌మెంట్స్‌లో కాంట్రాక్ట్ బేసిస్‌లో పనిచేస్తున్న డాక్టర్స్ వున్నారు. వారిని రెగ్యులరైజ్ చేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: నోట్ చేసుకున్నాను. తగు సమాధానం వ్రాసి పంపిస్తాము.

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): Hon'ble Speaker Sir, this issue is regarding modernisation of slaughter houses in the City of Hyderabad. The City had five slaughter houses at Goulipura, Jiyaguda, Amberpet, Ramnuspur and new Boyiguda, Secunderabad. All of them are closed because of the judgment given by the Division Bench of Hon'ble High Court of Andhra Pradesh on 26.6.2003. The High Court also gave a direction to the Government to close down all the slaughter houses by 31.12.2003 and they were closed down. Due to the closure of the slaughter houses, all the people working in those houses are facing very hardship because they are operating from one slaughter house at Chengicherla. It is more than 20 km away from the City limits. They are to go in the later or early part of the morning and while getting meat they are facing lot of hardship and so many accidents are taking place. Sir, the Hon'ble High Court, in the last paragraph of its judgement stated that it is submitted that there was a proposal pending before the Government for allowing some of the persons of slaughter houses to continue the work, provided they are modernised and do not create any pollution. Sir, through you I would like to bring to the notice of the Government that 90% of the people linked with the slaughter houses belong to poor minority communities. We also have our Hindu brothers working there. My request to the Government through you is that Pollution Control Board has already given a certificate to the slaughter houses in new Boiguda, Amberpet and Jiyaguda. It is laid down in the Act that it is obligatory on the part of the Corporation to acquire, maintain and regulate the slaughter houses. They have to modernise these four slaughter houses, i.e., one sheep and goat slaughter house in the new City, one cattle slaughter house in new City and one sheep and goat slaughter house in the Old city and one cattle slaughter house in the Old City. Every year the Municipal Corporation of Hyderabad collects around Rs.1 crore as slaughter fees. I request the Hon'ble Minister for Municipal Administration to please call for a meeting of all the sitting MLAs with all the concerned officials like Principal Secretary, Municipal Administration, Principal Secretary, Animal Husbandry, Principal Secretary, Pollution Control Board, Commissioner of Municipal Corporaton of Hyderabad.

سب سے زیادہ مسلمان اس پیشے سے وابستہ ہیں ۔ اس پیشے سے اقلیتی طبقے کے تقریبا ایک لاکھ افراد کے خاندان وابستہ ہیں ۔ میں آپ کے ذریعہ حکومت سے درخواست کرتا ہوں کہ سٹی ایم۔ایل۔ایز پولیس عہدیداروں کی اور بلدیہ کے عہدیداروں کی ایک میٹنگ طلب کریں جس کے لئے ہم کافی مشکور ہونگے ۔

SRI S.VIJAYARAMA RAJU: Sir, I have noted down all the contents. I will convey the matter to the concerned Minister.

శ్రీమతి వి. సునీత లక్ష్మారెడ్డి: నర్సపూర్ నియోజకవర్గంలోని వైద్య విధాన పరిషత్ హాస్పిటల్ సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రతి పేద వానికి వైద్యం అందించాలనే ఆలోచనతో యూజర్ ఛార్జెస్ రద్దు చేసిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి నర్సపూర్ నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా నియోజకవర్గంలో వైద్య విధాన పరిషత్ వారి 30 పడకల హాస్పిటల్ వుంది. ఇక్కడి రోగులకు తగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల అనేక యిబ్బందులకు గురి అవుతున్న పరిస్థితి వుంది. ఈ హాస్పిటల్ హైదరాబాద్-బోధన్ రోడ్‌పైన నర్సపూర్ హెడ్‌క్వార్టర్స్‌లో వుంది. ఇక్కడికి ఎక్కువగా యాక్సిడెంట్ కేసెస్ వస్తున్నాయి. ఇక్కడ బ్లడ్ బ్యాంక్ లేకపోవడం వల్ల అందుబాటులో రక్తంలేక ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు వున్నాయి.

ఉ 11.30

అదే విధంగా యాక్సిడెంట్స్‌లో సివియర్ ఇంజురీస్ అయిన వారికి first aid చేసి సిటీకి తరలించాలంటే అక్కడ అంబులెన్స్ సౌకర్యం లేక చాలా మంది మరణిస్తున్నారు. కాబట్టి అక్కడ వెంటనే అంబులెన్స్‌ను ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా పేషెంట్స్‌కు తగినట్లుగా స్టాఫ్ లేరు. చాలా వేకెన్సీస్ ఉన్నాయి. ఆ వేకెన్సీస్ వెంటనే ఫిలప్ చేయాలని కోరుతున్నాను. అక్కడ డెప్యూటీ సివిల్ సర్జన్స్, సివిల్ సర్జన్స్ లేకపోవడం వల్ల పోస్ట్‌మార్టమ్ కేసెస్ అన్నీ కూడా సంగారెడ్డి హెడ్ క్వార్టర్స్‌కు పంపించవలసిన అవసరం వస్తున్నది. కాబట్టి ఉన్న వేకెన్సీస్‌ను ఫిలప్ చేయవలసిందిగా నేను కోరుతున్నాను. అదే విధంగా ఇది మండల హెడ్‌క్వార్టర్సులో ఉండడం మూలాన అక్కడ వేరే పి.హెచ్.సి లు లేక రోగుల రద్దీ రోజు రోజుకు పెరుగుతున్నది. ఇన్ పేషెంట్స్ కాని, పేషెంట్స్ కాని రోజుకు 476 మంది వస్తున్నారు. నెలకు సుమారు 10 వేల మంది వస్తున్నారు. అందుచేత అక్కడున్న 30 బెడెడ్ హాస్పిటల్‌ను 50 బెడెడ్ హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేయాలని ఈ సమస్యలను వెంటనే తీర్చాలని కోరుతున్నాను. రోగులతోబాటు అక్కడకు వస్తున్న అటెండెంట్స్‌కు సరైన సౌకర్యం కల్పించవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- నోట్ చేసుకున్నాను. వారికి తెలియజేస్తాను.

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు) (నెప్రూ):- అధ్యక్షా, ఇది నాగార్జున సాగర్ లెఫ్ట్ అండ్ రైట్ కెనాల్ కృష్ణా డెల్టా ప్రాంతం మొత్తం కూడా చాలా ఆందోళన కరమైన పరిస్థితిలో ఉంది. తాగడానికి నీళ్లు కూడా లేని పరిస్థితిలో ఉన్నాము. గత మూడు సంవత్సరాలుగా జరుగుతున్న కరవు పరిస్థితుల వల్ల కాని, దానికన్నా ఎక్కువగా ఈ సంవత్సరం చాలా ఘోరంగా బోర్ వాటర్స్ పోయాయి. బోర్స్ ఎండిపోయి వాటర్ లేకుండా తాగడానికి నీళ్లు లేని పరిస్థితిలో ఉన్నాము. గౌరవ ముఖ్యమంత్రి గారు ఉన్న పరిస్థితులను గమనించి కర్నాటక ముఖ్యమంత్రి గారితో మాట్లాడినట్లు, తద్వారా లక్ష్మయ్య గారు వెళ్లి రిప్రజెంట్ చేసినట్లుగా దానిపైన పాజిటివ్ ఆన్సర్ వచ్చినట్లుగా తెలిసింది. ఇప్పుడున్న పరిస్థితులలో తాగడానికి నీళ్లు ఇవ్వకపోతే ప్రజలలో చాలా ఆందోళన ఉంది. గుక్కెడు నీళ్ల కోసం మైళ్ల దూరం పోవలసి వస్తున్నది. మంత్రి గారు కర్నాటక వెళ్లారు కాబట్టి అక్కడ ఉన్న పరిస్థితుల పైన స్టేట్‌మెంట్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ప్రజానీకం ఎంతో ఆందోళన కరంగా ఉన్నారని అంతకు ముందు సీప్ బెడ్స్ గురించి అడిగాము. తాగడానికి నీళ్లు అడిగాము. ఇటువంటి పరిస్థితులలో మంత్రి గారు ఒక స్టేట్‌మెంట్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. లక్ష్మయ్య:- గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశం ప్రభుత్వం పరిశీలిస్తుంది.

MR. SPEAKER: Now Tea Break for 10 minutes.

(టీ విరామం కొరకు సభ ఉదయం 11.35 గంటలకు వాయిదా పడినది)

(టీ విరామం తరువాత సభ తిరిగి ఉదయం 11.45 గంటలకు ప్రారంభమైనది)
(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమము

డా.ఎన్. జనార్ధన రెడ్డి(నాగర్ కర్నూలు):- అధ్యక్షా, నిన్న సంఘీలో --

MR. SPEAKER : The issue has been closed.

డా.ఎన్. జనార్ధన రెడ్డి:- అధ్యక్షా, గవర్నమెంటు సమాధానం చెప్పిన దాని పైన మా అసంతృప్తి తెలియజేస్తూ ప్రొటెస్ట్ చేయడానికి కూడా మీరు మాకు అవకాశం ఇవ్వలేదు. గవర్నమెంట్ సమాధానం చెప్పాలి కదా.

MR. SPEAKER : The issue has been closed. Government has already gave its reply. The debate is over.

డా.ఎన్. జనార్ధన రెడ్డి:- అధ్యక్షా, ఒక్క నిముషం మాట్లాడతాను. అవకాశం ఇవ్వండి.

అధ్యక్షా, కార్మిక శాఖా మంత్రి గారు ఇచ్చిన సమధానానికి ఏ ఒక్క సభ్యుడైనా సంతృప్తి చెందారా? అడగండి.

మిస్టర్ స్పీకర్:- ఆ ఇస్యూ అయిపోయింది. మీరు వేరే ఫారమ్‌లో రండి. అవకాశం ఇస్తాను.

డా.ఎన్. జనార్ధన రెడ్డి:- అధ్యక్షా, 304 కన్నా వేరే ఫారమ్ ఉంటుందా? వేరే ఫారమ్ అంటే ఇంకా ఏముంటుంది?

ఉ.11.50

మిస్టర్ స్పీకర్: జనార్ధన రెడ్డి గారు నిన్న 304లో మీరు అడిగారు. మీరు అడగవలసింది అడిగారు, వారు చెప్పవలసింది చెప్పారు తరువాత we have gone into the agenda. The issue was closed. Now, I request the Minister for Finance and Legislative Affairs to move the Statutory Resolution.

(తెలుగుదేశం పార్టీ సభ్యుడైన డా.ఎన్. జనార్ధన రెడ్డిచే అంతరాయం)

You are a senior Member. మీకు రూల్స్, ప్రొసీజర్స్ అన్ని తెలుసు. అయినా ఈ విధంగా సభ సగంలో ఉన్న తరువాత నిన్నటి ఇష్యూ మీద ఈ రోజు మాట్లాడతాం అంటే ఎట్లా? నిన్నడిది అయిపోయింది. The issue was discussed for reasonably long time. We have gone into the agenda. I have requested the Minister for Finance and Legislative Affairs to move the Statutory Resolution. You cannot go on like this. Please take your seats.

డా.ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, వేలాది మంది బాల కార్మికులకు సంబంధించిన ఇష్యూ ఇది.

MR. SPEAKER: Please take your seat, you are a senior Member. This is not the way to bring the issue to the notice of the House. You have raised the issue under Rule 304. The matter was

discussed and the government gave reply to it. We have gone into the agenda. ఇశ్యూ నిన్న క్లోజ్ అయింది. Now, we are going to take up the Statutory Resolution. మీరు కూర్చోండి. ఇది పద్ధతి కాదండి. మీరంతా సీనియర్ సభ్యులు. నిన్న చర్చించారు. నిన్న అనేక సంధర్భాలలో మీకు సమయం వచ్చినప్పుడు చర్చించారు. మీరు అడగవలసింది అడిగారు. వారు చెప్పవలసింది చెప్పారు.

(అంతరాయం)

ఇది పద్ధతి కాదండి. This is not proper. I will not allow. సగం ఎజెండా పూర్తయిన తరువాత ఇప్పుడు వచ్చి నిన్నటిది ఏమయిందంటే ఎట్లా అండి? ఇది పద్ధతి కాదు. ప్లీజ్ మీరు కూర్చోండి.

డా.ఎన్.జనార్ధన రెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు వస్తారు.

MR. SPEAKER: Please take your seats. This is not the way. అందరూ హౌస్‌కి వస్తారండి. ప్లీజ్ కూర్చోండి. మీకు పద్ధతి, ప్రొసీజర్స్ అన్ని తెలుసు. You are not allowed Janardhan Reddy garu. Please take your seat.

డా. ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, మనం యాక్ట్స్ తయారుచేసుకున్నాం. There is total violation of the Act.

MR. SPEAKER: You were given ample time yesterday. మీరు చెప్పిందే రిపీట్ చేస్తున్నారు. You have said whatever you want and whatever the government wanted to say was replied by the government. ఇటు వైపు నుండి అటు వైపు నుండి నిన్న సుధీర్ఘమైన చర్చ జరిగింది. మీరు చెప్పవలసింది మీరు చెప్పారు. తరువాత ఇశ్యూ క్లోస్ అయింది. I cannot go into that again. మీరు అడిగే పద్ధతి సరైనది కాదు. Please take your seat. This is not allowed. This is a very bad practice. పార్లమెంటరీ ప్రాక్టీసెస్ మనం పాటించాలి. సీనియర్ సభ్యులై ఉండి సభా సమయం సగం అయిన తరువాత ఈ విధంగా మళ్లీ నిన్నటి ఇశ్యూ రెయిజ్ చేస్తాం అంటే ఎట్లా అండి? This is very bad practice. You are a senior member. The issue has been thoroughly debated yesterday. మీరు అడగవలసింది అడిగారు, వారు చెప్పవలసింది చెప్పారు. ఇశ్యూ క్లోస్ అయిన తరువాత ఫ్రంట్ చెంబర్‌లో కూర్చొని ఈ ఫార్మ్‌లో రావడం మంచి పద్ధతి కాదు. I am sorry to comment. You should not create such precedent. ప్లీజ్ కూర్చోండి.

(అంతరాయం)

జనార్ధన రెడ్డి గారు If you are not satisfied, please come in a different form. మళ్లీ డిమాండ్స్ మనకి ఉన్నాయి. దాంట్లో మీరు మాట్లాడండి. When I called the Minister for Finance and Legislative Affairs to move the Statutory Resolution -- వారు రిజల్యూషన్ మూవ్ చేసే సమయంలో ఈ విధంగా మధ్యలో రావడం మంచిది కాదు. I have asked the Minister for Finance and Legislative Affairs to move the Resolution. ప్లీజ్ కూర్చోండి. I have asked him to move it. వారిని నా అనుమతితో మూవ్ చేయమని చెప్పారు. వారు మూవ్ చేస్తారు. This is not a good practice. జనార్ధన రెడ్డి గారు మీరు కూర్చోండి.

డా.ఎన్. జనార్ధన రెడ్డి: ఈరోజు ముఖ్యమంత్రి గారు ఉన్నారు.

మిస్టర్ స్పీకర్: జనార్ధన రెడ్డి గారు, పార్లమెంటరీ ప్రాక్టీసెస్ మీకు తెలుసా! Are you aware of the parliamentary practice? You are a senior member. I have been very clear, you can come in a different form. మీరు వేరే పద్ధతిలో రండి. సభ మధ్యలో నిన్నటిది మాట్లాడతాం అంటే అది మంచిది కాదు. This is not good. దయచేసి కూర్చోండి. I have asked the Minister to move the Resolution. రిసల్యూషన్ తరువాత I will look into your issue. తరువాత మీరు వచ్చి నన్ను కలవండి. I will find a way out for you. **మీకు** పరిష్కారం చెబుతాను. మీరు ప్రభుత్వం జవాబుతో సంతృప్తి పొందకపోతే నన్ను కలవండి, ఏ రూపంలో రావాలనేది నేను మీకు సలహా ఇస్తాను. దయచేసి కూర్చోండి. రిసల్యూషన్‌ని మినిస్టర్ గారు మూవ్ చేస్తారు. This is an important resolution. This is a Statutory Resolution. మీరు కూర్చోండి.

డా.ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, మీరు మా మొర ఆలకించాలి.

MR. SPEAKER: This is not a good practice. Yesterday, I gave you ample time. నిన్న చాలా సమయం ఇచ్చాను.

డా.ఎన్. జనార్ధన రెడ్డి: నిన్న హౌస్ అడ్జర్న్ చేసారు.

మిస్టర్ స్పీకర్: ఏదో సమయానికి హౌస్ అడ్జర్న్ చేయాలి కదండి. మ. 1.30 కి అయ్యేది 2.30 తరువాత అయ్యింది. It is a clear indication that you were given ample time and opportunity. మీకు సమాధానం రాకపోతే, వేరే విధానాలు ఉన్నాయి, బడ్జెట్ డిమాండ్స్ ఉన్నాయి. డిమాండ్స్‌లో అడగండి. Please take your seat. మాకు రావలసిన జవాబు ఇట్లాగే రావాలంటే I cannot direct the government to give reply as per your wish. ప్లీజ్ కూర్చోండి. I have called the Minister for Finance and Legislative Affairs.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, అధ్యక్షా, .........

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కూర్చోండి. మినిస్టర్ గారిని చెప్పనివ్వండి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, గౌరవనీయ జనార్ధనరెడ్డి గారు మిగతా మిత్రులు కూడా నిన్న జరిగినటువంటి చర్చలో ఇంకా సంపూర్ణమైన ................

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, వారిని ఒక్క సెకెండు ఓపిక పట్టమనండి. వారు ఒక్క సెకెండు కూడా ఓపిక పట్టుకోలేరా! నిన్న, వారికి తృప్తికరమైన సమాధానం రాలేదంటున్నారు. మనం ఇంకా 20 రోజులు కూర్చుంటాం. ఈ ఇష్యూ తప్ప వేరే ప్రజా సమస్య మీద మాట్లాడవలసిన అవసరం లేదంటే ఇట్లాగే మాట్లాడమనండి. ఏమి పద్ధతి ఇది? వారు కూడా ప్రభుత్వాన్ని చాలా కాలం నడిపారు కదా!

(అంతరాయం)

అధ్యక్షా, వారికి కావలసిన సమాధానం చెప్పడానికి ప్రభుత్వం ఇక్కడ ఉంది. ప్రభుత్వం ఏ సమాధానం చెప్పాలో ఆ సమాధానం చెప్పింది. ఎంత పెద్దవాళ్లు ఉన్నా కూడా నిర్దాక్షిణ్యంగా చర్య తీసుకుంటామని చెప్పాం. మా కమిట్‌మెంట్ ఏమిటంటే బాల కార్మికులను రక్షించడం,వారి కోసం ప్రయత్నం చేస్తాం. కోర్టు కేసెస్ ఉన్నాయి, ఎవరిని ఉపేక్షించే ప్రయత్నం లేదని చెప్పాము. ఇది చాలు కదా. There should be an end to it.

MR. SPEAKER: I have called the Minister for Finance to move the statutory resolution.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మీరు నాకు రిసల్యూషన్ మూవ్ చేయడానికి మైక్ ఇచ్చారు. దీనికి కూడా వారు ఆగ్రహిస్తే ఎట్లా?

(INTERRUPTIONS)

MR. SPEAKER: The Minister is going to move the statutory resolution.
మ.12.00

## చట్టబద్ధ తీర్మానము
## రాష్ట్రంలో శాసన మండలి ఏర్పాటు గురించి

**SRI K. ROSAIAH:** Speaker sir, I beg to move :

" That this Assembly resolves that the Legislative Council may be created in the State of Andhra Pradesh and that necessary legislation may be passed under clause (1) of Article 169 of the Constitution of India, containing such provisions for the amendment of the Constituition as may be necessary to give effect to the provisions of the law and also such supplemental, incidental and consequential provisions as the Parliament may deem necessary. "

( at this stage some of the Hon'ble Members belonging to Telugudesam Party rushed to the well of the House and shouted slogans " We want judicial enquiry " )

**MR. SPEAKER**: Please take your seats.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, సభ ముందు రిజల్యూషనును ఉంచాను. లెజిస్లేటివ్ కౌన్సిల్ అవసరమా కాదా అన్న విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయి. ముఖ్యంగా ఈ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం అయిన తెలుగుదేశం పార్టీ వారికి లెజిస్లేటివ్ కౌన్సిల్ అంటే దాని ఉనికే భరించలేకపోయారు. 1985లో ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం అప్పటివరకూ పని చేస్తున్న లెజిస్లేటివ్ కౌన్సిల్‌ను రద్దు చేయడం జరిగింది. తిరిగి కాంగ్రెసు ప్రభుత్వం దానిని పునరుద్ధరించే దానికి 1990లో శాసనసభ తీర్మానంతో కోరాము. కాని పార్లమెంటు ఉభయ సభలలో దానికి ఆమోదం లభించని కారణంగా లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏర్పడ లేదు.

ఒక్క మాట మనవి చేస్తున్నాను. లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉండాలనే వాదన ఎలా వుందో, అక్కరలేదనే వాదన కూడా ఉంది. దానిని కూడా అర్థం చేసుకున్నాను. ఇదేదో ఈరోజు ఎవరికో పునరావాసం కల్పించడానికి లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏర్పాటు చేస్తున్నారని కొందరు మిత్రులు భ్రమ పడుతున్నారు. ఈ రాష్ట్రంలో సువ్యవస్థితమైన యంత్రాంగం ఉండగా, అనేక డిపార్టుమెంట్సు ఉండగా లక్షలు, కోట్ల రూపాయలు ఖర్చు చేసి, కన్సల్టెంట్స్ పేరు పెట్టి, నియమ నిబంధనలు లేకుండా దానికి డబ్బు ఖర్చు చేశారు. దానికి ఏమంటారు? భారతదేశంలో కేంద్రంలో రెండు సభలున్నాయి. ప్రజల చేత నేరుగా ఎన్నుకోబడిన లోక్‌సభ ఉంది. రాజ్యసభ కూడా

ఉంది. రెండూ పని చేస్తున్నాయి. చాలాకాలంగా రెండూ పని చేస్తున్నాయి. దానిని దేశం అంతా అంగీకరించారు. అలాగే పెద్ద పెద్ద రాష్ట్రాలలో కూడా కొన్ని చోట్ల లెజిస్లేటివ్ కౌన్సిల్స్ పని చేస్తున్నాయి. ఈ రాష్ట్రంలో కూడా లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉంటే అది ఉపయుక్తంగా ఉంటుంది.

ఒక్క మాట మనవి చేస్తున్నాను. ఉదాహరణకు శాసనసభలో 3 బిల్లుల గురించి మనవి చేస్తాను. The Andhra Pradesh Protection of Depositors of Financial Establishments (Amendment) Bill, 2001, L.A.Bill No.24 of 2001 passed on 29-03-2001. అధ్యక్షా, దీనిని ప్రెసిడెంట్‌కు పంపిస్తే ఈ బిల్లు సరిగ్గా లేదని, తిప్పి పంపించడం జరిగింది. 2003లో తర్వాత ఈ బిల్లు పాస్ చేసుకున్నాము. The Andhra Pradesh State Commission for Scheduled Castes and Scheduled Tribes Bill , 2001 ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాకు పంపిస్తే బిల్లు సరిగ్గా డ్రాఫ్ట్ కాలేదని, పునః పరిశీలనకు పంపితే, 2003లో మళ్లీ మనం బిల్లు పాస్ చేసుకున్నాం. Code of Criminal Procedure Bill, 2001 దీనిని ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా తిరిగి రాష్ట్రానికి పంపించారు. ఈ బిల్లును కూడా మనం పాస్ చేసుకున్నాం. నేను మనవి చేసేది, ఉభయ సభలూ ఉంటే ఇక్కడ చర్చ జరిగేక అనేక సందర్భాలలో లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఆ చర్చలకు మెరుగులు దిద్దిన సందర్భాలు ఉన్నాయి. సూచనలు చేసిన సందర్భాలు, ఆ సూచనలను ఆమోదించిన సందర్భాలు ఉన్నాయి.

( at this stage, the Hon'ble Members belonging to Telugudesam Party rushed to the Podium and demanded opportunity to speak, shouted slogans " We want judicial enquiry " )

( The Hon'ble Members belonging to treasury benches shouted slogans " We want Council " )

**MR. SPEAKER:** Please go and sit down.

శ్రీ కె. రోశయ్య : ఒక్కొక్క పార్టీకి ఒక్కొక్క దృక్పథం ఉంటుంది. వేరేగా ఉంటుంది. వారికి కన్సల్టెంట్స్ రాజ్యం కావాలి. ఆ కన్సల్టెంట్స్ కూడా ఈ దేశస్థులు కారు. విదేశస్థులైన కన్సల్టెంట్సు కావాలి. అధ్యక్షా, మూత్ర శాల కావాలంటే కోట్ల రూపాయలు ఖర్చు చేసి, కన్సల్టెంట్సు కావాలి. మనకు మూత్రశాలలు కట్టడం కొత్త కాదు. వీటికి డిపార్టుమెంట్సు ఉన్నాయి. అయినా కన్సల్టెంట్సుకు కోట్లాది రూపాయలు సాలీనా ఖర్చు చేశారు. దానికి విరుద్ధంగా అప్పర్ హౌస్‌ను క్రియేట్ చేసుకుంటున్నాం. దీనిలో స్థానికులకు ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. చదువరులైన గ్రాడ్యుయేట్సుకు అవకాశం ఉంటుంది. అలాగే టీచర్సుకు స్థానం ఉంటుంది. మేధావులకు ఉంటుంది. ఇలాంటి కాంపొజిషన్‌తో లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని.

అధ్యక్షా, వారికి ఇష్టం లేదు. వారికి ఇష్టం లేదన్న విషయాన్ని నేను అంగీకరిస్తున్నాను. వారు ఓటింగు ద్వారా వారి అయిష్టాన్ని, నిరశనను తెలియజేయవచ్చు. కాని శాసనసభ కార్యక్రమాలను ఆటంకపరుస్తూ, స్పీకరు పోడియం వద్దకు చేరి ఇలా చేసే సంస్కృతి మంచిది కాదు. వారు ఎతిక్స్ అన్నారు. పోడియం వద్దకు ఎవరైనా వస్తే, ఇమీడియెట్‌గా సస్పెండు చేయాలన్నారు. ఏమైంది మీ ఎతిక్స్‌కి? కాబట్టి దీనిని వ్యతిరేకించండి. మీ వాదన వినిపించండి. శాసనసభ ఆమోదం మీకు లభ్యం అయితే బిల్లు వీగిపోతుంది. అది ప్రజాస్వామ్యం. లేదా శాసనసభలో హెచ్చు మంది లెజిస్లేటివ్ కౌన్సిల్ అవసరమని, అనుకూలంగా వోటు వేస్తే బిల్లు పాస్ అవుతుంది. అది ప్రజాస్వామ్యం. అందుకని ప్రజాస్వామ్య విలువలను కాలరాసి, నమ్మకం లేకుండా మేము కొద్ది మందిమి ఉంటాం, ఆగడం చేస్తాం, అడ్డుకుంటాం, వ్యతిరేకిస్తాం అనే సంస్కృతి అనర్థదాయకం. సహకరించమంటున్నారు. దీనికి అంతమంటూ ఉంటుందా? రోజురోజుకూ శృతి మించుతూ వుంది. ఇది ఆరోగ్యప్రదమైనది కాదు.

నేను సభను కోరుతున్నాను. నేను ప్రవేశపెట్టిన రిజల్యూషనును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

( పోడియం వద్దకు వెళ్లిన గౌ. సభ్యులు నినాదాలు కొనసాగించారు)

మిస్టర్ స్పీకర్ : మీరు పోయి కూర్చోండి. నేను మాట్లాడతాను. Please go and sit down. నేను చెబుతున్నాను, మీరు కూర్చోండి. మీకు అవకాశం ఇస్తాను.

మీరు పోయి కూర్చోండి. నేను మాట్లాడతాను.

( పోడియం వద్దకు వచ్చిన గౌ. సభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు.)

మిస్టర్ స్పీకర్ : మీరు ఏదైతే ఇష్యూ రెయిజ్ చేశారో అది నిన్నటి ఇష్యూ. నిన్న మనం చర్చించాము 304 కింద. చర్చించేక మా వైపు నుంచి డిమాండ్సు చెప్పారు. ప్రభుత్వం తరపున వారు జవాబు చెప్పారు. వారేమి చర్యలు తీసుకుంటారో వారు చెప్పారు. మీరు సంతృప్తి చెందకపోతే మీరు మళ్లీ వేరే రూపంలో వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ రోజు ఉదయం సభ ప్రారంభమయ్యాక క్వశ్చన్ అవర్, జీరో అవర్ అయింది. తర్వాత మినిస్టరు గారిని శ్టాట్యుటరీ రిజల్యూషనును మూవ్ చేయమని చెప్పాను.

మ . 12 . 10

మిస్టర్ స్పీకర్ ః వారు రిజల్యూషన్ మూవ్ చేశారు . మీ ఇస్యూ ఏదయితే ఉందో మళ్లీ మాట్లాడుతామని అంటున్నారు . Once Resolution is over, I will call you. Now, I call Sri Dronam Raju Satyanarayana garu to speak on the Resolution. మీరు కూర్చోండి .

( అంతరాయం )

నేను చెప్పానుగదా జనార్థన రెడ్డిగారూ, స్టాట్యుటరీ రిజల్యూషన్ మూవ్ అయింది . ఆ తరువాత నేను మీకు అవకాశం ఇస్తాను . I will call back you. నేను చెప్పాను కదా ఇప్పుడు తీర్మానం మూవ్ అయి, దానిపై చర్చ జరుగుతున్నది . ఆ తీర్మానంపై మీరు కూడా మాట్లాడండి తరువాత నిన్నటి ఇస్యూ లేవనెత్తుతాను అంటే ఈ ఇస్యూ క్లోజ్ అయిన తరువాత అవకాశం ఇస్తాను .

( తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు మరల పోడియం వద్దకు వెళ్లి తమ నిరసన తెలుపసాగారు )

నేను చాలా క్లియర్‌గా చెప్పాను .

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ (విశాఖపట్నం – 1)ః అధ్యక్షా, ఇది చారిత్రాత్మకమైన తీర్మానం . దీనికి ఇప్పుడు చర్చ జరుగుతున్నది . ఈ సభలో గందరగోళం మధ్య తీర్మానం చేస్తూ, ఇటువంటి మంచి చర్చలు సలక్షణంగా విచారణ చేసేదానికి మార్పులు చేర్పులు చేస్తే , ముఖ్యంగా 1955 లో ........

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : నిన్నటి ఇస్యూ ఈ రోజు మాట్లాడుతాను అంటున్నారు . దానికి అనుమతిస్తాను అంటున్నాను . రిజల్యూషన్ మూవ్ అయిన తరువాత మీరు మాట్లాడండి ఈ ఇస్యూ క్లోజ్ అయిన తరువాత మళ్లీ జనార్ధన రెడ్డిగారికి అవకాశం ఇస్తాను . I will give you an opportunity. కూర్చోండి . ఈ రిజల్యూషన్ పూర్తయిన తరువాత అవకాశం ఇస్తాను . I will give you an opportunity. కోపరేట్ చేయండి . వెళ్లి కూర్చోండి . మైక్ ఇస్తాను . ఈ రిజల్యూషన్ పూర్తి కానివ్వండి . వారు మూవ్ చేశారు . అయిన తరువాత చర్చ ఉంది . అది పూర్తయిన తరువాత మళ్లీ మీకు అవకాశం ఇస్తాను . మీకు కావలసింది మీరు మాట్లాడాలి . ప్రభుత్వంపై డిమాండ్ చేయాలని అంటున్నారు . నేను అవకాశం ఇస్తాను . కూర్చోండి . మీకు అవకాశం ఇస్తాను అంటే కూడా ఇక్కడే వుంటే ఎట్లా ? అవకాశం ఇస్తాను అనే మాట చెప్పాను . చెప్పిన తరువాత కూడా ఎట్లా ?ప్లీజ్ మీరు కూర్చోండి . స్టాట్యుటరీ రిజల్యూషన్ తరువాత I will give you opportunity నేను అవకాశం ఇస్తాను . ఇప్పటివరకు రిజల్యూషన్ పూర్తి అయ్యేది . మీకు అవకాశం వచ్చేది . మీరు పోయి కూర్చోండి . మీకు అవకాశం వచ్చేది . నేను మీకు అవకాశం ఇస్తాననే చెబుతున్నాను . It is not fair. ఇది స్టాట్యుటరీ రిజల్యూషన్ నా అనుమతితో మినిస్టరుగారు మూవ్ చేశారు . మధ్యాహ్నం వరకు ఉండి చర్చలో పార్టిసిపేట్ కండి . తరువాత మీకు అవకాశం ఇస్తాను . రిజల్యూషన్ అయిన తరువాత అవకాశం ఇస్తాను . What more you want? ఈ రిజల్యూషన్ అయిన తరువాత I will give you opportunity. తీర్మానం అయిన తరువాత, నిన్నటి అంశం ఈ రోజు రైయిజ్ చేయడం ఇది సంప్రదాయం కాదు . అయినా మీకు అనుమతి ఇస్తాను అంటున్నాను . మీకు మాట్లాడడానికి అవకాశం ఇస్తాను . మీరు పోయి ముందు కూర్చోండి . మీకు ఏమి కావాలి ? ఇక్కడకు ఎందుకు వచ్చారు ? ఇలా ఎట్లా మాట్లాడుతారు ? పోడియం దగ్గర ఎవరన్నా మాట్లాడుతారా ? మీరు పోయి సీట్లో కూర్చోండి . I will give you opportunity. నేను మీకు అవకాశం ఇస్తాను . ఈ తీర్మానం మధ్యలో వున్నాము . పూర్తి అయిన తరువాత మీరు నిన్నటి అంశం మాట్లాడాలని అంటే దానికి నేను ప్రత్యేకమైన అనుమతి ఇస్తాను . అలా వద్దు, కొత్త సంప్రదాయం వద్దు అంటే నిన్నటి ఇస్యూ నిన్నటితో క్లోజ్ అవుతుంది . ఎలాగండీ మీరు ? మీరు మాకు అవకాశం కావాలి, నిన్నటి ఇస్యూ ఈ రోజు రైయిజ్ చేస్తామని అంటున్నారు . ఇది సంప్రదాయం కాదు . అయినా మీరు అడుగుతున్నారు కాబట్టి స్పెషల్ కన్సిడరేషన్‌గా అవకాశం ఇస్తాను . ఇప్పుడు తీర్మానం మధ్యలో వున్నాము, ఆపివేసి అవకాశం ఇవ్వమని అంటే పద్ధతి కాదు . మీరు పోయి కూర్చోండి . I asked the Minister to move the Resolution. నా అనుమతితో వారు మూవ్ చేశారు . He has moved the Resolution with the permission of the Speaker. హౌస్ ఆర్డరులో లేదంటే ఎట్లా ? మీరు ఇలా వుండి హౌస్ ఆర్డరులో లేదంటే ఎట్లా ? మీరు పోయి కూర్చోండి . నేను మీకు అవకాశం ఇస్తాను . మీరు కూడా మాట్లా డండి . I will give you opportunity. మీకు అవకాశం ఇస్తానని చెబుతున్నాను . ప్రయారిటీ ఇస్తున్నాము . నిన్నటి ఇస్యూ ఇప్పుడు ఈ రోజు వచ్చి రెయిజ్ చేస్తున్నారు . రిల్యూషన్ పూర్తి కాగానే మీకు అవకాశం ఇస్తానని అంటున్నాను . మీరు పోయి కూర్చోండి . పోడియం దగ్గరకు వచ్చి, ఇది పద్ధతి కాదండీ . It is not proper. నేను మీకు అవకాశం ఇస్తాను, మీరు పోయి కూర్చోండి అని ఇంతసేపు చెప్పినా మీరు కూర్చోకపోతే ఎట్లా ? అవును . మీరు పోయి కూర్చుంటే అవకాశం ఇస్తాను . మీరు పోయి కూర్చుంటే కదా మాట్లాడడానికి . దయచేసి కూర్చోండి . It is not good. నేను మీకు అనుమతి ఇస్తాను . మీరు మీ సీటు దగ్గర నుండి మాట్లాడాలి . నిన్నటి ఇస్యూ ఈ రోజు రైజ్ చేస్తామని అంటున్నా కూడా నేను అవకాశం ఇస్తానని అంటున్నాను . ఇది చాలా బ్యాడ్ ప్రాక్టీస్ . ఇక్కడ నుండి ఎలా మాట్లాడుతారు చెప్పండి . మీరు పోయి కూర్చోండి . ప్లీజ్, మీరు పోయి కూర్చోండి . నేను చెబుతున్నాను . మీరు పోయి కూర్చోండి . ఇక్కడే అవకాశం ఇవ్వాలంటే ఎట్లా ? I will give you opportunity. మీ బాధ నాకు అర్థం అయింది . నిన్నటి సమస్య మళ్లీ మాట్లాడుతాను అంటే మళ్లీ అవకాశం ఇస్తాను అంటున్నాను . మీకు సమాధానం రాకపోతే నేను మాట్లాడుతాను . మీరు పోయి కూర్చుంటే కదా అవకాశం వస్తుంది ? What is this ?

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ : అధ్యక్షా, ప్రభుత్వం పక్షాన నేను శాసనమండలి పునరుద్ధరించాలని పెట్టిన తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను . నిజంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర రెడ్డి గారి జన్మదినం పురస్కరించుకుని చారిత్రాత్మకమైన ఈ తీర్మానం ఈ సభలో ప్రవేశపెట్టడం జరుగుతున్నది .

మ.12.20

( పోడియం వద్ద తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఒకనాడు ప్రముఖులు, స్వాతంత్ర్య సమర యోధులు, మేధావులూ, 1956లో ప్రారంభించబడిన ఈ శాసన మండలిలో సభ్యులుగా వుండి, ఆ సభా గౌరవాన్ని కాపాడిన సంగతి చాలా మంది పెద్దలకు తెలుసు. ముఖ్యంగా సభలో ఇటువంటి గందరగోళాల మధ్య, తొందరపాటు వల్ల ఏమైనా నిర్ణయాలు తీసుకున్నప్పటికీ, శాసన మండలిలో వాటిని సరిదిద్దుకుని సరియైన సూచనలు ఇచ్చి, ప్రజలకు సంబంధించిన విషయాలను ప్రతిబింబించాలనే ఉద్దేశ్యంతోనే ఈ శాసన మండలిని ఏర్పాటు చేయడం జరిగింది.

( పోడియం వద్ద తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

బహుశః, ఆ రోజు శాసన మండలిలో ప్రతిపక్ష నాయకులుగా వున్న రోశయ్య గారిని తట్టుకోలేక ఆనాడు 1985లో ఎన్.టి.రామారావు గారు శాసన మండలిని రద్దు చేసారని అనుకుంటున్నాను. ఈవాళ అదే రోశయ్య గారు శాసన మండలి పునరుద్ధరణకు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈనాడు సభలో గందరగోళం సృష్టించి, సభా కార్యక్రమాలను స్తంభింపజేసే పరిస్థితులు ఆ రోజులలో లేవు. మాడపాటి హనుమంతరావు గారు, గొట్టిపాటి బ్రహ్మయ్య గారు, దివాకర్ల వెంకట సుబ్బయ్య గారు వంటి మహానుభావులు కూడా శాసన మండలిలో అధ్యక్ష స్థానాన్ని అలంకరించి ఆ కార్యక్రమాలను సజావుగా నడిపించారు.

గతంలో, 1989లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల ప్రకారం శాసన మండలి బిల్‌ను ఈ సభలో ప్రవేశపెట్టడం జరిగింది. దానిని రాజ్యసభలో ఆమోదించినా, లోక్‌సభలో బిల్‌ను ప్రవేశ పెట్టినపుడు కొన్ని రాజకీయ వత్తిళ్లు తీసుకు వచ్చి, ఆ బిల్‌ను పాస్ కాకుండా చేసారు. లేనట్లయితే ఆ బిల్ పాస్ అయి వుండేది. ఈ రోజు కూడా ఈ బిల్‌ను వ్యతిరేకించ దలచుకుంటే, ఓటింగ్‌లో పాల్గొనకుండా కాని, లేకపోతే వాకౌట్ చేసి కాని వెళ్లమనండి. అంతే కాని ఈ విధమైన గందరగోళం సృష్టించడం, అడ్డుకోవడం మంచిది కాదని మనవి చేస్తున్నాను.

ముఖ్యంగా శాసన మండలి యొక్క ప్రాధాన్యత చాలా వుంది. దీనిని రాజకీయ పునరావాసం కోసమో, లేక ఇతరత్రా పదవుల కోసమో ఏర్పాటు చేస్తున్నారని విమర్శలు చేయడం మంచిది కాదు. చాలా మంది ఉపాధ్యాయుల నుంచి, పట్టభద్రుల నుంచి, స్థానిక సంస్థల నుంచి అనేక మంది పెద్దలు ఎన్నికయ్యే అవకాశం కల్పించారు.

( పోడియం వద్ద తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి ప్రముఖులు రాజ్యసభకు వచ్చారు. ప్రముఖులైన మేధావులు ఎన్నికలలో పోటీ చేయరు. వారి సేవలు మనకు కావాలి, వారి సహకారం కావాలి, వారి సలహాలు కావాలి, వారి యొక్క అపారమైన పరిజ్ఞానాన్ని ఈ దేశానికి

అందించాలి. అందుచేతనే ఇప్పుడు పెట్టిన బిల్‌ను నేను హృదయ పూర్వకంగా సమర్ధిస్తూ ఈ బిల్‌ను ఆమోదించాలని కోరుతూ నేను సెలవు తీసుకుంటున్నాను, నమస్కారం.

( పోడియం వద్ద తెలుగుదేశం సభ్యులు 'వుయ్ వాంట్ జుడిషియల్ ఎంక్వైరీ' అని నినాదాలు చేసారు )

మిస్టర్ స్పీకర్ ః ( పోడియం వద్దనున్న సభ్యులను ఉద్దేశించి ) మీరు వెళ్లి కూర్చోండి. I will give you opportunity. మీరు వెళ్లి కూర్చోండి, మీకు మాట్లాడే అవకాశం ఇస్తాను. ప్లీజ్, మీరు కూర్చోండి. You can't dictate terms to the Chair. మీరు ఇక్కడ నిలబడి మైకు ఇవ్వమంటే ఎట్లా ఇస్తాను ? మీరు మీ సీట్లలో కూర్చున్న తరువాత మీకు మైకు వస్తుందో, రాదో చూడండి. ద్రోణంరాజు సత్యనారాయణ గారూ, మీరు మాట్లాడండి.

( పోడియం వద్ద తెలుగుదేశం సభ్యులు 'వుయ్ వాంట్ జుడిషియల్ ఎంక్వైరీ' అని నినాదాలు చేసారు )

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ ః శాసన సభలో తొందరపాటులో ఏమైనా నిర్ణయాలు తీసుకుంటే, వాటిని సవరించడానికి శాసన మండలిని పెట్టారు ఆ రోజున. ఈ రోజున వారికి శాసన మండలి రావడం ఇష్టం లేకపోతే ఓటింగ్‌లో పాల్గొనమనండి. లేదా, దీని మీద వారి అభిప్రాయాన్ని తెలియజేసే పద్ధతులు ఇంకా చాలా వున్నాయి. అంతే కాని, కేవలం ఈ శాసన మండలి ఒక్క వ్యక్తి కోసమో, ఎవరి కోసమో పెట్టింది కాదు. శాసన మండలి చాలా రాష్ట్రాలలో వుంది. ముఖ్యంగా ఈ శాసన మండలి పెట్టడంలో ఉద్దేశ్యం పదవులు ఇవ్వడానికి కాదు. అనేక మంది పెద్దల అనుభవాన్ని ఈ రాష్ట్ర ప్రజల ఆశలను, ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా స్పష్టంగా వుండడానికి ఏర్పాటు చేస్తున్నారు.

అందువల్ల దయచేసి ఈ బిల్‌ను తమరు ఓటింగ్‌కు పెట్టండి, ఈ బిల్‌ను ఆమోదింప జేయండి. కేవలం ఈ రాష్ట్రంలోనే కాదు, శాసన మండలి 4, 5 రాష్ట్రాలలో వుంది. ఓటింగ్‌కు ఈ బిల్ ను పెట్టి పాస్ చేయండి కాని, సభా సాంప్రదాయాన్ని అగౌరవపరిచే పద్ధతి మంచిది కాదని మనవి చేస్తున్నాను. ఈరోజు అనేక మంది కొత్త సభ్యులు వచ్చారు. ఈ సాంప్రదాయాన్ని వారు చూస్తున్నారు. ఇదే పద్ధతిలో ఈ సభ నడవాలంటే జరిగే పని కాదు, మంచి పద్ధతీ కాదు.

( మైక్ కట్ చేయబడింది )

( పోడియం వద్ద తెలుగుదేశం సభ్యులు 'వుయ్ వాంట్ జుడిషియల్ ఎంక్వైరీ' అని నినాదాలు చేసారు )

మిస్టర్ స్పీకర్ ః సుబ్బారాయుడు గారూ, ఇది మంచి పద్ధతి కాదు. I will give you opportunity. మీరు వెళ్లి కూర్చోండి, తరువాత మీకు అభ్యంతరం వుంటే again you can come back. ఇది మంచి పద్ధతి కాదు, మీరు ఇక్కడ నిలబడి మైకు ఇవ్వాలని అడగడం మంచి పద్ధతి కాదు.

శ్రీ కె.రోశయ్య ః అధ్యక్షా, సరే, సభ ఆర్డర్‌లో లేదనే మాట వాస్తవమే. అయితే ఆర్డర్‌లో లేకుండా ఎవరు చేస్తున్నారో కూడా ఆలోచించండి. వారి డిమాండ్ ఏమిటో అర్ధమైతే కదా నేను రెస్పాండ్ అయ్యేది. '' వుయ్ వాంట్ జుడిషియల్ ఎంక్వైరీ '' అంటున్నారు. అయితే దేని మీద ? భూముల కేటాయింపుల మీదా, లేకపోతే లెజిస్లేటివ్ కౌన్సిల్ మీదా అనేది చెప్పండి. దేని మీద కావాలి మీకు జుడిషియల్ ఎంక్వైరీ ?

( పోడియం వద్ద తిరిగి అంతరాయం )

నిన్నా, మొన్నా జరిగిన సంఘటనల మీదా ? సరే అవసరం వచ్చినపుడు చూద్దాం. మీరు మొన్న కోరారు, తప్పనిసరి పరిస్థితులలో జుడిషియల్ ఎంక్వైరీకి ఒప్పుకున్నాము. ప్రొద్దున్నే అనుకున్నాము, ఈవాళ కూడా కోరతారని. పాపం, పెద్దమనుషులు లాగా వచ్చి కూర్చున్నారు. ఇప్పుడు వచ్చి జుడిషియల్ ఎంక్వైరీ, జుడిషియల్ ఎంక్వైరీ అంటున్నారు. దాని మీద స్పష్టత వుంటే, ఆ తరువాత ఆలోచిద్దాము.

( తిరిగి పోడియం వద్ద అంతరాయం )

MR. SPEAKER: I will give you mike. మీరు వెళ్లి కూర్చోండి.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, లెజిస్లేటివ్ కౌన్సిల్ విషయంలో తెలుగుదేశం పార్టీలో స్పష్టంగా భిన్నాభిప్రాయాలు కనపడుతున్నాయి. కొందరు లెజిస్లేటివ్ కౌన్సిల్ వస్తే రానీ అనుకుంటున్నారు. కొంతమంది మాత్రం రాకూడదని అనుకుంటున్నారు. అందువల్ల ఓటింగ్ వస్తే, డివిజన్ పెడితే, డివిజన్‌లో బయట పడిపోతుందేమో, బలహీనపడిపోతుందేమో, మాకు మద్దతు ఇచ్చేవారు ఎవరూ లేరని తెలిసి, ఈ విధంగా చేయడం తప్పు, గందరగోళం సృష్టించడం తప్పు. అందుచేత సభా నిబంధనలను పాటించి తమరు ఓటింగ్‌కు పెట్టండి ఈ బిల్‌ను.

( పోడియం వద్ద తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరు ఒకసారి కూర్చోండి, నేను చెప్పేది వినండి. ఆ తరువాత మీకు ఏమి కావాలో చెప్పండి. నేను తప్పనిసరిగా అవకాశం ఇస్తాను. స్పీకర్‌గా నా మాట వినండి. నేను చెప్పిన తరువాత మీకు ఇంకేమైనా అభ్యంతారాలేమైనా వుంటే చెప్పండి.

( తిరిగి అంతరాయం )

మ.12.30

మిస్టర్ స్పీ కర్: నేను ఏమో చెప్పాలని అనుకుంటున్నాను. మీరు అంతా ఒక్క నిమిషం కూర్చోండి. నేను అవకాశం ఇస్తాను. మీరు వెళ్లి కూర్చోండి. మీరు వెళ్లి కూర్చోండి. నేను చెప్పేది విన్న తరువాత మళ్లీ రండి. మీరు వెళ్లి కూర్చోండి. మనకు కొన్ని రూల్స్, ప్రొసీడ్యూర్స్ ఉన్నాయి. మీరు వెళ్లి కూర్చోండి.

( పోడియం వద్ద నున్న సభ్యులు శ్రీ కె. అచ్చన్నాయుడు జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయించండిఅని మాట్లాడసాగారు )

నేను చెప్పేది వినండి. మీరు పోయి కూర్చోండి. ఐయామ్ సారీ, నేను చెప్పాను. నా మాట వినండి. తరువాత అభ్యంతరాలు ఉంటే తెలపండి. మీరు మొదలు ఒక్క నిమిషం కూర్చోండి. మీరు కూర్చుంటే చెబుతాను. మీరు వెళ్లి కూర్చోండి. మీ విషయమే మాట్లాడతాను. మీ ఇష్యూ చెబుతాను. మీరు వెళ్లి కూర్చోండి, నేను చెబుతాను.

( పోడియం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు తమ తమ స్ధానాలలో కూర్చున్నారు )

చంద్రబాబునాయుడుగారూ ఒక్కనిమిషం ఉండండి, ఈరోజు మీకు తెలుసు. అజెండా ప్రకారంగా మనం బిజినెస్ జరుపుకుంటున్నాము. క్వశ్చన్ అవర్ తీసుకున్నాము, జీరో అవర్ తీసుకున్నాము. 'టీ' బ్రేక్ తీసుకున్నాము. ఆ తరువాత వీరు వచ్చారు. నిన్న జరిగిన చర్చకు జవాబు సాటిస్‌ఫాక్టరీగా లేదు, సమాధానం కరెక్ట్‌గా లేదు, మా డిమాండ్స్ ఉన్నాయని అబ్జక్షన్ చెప్పారు. మీరు చెప్పే ప్రయత్నం చేశారు. నేను 'టీ' బ్రేక్ తరువాత I have permitted the Minister for Finance to move the Statutory Resolution. కాబట్టి వారు నా అనుమతితో స్టాట్యుటరి రెజల్యూషన్‌ని మూవ్ చేశారు. నేను మనవిచేసేదేమంటే, మీరు ఈ రెజల్యూషన్ మధ్యలో ఉన్నప్పుడు కాదు, పూర్తి కానివ్వండి, తరువాత అనుమతిస్తాను అన్నాను. ఇష్యూ మళ్లీ రైజ్ చేయడానికి వీలు లేదు, ప్రొసీడ్జర్ లేదు, కానీ as a special gesture, మీరు ఏమయినా చెప్పాలంటే నేను కన్సిడర్ చేస్తాను. రెజల్యూషన్ మూవ్ అయిన తరువాత బిజినెస్ మధ్యలో ఉన్నాము. పూర్తి చేసిన తరువాత రైజ్ చేయండి. ఎందుకంటే, మీరు వచ్చి మాట్లాడుతూ ఉంటే, రెజల్యూషన్ మూవ్ చేశారని అంటే, వారు నా అనుమతితో రెజల్యూషన్ మూవ్ చేశారు. He has moved the resolution with the permission of the chair కాబట్టి దానిపైన మీరు ఏమి చెప్పాలన్నా తరువాత చెప్పండి .

(అంతరాయం )

Once the Resolution is moved, I have to necessarily complete the business. Once again I repeating that the Resolution is adopted, I will give an opportunity to speak.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: నిన్నా, ఈ రోజు మీరు ఈ సభలో చూశారు. నిన్న జరిగినప్పుడు మేము స్పష్టంగా డిమాండ్స్ పెట్టాము. ఆ డిమాండ్స్ చెప్పకుండానే మధ్యలో హౌజ్ అడ్జర్న్ అయింది. మీతో కోఆపరేట్ చేయాలనే ఉద్దేశ్యంతో క్వశ్చన్ అవర్‌లో రైజ్ చేస్తే బాగుండదనే ఉద్దేశ్యంతో మేము పూర్తిగా సహకరించాము. జీరో అవర్ కోరకు ఉన్నాము. మామూలుగా గత చరిత్ర చూస్తే, జీరో అవర్ తరువాత వెంటనే ఏమయినా ఉంటే, రైజ్ చేస్తే వస్తుంది. ఆ సాంప్రదాయం ఉంది. ఒక్కోసారి క్వశ్చన్ అవర్‌కన్నా ముందు రైజ్ చేసే సాంప్రదాయం ఉంది. జీరో అవర్ తరువాత రైజ్ చేసిన సంధర్భాలు ఉన్నాయి. ఇటువంటి సంధర్భాలో రైజ్ చేసినప్పుడు కనీసం మాకు మైక్ ఇవ్వండి. మళ్లీ one sideగా వెళ్లారంటే ఎంత బాధ అవుతుందో ఆలోచించండి.

( అంతరాయం )

వీరు ఇంత ఘోరంగా ఈ రోజు దౌర్జన్యం చేసే విధంగా మాట్లాడుతున్నారు. దౌర్జన్యం చేయలేరు. ప్రజాస్వామ్యంలో అధికార పక్షం ఎంత ముఖ్యమో, ప్రతిపక్షమూ అంతే ముఖ్యం. ప్రతిపక్షం గొంతు నులిమే పరిస్థితి తేవాలంటే అది వారికి సాధ్యం కాదని చెబుతున్నాను. వారంతా ఈనాడు తాము ఎక్కువ మంది ఉన్నామని అనుకుంటున్నారు. కాబట్టి ముఖ్యమంత్రి ఏమీ మాట్లాడకుండా చాలా పెద్ద మనిషిగా కూర్చుంటూ అందరిని ప్రొవోక్ చేయమని ఒక పద్ధతి ప్రకారంగా చేయకపోతే ఇది జ రిగే పరస్థితి ఉండదు. ఇలా చేయడం మంచిది కాదు. మమ్ములను గుర్తించడం లేదు. మీరు కూడా మమ్ములను అర్థం చేసుకోవాలి. మా ఆవేదనను అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. మేము ఇక్కడికి వచ్చినప్పుడు, మాకు మైక్ ఇవ్వడం మీ బాధ్యత కాదా? మేము పదే పదే అడిగాము. మీరు లోపల నుండి వచ్చిన తరువాత ఎప్పుడయినా పోడియం దగ్గర మెంబర్స్ ఉన్నప్పుడు బిజినెస్ కండక్ట్ చేశారా?ఇది సభా సాంప్రదాయమా? అవును, ఇది జరిగింది. మేము అన్ని సాక్ష్యాధారాలతో ముందుకు పెట్టాము. మంత్రిగారు చాలా వరకూ సమస్య కూడా చెప్పలేకపోయారు. బాల కార్మిక వ్యవస్థ లేదన్నారు. మేము మొత్తం డాక్యుమెంటరీ ఎవిడెన్స్ ఇచ్చాము. సరయిన సమాధానం రాలేదు. రానప్పుడు మా బాధ్యత కాదా. మేము అడిగినప్పుడు ఈవిధంగా దౌర్జన్యం చేసే విధంగా అధికార పక్షం మాట్లాడడం మంచిది కాదు. మిమ్ములను రిక్వెస్ట్ చేస్తున్నాను. మేము అక్కడికి వచ్చాము. మీరు హామీ ఇచ్చారు. మళ్లీ వెనుకకు రావడం జరిగింది. వచ్చిన తరువాత ఏమి చెప్పారు. మీరు మళ్లీ ద్రోణంరాజు సత్యనారాయణగారిని పూర్తి చేయమన్నారు. ఒక తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు ఏదయితే ఆందోళన గురించి చెప్పారో, దానిని

పూర్తి చేసిన తరువాత వేరే దానికి పోవాలి. అది ఉండగానే అర్ధవంతంగా ఇంకో సబ్జక్ట్‌కి పోవడం, అది కూడా హౌజ్ ఆర్డర్‌లో లేనప్పుడు తీర్మానం పెట్టడం, దాని మీద చర్చించడం ఇది సబబాఅని అడుగుతున్నాను. శాసన మండలి తీర్మానం పెట్టారు. అది చాలా ముఖ్యమని అనుకుంటున్నారు. వారయతే చాలా ఆత్రంగా ఉన్నారు. పదవులు, అధికారాల కోసం ఆత్రంగా ఉన్నారు. అది వారినే చూసుకోమనండి. అంత ఆత్రపడవలసిన అవసరం లేదు. దానికి కూడా, సమయం, సంధర్భం ఉంది. నిన్న జరిగిన దానిని పూర్తి చేయమనండి. మా ఆవేదన ఏమిటంటే, అందరూ కావాలంటే ఈ శాసనమండలి తీర్మానం మరొక్కసారి తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: నిన్న ఎంత సేపు చర్చ జరిగిందో మీరు చూశారు. ఈరోజు మీరు ఏమి అభిప్రాయం తెలిపినా అది మీ అభిప్రాయం. నేను చెప్పాలనుకున్నది ఒక్కటే. మీరు బాగా ఆవేదనతో చెబుతున్నారు. మీ ఆరోగ్యం గురించే బాధ ఉంది తప్ప మరొకటి కాదు. The issue raised under Rule 304 yesterday was continued for almost more than two and half a hours. I had to adjourn the House at a certain time. I cannot go on continue the business without sticking to the time schedule. When I gave you opportunity yesterday, you should have utilised that opportunity.

( అంతరాయం )

ఈ రోజు మీకు తెలుసు. నిన్న ఎంత సేపు అలా చేశామో.

మ. 12.40

మిస్టర్ స్పీకర్ :- మీ డిమాండ్స్‌ని మీరు చెపుతూనే వచ్చారు. గవర్నమెంట్ నుండి వారుచెపితే చెప్పాలి. చెప్పిన తరువాత I have to adjourn the House at a certain time. మీరు ప్రొటెస్ట్ చెపుతారా? వాకౌట్ చేస్తారా? అనేది మంచిది కాదు. మీకు చాలా అవకాశాలు ఇచ్చాను. You have almost got two to three opportunities

(తెలుగుదేశం శాసనసభ్యులు చాలామంది స్పీకర్ పోడియం దగ్గరకు వెళ్లారు.)

MR.SPEAKER: Please resume your seats. It is very bad. మీరు ఎంత సమయం మాట్లాడారో రికార్డులు చూడండి. I am sorry. మీరు వెళ్లి కూర్చోండి. మీకు అవకాశం ఇస్తాను. ఈ విధంగా మాట్లాడడం బాగుండదు. ఈ విధంగా అరవకండి, మీ ఆరోగ్యం పాడైపోతుందని వారికి, మీకూ చెపుతున్నాను. తప్పేమి ఉంది. మీరంతా దయచేసి కూర్చోండి. మీరడిగినప్పుడల్లా అవకాశం ఇస్తున్నాను. అయినా మీరు అవకాశం ఇవ్వలేదంటుంటే ఎట్లా?

( కాంగ్రెస్ శాసనసభ్యులు టి.డి.పి. గుండాయిజం నశించాలి అని నినాదాలు చేశారు)

(అంతరాయం)

మీరు ఏమి చెప్పదలచుకొన్నారో, పోడియంను వీడి మీ, మీ స్థానాలకు వెళ్లి చెప్పండి. I will give you mike. Please resume your seats.

(అంతరాయం)

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు తమ తమ స్థానాల్లో కూర్చొన్నారు.)

MR.SPEAKER : I am reiterating once again. Please sit down. ప్రొసీజరు చెప్పాను.

మ. 12.50

తర్వాత చంద్ర బాబు నాయుడు గారు మాట్లాడుతూ, ఈ సమస్యను నిన్న జరిగిన సంఘటన కు సంబంధించి మళ్లీ మాకు సంతృప్తి కరంగా సమాధానం రాలేదని, కాబట్టి అటువైపు నుంచి జవాబు రావాలి అన్నారు. వారికి మాట్లాడటానికి నేను అవకాశం ఇచ్చాను. వారు మాట్లాడుతూ కొన్ని కామెంట్స్ చేశారు. ప్రభుత్వం పైన వారు చెప్పారు. ఆ తర్వాత in a fit of anger he has made. My concern was to express ఎవరికైనా జరుగుతుంది. My only concern was to express... నేను ఈ రోజు చెప్పాను. Again I tell everybody. ఇక్కడ సభ్యులు వచ్చి చాలా సేపు గొడవ చేసినప్పుడు కూడా చెప్పాను. మీరు ఇంత అల్లరితో మాట్లాడకండి. ఆరోగ్యం చెడిపోతుందనే మాట వారికి కూడా చెప్పాను. I told everybody. I told them that the only thing is they have to maintain restraint. వారు మాట్లాడారు. వారి పాయింట్ వారు చెప్పారు. గవర్నమెంట్ ఏవిధంగా రియాక్ట్ అవుతుందో చూడాలి. ఒక వేళ వాళ్లు రియాక్ట్ కాకపోతే మీకు ఆప్షన్స్ ఉన్నాయి. వాటిని ఉపయోగించుకోండి అనే మాట చెప్పాను. ఈ సంఘటన నిన్న జరిగింది. నిన్న చర్చ పూర్తి అయిపోయింది. మీరు సంతృప్తికరంగా లేరని, అలా లేనప్పుడు జీరో అవర్ తర్వాత రెయిజ్ చేసినపుడు, నా అనుమతితో ఫైనాన్స్ మినిష్టర్ గారు రెజల్యూషన్ మూవ్‌చేశారు. మూవ్ చేశారు కాబట్టి, ఈ బిజినెస్ అయిన తర్వాత , మీరు జనార్దన రెడ్డిగారు ఏదయితే రెయిస్ చేయాలనుకున్నారో దానిని తప్పనిసరిగా , అది సంప్రదాయం కాకపోయినా నేను అనుమతి ఇస్తాను, మళ్లీ మీరు మాట్లాడవచ్చు అనే మాట చెప్పాను. But we were in the midst of the Resolution. అది పూర్తి అయిన తర్వాత మీరు చెప్పడానికి అవకాశం ఇస్తున్నాను. మీరు క్వశ్చన్ అవర్‌లో ఓపిక పట్టాము, జీరో అవర్‌లో ఓపిక పట్టాము. Resolution has been moved. అది పూర్తి కానీయండి. తర్వాత మీకు అబ్జెక్షన్స్ ఏమైనా ఉంటే మాట్లాడటానికి అనుమతి ఇస్తానని చెప్పాను తప్ప మరొకటి కాదు. నేను ఇప్పటికి కూడా చెబుతున్నాను. రెజల్యూషన్ మూవ్ చేయడం అయిపోయింది. ఒక సభ్యుడు మాట్లాడారు. మీరు మాట్లాడండి. మీరు అభ్యంతరాలుంటే తెలుపండని చెప్పడం జరిగింది. ఈ ఇష్యూ క్లోజ్ అయిన తర్వాత I will come back to you. I will come back to the yesterday's 304. మీరు అభ్యంతరాలు తెలుపడానికి కూడా నేను మీకు అవకాశం ఇస్తాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, నేను మా పార్టీ తరపున మీ దృష్టికి కొన్ని విషయాలు తేదలచుకున్నాను. నిన్న ఒక అంశంపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. తర్వాత స్పెసిఫిక్‌గా మేము కొన్ని డిమాండ్స్ పెట్టాము. మా డిమాండ్స్‌కు మాకు మీ నుండి సంతృప్తికరమైన సమాధానం లేదు. ఇంతలోపే హౌస్ అడ్జర్న్ అయిపోయింది. మేము మళ్లీ ఉదయాన్నే ఈ అంశం ప్రస్తావన చేస్తే క్వశ్చన్ అవర్‌లో సభ్యులకు క్వశ్చన్స్ అడగడానికి అవకాశం ఉండదనే ఉద్దేశ్యంతో, క్వశ్చనవర్ పూర్తయిన తర్వాత, జీరో అవర్ పూర్తి అయిన తర్వాత ' టీ బ్రేక్ ' తర్వాత ఈ అంశాన్ని రెయిజ్ చేశాము.

అధ్యక్షా, ఒక వేళ మేము రెయిజ్ చేసిన అంశంలో వారికి సాటిస్ఫాక్షన్ లేకపోవచ్చు. లేక పోతే వాళ్లు ఏదైనా పద్ధతిలో , మీరు మేము ఏమీ చెప్పదలచుకోలేదని కనీసం క్లారిఫై చేస్తే , దానిపైన మేము ఏవిధంగా చేయాలో డిసైడ్ చేసుకుంటాము.
It is very bad. కనీసం హౌస్‌లో ఏమి జరుగుతున్నదో మీ దృష్టికి తేవడానికి సంబంధించి మేము చెబుతూ ఉంటే దానిని కూడా వినే ఓపిక వాళ్లకు లేదంటే ఎలాగండీ? ఒక వేళ ప్రభుత్వం తరపున ఎటువంటి అవకాశం లేకపోతే మేము ఏదో రకంగా , ఏ విధంగా చేయాలో మా పద్ధతిలో మేము చేస్తాము. కానీ తమరు ఏమి చేశారు? రెజల్యూషన్ చేయమని చెప్పారు. గొడవ జరుగుతున్నది. హౌస్ కూడా ఆర్డర్‌లో లేదు. అయినా రెజల్యూషన్ మూవ్ చేశారు. ఒకప్పుడు మీరు ఇక్కడ అపోజిషన్ లో ఉన్నారు.

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : దేవేందర్ గౌడ్ గారు నిన్నటి సంఘటన గురించి చెబుతున్నారు.  వారిని పూర్తిచేయనీయండి.

( అంతరాయం )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, వారు ఎంత రెచ్చగొట్టడానికి ప్రయత్నించినా, మేము రెచ్చిపోవడానికి సిద్ధంగా లేము. because fundamentally , హౌస్‌లో జరుగుతున్న విషయాలు ప్రజలకు తెలియాలి. హౌస్ ఏ విధంగా జరుగుతోందో , హౌస్ ఏ విధంగా కండక్ట్ చేయబడుతున్నదో, హౌస్‌లో మా పరిస్థితి ఏమిటన్న విషయాలను మీ దృష్టికి తేవాలని మేము అనుకుంటున్నాము. దానిని కూడా వారు వినడానికి సిద్ధంగా లేరు.

( అంతరాయం )

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఈ వాతావరణం వాంఛనీయమైనది కాదు. ఒకటి , ఆవేదన అని స్పీకర్ పోడియం వద్దకు రావడం చూస్తున్నాము. సరే చూస్తున్నాము ఆ విధంగా జరుగుతుంది. కాకపోతే ఈ రోజు మరీ ఒక మోతాదు మించి జంప్ ( థంప్ ) చేస్తూ స్పీకర్ టేబుల్‌ని ఇక్కడికి వినిపించేట్లు కొడుతూ ఉంటే ....... కాదు నేను ఒక మాట చెబుతున్నాను. దేవేందర్ గౌడ్ గారు పెద్ద మనిషిగా మాట్లాడేది మాట్లాడుతూ, బిహేవియర్ గురించి కూడా వారి భావన ఏమిటో తెలియజేశారు.

(అంతరాయం )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, ఇలా మీకు మెజారిటీ ఉందని ఈ విధంగా మా వాయిస్ వినకుండా, కనీసం వినడానికి కూడా వారికి ఓపిక లేకపోతే ఎలా అధ్యక్షా ?

స్పీకర్ సార్, మీరు ఇక్కడ అపోజిషన్‌లో ఉన్నారు. స్పీకర్ పోడియం వద్ద for various reasons, రకరకాల ఎజిటేటెడ్ పద్ధతిలో , మెథడ్స్‌లో అది కూడా ఒక మెథడ్ . ఆ విధంగా దానిని ఫాలో అవుతున్నారు. ఆ టైంలో ఎప్పుడయినా రెజల్యూషన్స్ గానీ, బిల్స్ గానీ, కనీసం డిస్కషన్ గానీ ఎప్పుడయినా ఎలవ్ చేస్తారా? మా వాళ్లు అరుస్తూనే ఉన్నారు. అయినా ఫైనాన్స్ మినిష్టర్ గారు టోటల్‌గా రెజల్యూషన్ చదివారు. సభ్యులు అభిప్రాయం చెప్పడానికి అవకాశం ఇచ్చారు. ఆ తర్వాత ఈ గొడవ జరుగుతూ ఉన్నప్పటికీ మళ్లీ ఇంకో సభ్యుడిని లేపి వారిని కూడా మాట్లాడమని చెప్పారు. ఆ తర్వాత ఇప్పుడు మధ్యలో డిబేట్‌లో ఉన్నామని, ఇది పూర్తయిన తర్వాత గానీ మీరు మాట్లాడటానికి వీలు లేదు అని అంటున్నారు. మరి తమరు మాకు ఏ విధంగా న్యాయం చేస్తున్నారో ఒకసారి ఆలోచన చేయండి.

ఇంతలో అపోజిషన్ లీడర్ లేచి వారి అభిప్రాయాన్ని చెప్పడం జరుగుతోంది. ఇదంతా జరుగుతున్నపుడు మా గొంతు నొక్కి వేయబడుతున్నది. ఒక పద్ధతి ప్రకారం మా పార్టీ మీకు మా అభిప్రాయాలను తెలియజేయాలని ఇక్కడికి వస్తే దానిని కాదని రెజల్యూషన్ పెట్టి , టెక్నికాలిటీస్‌ను మధ్యలో తీసుకు వచ్చి మీరు ఈ రెజల్యూషన్ అయ్యేంత వరకూ మేము మాట్లాడటానికి వీలు లేదని , తర్వాత మాట్లాడమని అన్నారు. ఈ విధమైన పరిస్థితిలో మమ్మల్ని తోసి వేసిన తర్వాత , అవతల అపోజిషన్ లీడర్‌ను వెంకట్ రెడ్డి గారు లేచి ఏవో మాటలు మాట్లాడారు. మీరు ఈ విధంగా చేస్తున్నారని చెప్పి ఉద్రేక పూర్వకంగా చెప్పడం జరిగింది. ఆ విధంగా మాట్లాడటం ఎవరికైనా సహజం . There is a limit for anything. ఆ విధంగా ఉంటే మాకు ప్రొటెక్షన్ ఇచ్చే బదులు, మా యొక్క హక్కులను రక్షించే బదులు మీరే ఇలా ' వెటకారంగా, ఇన్సల్టు చేసే విధంగా

, మీ ఆరోగ్యం బాగాలేదు. ' ' మీ ఆరోగ్యం సరిగా లేదు. మీ ఆరోగ్యం మీద నేను వర్రీగా ఉన్నాను ' అంటూ ఈ విధంగా అంటే ఎలాగండీ ? ఇది ఏమి న్యాయం ?

MR.SPEAKER: That is not right.

SRI T.DEVENDER GOUD: You should bear with us. I always have a lot of respect for you. ఒకసారి మీ ఫ్రెండ్స్ గానీ లేదా ఔట్‌సైడర్స్ గానీ ..... మేము మాట్లాడుతున్నపుడు మీకు మైకు అందుబాటులో ఉంటుంది. మీరు మాట్లాడితే ఎక్కువ పోతున్నదని మాకు బయట చెబుతున్నారు.

సార్ మీరు మాట్లాడుతున్నపుడేమో ఏమో స్పీకర్ దానికి క్లారిఫికేషన్ చేయడం మీరు మాట్లాడుతున్నది బయటకు పోతున్నది. అవతలి వారు మాట్లాడుతున్నపుడు మీరు సైలెంట్‌గా ఉంటున్నారు. మాకు ఇది ఎంతో బాధగా ఉంది . ఈ విధంగా ఇక్కడ జరుగుతూ ఉంటే మేము మా బాధ ఎవరికి చెప్పుకోవాలి? గట్టిగా చెబితే మా 'ఆరోగ్యం బాగాలేదు 'అంటున్నారు. ' ఆరోగ్యం బాగా పాడైంది ' అంటున్నారు. ఈ 5 ఏళ్లలోనూ ఇదే పరిస్థితి ఉంటే మాకు హౌస్‌లో పరిస్థితి ఏమిటో ఒకసారి మీరు క్లారిఫై చేయండి. మేము మిమ్మల్ని రిక్వెస్ట్ చేసేది మీరు మీ బిజినెస్‌ను జరగనీయ కూడదని, హౌస్ బిజినెస్ జరగకూడదని చెప్పడం లేదు.

మ.1.00

You are almost driving us. మాకు ఒక ఫోర్సుబుల్‌గా బిహేవియర్సు అన్నీ మమ్మలను అవసరమైన రెచ్చగొట్టే పద్ధతుల్లో ఈ విధంగా మాకు అబ్జక్షన్. ముఖ్యంగా అపోజిషన్ లీడర్ని ఇన్‌సల్టు చేసే విధంగా చైర్ నుంచి రావడం ఇది తీవ్రంగా మాకు ఆవేదన కల్గుచేస్తున్నది. Kindly understand our problems. దీనిపైన మేము చాలా నిరసనను తెలియజేసుకుంటూ మేము కూర్చొంటాము.

శ్రీ సి.నర్సిరెడ్డి(మక్తల్): అధ్యక్షా, ఈ సభను నడిపేటటువంటి బాధ్యత పూర్తిగా స్పీకర్‌పైన వుంది సభలో ఉండే సభ్యులు అంతా గమనించాలని సవినయంగా ప్రార్దిస్తున్నాను. స్పీకర్ సభను నడిపించే బాధ్యత ను సక్రమంగా నిర్వహిస్తున్నాడా లేదా అనే విషయం స్పీకర్‌కే వదిలిపెట్టాలి, మనం కాదు, మనం స్పీకర్ ఏమి చేస్తున్నాడు అనే విషయం పైన నిర్ధారణ చేసే అధికారం మనకు లేదు.

(అంతరాయం)

లేదు, లేదు, మీరు రూల్సు చూడండి. స్పీకర్ సర్వాధికారాలు కల్గిన వ్యక్తి ఆ స్థానంలో కూర్చొన్నారు. స్పీకర్ కనుక తన అధికారం పూర్తిగా వినియోగించి సభను నడిపించకపోతే ఈ సభ సక్రమంగా నడవదు. స్పీకర్ పోండియం దగ్గరకు వెళ్లి స్పీకర్‌ని అడ్డుకొనే పద్ధతి చాలా తప్పు అయిన పద్ధతి అందులో ముఖ్యమంత్రి పదవి 10 సంవత్సరాలు నిర్వహించిన వ్యక్తి అక్కడ కూర్చొని సభ్యులను ఈ విధంగా ప్రవర్తించడానికి అనుమతించడం పెద్ద తప్పు అని గమనించాలని కోరుతున్నాను. అందుకనే రూలింగ్ ఇవ్వాలి, మీకు ఉండే అధికారాన్ని మీరు అసర్టు చేయాలి , లేకపోతే సభ నడవదు.

శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు: అధ్యక్షా, తమరికి కృతజ్ఞతలు అనుమతి ఇచ్చినందుకు ప్రప్రథంగా గౌరవ సోదరీసోదర శాసన సభ్యులకు పార్టీలకు అతీతంగా సవినియంగా మనవిచేస్తున్నాను. ఈ రోజు చాలా దృరదృష్టకరమైన పరిణామాన్ని శాసన సభ వేదిక మీద చూస్తున్నాము.

(అంతరాయం)

ఒక పార్టీ గురించి చెప్పలేదు. ఒకానొక ప్రత్యేక పరిస్థితిలోకి నెట్టబడుతున్నందుకు ఆ విషయాన్ని గుర్తు చేసేందుకు ఎవరు కూడా దీనిని అపార్థం చేసుకోకుండా ఈ శాసన సభ ప్రాంగణంలో మనకు ఉండేటటువంటి నీతి నిబద్ధతలు ఎథిక్స్ కమిటి రూపొందించిన సిద్ధాంతాలు, మన రాజకీయ పార్టీలు, పార్టీల అధినేతలు మనకు నేర్పిన గుణపాఠాలు వాటిని అన్నిటినిఆచరణలో అమలు జరిపించేటటువంటి మంచి అవకాశం మంచి సమయం వచ్చింది. నేను ఎవరు గురించి మాట్లాడకముందే, ఎవరి గురించి మాట్లాడం లేదని చెప్పిన తరువాత కూడా ఈ తొందరపాటు పనికిరాదని ఒకరినిఒకరు అర్థం చేసుకోవలసిన ఒకరిని ఒకరు పూర్తి అర్థం చేసుకొని వ్యవహరించవలసిన అత్యంత ప్రధానమైన వేదిక శాసన సభ. అర్థం చేసుకోడానికి నిరాకరిస్తే పొరపాటు జరుగుతుందనే విషయాన్ని కూడా గమనించాలని నేను గుర్తిస్తున్నాను. నేను సంపూర్ణంగా విశ్వసిస్తున్నాను. ఈ శాసన సభలో మన ప్రజలకు సంబంధించిన సమస్యల గురించి చర్చిద్దాము. ఒకానొక విషయంపైన అధికార పక్షానికి ప్రతిపక్షానికి భిన్నాభిప్రాయలు ఉండడం కూడా సహజమే. భిన్నాభిప్రాయలు వ్యక్తం చేసుకొనే సందర్భంలో కొద్దిగా శృతిమించడమే కాని వివరంగా చెప్పడము కాని కోపతాపాలు వ్యక్తం కావడం సహజం . ఇలాంటివి చరిత్రలో అనేక సందర్భాలలో జరిగినాయి. పార్లమెంటులో, ఆంధ్రప్రదేశ్ శాసన సబలో కూడా ఇంత కంటే తీవ్రమైన సమస్యలు బయట వుంటే, బయట సమస్యలయొక్క ప్రతిబింబం, ప్రతిధ్వని ఈ శాసన సభలో జరగడం సహజం . అయితే ఒక సున్నితమైన విషయాన్ని మనవిచేస్తున్నాను. శాసనసభకి కాని అందరి కంటే ప్రధానంగా గౌరవమైన శాసన సభ అందరియొక్క కాన్ఫెస్ భద్రపర్చే బాధ్యత కల్గిన అధ్యక్ష స్థానంపైన , స్పీకర్‌పైన చాలా గురుతరమైన బాధ్యత వుంది. దానిని గౌరవించాలని, ఆచరించాలి, అందరి పట్ల వినమ్రత ప్రకటించాలని విశ్వాసం కూడా మనందరికి వున్నది. అయితే చాలా బాధపడుతున్నాను. ఇటువంటి సందర్భంలో పక్షపాతం లేకుండా రాజకీయం లేకుండా ఒక నీతి నియమానికి సంబంధించిన విషయాన్ని నా సహచరులకు వినిపించకపోతే అంత కంటే మించి నేను చెప్పగల్గేది ఏమి లేదు. నేను స్పీకర్‌యొక్క గురుతరమైన బాధ్యతను వారి పట్ల సభ్యులు చూపించే వినమ్రతను చెబుతూ మనవిచేస్తున్నాను. ఒకానొక సందర్భంలో కోపతాపాలు శృతిమించినప్పుడు కోపతాపాలు చర్చలు ద్వారా మాటల ద్వారా కంట్రోల్ కావడం సాధ్యం కావడం లేదు అటువంటి పరిణామాన్ని స్పీకర్‌గారు కాని సభ నాయకుల గుర్తించినప్పుడు దానికి సమరసభావంతో పరిష్కరించే 1,2,3 ప్రయత్నాలు అందరం చేసినప్పటికి వారు ఆ పరిస్థితుల్లో సభయొక్క ప్రశాంతతను సభయొక్క ప్రత్యేకతను సభలో ఉండవలసిన హుందాతనాన్ని కాపాడవలసిన బాధ్యత సభానాయకులు, ప్రతిపక్షనాయకులు, శాసన సభ మంత్రిగారు అలాగే స్పీకర్‌గారు, మీ ముగ్గురు, నల్గురుపైన ప్రధానంగా ఉంటుందనే విషయాన్ని మరొకసారి తెలియచేయడానికి నేను సంతోషిస్తున్నాను. మీరు చేయండి, మీ నిర్ణయానికి మేము కట్టుబడి ఉంటాము. కాని జరగనివ్వండి, ఇంకా ముదరనీయండి, ముదురు పాకానికి రానివ్వండి, ఏమి జరుగుతుందో చూస్తాను అనే పద్ధతిలో ఉండడం శాసన సభయొక్క సాంప్రదాయలకు విరుద్ధం . కాబట్టి దయచేసి మీరు ఒక నిర్ణయానికి రావాలని కోరుతున్నాను.

MR.SPEAKER: My advice and suggestion to the Hon'ble Members is to close the issue here. Let us not go further into it. I have been very clear. It was only with a good intention that I have made a mention. Nothing more than that. Let us leave it here. ఎక్కువ సమయం స్పీకర్ గురించి చైర్ గురించి మాట్లాడే అవసరంలేదు. మనం అందరం కూడా మన బాధ్యతను నెరవేర్చుకుందాము. ఈరోజు ప్రజా సమస్యలపైన వెళదాము, మీరు కూర్చొండి.

మ.1.10

మీరు కూర్చోండి. No more discussion on that. ఈ రిజల్యూషన్‌పై చర్చ అయిన తరువాత I will come back to you.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, ఇది బడ్జెటు సమావేశాలకు సంబంధించిన సెషన్ అని మనందరకు తెలుసు. బడ్జెటుకి సంబంధించిన డిమాండ్స్ చాలా ఉన్నాయి. ఇవన్ని గిలెటిన్ అయ్యే పరిస్థితి ఉంది. ఈ పర్యాయం క్రొత్త శాసనసభ్యులు ఎక్కువ మంది వచ్చారని, అందరూ సభలో మాట్లాడడానికి అవకాశం కలగాలని, వారందరూ చర్చల్లో పాల్గొనేట్లు చేద్దామని బి.ఎ.సి.లో మనం అనుకొన్నాము. కానీ బడ్జెట్ సమావేశాలను ప్రక్కన పెట్టి, బురదచల్లే కార్యక్రమంగా సమావేశాలను తయారు చేసుకొనే విధంగా, ప్రభుత్వ, ప్రతిపక్షాలు చేయడం సమంజసం కాదు. పెద్దలు రాజేశ్వరరావు గారు మాట్లాడుతూ, కేవలం ఒకవైపే చెప్పారు. రెండవ వైపు చెప్పాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వాన్ని కోరేదేమంటే, ప్రభుత్వం వెపు నుండి కానీ, ప్రతిపక్షం వైపు నుండి కానీ సరైన ఆలోచనతో సభని ముందుకు నడుపించుకోవాల్సిన ఆలోచన ఉంటేనే సభా కార్యక్రమాలు సజావుగా సాగుతాయి. మేము ఏదైనా చేసి సభని స్థంభింపచేస్తామంటే ఎట్లా. గతంలో వారు ఇటువైపు, వీరు అటువైపు ఉన్నారు. మేము ఇక్కడే ఉన్నాము. నేను చూసిన ఆ నాలుగు సంవత్సరాల్లో స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి టేబుల్ని కొట్టిన ధాఖలాలు లేవు. అంతకు ముందు నాకు తెలియదు. స్పీకర్ గారు ప్రతిపక్ష నాయకులను ఉద్దేశించి ఏమైనా కమెంట్స్ చేసినా, దానికి సంబంధించి హర్ట్అయినా, మనందరకు తెలుసు. గతంలో ప్రతిపక్షనాయకులు ఏదైనా స్పీకర్ని ఉద్దేశించి మాట్లాడినా, అప్పటి పాలకపక్షం వారు 'మీకు స్పీకరంటే గౌరవం లేదని' దాడి చేసేవారు, అటువంటి సందర్భంలో, ఛైర్పై కామెంట్స్ చేయాల్సింది కాదని, దీనికి ఒక ఫోరం ఉండేది, అందరం కలిసి అక్కడ డిస్కస్ చేసి సభ దృష్టికి, తీసుకురావడానికి there is a forum. దానికి ఒక ఫోరం ఉంది. మైక్ వచ్చినప్పటి నుండి మనం మాట్లాడిన, ఛైయిర్పై మాట్లాడడం న్యాయంకాదని, పెద్దలు రాజేశ్వరరావుగారు చెప్పినందుకు వారికి ఈ విషయం గుర్తు చేస్తూ, మీరు అటు ఇటు వారిని కూడా గుర్తుంచుకోవాలని చెపుతున్నాను. మా వైపు నుండి నేను ఈ సభకి ఎన్నికైన నాటి నుండి ఇప్పటి వరకు నేను చూడనటువంటి పరిణామం నేడు జరిగింది. దీనికి తల వంచుకొనే పరిస్థితి ఉంది.

(అంతరాయం )

దేవేందర్ గౌడ్ గారు మీరేమి చెప్పారో మీకు తెలుసు. సమస్యని సమస్యగా చూద్దాము. సంఘీ విషయంలో మికు ప్రేమ ఉన్నట్లు మాకు ప్రేమ లేదనట్లు కాదు. మీరు మీ అభిప్రాయాలను ప్రొజెక్ట్ చేశారు. నిరశన తెలియజేశారు. సంఘే విషయంలో మా రిజర్వేషన్స్ మాకు ఉన్నాయి. మేము చెప్పాల్సింది చెప్పాము. ఈ రోజు ఉన్న బిజినెస్, రేపు నిర్వహించాల్సిన బిజినెస్ మీరు మైక్ తీసుకొని చెప్పండి. బి.ఎ.సి.లో మనం చర్చించుకొని ఇక్కడ రంకెలు వేసుకొంటున్నాము. ఆది ఏవిధంగా కరెక్టు అవుతుంది. నీతి ఇతరులకు చెప్పి, మీరుపాటించకపోతే ఒకటే రీతి ఉంటుందా? ప్రభుత్వం ఏర్పడి రెండు మాసాలు కూడా కాలేదు. మొదటి సమావేశాలే.. తప్పు ంటే నిర్ధాక్షిణ్యంగా మేము చెపుతాము. ఈ పరిస్థితిని ఆలోచించకుండా, బురదచల్లే కార్యక్రమంగా..... మీరు వారిపైనా మా పైనా చల్లారు. ప్రజలు అర్ధం చేసుకొని ఇక్కడికి మిమ్మల్ని పంపించారు. దయచేసి ఇటువంటి పరిస్థితులను, భవిష్యత్తులో మళ్లీ రాకుండా ఉండడానికి తగు చర్యలు తీసుకోవాలి. మేము కూడా గతంలో 'వెల్'లోకి వెళ్లాము. కానీ ఇంత అగ్రెసీవ్గా మొదటి సెషన్లోనే వెళ్లలేదు.

(అంతరాయం )

దయచేసి మీరు ఓపికతో వినండి. వీరు (తెలుగుదేశం )ప్రపంచ బ్యాంకును మోసి, మోసి ఇక్కడకు వచ్చారు. వారు (కాంగ్రెస్) కూడా మోస్తే అదే పరిస్థితి వస్తుంది. దయచేసి ప్రజల సమస్యలపై చర్చిద్దాము. ఈ విధంగా ఆస్పర్షన్ చేయడం భావం కాదు. బి.ఎ.సి.లో మనం కూర్చొని డిస్కస్ చేసుకొందాము. నేను మిమ్మల్ని ఉద్దేశించి చెప్పడం లేదు. గుమ్మడికాయల దొంగ ఎవరంటే, భుజాలు తడుముకొన్నట్లుగా తీసుకొంటే నేనేమి చేయను. సభా సంప్రదాయాల్ని పాటించమని మీరు మాకు నేర్పించాలి. మీరంతా పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, మంత్రులుగా చేసిన మీరే ఇటువంటివి చేస్తే ఇక మా పరిస్థితి ఏమిటి? దయచేసి ఆలోచించండి. ఇటువంటి పరిస్థితి మేము తీవ్రంగా చింతిస్తున్నాము.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి :– అధ్యక్షా, ఈ రోజు శాసనసభలో ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడం చాలా దురదృష్టకరం. సభా సాంప్రదాయాలకు హుందాతనానికి ఇవి పూర్తిగా విరుద్ధమైనవి. మొదటి సారి మేము శాసనసభకి వచ్చాము. ఈ సభని ఎంత హుందాగా నడుపుకోవాలో, బాధ్యతాయుతంగా నడుపుకోడానికి ప్రతిపక్షంగా మా వైపు నుండి పూర్తి సహకారం ఉండాల్సిన అవసరం ఉంది. మొన్న ఒక రోజు సభా సమయం వృధా అయింది. స్పీకర్ గారు రూలింగ్‌కి విరుద్ధంగా వారు పోడియం దగ్గరకు వెళ్లి బల్ల గుద్దడాన్ని మా పార్టీ వ్యతిరేకిస్తోంది. ఇలా చేయడం ఎంత వరకు సమంజసమో వారే తెలియజేయాలి. ఎప్పుడైనా సంతృప్తికరమైన జవాబు రాదు. సంతృప్తికరమైన జవాబు రాలేదని సభలో గందరగోళం సృష్టించడం బాగాలేదు. వారు అధికారంలో ఉన్నప్పుడు కూడా సంతృప్తి కరమైన జవాబు ఇస్తారని కాదు. న్యాయవిచారణ జరిపిస్తామని అన్నారు.

(అంతరాయం )

దానికి సంబంధించి యింక్వయిరీ చేయిస్తామని అన్నారు. అయినా ఇటువంటి కార్యక్రమాలు చేయడం సరైన పద్ధతి కాదు. పెద్దలు రాజేశ్వరరావు గారు సభ తీరుపై చెప్పారు. సభ ఆర్డర్‌లో ఉండడానికి అందరూ సహకరించాలి. ప్రధాన ప్రతిపక్ష నాయకులు కూడా సహకరించాలి. ప్రతిపక్షనాయకులు సభలో ఉండగా, వారి వారంతా పోడియం దగ్గరకు వెళ్లడం సభా సాంప్రదాయం కాదు. ప్రజలు లైవ్ చేస్తున్నారు. ఏ రకమైన పద్ధతిని తెలుగుదేశం వారు అవలంభిస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారు. ఈ సభని భ్రష్టు పట్టించడానికి ప్రయత్నం చేయరాదు. అనవసరంగా సమయం వృధా చేయడం వల్ల, ప్రజల సమస్యలు చర్చకు రాకుండా పోతున్నాయి. ఒక్క డిమాండ్ పై కూడా చర్చించ లేదు. ఇది చాలా అన్యాయం. క్రొత్తగా ఎన్నికైనా శాసనసభ్యులం సభలో ఉన్నాము. ఇప్పటికే ఒక గంటకుపైగా సమయం వృధా అయింది. మంత్రిగారు రిజొల్యూషన్ పెట్టారు. మీరు దానిపై చర్చ పూరైన తరువాత, అవకాశం ఇస్తామన్నా ఓపిక లేకుండా తిరిగి సభలో గందరగోళం సృష్టించే విధానం మానుకొంటే, మంచిది. స్పీకర్ గార్కి సహకరించాల్సిందిగా మా పార్టీ తరఫున వార్కి విజ్ఞప్తి చేస్తున్నాను. పోడియం దగ్గరకు వెళ్లి బల్ల గుద్దడం దురదృష్టకరం. దీన్ని మేము ఖండిస్తున్నాము.
మ. 1.20

•శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డిః అధ్యక్షా, ఒక చిన్న అనుమానం . గౌ.ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు ఒక పెద్ద మనిషి లాగా ఈ సభలో మౌనంగా కూర్చున్నారని అన్నారు. అవును. ఎనిమిది కోట్ల మంది ప్రజలచే ఎన్నుకోబడిన ముఖ్యమంత్రి ఒక పెద్ద మనిషి కాదా అని నేను అడుగుతున్నాను. ప్రజలు ఎన్నుకున్న ఒక ప్రజా నాయకుడు పెద్ద మనిషి కాదా అని నేను ఆయనను అడుగుతున్నాను. ఇక రెండవది దేవేందర్ గౌడ్ గారు మాట్లాడుతూ మాటి మాటికీ మా గొంతులు నొక్కేస్తున్నారని, మమ్మల్ని మాట్లాడనీయడం లేదని అన్నారు. అధ్యక్షా , ఇది ఎలా వుందంటే అత్త పెట్టే ఆరళ్లే చూస్తారు కాని కోడలు చేసిన కొంటె పనులు చూడరన్నట్లుంది. అధ్యక్షా-ఈ సమావేశాలు మొదలైన నాటి నుండి ప్రతి రోజూ వాళ్లు స్పీకర్ పోడియమ్ దగ్గరకు వెళ్లడం, ప్రతి రోజూ ఏదో విధంగా లొల్లి చేయడం ఇదేం పద్ధతి? తొమ్మిది, పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబు నాయుడు గారంటే నాకు చాలా గౌరవముంది. కాని ఆయన వాళ్ల సభ్యులు ప్రతి రోజూ స్పీకర్ పోడియమ్ దగ్గరికి వెళ్లి లొల్లి చేస్తుంటే ఎప్పుడైనా నిరోధించారా? ఇక పెద్దలు రాజేశ్వర రావు గారైతే సభ సజావుగా నడవాలి, సభను అందరూ గౌరవప్రదంగా నడవడానికి సహకరించాలి అని చెబుతుంటారు. సభ్యుల ప్రవర్తన సక్రమంగా వుండేలా ఎథిక్స్ కమిటీ చూడాలంటారు. చాలా సంతోషం . అయ్యా రాజేశ్వర రావు గారూ, మీరు కౌరవుల మధ్య కూర్చున్న భీష్మునిలా వున్నారు. మీ మాటలు వాళ్లు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. మీ సభ్యులు స్పీకర్ పోడియమ్ దగ్గరకు పోయి బల్లమీద చరచడం చాలా దారుణం ఇదేం పద్ధతండీ?ఇది స్పీకర్‌ను అవమానించడం కాదా? ఈ విధంగా చేసిన మీ సభ్యులు క్షమాపణ చెప్పాలని నేను కోరుతున్నాను.

• An astirisk before the name indicates confirmation by the Member,

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు(కుప్పం)ః అధ్యక్షా, ఈ అసెంబ్లీలో నేను అనేక పర్యాయాలు చెప్పాను. ఈ రోజు అసెంబ్లీలో చూస్తే కాంగ్రెస్, టీ ఆర్ ఎస్, కమ్యూనిస్టు పార్టీలు కలిసి పోటీ చేశారు కాబట్టి వాళ్లు ఏమి చేసినా సమర్థిస్తారు. దానిలో ఆశ్చర్యం లేదు. మేము ప్రధాన ప్రతిపక్షంగా వున్నాము.

(మీరు బీ జే పీ తోకలిసి పోటీ చేశారు కదా అన్న మాట అధికార పక్ష సభ్యుల నుండి వినిపించింది)

అవును మేము బీజేపీ తో కలిసి పోటీ చేశాం . మీరు నాలుగు పార్టీలతోకలిసి పోటీ చేశారు. ఇంకా మీ పార్టీలో కొంతమందికి టికెట్లు ఇవ్వకపోతే వాళ్లలో కొందరు ఇండిపెండెంట్లుగాను, మరి కొందరు కొన్ని ఇతర పార్టీల తరఫున పోటీ చేసి గెలిచారు. ఏమైనా ఒకటి ప్రధానంగా ఆలోచించవలసిన అవసరముంది. మేము ప్రతిపక్షంలో వున్నాము. మీరు అధికార పార్టీగా వున్నారు. మీరు అధికారంలో వున్నారు కాబట్టి, వాళ్లు మీకు మిత్రులుగా పోటీ చేసి గెలిచారు కాబట్టి ప్రతి సమస్య పైనా స్పందిచినప్పటికీ ఎప్పటికప్పుడు మిత్రులుగా మీకు వారు సహకరించే అవకాశముంటుంది. దాన్ని నేను కాదనడం లేదు. నరసింహయ్య గారు నిన్న జరిగిన చర్చలో మమ్మల్ని తప్పుపట్టడం జరిగింది. నేను చాలా సార్లు మీ దృష్టికి తీసుకొస్తున్నాను. మాకు ఒక నిమిషం కూడా మాట్లాడడానికి మైకు రావడం లేదు. అవతలి వారికి మాత్రం ఎక్కువ సమయం వస్తుంది. నేను ఆ వివాదాల జోలికి పోవడం లేదు. నిన్న జరిగిన చర్చ సందర్భంగా మేము చాలా విషయాలు స్పష్టంగా చెప్పాము. కొన్ని డిమాండ్స్ కూడా పెట్టాము. ఆ డిమాండ్స్ పైన మళ్లీ పర్స్యూచేశాం తప్ప మరకొటి కాదు. ఈరోజు కూడా ఉదయం రాగానే మూడ్ అఫ్ ది హౌస్‌ని బట్టి ఈ విషయాన్నే మీ దృష్టికి తీసుకొస్తున్నాము. క్వశ్చన్ అవర్, జీరో అవర్‌కు సహకరించాము. ఆ తరువాతనే మళ్లీ ఈ సమస్యపైన మీ దృష్టికి తీసుకొచ్చాము. బాధ్యతాయుతమైన ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి ప్రజల మేలు కోసం పని చేయవలసిన బాధ్యత మాపైన వుంది. అందుకు స్పందించని ప్రభుత్వం పై నిరసనగా ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఒత్తిడి తీసుకొచ్చాము. ఈ సమస్య బాల కార్మికులకు సంబంధించినది కాబట్టి మీరు నిన్న ఈ చర్చకు ఇచ్చిన సమాధానం మాకు సంతృప్తి కలిగించలేదు. దీనిపై మీరు ఏ నిర్ణయం తీసుకున్నప్పటికీ దానిపై ముందుకు పోవలసిన అవసరం ఉంది. అంతేకాని మీరు ప్రవేశపెట్టిన తీర్మానం చర్చకు వచ్చినప్పుడు నేను చెప్పవలసింది గట్టిగా చెప్పాను తప్ప కించపరిచే విధంగా మాట్లాడలేదు. నిన్న మీరు చేసిన దానిని విత్‌డ్రా చేసుకోవాలని నేను చెప్పలేదు. ఏది మాట్లాడినా మీరు వ్యంగ్యంగా మాట్లాడం బాగాలేదు. ఈ ఇస్యూని కేవలం కాలయాపన చేయడం తప్ప మరొకటి కాదు. ముందుగా బాల కార్మికుల సమస్య విషయం తేల్చినతరువాత మీరు ప్రవేశపెట్టిన తీర్మానం గురించి కూడా మాట్లాడుతాను. దానిపై మా అభిప్రాయాలు మాకు ఉన్నాయి. మీకు బలం ఉంది కదా అని ఈ విధంగా చేయడం సమంజసం కాదు. ఒక ప్రధాన ప్రతి పక్షంగా ఉన్న మేము ప్రజా సమస్యలపైన స్పందించవలసిన అవసరం ఉంది. ఆ విధంగా స్పందించే విషయంలో మాకు అవకాశం ఇవ్వాలని మరొకసారి మిమ్మల్ని కోరుతున్నాను.

SRI N. KIRAN KUMAR REDDY(Vayalpadu): Sir, please see page 120 of Kaul & Shakdhar. Second paragraph. The Speaker's ruling, as already stated, cannot be questioned except on a substantive motion. A member who protests against the ruling of the Speaker commits contempt of the House and the Speaker. The Speaker's decision is equally binding whether given in the House or on the departmental file. He is not bound to give reasons for his decision. Members cannot criticize directly or indirectly inside or outside the House any ruling given, opinion expressed or statement made by the Speaker. Page 121 - He may direct any member guilty of disorderly conduct to withdraw from the House and name a member for suspension. If the member disregards the authority of the Chair and persists in obstructing the proceedings of the House he may adjourn or suspend the business of the House. It has become the practice of the Leader of the Opposition. It is shameful for me to say that daily he has been criticizing the Chair. This is not good for democracy. He had been the Chief Minister for nine years.

గతంలో తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వున్న వ్యక్తి ఈ విధంగా బిహేవ్ చేయడం ఎంతమాత్రం సమంజసం కాదు. కాబటి he has to apologize to the Speaker.ఈ సభలో ఆయన ప్రవర్తించిన తీరు, స్పీకర్ పట్ల ఆయన ప్రవర్తన చాలా గర్హనీయం. కాబట్టి ఆయన సభకు క్షమాపణ చెప్పాలని నేను సభాముఖంగా కోరుతున్నాను. What is his behaviour? He has to apologize to the House. Let him apologize to the House.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మామూలుగా మన అందరం శాసనసభను సవ్యంగా నడుపుకోవాలనే భావనతో ఈ సభలో మాట్లాడుకుంటున్నాము.

(తెలుగుదేశం సభ్యుల నుండి మీకు లేదండీ అనే మాటలు వినిపించాయి)

అధ్యక్షా, ఈ సంస్కారం ఎక్కడ నుండి వచ్చిందో నాకు అర్థం కావడం లేదు. సభను సవ్యంగా నడుపుకుందామంటే మీకు లేదండి అని అక్కడ నుండి సమాధానం వచ్చింది. ఈ రుగ్మత ఎక్కడ నుండి వచ్చిందో? అయ్యా, రాజేశ్వర రావు గారు మీకు ఈ మాట వినపడిందా? మరి దీనికి మీరు ఏమంటారు? మీరు మాట్లాడుతున్నప్పుడు ఇష్టం ఉన్నా లేకపోయినా పెద్ద వారు మంచి సలహాలు ఇస్తారనే భావంతో విని సంతోషపడతాము. నేను మనవి చేసేది ఒక్కటే, చంద్రబాబు నాయుడు గారు ఇప్పుడు ప్రతిపక్షనాయకులు. గతంలో 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పరిపాలన చేసారు. అస్లెంబ్లీ సమావేశాలు ఎన్నింటిని నిర్వహించారు?వారికి రూల్స్ గురించి తెలియదా? ఈరోజు స్పీకరు గారు క్వశ్చన్ అవర్ అయిన తరువాత, జీరో అవర్ అయిన తరువాత టీ బ్రేక్ ఇచ్చారు. ఆ తరువాత రీ అసెంబుల్ అయినవెంటనే నన్ను ఒక మోషన్ మూవ్ చేయమన్నారు. నేను స్పీకరు గారి ఆదేశం మేరకు మోషన్ మూవ్ చేసిన తరువాత మీరు ఈ రకంగా అభ్యంతరం పెట్టడం ఏం సమంజసం? ఏ నిబంధనావళితో నిమిత్తం లేకుండా నిన్న మొన్న చర్చించిన అంశాలను మరలా తీసుకురావడం, ప్రవేశపెట్టిన తీర్మానాన్ని తరువాత చేపట్టమని చెప్పడం ఏం ధర్మం?

మ.1.30

ఇది ఏరకమైన నీతి, ఏరకమైన నిబంధన, ఎప్పటి సాంప్రదాయం . ఎప్పుడైనా తొమ్మిదేళ్ల పాలనలో ఏ ఒక్క సందర్భంలో మీరు చేసింటే చెప్పండి, మేము కరెక్ట్ చేసుకుంటాం . రెండవదేమంటే, ప్రతి ఒక్కరూ కూడా స్పీకర్‌గారిని గౌరవించాలని మాట్లాడుతున్నాం . ఇంతకు ముందు దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడారు. నేను చాలా సంతోష పడ్డాను వారు మంచి సలహాలు ఇస్తున్నారని. వారు కూడా మాట్లాడి, మాట్లాడి చివరికి వచ్చేసరికి వారి సభ్యుల ప్రవర్తనను ఖండించేందుకు వారికి మనసు రాలేదు. చంద్రబాబు గారు మాట్లాడుతూ ఇక్కడ ఏమి జరుగుతోందో దేశ ప్రజానీకమంతా చూస్తోంది టి. వి.లలో అని అన్నారు. వాస్తవమే , టి.వి. లలో అందరూ చూస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రిగారు ఎలా సైగలు చేస్తున్నారు, రోశయ్యగారు ఎలా సైగలు చేస్తున్నారో అన్నీ టి.వి. లలో కనబడుతున్నాయి. కనబడనిదేమిటి? నిన్న జనార్థన్ రెడ్డిగారు ఒక మాటన్నారు. రాజశేఖర్ రెడ్డిగారు గౌతవ బుద్ధిడిలా మారిపోయారని అన్నారు. మాట్లాడకుండా, గందరగోళం చేయకుండా సరిగా కూర్చుంటే కూడా నేరమేనా? ఈ రోజు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ, రాజశేఖర్ రెడ్డిగారు మౌనంగా కూర్చుంటున్నారు, నాలాగా కూర్చోవడం లేదు, నేను అలా కూర్చున్నానా? నేను అప్పుడు అందరినీ రెచ్చగొట్టే వాడిని, ఆయన రెచ్చగొట్టడం లేదంటున్నారు. ఇదెక్కడి పద్ధతి అధ్యక్షా? ముఖ్యమంత్రిగారు మౌనంగా కూర్చుంటే తప్పా? ఆయన మాట్లాడకుండా ఉంటే తప్పా?

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

అధ్యక్షా, వీళ్లకు సభను నడుపుకోవాలని లేదు. సభ సవ్యంగా నడవడం వారికిష్టం లేదు. అదే పద్ధతి, అదే సంస్కారం, ఈరకంగా సభను disrupt చేసి సవ్యంగా నడవకుండా చేయడం మంచిది కాదు. నేను ఒకటే మాట చెబుతున్నాను. ఇంత చర్చ

జరిగింది, పోడియం దగ్గరకు వచ్చారు.  ఇదివరలో  చాలా సార్లు కూడా పోడియం వద్దకు వచ్చారు.  అపోజిషన్‌లో వున్న మమ్ము లను గౌరవించకుండా మా గొంతులు నొక్కేస్తున్నారని వారంటున్నారు.  వారిని అడుగుతున్నాను, ఇప్పటి వరకు జరిగిన సందర్భా లను ప్రక్కన పెడదాం .  గతంలో 90 మంది శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీ తరపున వున్నపుడు మీరు ఎన్ని పర్యాయాలు వాళ్లను సస్పెండ్ చేశారో ఒక్కసారి కౌంట్ చేసుకోండి.  మేము చాలా ఓపిగ్గా వున్నాం .

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

వారికి సస్పెండ్ కావాలనే కోరిక వుంది.  మేము దానికి ఇష్టపడడం  లేదు.  ఎందుకు తొందర పడాలి?  మావాళ్లు ఉద్రిక్తపడు తున్నా వద్దని  వారిస్తున్నాం .

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

అధ్యక్షా, పాపం వాళ్లకు లోపల  పులితేపులు వచ్చినట్లుగా  ఏమేమే మాట్లాడుతున్నారు.  వినే ఓపిక కూడా లేదు వారికి. మీరందరూ మాట్లాడుతుంటే ఓపిగ్గా వింటున్నాం .  మంచి పద్ధతులు కొంచెం అలవాటు చేసుకోండి.  మేము కోరేది ఒక్కటే. వెనుకటికి ఒక కుర్రాడు తన తల్లిని చంపేశాడు . చంపేసిన తర్వాత అతను కోర్టులో విచారణ ఫేస్ చేస్తున్నాడు.  జడ్జి అతన్ని ప్రశ్నిస్తూ,  నీవు నీ తల్లిని చంపావు, నీకు శిక్ష విధిస్తున్నానని అన్నారు.  అపుడు ఆ కుర్రాడు ఏమన్నాడంటే, అయ్యా, నేను తల్లి లేని వాణ్ణి, నన్ను శిక్షించకండని అన్నాడు.  తల్లిని చంపేసింది వాడే,  చంపి అయ్యా నేను తల్లి లేని వాణ్ణి, నన్ను రక్షించండని అన్నాడట . ఇక్కడ పరిస్థితి కూడా అదే విధంగా వుంది.  శాసనసభ మొత్తాన్ని డిస్టర్బ్ చేసి, శాసనసభ నిబంధనలకు, నియమావళికి తిలోద కాలు ఇచ్చి స్పీకర్‌గారి పోడియం వద్దకు దూసుకెళ్లి బల్లను గుద్దారు.  గతంలో పోడియం దగ్గర వెళ్లడం చూశాను గాని  ఈ విధంగా స్పీకర్‌గారి బల్ల మీద పిడిగుద్దులు గుద్దడం నేను ఇదివరలో చూడలేదు.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సభ్యులు '' షేమ్, షేమ్ '' అని తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి గట్టిగా నినాదాలు చేశారు.)

ఎవరైతే ఆ పని చేశారో ఆ గౌరవ సభ్యుడు లేచి సభకు క్షమాపణ చెప్పి వారి గౌరవాన్ని, సభా గౌరవాన్ని కూడా కాపాడమని కోరుతు న్నాను.  అధ్యక్షా, నిబంధనల ప్రకారం  మీరు సస్పెండ్ చేయడమో, నేమ్ చేయడమో వద్దు  .  వచ్చిన వారు ఎవరైనా సరే ఉద్రే కంలో వచ్చింటారు, కాకపోతే  ఈ సభా గౌరవాన్ని కాపాడాలి.  నేను కోరేదమంటే,  శాసనసభ్యులుగా మనల్ని  ఎన్నుకున్న ప్రజానీకం యొక్క ప్రతిష్టను కాపాడాలంటే వాలంటరీగా తప్పును ఒప్పుకోవాలి.  ఎక్కడైనా తప్పు జరిగితే నేను క్షమాపణ కోరడా నికి కూడా  తయారుగా ఉన్నాను, కాని క్షమాపణ అక్కర్లేదు, అంత మాట వద్దు .  I am sorry  అని చెబితే, దాంతో  వదలిపెడితే సరిపోతుంది.  లేకపోతే ఈ సభా గౌరవానికి తీవ్ర భంగం వాటిల్లుతుంది.  దేశమంతా చూస్తోంది ఈ శాసనసభా సమావేశాలను. వాళ్లు కూడా అంగీకరించారు కాబట్టి  ఎవరైతే స్పీకర్‌గారి బల్ల మీద గుద్దారో వారు లేచి  విచారం వ్యక్తం చేయడం సబబుగా ఉంటుంది, ఇది అవసరం .  దీని తర్వాత బిజినెస్ డిస్పైడ్ చేయండి, ఎలా కావాలంటే అలా నడుపుకుందాం .  అంతే గాని, ఒక రెజ ల్యూషన్ ప్రవేశపెట్టిన తర్వాత  మధ్యలో దాన్ని ఆపి వేరే అంశాన్ని తీసుకోవడం సబబేనా?  ఆలోచించండి.

SRI NOMULA NARASIMHAIAH : Sir, I am on a point of clarification.

MR. SPEAKER :  I have called the Leader of the Opposition. చంద్రబాబు నాయుడు గారు మీరు మాట్లాడండి.  Nobody will get opportunity. I have called the Leader of the Opposition.

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు ః కేశవ్ గారు మాట్లాడతారు.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ)ః అధ్యక్షా, మిత్రులు కిరణ్‌కుమార్ రెడ్డిగారు స్పీకర్ రూలింగ్ గురించి కోట్ చేశారు. ఈ ఇష్యూకు సంబంధించి ఇదివరలో రూలింగ్ రాలేదు కాబట్టి his Point of Order does not arise. గౌరవ సభావ్యవహారాల శాఖా మంత్రిగారు మాట్లాడుతూ, Leader of the House మౌనంగా కూర్చుంటున్నారని గౌరవ ప్రతిపక్షనాయకులు అన్నట్లు చెప్పారు. దాని గురించి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. I have just wanted to quote one incident in this regard because we definitely have highest respect for the Leader of the House. Please see page 141 of Kaul and Shakdher. "The responsibility of the Leader of the House is not only to the Government and its supporters in the House, but to the opposition and to the House as a whole. He maintains liaison between the Government and the opposition groups in the House. He is the guardian of the legitimate rights of the opposition as well as those of the Government. As such he should be among the foremost champions of the rights of the House as a whole and see that the House is not denied despite pressure from any quarter its rightful opportunities.

He should be present in the House for most of the time and during the Question Hour and thereafter at the beginning of the normal business of the House. His foremost duty is to assist the Speaker in the conduct of the business. He should be at all times prepared to intervene in the discussions, respond to the demands of the opposition in the matter of giving opportunity for debate."
మేము ఇంతే అడిగాం. వారికి సుదీర్ఘమైన 25 సంవత్సరాల అనుభవం వుంది and he has been a fighter. మాకు దాని గురించి కూడా బాగా తెలుసు . We have only requested him to intervene. At the same time we have highest respect for the Chair. మేము అక్కడికి ఏ పరిస్థితుల్లో వచ్చామో మీదృష్టికి తీసుకొస్తున్నాను. మేము సభకు పూర్తిగా సహక రించాం . We wanted to express our grief. సభా వ్యవహారాల శాఖా మంత్రిగారు రెజల్యూషన్ మూవ్ చేయక ముందు మేము మిమ్ములను అడుగుతున్నాం, దయచేసి మాకు అవకాశం ఇవ్వండి, మా బాధ చెప్పుకుంటాం, వారికిష్టమైనదేదో వారు చెబుతారు, లేదంటే డెమోక్రటిక్ గా వేరే ఛాన్సెస్ మాకు వున్నాయని చెప్పే లోపల రెజల్యూషన్‌ను మూవ్ చేయడం జరిగింది. సభ ఆర్డర్‌లో లేనపుడు ఎప్పుడైనా రెజల్యూషన్స్ మూవ్ చేయబడ్డాయా? హౌస్ బిజినెస్ కంటిన్యూ చేయబడిందా?

MR. SPEAKER : I have called Leader of the Opposition. No please, Devender Goud Garu. I am sorry. I want to close the issue. It is already 1.40 a.m. I have only called Leader of the Opposition. Chandrababu Naidu Garu, I have given you opportunity.

I have to close the issue. I have called the Leader of the Opposition, Sri Chandrababu Naidu. మీరు మాట్లాడండి. We have to close this issue. Please take your seats. ప్రతి ఒక సభ్యుడు లేవగానే మైకు కావాలంటే ఎలా? It is not possible.

SRI GADE VENKATA REDDY: He is reluctant to speak, Sir.
ఉ.1.40

శ్రీ ఎన్.నర్సింహయ్యః అధ్యక్షా, తమరి ద్వారా ఒక పాయింట్ క్లారిఫై చేయదలచుకున్నాను. మీరు అపోజిషన్ లీడర్‌గారిని పిలిస్తే ఒకసారి జనార్ధన్ రెడ్డిగారు ఒకసారిదేవేందర్‌గౌడ్‌గారు గాని లేస్తారు. అపోజిషన్ లీడర్ అంటే చంద్రబాబుగారా? లేక వీరిద్దరిలో ఒకరా? అపోజిషన్ లీడర్ ఎవరో చెప్పాలి.

MR.SPEAKER: I called Sri Chandrababu Naidu. I am closing the issue.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః నర్సింహయ్యగారికి ఆ మాత్రం తెలియకపోతే ఎలా? నాకు అర్థం కావడం లేదు. మా పార్టీ తరపున ముగ్గురు డిప్యూటీ లీడర్లున్నారు. హౌస్‌లో రోశయ్యగారు, మిగిలిన మంత్రులు ఎలా మాట్లాడుతున్నారో , ఆ విధంగానే డిప్యూటీ లీడర్సు మాట్లాడడానికి అవకాశం లేదనడం ఏ మాత్రం అవగాహన లేని నర్సింహయ్యగారి గురించి చెప్పక్కరలేదు. అనవసరంగా ఇష్యూను డైవర్ట్ చేయవద్దని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. నిన్న అంతా అడిగాము. ఉదయం నుండి ..........

(అంతరాయం)

మీరు చూస్తున్నారు. విషయం చెప్పాలన్నా వినే పరిస్థితిలో లేకపోతే చాలా కష్టం . నిన్న అడిగాము. మీతో ఉదయం నుండి కోపరేట్ చేసి జీరో అవర్ అయ్యాక అడిగాము. పంతాలకు పట్టింపులకు పోకుండా మీరు మాకు అవకాశం ఇవ్వండి. ఆ ఇష్యూపైన మాట్లాడుతాము. గవర్నమెంటును సమాధానం చెప్పమనండి. దాని తరువాత ముందుకుపోవచ్చు. మినిస్టర్సు, మిగిలిన వారు మాట్లాడుతుంటే రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారు, తప్ప సమస్య పరిష్కారం చేయాలనో అందరం కలిసి సభను నడపాలనే ఉద్దేశ్యం వారికి లేదు. ఒక్క మాట మాట్లాడినా రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారు. ఎవరైతే ఈ హౌస్‌ను సజావుగా నడపాలో అలాంటి వ్యక్తులే రెచ్చగొట్టే విధంగా మాట్లాడే ప్రయత్నం చేస్తున్నారు. మీరు కూడా అపోజిషన్‌లో ఉన్నారు. రోశయ్యగారు అప్పుడు లేరు. ఇదే హౌస్‌లో కుండీలు పగులగొట్టారు. స్పీకర్ వద్ద మైకులు విరగగొట్టారు. నేను దానిని సమర్థించడం లేదు. సభా , సాంప్రదాయాలకు వ్యతిరేకంగా , సభా హుందాతనానికి వ్యతిరేకంగా జరిగే ఏ సంఘటనను నేను సమర్థించడం లేదు. దానిని అవకాశంగా తీసుకొని మాట్లాడడం మంచిది కాదు. నేను బాధ పడడం లేదు. స్పీకర్‌గా మీరేమైనా అనవచ్చు. నేను అపోజిషన్ లీడర్‌గా ఉన్నాను. మేము ప్రజాసమస్యలపై మాట్లాడుతున్నాము. చైల్డ్ లేబర్ వచ్చింది. ఇది చాలా ముఖ్యమైన సమస్య. ఒక అధికార పార్టీకి సంబంధించిన ఎమ్‌పిగారు చైల్డ్ లేబర్‌ను పెట్టుకోవడం . చాలా ఇంపార్టెంట్. మేము కొన్ని క్వశ్చన్స్ అడుగుతాము. వాటిని చెప్పమనండి. నిన్న ముఖ్యమంత్రిగారు లేరు. ఈ రోజు వచ్చారు. దాని తరువాత తీర్మానం పైన ముందుకు పోదాము.

(అంతరాయం)

MR.SPEAKER: After this I am closing the issue. Please sit down.

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, 1, 2 పాయింట్సు మనవి చేస్తాను. మేము ఎప్పుడైనా తమ పర్మిషన్ తీసుకొని నేను కాని మంత్రిగారు కాని ప్రభుత్వం తరపున మా వాదన వినిపించే ప్రయత్నం చేస్తాము. మీరు లీడర్ ఆఫ్ ది హౌస్ అని కాని ముఖ్యమంత్రిగారు అని కాని ఉంటే ఆయనకు బదులుగా మేమెవరము లేవము. ఒ.కె. చంద్రబాబుగారు డెలిగేట్ చేసి మాట్లాడిస్తే తప్పు కాదు. చంద్రబాబు నాయుడుగారు ప్రతిపక్ష నాయకుడుగా ఒక మాట అడిగాను. మీ సభ్యుల ప్రవర్తన స్పీకర్‌గారి దగ్గరకు వచ్చి టేబుల్ బద్దలు కొట్టడానికి వస్తే దానికి సమాధానం చెప్పకుండా ఎప్పుడో కుండీలు పగిలాయి, అవీ, ఇవీ అన్నారు. ఆ కుండీలు పగుల కొట్టిన వారు మా దగ్గర లేరు. వారు ఇప్పుడు మీ దగ్గరే ఉన్నారు. చర్చ సాగడానికి హౌస్ ఆర్డర్‌లో రావడానికి ఒక మాట అడుగుతాను. రెజల్యూషన్ మూవ్ చేసిన తరువాత ప్రపోజల్ గురించి మాట్లాడిన తరువాత దానిని ప్రక్కకు పెట్టి వేరే సమస్య పైన, కొత్త సమస్య కాని తీసుకొని చర్చించిన సందర్భం మీరు అధికారంలో ఉన్నప్పుడు జరిగి ఉంటే ఆ సంఘటనను తీసుకువచ్చి ఫలానా రోజు జరిగిందని చెప్పండి. We will adjust. మీద్వారా వచ్చిన దానిని శిరసావహించడానికి రెడీగా ఉన్నాము.

(అంతరాయం)

MR.SPEAKER: The issue is very clear now. You have put forth your version. మీరు చెప్పారు, వారు చెప్పారు. The issue is very clear. మీరు మీ డిమాండ్స్ పెట్టారు. You want the discussion to be taken up before the resolution- అనేది మీ అభిప్రాయం . We are in the midst of the resolution. ఈ రెజల్యూషన్ పూర్తి చేసిన తరువాత we will take it up. ఇది సగం, అది సగం బాగుండదు. We are in the midst of the resolution. It is not the issue whether the House is in order or not. The question is I have asked the Finance Minister to move the resolution. He has moved it with the permission of the Chair. I asked him to move the resolution. తరువాత రెజల్యూషన్ మూవ్ అయింది. డిస్కషన్ స్టార్ట్ అయింది. చర్చ స్టార్ట్ అయింది. If you have any objection on that or if you have anything to say on that kindly tell me because it is the decision of the Speaker. Now I have to close it at some point.

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, ఈ హౌస్ చూస్తుంటే చాలా వింతగా కనిపిస్తుంది. I will tell you the history. ఖన్నా లక్ష్మీనారాయణగారు కంగారు పడకండి చెబుతాను. స్పీకరుగారు సమయం ఇస్తే అన్నీ చెబుతాను. ఎప్పుడు , ఏ సమయంలో ఏమి జరిగిందో ఎవరెవరు ఏమి చేశారో అన్నీ చెబుతాను. స్పీకర్‌గారి దగ్గరకు రావడం అనేది ఏ పరిస్థితిలో వచ్చారనేది ఒకటి. వచ్చిన తరువాత ఏ విధంగా బిహేవ్ చేశారనే దాని మీద మా లీడర్‌గారు అభిప్రాయం చెప్పారు. ఎవరూ ఎంకరేజ్ చేయరు. దానిని ప్రతి ఒక్కరు ఖండిస్తారు. రోశయ్యగారు తెలియనట్లుగా చాలా చక్కగా చిన్న పిల్లవాడిలాగా చెబుతున్నారు. 1985వ సంవత్సరంలో పాత హౌస్‌లో ఉన్నప్పుడు బాంబులు వేసింది ఎవరు? అదే విధంగా ఈ హౌస్‌లో అపోజిషన్‌లో ఎవరున్నా బాధలుంటాయి.

మ 1.50

లేకపోతే కాంగ్రెస్ పార్టీ అపోజిషన్‌గా వున్నప్పుడు కూడా మైకు ఇవ్వకపోయిన సందర్భంలో గాని లేదా ఇంకొక సందర్భంలో గాని పోడియం దగ్గరకు వచ్చినటువంటి సందర్భాలు వున్నాయి. దీనిని అన్ని పార్టీలు కూడా చేస్తున్నాయి. కాని రూలింగ్‌లోనే వుండి, రూలింగ్ స్పీకరుకు కళ్లనీళ్లు తెచ్చిన పరిస్థితి ఏ పార్టీదో ఒకసారి గుర్తు చేసుకోవలసిన అవసరముంది. ఒకరు కాదు ఇద్దరు. శ్రీ పాదరావు గారు కళ్లకు నీళ్లు పెట్టుకున్నారు. అదే విధంగా రామచంద్రారెడ్డి గారు కూడా కళ్లకు నీళ్లు పెట్టుకున్నారు. ఎవరు తెచ్చారు ఆ పరిస్థితి? మీరు కాదా? మీ ముఖ్యమంత్రులు కాదా ఆ పరిస్థితి తెచ్చింది. ఇదే హౌస్‌లో ప్రతిభాభారతి గారు స్పీకరుగా వున్నప్పుడు ఇక్కడ వున్న స్టాఫ్ అంతా బయటకు పారిపోయినటువంటి పరిస్థితి తెచ్చిన ఘనత ఏ పార్టీకి వుంది. అందుచేత ఇటువంటి విచిత్రాలు చాలా వున్నాయి. అవి నేను లెక్క చెప్పలేదు. అయితే తమరు అన్న పాయింట్ అధ్యక్షా, అటువంటి వాటి జోలికి పోవడం లేదు. అవి చాలా వున్నాయి.

ఎథిక్స్ గురించి చెబుతున్నారు. ఎథిక్స్ ఎప్పుడు వచ్చాయి? నా సమయంలో తీసుకువచ్చాము కాని గత 10వ శాసన సభలో ఎథిక్స్ వచ్చాయి. ఎథిక్స్ కమిటీ వచ్చింది. 10వ శాసన సభలో జరిగినటువంటి వింతలు ఒకసారి పేపర్లు తీయండి, చూస్తాము. ఏ విధంగా వచ్చాయో చూస్తాము. అప్పుడు ఎథిక్స్ కమిటీ లేదు. I am coming to the point. ఎందుచేతనంటే వీళ్లంతా పోడియం దగ్గరకు వచ్చారు. అధ్యక్షా, తమరు ఒక మాట అన్నారు. మీరంతా పోడియం దగ్గరకు వచ్చారు కాబట్టి నేను లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టరు గారిని పిలిచాను కాబట్టి వారు మూవ్ చేశారని అన్నారు. స్పీకరు గారి మీద నాకు, మా అందరికీ గౌరవం వుంది. ఏెఞ్ఛు జీటటఱట్ఛుర్ఘు. ఎందుచేతనంటే రూల్స్ అన్నీ కూడా హౌస్ చేస్తుంది. హౌస్ చేసిన రూల్స్‌ను స్పీకర్ గారు పాటించాలి. స్పీకరు గారికి రూల్స్‌ను కొంత రిలాక్స్ చేసే అవకాశం కూడా వుంది. ఫ్లెక్సిబిలిటీ వుంది. దానిని కూడా ఈ హౌస్ ఇచ్చింది. అందుచేత House is supreme అనుకున్నప్పుడు, హౌస్ రూల్స్ పాస్ చేసినప్పుడు...

( అంతరాయం )

I am coming to the point. House is supreme. Yes, House is supreme. అధ్యక్షా, నేను అన్న మాటలు కాదు. పార్లమెంటరీ డెమోక్రసీలో పార్లమెంటేరియన్స్ చెప్పినటువంటిది. Speaker is nothing but servant A…§æþ$^óþ™èþ House is supreme. హౌస్ తయారుచేసిన రూల్స్ హౌస్ యొక్క పర్పస్‌కు, అదే విధంగా హౌస్‌లో వున్న సభ్యుల హక్కులను కాపాడడానికి ఉపయోగపడాలి తప్ప, హక్కులను కాలరాసే విధంగా ప్రతిపక్షం యొక్క హక్కులను వినిపించడానికి అవకాశం లేని విధంగా రూల్స్‌ను మార్చుకొనే సాంప్రదాయం ఏ హౌస్‌లోనూ లేదు. I am quoting 301 from our Rules. ఎందుచేతనంటే మీరన్నారు నేను లెజిస్లేటివ్ అఫైర్ మినిష్టరు గారికి పర్మిషన్ ఇచ్చాను కాబట్టి ఆయన మువ్ చేశారని అన్నారు. అధ్యక్షా, అప్పుడు హౌస్ ఏ పద్ధతిలో వుంది?_.ఓ. మా మెంబర్లు హెసిటేట్‌గా అక్కడికి వచ్చారు. వచ్చినప్పుడు ఆర్డర్‌లో పెట్టుకొనే సాంప్రదాయం ఈ హౌస్‌కి, స్పీకరు గారికి వుంది. స్పీకరు గారికి ఈ హౌస్ ఇచ్చింది. అధ్యక్షా రూల్ 301 ప్రకారం " In the case of a grave disorder arising in the House, the Speaker may, if he thinks it necessary to do so, adjourn the House or suspend any sitting for a time to be named by him."

( INTERRUPTIONS)

మీరు కాంగ్రెస్ పార్టీలో వున్న ఆ రోజున రెడ్ లైన్ పెడదామంటే అపోజ్ చేసినది ఎవరు? మీరు కాదా? I am not going into the political aspect. అధ్యక్షా, హౌస్ డిస్‌ఆర్డర్‌లో వున్నప్పుడు స్పీకరుకి వున్నటువంటి అధికారం, స్పీకరుకి హౌస్ ఇచ్చిన అధికారం వుంది. ఆ అధికారాన్ని ఉపయోగించుకొని హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టి లెజిస్లేటివ్ మినిష్టర్ గారిని పిలవండి. ఇంకొక మినిష్టరు గారిని పిలవండి. మీ బిజినెస్ చేయడానికి ట్రై చేయాలి తప్ప హౌస్ ఆర్డర్‌లో లేకుండా మేము హౌస్ నడిపించుకుంటామంటే ఇక్కడ ప్రతిపక్షం కూర్చొని చేసే పని ఏమి వుంటుందో చెప్పాలి. మీరు ఒకసారి ఆలోచించాలి. అధ్యక్షా, ఈ ప్రొవిజన్స్ వున్నాయి. వీటిని ఎవరు పెట్టారు. మన హౌస్ పెట్టింది. ఎక్కడైనా హౌస్ డిసార్డర్‌లో వున్నప్పుడు స్పీకరు గారు వుపయోగించుకోవాలని, డిసార్డర్‌లో వున్నప్పుడు బిజినెస్ కంటిన్యూ చేయమని ఏ రూల్ చెప్పిందో ఒకసారి చెప్పవలసిందిగా రోశయ్య గారిని కోరుతున్నాను. అదే విధంగా Koul & Shekdhar page 936 first paragragh, which deals with Maintenance of Order. It says " it is the responsibility of the Speaker to maintain order in the House and for that purpose he exercises all the powers vested with him to enforce his decision. If grave disorder arises in the House, Speaker may adjourn the House or suspend its sitting as he may deem fit.' స్పీకరు గారికి ఈ అధికారం వున్నది. ఈ అధికారాన్ని ఎవరు కాదంటారు? కాదంటే స్పీకరు గారు రూలింగ్ ఇవ్వడానికి అవకాశం వుంది గాని మినిష్టరు గారిని బట్టి డిసార్డర్‌లో పెట్టుకొని, మేము హౌస్‌ను కంటినూ చేస్తామంటే ఏమిటి? ఏవిధంగా సబబుగా వుంటుందో చెప్పండి. అదే విధంగా కిరణ్‌కుమార్ రెడ్డి గారు చెప్పారు. స్పీకరు గారు ఏమి రూలింగ్ ఇవ్వాలో, రెండు వైపులా వింటున్నారు. ఏ రూలింగ్ ఇవ్వాలో మీరు చెప్పాలి. మధ్యలో వుంది కాబట్టి దానిని మొదలు పెడదాము తరువాత మాకు ఇస్తామని అన్నారు. అసలు మధ్యలోనే లేదు. The Resolution moved by the Hon'ble Minister is not followed by the House. Therefore, it is not as per the rules..అధ్యక్షా, అందుచేత అది మధ్యలో లేదు. హౌస్ డిసార్డర్‌లో వున్న సందర్భంగా ఇంకా ఈ క్వశ్చన్ ప్రారంభించలేదు కాబట్టి దయచేసి జనార్ధన రెడ్డి గారికి మీరు ఒక్క రెండు నిమిషాలు అవకాశమిచ్చినట్లయితే ... then we can go for the resolution.

SRI M. SASHIDHAR REDDY : Speaker Sir, I am on a Point of Order.

MR. SPEAKER ; What is your Point of Order ?

SRI M. SASIDHAR REDDY: Speaker Sir, House is the Supreme అనే మాట గౌరవనీయులు రామకృష్ణుడు గారు చెబుతున్నారు. But, House does not mean that a few Members who walk to the podium and behave in an unruly manner even to the extent of blaming the Hon'ble Speaker and thumping his desk. కాబట్టి

గౌరవనీయులైన అపోజిషన్ లీడర్ గారిని మాట్లాడమంటే వారు దానికి ఏమి చెబుతారు ఖీజిథుఘఇజీుజౌజ ఈఞటఋటచేసిన దానికి వారు లేచి కనీసం విచారం వ్యక్తం చేయాలని వారికి చెప్పాను. చంద్రబాబు నాయుడు గారిని మీరు అడిగినప్పుడు మాట్లాడకుండా మరలా సబ్జెక్ట్ అంతా డీవియేట్ చేస్తున్నారు. ఇప్పుడే రోశయ్య గారు చెప్పినటువంటిది The Resolution has been moved.. అనే మాట చెబుతున్నారు. He has repeatedly mention that the said resolution has been moved with the permission of the Hon'ble Speaker and the Speaker also approved that. It is more regrettable that the Speaker's decision was treated in this way.

Sir, there were many instances wherein the Chair tells that the "All the papers deemed to have been laid on the Table of the House." Then what about those things ? Sir, I can not understand the narration of opposition Member. I certainly say that this House should not forgive this kind of observation made by the Member of the opposition, who himself discharged the responsibility of Hon'ble Speaker. Sir, I therefore, request you not to take up this issue lightly. Kindly do not underestimate the opposition. If this situation is allowed to continue, it would establish a bad precedent. కాని ఏవిధంగా అక్కడకు వచ్చి డెస్క్ థంప్ చేస్తూ, బల్లలు కొడుతూ చేశారో అది చాలా దురదృష్టకరమైన సంఘటన. దాని పైన వారు విచారం వ్యక్తం చేయాలని, బిజినెస్ కండక్ట్ చేయాలని చెప్పి నేను కోరుతున్నాను. లేకుంటే ముందు కూడా ఇలాంటివి జరిగేటటువంటి అవకాశం వుంటుంి. No doubt, the House Supreme but the Speaker is also supreme. But the House does not mean that a handful of people rushing to the podium and behaving in an unruly manner. That is not the meaning of the House. Therefore, మీరు మీ అథారిటీని తప్పకుండా చూపించండి. నేను గౌరవనీయులైన రాజేశ్వరరావు గారిని కోరుతున్నాను. I request him to kindly use his wisdom. వారికి చాలా ఎక్స్‌పీరియన్స్ వుంది, చాలా అనుభవం వుంది. చాలా మంచి విషయాలు చెప్పారు. I request the Rajeswara Rao garu to give advise to his party members. ముందు ముందు ఇలాంటివి జరుగకుండా మీరు ఒక మంచి ప్రిసీడెంట్‌ను చేయాల్సిన అవసరముందని చెప్పి..I am insisting the House. I also thank the Speaker for giving me this opportunity.

మ.2.00

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, అధ్యక్షా,

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

MR. SPEAKER: Let him complete.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, వారు ఎన్ని సార్లు మాట్లాడుతారు?

(అంతరాయం)

అధ్యక్షా, గౌరవనీయులైన శశిధర్ రెడ్డి గారు చాలా క్లుప్తంగా మనం ఆలోచించవలసిన విషయాన్ని గురించి ప్రస్తావన చేయడం జరిగింది. నేను దానికి తరువాత వస్తాను. గౌరవనీయలైన రామకృష్ణుడు గారు ఇదివరకు స్పీకర్‌గా ఉన్నారు. వారు ఇందాక రూల్ 301ని కోట్ చేయడం జరిగింది. నాకు వారంత ఇంగ్లీష్ రాదు కాని కొద్ది కొద్దిగా వచ్చు. నాకు వచ్చిన భాషలో తెలుసుకుంటాను. Sir, I will read the same for the convenience of the House. " In the case of grave disorder arising in the House, the Speaker may if he thinks it necessary to do so, adjourn the House or suspend any sitting for a time to be named by him." "If he thinks necessary to do so"...దయచేసి ఆ మాటను వారు అర్థం చేసుకోవాలి. Adjourn the House or suspend any sitting for a time to be named by him.... అనేది వారికి భావన కలిగితే అనిపిస్తుంది. ఇప్పుడు ఇన్ని వేదాంతాలు అక్కరలేదు. తమరు నన్ను మోషన్ మూవ్ చేయమన్నప్పుడు హౌస్ డిసార్డర్‌లో ఉందని అన్నారు. రాజేశ్వర రావు గారిని, నర్సింహయ్య గారిని, వెంకటరెడ్డి గారిని టేప్స్ పెట్టి

చూడమనండి. మీరు నన్ను పిలిచినప్పుడు డిసార్డర్‌లో ఉండి ఉంటే నేను విత్‌డ్రా చేసుకుంటాను. మీరు నన్ను కాల్ చేసినప్పుడు, మోషన్ మూవ్ చేయమని అడిగినప్పుడు హౌస్ పెర్‌ఫెక్ట్‌గా ఆర్డర్‌లోనే ఉంది. లెజిస్లేటివ్ కౌన్సిల్ తీర్మానం వస్తుందని వారు భరించలేక, ఆ మాట వినలేక వణుకు పుట్టి గందరగోళం మొదలు పెట్టారు. అంతేకాదు, నేను మరొక మాట చెబుతున్నాను. సభను సవ్యంగా నడిపే విషయంలో ఎవరైతే తొందర పడ్డారో వారి మీద చర్య తీసుకోకముందే వారే హుందాగా విచారం వ్యక్తం చేస్తే బాగుంటుంది. ఆ రకమైన వ్యవహారానికి కూడా వారు తయారుగా లేరు. వారు హౌస్ హౌస్ అంటున్నారు. సరే, హౌస్ ఒపీనియన్ తీసుకుందామని నేను కోరుతున్నాను. ఈ సంఘటను ఖండిస్తుందా! హౌస్ సపోర్ట్ చేస్తుందా! take the opinion of the House. కాంగ్రెస్ పార్టీ మెంబర్లకు మేము ఇప్పుడు జారీ చేయడం లేదు. సంపూర్ణమైన స్వేచ్ఛ ఉంది, ఎవరి ఆత్మ ఎలా చెబుతుందో, ఏ పార్టీ వారైనా ఆ రకంగా చేస్తారా?

అధ్యక్షా, take the opinion of the House అని మిమ్మల్ని కోరుతున్నాను. హౌస్ అంటే నలుగురు కూర్చొని మాతోనే ఉందని, మేము చెప్పినట్లుగా నడవాలి లేకపోతే వెళ్లిపోవాలి, మేము అక్కడ కూర్చున్నా అంతే, ఇక్కడ కూర్చున్నా అంతే అంటే సాగే వ్యవహారం కాదు. హౌస్ ఒపీనియన్ తీసుకోవాలి. ఈ దౌర్జన్యాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. దీని మీద సభ అభిప్రాయాన్ని తీసుకోవాలి. సభ, ఇది బాగుంది అంటే మేము తలవంచుకుంటాం, వారు చెప్పినట్లే చేస్తాం, వారే మాట్లాడుతారు, మేము మాట్లాడం కాని సభ ఇది తప్పు, అగౌరవం తలవంపులతో కూడిన పని అంటే దానికి తగ్గట్టుగా వారు ఉండాలని మేము కోరుతున్నాము.

(అంతరాయం)

SRI K. ROSAIAH: I want the opinion of the House to be taken by the Hon'ble Speaker. మాకు ఈ డిస్కషన్ అంతా అక్కర లేదు. We want only the opinion of the House.

(అంతరాయం)

MR. SPEAKER: Please take your seats. I have to close this. మీరు కూర్చోండి. It is beyond anybody's doubt that the House is supreme and Speaker is definitely the servant of the House.... అనే దాంట్లో ఎటువంటి బేధాభిప్రాయం లేదు. It is an accepted fact. ఈ రూల్స్, ప్రొసీజర్స్ ఇవన్నీ మనం గతంలో ఫాలో అయ్యాం. ఇక ముందు కూడా ఫాలో అవ్వాలి. హౌస్ ప్రొసీడింగ్స్ ఆర్డర్‌లీ మ్యానర్‌లో జరగాలంటే ఇవన్నీ పాటించాలి. Whenever difference of opinion comes and whenever there is an ambiguity in interpreting certain procedures or certain rules, the Speaker's decision is final. ఎప్పుడైతే టీబ్రేక్ తరువాత ఈ హౌస్ స్టార్ట్ అయ్యాక I have announced and asked the Minister for Legislative Affairs to move the Statutory Resolution. After my announcement, the Members starting agitating and after that...

(అంతరాయం)

Please, let me complete. వారు అడిగారు కాబట్టి నేను చెబుతున్నాను. Let us not get into too much of technicalities. I have made my stand very clear. It is no doubt that the House is supreme. Let us also not forget the fact that the House is answerable to the people. ప్రజాసమస్యల పైన, ప్రజావసరాల పైన మనం రోజు ఎజెండా ఫిక్స్ చేస్తున్నాం. దీని ప్రకారం నడిస్తే తప్పనిసరిగా హౌస్ ఆర్డర్లీ మ్యానర్‌లో కండక్ట్ అవడానికి అవకాశం ఉంటుంది. I request everybody to co-operate with the Chair ఎజెండాలో మార్పులు చేర్పులు కావాలనుకుంటే మనకి బి.ఎ.సి ఉంది. BAC means as and when the need arises, we can discuss the same in that meeting and sort out

things. అన్నీ బి.ఎ.సిలో ఉంటాయి. Let us not get too much into technicalities... అనేది మిత్రులకి నా విజ్ఞప్తి. Let us close the issue.

(అంతరాయం)

జనార్ధన రెడ్డి గారు నేను మీకు మళ్లీ చెబుతున్నాను. I don't want to go into the subject again. అన్నీ మనం చర్చించుకున్నాం కదా. అది అయిపోయింది కదా. Now, I am going on to the agenda. రిసల్యూషన్ ఏదైతే కంటిన్యూ అయ్యిందో దానిని పూర్తి చేద్దాం. తరువాత, జనార్ధన రెడ్డి గారు, మీ ఇష్యూ టేకప్ చేస్తాను. I will call the next speaker.

(అంతరాయం)

I made myself very clear. సభ్యులు రిస్ట్రెయిన్డ్‌గా ఉండాలి. పోడియం వద్దకు రాకుండా ఉండడానికి ప్రయత్నం చేయాలి. Please take your seats. We are going into the second part of the Resolution. ద్రోణం సత్యనారాయణ గారు పూర్తి చేసారు. I am calling the next Speaker. Ramakrishnudu garu, kindly mention if you have any objections or any other information on that.

SRI Y. RAMAKRISHNUDU: Sir, I want to clarify one thing.

డా.వైస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, ఇంత సేపు అయ్యాక కూడా, స్పెసిఫిక్‌గా ఈ సబ్జెక్ట్ అవ్వజేయండి అని అన్న తరువాత కూడా ఈ సబ్జెక్ట్‌లోకి పోవడం ఏ మాత్రం సమంజసం కాదు. Let us put an end to this. రోశయ్య గారు క్లియర్‌గా మూడ్ అఫ్ ది హౌస్ లేకపోతే హౌస్ ఒపీనియన్ తీసుకోండి అన్నారు. దానికి కూడా వారు ఇష్టపడకపోతే ఎట్లా?

మ.2.10

ఏదో అయిపోయిందనే పద్ధతిలో వారు పోవాలనుకుంటే, మేము ఏమీ అనడం లేదు. అది పూర్తి అయిన తరువాత మరలా అదే సబ్జెక్ట్‌లోకి పోతే బాగుండదు. ఏఒక్కరు మాట్లాడినా ఈ రిజొల్యూషన్ గురించి మాట్లాడడానికి అవకాశం యివ్వండి.

MR. SPEAKER: I told that after completing the discussion on the resolution I will take up your subject. I want to set the records straight.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నేను తమ ద్వారా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. ఎందుకంటే ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యల మీద ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని అడిగినప్పుడు , వారు ఏ నిర్ణయం తీసుకున్నా తీసుకోవచ్చు. తరువాత ప్రతిపక్షంగా మేము తీసుకునే నిర్ణయం మేము తీసుకుంటాము.

( ' మీకు అంత సీన్ లేదు' అంటూ అధికార పక్షం సభ్యుల నుండి కామెంట్స్ )

మిష్టర్‌స్పీకర్: వారిని కంప్లీట్ చేయనీయండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అధికార పక్షం వారు అనుకుంటున్నారేమో తాము ఏమి చేసినా అమలు జరుగుతుందని. ఎప్పుడు చెప్పినా మాకు నీతులు చెబుతున్నారు తప్ప వారికి ఆ నీతులు పనిచేయడం లేదు. ఈ యిస్యూలో నిన్న మేము కొన్ని డిమాండ్స్ పెట్టాము.

( ఇంటరప్షన్స్ )

ఈ రోజు క్వశ్చన్ అవర్ అయిన తరువాత మేము మా డిమాండ్స్ గురించి రెయిజ్ చేశాము. అసెంబ్లీలో డిస్టర్బెన్స్ వున్నప్పుడు రోశయ్యగారు తీర్మానం మూవ్ చేశారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడారు కనుక నేను స్పెసిఫిక్‌గా ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. నిన్న మేము ఐదు, ఆరు డిమాండ్స్ పెట్టాము. వాటిని గురించి ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాము. వారు చెప్పేదాన్ని బట్టి మా నిర్ణయం వుంటుంది అధ్యక్షా.

మిష్టర్ స్పీకర్: వన్ మినిట్. ఒక్కసారి ప్లీజ్.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: మమ్ములను చెప్పనీయండి. తరువాత మీరు చెప్పండి.

మిష్టర్ స్పీకర్: నేను మీకు మరలా అవకాశం యిస్తాను. I want to set the records straight. ఆ తరువాత మరలా అవకాశం యిస్తాను. ఇంత సుదీర్ఘంగా చర్చ జరిగిన తరువాత అయినా I have made myself very clear. అటువైపు నుండి, ఇటువైపు నుండి టెక్నికాలిటీస్, ఆబ్జెక్షన్స్ వచ్చిన తరువాత -- we have made our stand very clear. రిజొల్యూషన్ కంప్లీట్ అయిన తరువాత దీన్ని టేకప్ చేస్తాము. నేను అవకాశం యిస్తాను అని చెప్పాను. దానిపైన ఏమయినా అభ్యంతరం వుంటే అది కూడా చెప్పవచ్చునని చెప్పాను. You are getting back into the subject. ఆ సబ్జెక్ట్‌లోకి పోవద్దు. My request is very clear. The request is to consult the House and complete the business.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: మేము ప్రొటెస్ట్ చేసే అవకాశం వుంది.

( ఇంటరప్షన్స్ )

ప్రొటెస్ట్ చెప్పకుండా వెళ్లిపొమ్మంటే వెళ్లిపోతాము.

మిష్టర్ స్పీకర్: అదే చెబుతున్నాను నేను. This is not done. Normally, if any body wants to express protest, the Speaker is informed that they want to express protest. I request the Leader of the Opposition to conclude.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: అదే అడుగుతున్నాను నేను మిమ్ములను. ఈ విధంగా హౌస్ రన్ చేస్తారా?

( ఇంటరప్షన్స్ )

మీరు హౌస్‌ను కంట్రోల్ చేయలేరు. మమ్మల్ని కంట్రోల్ చేస్తారు.

(INTERRUPTIONS)

MR. SPEAKER: This is not done. Please maintain some order here. ప్రొటెస్ట్ చేసేటప్పుడు ' మేము ప్రొటెస్ట్ చేయదలచుకున్నాము' అనే విషయం స్పీకర్‌కు యిన్‌ఫార్మ్ చేయడం సాంప్రదాయం . అది రాలేదు కాబట్టి నేను అడిగాను. అంతే తప్ప మరేమీ లేదు. ప్లీజ్ కంప్లీట్.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా,

( ఇంటరప్షన్స్ )

ఏమి ప్రొటెస్ట్ చేయాలో వారు చెబితే ప్రొటెస్ట్ చేస్తాము. నిన్న జరిగిన సంఘటనపైన ఈరోజు జీరో అవర్ తరువాత సంఘీ ఇండస్ట్రీస్ విషయంలో మేము చాలా స్పష్టంగా అడిగాము.

( ఇంటరప్షన్స్ )

గవర్నమెంట్‌ను చాలా ఖచ్చితంగా డిమాండ్ చేస్తున్నాము. కాంగ్రెస్ ఎంపీ ఎవరైతే వున్నారో, ఆయన బాల కార్మికులను పెట్టుకోవడం, బాల కార్మికులను పెట్టుకోవడమే కాకుండా, ఈ ప్రభుత్వం ఆ కాంగ్రెస్ ఎంపిని ప్రొటెక్ట్ చేయడానికి అనేక విధాలుగా ప్రయత్నిస్తోంది.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా,

( ఇంటరప్షన్స్)

MR. SPEAKER: He is on a point of order.

( ఇంటరప్షన్స్)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా తమరు యిన్నిసార్లు చెప్పిన తరువాత కూడా మరలా అదే, మరలా అదే, మరలా అదే అధ్యక్షా. అధ్యక్షా, with the permission of the Speaker, I beg to move :

" That this House disapproves the behaviour of the Members who rushed to the podium and thumped the table of the Hon'ble Speaker today. "

I request you to take the opinion of the House.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:అధ్యక్షా,

శ్రీ పై. రామకృష్ణుడు: అధ్యక్షా,

MR. SPEAKER: There are two issues before the House. The first issue is that whether we have to continue with the agenda or not. రిజొల్యూషన్ పైన చర్చ జరుగుతుందని క్లియర్‌గా చెప్పాను. After completing the debate on the resolution, if there are any objections on yesterday's 304, that can be taken up. If you

have any objection on the Speaker's ruling -- because Speaker made it clear that resolution will be taken up first followed by yesterday's business then you are allowed to express your opinion. I am making it very clear that Speaker has given permission to go ahead with the resolution. నేను యిచ్చిన డెసిషన్ పైన -- if you have any objection or reservations, you can definitely protest. Now, we are getting into the debate on the statutory resolution.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, ఇందాకే చెప్పాను, కొత్త కొత్త సిస్టమ్స్ అన్నీ వస్తున్నాయి. ప్రొటెస్ట్ చేయడానికి తమరు టైమ్ యిచ్చారు. ప్రొటెస్ట్ చేయాలంటే సబ్జెక్ట్ చెప్పాలి. మా డిమాండ్స్ ఏవయితే వున్నాయో, ఆ డిమాండ్స్ చెప్పి ప్రొటెస్ట్ చేస్తాము. అది మనకున్న సాంప్రదాయం . డిమాండ్స్ చెప్పి ప్రొటెస్ట్ చేస్తామంటే లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మినిస్టర్ గారేమో పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటారు. వాట్ ఈజ్ పాయింట్ ఆఫ్ ఆర్డర్? పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని చెప్పి, లేచి తీర్మానం చేస్తే ;ంపింగ్ మెజారిటీ వుందని తీర్మానం పెట్టుకుంటే సరిపోతుందా? అప్రాప్రియేట్ టైమ్‌లో తీర్మానం చేయండి.

మిస్టర్ స్పీకర్: నేను క్లియర్‌గా ఎక్స్‌ప్లెయిన్ చేశాను. There are two issues. You can protest on my ruling now. You can also express your protest on yesterday's 304. But the subject before the House is the statutory resolution. Now, you are entitled to express your protest on my ruling. The subject of expressing protest on yesterday's 304 will come up only after completing the debate on statutory resolution. Now, the question is on what subject you are going to express your protest; whether it is on Speaker's ruling or on your subject. Now, the issue is that Speaker's ruling is before the House. Please explain on this.

శ్రీ వై. రామకృష్ణుడు: మీరు రూలింగ్ యిచ్చారు. మేము కాదనడం లేదు. మాకు ప్రొటెస్ట్ చేసే హక్కు కూడా లేదా? దానికి కూడా పాయింట్ ఆఫ్ ఆర్డర్ తెచ్చి, తీర్మానం ప్రవేశపెడుతున్నాము అంటే ఎలా? ఎన్ని తీర్మానాలు ప్రవేశపెట్టుకుంటారో పెట్టుకోండి, మాకు అభ్యంతరంలేదు. బుల్డోజింగ్ మెజారిటీ వుందని తీర్మానాలు పెట్టుకుంటే పెట్టుకోండి. మేము ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం కావాలని తెలియపరిచినప్పుడు, మధ్యలో రోశయ్యగారు లేచి, పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని తీర్మానం ప్రవేశపెట్టడం ఏమిటి అధ్యక్షా? ఇది ఏవిధంగా వుందంటే, చెప్పలేని పరిస్థితి వుంది.

MR. SPEAKER: Immediately, after this I will give you an opportunity. అని కూడా చెప్పాను.

శ్రీ వై. రామకృష్ణుడు: స్పీకర్ గారి రూలింగ్ గురించి మేము ఏమీ అనడంలేదు. తప్పకుండా స్పీకర్ గారి రూలింగ్‌ను గౌరవిస్తాము. ప్రొటెస్ట్ కూడా యిప్పుడు కాదు, రేపో, ఎల్లుండో చేసుకోండి అంటే, ఇది ఎక్కడి సాంప్రదాయం అధ్యక్షా. ప్రొటెస్ట్ చేసే హక్కు కూడా కాదంటే ఎలా?మీరు ప్రొటెస్ట్ చేయడానికి సమయం యిచ్చారు. మీరు సమయం యిచ్చిన తరువాత రోశయ్యగారు లేచారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని చెప్పి రిజొల్యూషన్ కాపీని చదువుతారా? ఇదెక్కడి అన్యాయం అధ్యక్షా? నిన్న జరిగిన యిస్యూ విషయంలో సరియగు సమయం దొరకలేదనే వుద్దేశంతో ప్రొటెస్ట్ చేసే హక్కు మాకు వుంది. ప్రొటెస్ట్ చేయడానికి సమయం యివ్వాలి. తరువాత రిజొల్యూషన్ తీసుకుంటే మాకు అభ్యంతరం లేదు. మేము కూడా పార్టిసిపేట్ చేస్తాము.

శ్రీ పి. కేశవ్: మంత్రిగారు రిజొల్యూషన్ మూవ్ చేయడానికి చెయిర్ పర్మిషన్ వుందా, లేదా?

డాక్టర్ వై.యస్. రాజశేఖర రెడ్డి: హౌస్ ముందు తప్పకుండా శాసనమండలికి సంబంధించిన రిజొల్యూషన్ డిస్కషన్‌లో వుందా, లేదా అనేది ప్రధాన సమస్య. ఎన్నిసార్లు చెయిర్ చెప్పినా ' కాదు, కూడదు. మేము చెప్పిన తరువాతే, మేము మా సబ్జెక్ట్ గురించి మాట్లాడిన తరువాతే హౌస్ జరగాలి. లేకపోతే లేదు' అనే పద్ధతిలో ప్రతిపక్షం చాలా మొండిగా వ్యవహారం చేస్తోంది

అధ్యక్షా. ఆఖరికి ఎలా వస్తోందంటే ఒపీనియన్ ఆఫ్ ది హౌస్ కూడా పరిగణనలోనికి తీసుకోవడం లేదు. రామకృష్ణుడు గారు స్పీకర్‌గా, లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్‌గా కూడా వున్నారు.

ము. 2.20

" House is supreme ", " House is supreme ‘ అంటారు. ఎవరూ కాదనరు. అందరికీ తెలుసు. హౌస్‌కి సంబంధించి, ఎన్ని సార్లు చెప్పినా – ఇంతకు ముందు లేచి ఇదే చెప్పాను, let us close the issue. ఇంత కు ముందు ఎన్ని రకాలుగా చెప్పినా, స్పీకర్ గారి టేబుల్ మీదకు వచ్చి, బల్ల గుద్దడం ఏమిటి?

(ఇంటరప్షన్స్)

స్పీకర్ గారి టేబుల్ మీద బల్ల గుద్దడం ఏమిటి? Even that also you wanted to pass over. ఏదో జరిగింది, క్షణికావేశంతో మీదకు వచ్చారు, బల్లగుద్దారు. ఇంత చేసినా కూడా రోశయ్య గారు ఎంతో రెస్ట్రెయిన్‌తో వ్యవహారం చేశారు. కనీసం బల్ల గుద్దిన ఆ మెంబర్ పేరు కూడా చెప్పలేదు. వీలయినంత వరకూ ప్రొటెక్ట్ చెయ్యాలనే ఉద్దేశంతో చేశారు. కడుపు చించుకుంటే కాళ్ల మీద పడుతుందట. వారి మెంబర్‌కి సంబంధించి పేరు చెప్పినా కూడా ఈ హౌస్‌లో మెంబర్ మర్యాదకే లోపం అవుతుందని,రోశయ్య గారు చాలా రెస్ట్రెయింట్‌గా వ్యవహారం చేశారు. అపోజిషన్ లీడర్ గారికి అవకాశం ఇస్తే, కనీసం మా తరఫున మా మెంబర్ ఆ విధంగా చెయ్యడం తప్పు అనే మాట మాట్లాడలేదు. Still it is alright. ఇదంతా జరిగిన తరువాత కూడా you wanted to pass over the issue. పోనీలే వదిలేద్దాము అని వ్యవహారం చేశారు. ఇన్ని చెప్పినా కూడా మళ్లీ ఆఖరికి వచ్చే సరికి, '' మేము చెప్పిన ప్రకారమే హౌస్ జరగాలి లేకపోతే జరగడానికి వీలు లేదు'' అనే విధంగా ఉన్నారు. హౌస్‌లో మెజారిటీకి సంబంధం లేదు. ఒపీనియన్‌కు సంబంధం లేదు. మరొక దానికి సంబంధం లేదు. శశిధర రెడ్డిగారు చాలా క్లియర్‌గా చెప్పారు. కేవలం పోడియం వద్దకు నలుగురు వచ్చి '' మేము చెప్పినట్లు హౌస్ నడవకపోతే కాదు'' అంటే అది పద్ధతి కాదు అని అన్నారు. 'హౌస్ ఈజ టప్రీమ్‌' అంటే హౌస్‌లో మెంబర్స్ అందరూ సుప్రీమే. కేవలం ఇక్కడకు వచ్చిన పది, ఇరవై మంది అభిప్రాయమే సుప్రీం కాదు. ఇర్రెగ్యులర్‌గా బిహేవ్ చేసిన వారి అభిప్రాయం సుప్రీం కాదు. మండలికి సంబంధించిన రెజల్యూషన్ మీద మాట్లాడదామా, మాట్లాడదాము. అది కాదూ కూడదు అంటే, రోశయ్యగారు హౌస్ అభిప్రాయం తెలుసుకోవాలనే పద్ధతి అవలంభించారు. ఆ రెజల్యూషన్ పెట్టారు. ముందు అదయినా తీసుకోంది. అంతే కానీ '' మేము చెప్పిన ప్రకారమే హౌస్ జరగాలి లేకపోతే కాదు'' అనే పద్ధతి మంచిది కాదు. ఇంతకు ముందు మేము అక్కడున్నప్పుడు ఇటువంటి సమస్యలు వస్తే జకీర్ఫ్ ఫ్హీఫ్ట్జ్యూ పద్ధతి ఉండేది. ప్రతిపక్షం అడగవచ్చు, మాట్లాడవచ్చు కానీ ఒక స్టేజ్‌కి వచ్చే సరికి జకీర్ఫ్ ఫ్హీఫ్ట్జ్యూ విధానం ఉండాలి. ఇంత దూరం వచ్చాము. మూడు గంటలవుతోంది. ప్రజలు చూస్తున్నారు. ఇదే రామకృష్ణుడు గారు ఇటు వైపు ఉండగా చెప్పే వారు. నిమిషానికి రు 5 వేలు అవుతుంది, రు. 10 వేలు అవుతుందని లెక్కలు చాలా చాలా చెప్పారు. Let us not go into that. Let us take the opinion of the House. ఇప్పటికయినా మండలి రెజల్యూషన్ టేకప్ చెయ్యండి. లేదా రోశయ్య గారు మూవ్ చేసినట్ల, హౌస్ అభిప్రాయం తెలుసుకోవాలనే పద్ధతి తీసుకోండి. మరీ ఇబ్బంది వచ్చినప్పుడు, ఏమి చెయ్యాలో తెలియనప్పుడు, అభిప్రాయాలు తెలుసుకోవాలి. అట్లా కాకుండా ఈ రెజల్యూషన్ అయిపోయిన తరువాత, వారికి మళ్లీ అవకాశం ఇచ్చి, చర్చ కు కూడా అవకాశం ఇస్తామన్నారు. You have been so magnanimous. అటువంటప్పుడు ఆ అవకాశం తీసుకోమనండి. ఐt is left to them. మేము చెప్పినట్లే సభ నడుస్తుంది లేక పోతే నడవదు అనే పద్ధతి మంచిది కాదు.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

MR. SPEAKER: I made my stand very clear. I will give you an opportunity. But I also want to set the records straight. రెజల్యూషన్ డిస్కషన్ నడుస్తోంది. మీరు ఇప్పుడు ప్రొటెస్ట్ తెలపాలంటే, it will be on my ruling. I called Chandrababu Naidu.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఈ రోజు ఉదయం నుంచీ మిమ్మల్ని అప్పీల్ చేస్తున్నాము. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు అన్నారు. నా మాటలు చెప్పినప్పుడు, మా వాళ్లు ఏం చేశారో అది కరెక్ట్ కాదు అనే విధంగా మాట్లాడాను. రికార్డ్‌లో చూసుకోవచ్చు. అది అయిన తరువాత ఏ ఉద్దేశంతో చేశామనేది కూడా చాలా ముఖ్యము అనేది చెప్పామా, లేదా? ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ప్రతిపక్షంలో ఉండగా ఏం మాట్లాడారు? వారు చెప్పారు. ఆ రోజున వారు చేస్తే ప్రజాసమస్యల మీద పోరాటమా? మేము ఈ రోజు చేసింది మరొక విధంగానా? మరొక విధంగా అని వారు మాట్లాడుతున్నారు. నేను వెల్ లోకి పోలేదు. వారు వెల్‌లోకి పోయిన సందర్భాలు చాలా ఉన్నాయి. చాలా సార్లు వారు ఇరిటేటింగా ప్రవర్తించారు. ఇదేమీ క్రొత్త కాదు.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

5 సంవత్సరాలు ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకుడిగా ఇక్కడ ఉన్నారు. అంతకు ముందు జనార్ధన రెడ్డిగారు 5 సంవత్సరాలు ప్రతిపక్ష నాయకులుగా ఉన్నారు. ఆ రోజున చూస్తే, మైక్స్ విరగ్గొట్టిన సందర్భాలు చాలా ఉన్నాయి. నేను డీటెయిల్స్‌లోకి పోను. ఈ రోజున మేము ఒకటే మిమ్మల్ని అడిగాము. మీరు అన్నారు, తీర్మానం ప్రవేశ పెట్టారు అని. ప్రవేశ పెట్టేటప్పుడు, హౌస్ ఆర్డర్‌లో లేదు, మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను, ఈ ఇష్యూ టేకప్ చెయ్యండి, ప్రాముఖ్యత గలది అన్నాము. నిన్న ముఖ్యమంత్రిగారు లేరు. ఈ రోజు వచ్చారు. టేకప్ చెయ్యండని అడిగాము. అది అడిగే సమయంలో తీర్మానం ప్రవేశపెట్టారు. అక్కడ నుంచి సబ్జెక్ట్ డీవియేట్ అయింది. తరువాత మిమ్మల్ని రిక్వెస్ట్ చేశాము. ప్రొటెస్ట్ చేసయినా, ప్రజలకు చెప్పి, ప్రొటెస్ట్ చేస్తాము, మా వ్యూస్ చెప్పాలని మళ్లీ అడిగాము. కనీసం ఆ సందర్భంలోకూడా మీ పర్మిషన్ లేకుండా తీర్మానం ప్రవేశ పెట్టి, మళ్లీ తీర్మానం గురించి ప్రెస్ చేస్తున్నారు అంటే ఇది ప్రొవొకేషన్ కాక మరేమిటి? అంటే మీ ఉద్దేశంలో ఈ హౌస్‌లో మేము మాట్లాడరాదు. మాట్లాడితే వెకిలి చేస్తున్నారు. మేము ఈ హౌస్‌లో ఏం మాట్లాడినా కౌంటర్‌చేస్తున్నారు. ప్రతి వారూ స్ట్రాటజీ పెట్టుకున్నారు. ప్రొటెస్ట్ చెయ్యకుండా మమ్మల్ని అణచివేసే ప్రయత్నం చేస్తున్నారు. మీరు రూలింగ్ ఇవ్వండి. దీని మీద హౌస్ ఒపీనియన్ తీసుకుంటామంటే, మెజారిటీ ఉంది కనుక అధికార పక్షంలో ఉన్నారు. మేము ప్రతిపక్షంలో ఉన్నాము. కానీ సభా సాంప్రదాయాలు ఉన్నాయి. రూల్స్ ఉన్నాయి. కన్వెన్షన్స్ ఉన్నాయి. దాని ప్రకారం ముందుకు పోవలసిన అవసరం ఉంది. మేము అడిగాము. ఇంకా సమయం ఎక్కువ వృధా చెయ్యరాదనే మేము ప్రొటెస్ట్ చేస్తాము, పర్మిషన్ ఇవ్వమని అడిగాము. మీరు పర్మిషన్ ఇచ్చారు. ఇమీడియెట్‌గా రోశయ్యగారు లేచి, పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని తీర్మానం ప్రవేశ పెట్టారు. కావాలంటే చూడండి. ఎంత బాధాకరం అంటే మమ్మల్ని మాట్లాడనివ్వకుండా, మైక్‌లో ప్రొటెస్ట్ చెయ్యనివ్వకుండా ప్రజాస్వామ్యంలో చేస్తే ఎట్లా? మీరు రూలింగ్ ఇవ్వండి. ప్రొటెస్ట్ చేసే అవకాశం మాకు ఉందంటే, మైక్‌లు ప్రొటెస్ట్ చేసి వెడతాము. లేదా పొటెస్ట్‌కి కూడా మైక్ లేదు ఇక ముందు, చెప్పకుండా వెళ్లండి అంటే వెడతాము. ఏ సాంప్రదాయం కావాలో మీరు చెప్పండి.

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, సభలో మాట్లాడేటప్పుడు మనందరం కూడా బాధ్యతతో మాట్లాడాలి. మాలాంటి వారి కంటే కూడా, 9 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా చేసిన ప్రతిపక్ష నాయకులు ఇంకా జాగ్రత్తగా మాట్లాడాలి. లెజిస్లేటివ్ కౌన్సిల్ కోసం బిల్లు ఏర్పాటు చేసి, అది ప్రవేశ పెట్టిన తరువాత, మధ్యలో లేచి, నిన్న జరిగిన చర్చ ముగించలేదు కనుక దాని మీద ప్రొటెస్ట్ చేస్తామంటే, వారికి మీరు పర్మిషన్ ఇచ్చినప్పుడు, నేను అడ్డం వచ్చినట్లు చెబుతున్నారు. ఇదెక్కడి న్యాయం అని అడుగుతన్నాను. ఇటువంటి ప్రొటెస్ట్‌కి పర్మిషన్ ఇచ్చారని అంటే వాదనకు దిగను, అపాలజీ ,చెప్పి, విత్‌డ్రా చేసుకుంటాను.

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

MR. SPEAKER: Let me make it clear. Let us not go too much into technicalities. దీని మీద తెలపాలంటే చెప్పండి. లేకపోతే ఇప్పుడు ప్రొటెస్ట్ అంటే beyong the ruling అని అప్పుడూ చెప్పాను, మళ్లీ చెబుతున్నాను.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః అధ్యక్షా ....

MR. SPEAKER: I will come to you. The issue is very clear. We are in the midst of discussion on Statutory Resolution. After finishing that I will take up Janardhan Reddy's objection. If you want to express your protest now, then it should be only on my ruling. I am telling you that you are entitled but I made myself very clear that we are in the midst of discussion on the resolution.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, ....

MR. SPEAKER: I have not allowed you. It is not proper. The issue is closed. Please take your seat.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః రోశయ్య గారు చెప్పారు, మీరూ చెప్పారు. కాదంటే వెళ్లిపోతాను సర్. .....

మిస్టర్ స్పీకర్ఇప్పుడు రెజల్యూషన్ మధ్యలో ఉన్నాము. దీని మీద మాట్లాడాలి. మాట్లాడాలి అంటే కంటిన్యూ చెయ్యండి. I have called Leader of the Opposition.
మ 2.30

This issue is closed. If you want to protest, you protest. I have made my stand very clear. ఇప్పుడు మనం రిజల్యూషన్ పైన ఉన్నాము. In spite of that, if you want to protest, you can protest.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, నేను ఒక విషయం మీ దృష్టికి తెస్తున్నాను. బాలకార్మిక ఇస్యూ పై మేము మాట్లాడుతుంటే లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్ గారు పదే పదే హౌస్‌లో చెప్పింది –––

మిస్టర్ స్పీకర్:– మనం రిజల్యూషన్ పైన ఉన్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– తీర్మానం పైన మా వ్యూస్ మాకు ఉన్నాయి, చెప్పాలి అని చాలాసార్లు చెప్పాను. అయినా కూడా ఆ తీర్మానంపైన నేను ప్రొటెస్ట్ చేస్తున్నట్లుగా వారు మాట్లాడుతున్నారు. మీరు రికార్డులు ఒకసారి చూడండి. ఎలాగూ 2.30 గంటలయింది. హౌస్ అడ్జర్న్ చేయండి. రికార్డులు చూడండి. ఆ రికార్డులు చూసి మీరు కూడా ఒక అభిప్రాయానికి రండి. తరువాత మేము ఒప్పుకుంటాము.

MR. SPEAKER: I have made myself clear.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– అయిదు నిముషాలకు ఒకసారి మాటలు మారిస్తే ఎట్లా? It is on records. అవన్నీ మార్చలేరు కదా? కనీసం ఆ పని చేయవచ్చు కదా? ఆయన చెప్పింది వాస్తవం అయితే నేను కూర్చుంటాను. మేము ప్రొటెస్ట్ కూడా చేయము. ఒకసారి హౌస్ అడ్జర్న్ చేసి రికార్డులు చూడండి.

మిస్టర్ స్పీకర్:– మీ ఒపీనియన్ కొరకు let me clarify once again. మీ ప్రొటెస్ట్ కొరకు ఎప్పుడైతే నిలబడ్డారో అంతకు ముందు నేను క్లియర్‌గా చెప్పాను. Again I am reiterating. There are two issues. The first Issue is రిజల్యూషన్ పైన చర్చ జరుగుతుంది. ఆ చర్చకు అభ్యంతరాలు ఉంటే దానిపై మీ నిరశన తెలియజేయవచ్చు. ప్రొటెస్ట్ తెలియజేయవచ్చు. లేదా చైల్డ్ లేబర్ పైన ప్రొటెస్ట్ తెలియజేయాలని అనుకుంటే అది ఈ రిజల్యూషన్ అయిపోయిన తరువాత ఆ అవకాశం కూడా ఇస్తాను అని చెప్పాను. దాని పైన ప్రొటెస్ట్ తెలియజేయాలన్నా తెలియజేయవచ్చు అని చెప్పాను. That is very clear. The record is straight. Let us not get in more into it. Let us continue on the issue of resolution.

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి:– అధ్యక్షా,

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– ప్రొటెస్ట్ తెలియజేయడానికి మైకు ఇస్తారా? లేదా వెళ్లిపొమ్మంటారా?

MR. SPEAKER: Do you want to make protest?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, ఈ రోజున ప్రభుత్వం ఒక మొండి వైఖరితో ప్రతిపక్షం నోరు నొక్కాలని ప్రయత్నం చేస్తున్నది. మేము నిన్నటి నుంచీ కూడా ప్రయత్నం చేశాము. బాలకార్మికుల పైన చాలా స్పష్టంగా ప్రభుత్వానికి మా డిమాండ్ తెలియజేశాము. అయినా కూడా ప్రభుత్వం వినే పరిస్థితిలో లేరు. చాలా మొండి వైఖరి తీసుకున్నారు. ఒక ఎమ్.పి ని కాపాడాలని బాలకార్మికులకు అన్యాయం చేసే పరిస్థితికి వచ్చారు. మేము ఎంత డిమాండ్ చేసినా మీరు ఏమీ చెప్పడం లేదు. దానికి నిరశనగా ప్రొటెస్ట్ తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు సభ నుంచి నిష్క్రమించిరి)
(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి షేమ్ షేమ్ అన్న నినాదాలు)
(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, ఇందాక సభ ఆర్డర్‌లో లేనప్పుడు మీరు రిజల్యూషన్ మూవ్ చేయించారు అన్నారు. దానికి నేను ఎక్స్‌ప్లనేషన్ చెప్పాను. తమరు నన్ను రిజల్యూషన్ మూవ్ చేయమన్నప్పుడు కేక వేసినప్పుడు it is in order. తరువాత వారు గందరగోళం సృష్టించారు. రెండవది – 1998 ఏప్రిల్ 27 వ తేదీన ఉదయం 11.50 నిముషాలప్పుడు ఆంధ్ర ప్రదేశ్ విద్యుచ్ఛక్తి సంస్కరణల బిల్లును ప్రవేశ పెట్టేదానికి ముఖ్యమంత్రి గారు లేచి "I beg to move that leave be granted to introduce Andhra Pradesh Electricity Reforms Bill, 1998." ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు, సిపిఐ, సిపిఎమ్ సభ్యులు వెల్‌లోకి వెళ్లారు. వారు తెలుగు దేశం వారి వ్యతిరేక విధానం నశించాలి, కార్మిక వ్యతిరేక విధానం నశించాలి, రైతు వ్యతిరేక విధానం నశించాలి, ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలి అంటూ నినాదాలు చేశారు.'' "MR. DEPUTY SPEAKER: Now the question is that leave be granted to introduce Andhra Pradesh Electricity Reforms Bill, 1998." (PAUSE) The Motion was adopted and the Bill was introduced."

అందరూ ఇక్కడ ఉన్నారు. గోల జరుగుతూ ఉంది. బిల్లు ఇంట్రడ్యూస్ చేశారు. బిల్లు పాస్ చేసుకుని వెళ్లిపోయారు. ఇలాంటి పెద్దమనిషి వేదం చెబుతుంటే నవ్విపోతారు. బహుశా దెయ్యాలు కూడా ఇలాంటి వేదం చెప్పవు. కాదూ ప్రజలకు జ్ఞాపక శక్తి ఏమాత్రం లేదు అన్న భావనతోనే అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. ఇందాక ఎన్నిసార్లు చెప్పారు, ఎన్ని రూలింగ్స్ ఇచ్చారు, చిన్న పిల్లవాడికైతే ఒక మాట చాలు. లేకపోతే అంటారు మందలింపు అని. అది కాదు, అవన్ని కాదు, ఎన్ని సార్లు చెప్పినా కూడా – ఈ

మోషన్ మీద మాట్లాడదాము, మోషన్ మీద మీ వాదన వినిపించండి, ఇది అయిపోయిన తరువాత ఏదైనా ఉంటే – నిన్నటిది కాని, మొన్నటిది కాని కొత్తవి మాట్లాడేవి లేవు కాబట్టి పాతవి ఏమైనా ఉంటే దాని మీద ఏమైనా మాట్లాడుదురు, మీ నిరశన తెలియజేద్దురు అని చెప్పిన తరువాత కూడా – ఎవరైనా కొత్త సభ్యులు, తెలియని వాళ్లు కేకలు వేస్తే చెప్పవచ్చు. అర్థం చేసుకోవచ్చు కాని 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన పెద్ద మనిషి అక్కడ కూర్చుని అడ్డ గోలుగా సభ పట్ల, సభా నాయకుల పట్ల, సభాపతి పట్ల గౌరవం లేకుండా వ్యవహరించారు. ఏది ఏమైనా ఇవ్వాళ జరిగినటువంటి ఈ దురదృష్టకరమైన సంఘటనను, స్పీకర్ పట్ల అనైతికంగా, అమర్యాద కరంగా నడిచిన వారు ఎవరైతే ఉన్నారో వారిని వారి సంస్కారానికే వదిలి వేస్తున్నాను. నేను తమరిని కోరేది స్టాట్యూటరీ రిజల్యూషన్ పైన చర్చ కొనసాగించి దీనిని ఎడాప్ట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

## ప్రకటన

MR. SPEAKER: I am to announce to the House that working lunch has been arranged for the Members in the inner lobbies of the Assembly. All the Members are requested to participate in the Lunch. Press is also requested to participate in the Lunch.

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి:– అధ్యక్షా, నేను ఒక విషయం చెబుతాను. ఎక్కువ సమయం తీసుకోను. ఈరోజు రోశయ్య గారు రిజల్యూషన్ ప్రవేశ పెట్టారు. ఎవరి వల్లనైతే అప్పర్ హౌస్ డిజాల్వ్ అయిందో, రద్దుపరచ బడిందో, ఆ వక్తే ఈ రోజు మూవ్ చేయడం అంటే నిజంగా చాలా విచిత్రమైన విషయం. రోశయ్య గారు, నేను ఇద్దరము కౌన్సిల్‌కు 1968 లో ఒకేసారి వచ్చాము. రోశయ్య గారి ప్రవర్తన ఎలా ఉండెనంటే అక్కడ సూటీపోటీ మాటలతో ఆయన ధాటికి తట్టుకోలేక ఎన్.టి. రామారావు గారు లబలబలాడుతుండే వారు. ఎక్కడ రోశయ్య దొరికాడు నా కర్మకు అనేవాడు. నేను అప్పుడే అనే వాడిని రోశయ్య గారు మీరు ఇలా చేయవద్దు ఈ హౌస్‌కు ముప్పు వస్తుంది అనేవాడిని. అన్నట్లుగానే ఆయన చేశాడు. ఆయన మీద రివెంజ్ తీసుకోవడానికి అన్నట్లుగా ఈ రోశయ్య గారే రిజల్యూషన్ పెట్టారు. చాలా సంతోషం. ఈ అప్పర్ హౌస్ ఉంటే కొంత చెక్ ఉంటుంది. అది అవసరం. ఇక్కడ 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరుగుతాయి. ఒక్కోసారి అందరూ కొత్త వాళ్లు రావచ్చు కౌన్సిల్‌లో కొత్తవాళ్లు వచ్చే అవకాశం లేదు. బైనీయల్ ఎలక్షన్స్ జరుగుతాయి. అనుభవజ్ఞులు ఉంటారు. నిష్ణాతులు ఉంటారు. ప్రతి రంగంలో ముఖ్యమైన వారు ఉంటారు. వేరే దానిలో అవకాశాలు దొరకని వారికి అవకాశాలు ఉంటాయి. కాబట్టి ఇది చాలా అవసరం అని దీనిని బలపరుస్తూ నేను విరమించుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:– అధ్యక్షా, రోశయ్య గారు ప్రవేశ పెట్టిన రిజల్యూషన్‌కు సంబంధించి ఒక విషయం మాత్రం ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఉంది. మనం అంతా మళ్లీ మననం చేసుకోవలసిన అవసరం ఉంది. రోశయ్య గారు చెప్పిన అంశం ఎగువ సభ, దిగువ సభ, రాజ్యసభ ఉంది అన్నారు. ఆ రాజ్య సభ పేరులోనే ఉంది.

మ.2.40

But it is not Rajya Sabha. మీరు పెట్టిన బిల్లులో రాజ్యసభ అని వ్రాశారు. రాజ్యసభ అంటే వివిధ భాషలు మాట్లాడేవారు, వివిధ సంస్కృతులతో ఉన్న వారు, వివిధ ఆచారాలతో ఉన్న వారు ఉంటారు. ఆ రకంగా రాజ్యసభను రచిస్తే బాగుంటుంది. అయితే ఇప్పుడు మీరు చెప్పినట్లుగా దానికి, దీనికి పోలిక లేదని మాత్రం నేను స్పష్టంగా చెప్పదలచుకున్నాను. మరొక అంశం

ఏమిటంటే శాసనసభకు సంబంధించి 294 మంది శాసనసభ్యులు ఎన్నికవుతున్నప్పుడు, వారిలో అనేక మంది అపారమైన అనుభవం ఉన్న వారు ఎన్నిక కావడానికి వీలు ఉంది. అంతేకాకుండా ఒక ప్రత్యేకమైన పరిపాలన అనుభవంతో ఉండే వాళ్లు వచ్చేసి ఈ ప్రభుత్వానికి సంబంధించిన ......

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు తిరిగి సభలోకి ప్రవేశించారు )

నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, ఈ మండలికి సంబంధించిన బిల్లు .....

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు తిరిగి సభలోకి ప్రవేశిస్తుంటే, కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు షేమ్ షేమ్ అని నినాదాలిచ్చారు)

మన రాష్ట్రం అనేక ఆర్థిక ఇబ్బందులతో ఉన్న మాట వాస్తవము. ...

SRI Y. RAMAKRISHNUDU: I would like to raise Point of Order.

MR. SPEAKER: Let him complete first. నరసింహయ్యగారు పూర్తి చేయండి.

శ్రీ నోముల నరసింహయ్య : పెద్దలు రామకృష్ణుడుగారు వస్తూనే పాయింటాఫ్ ఆర్డర్ అంటున్నారు. అధ్యక్షా, నేను మనవి చేసేదేమిటంటే, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఈ బిల్లును ఇంత ఇదిగా తీసుకొని రావడం అవసరం లేదని భావిస్తున్నాము. అదే రకంగా మండలి ని రద్దు చేసినపుడు మా అభిప్రాయం చెప్పాము మండలి అవసరం లేదని. ఆ రోజు ఒక స్టాండ్, ఈ రోజు ఒక స్టాండ్ ఉండవలసిన అవసరం లేదనేది మా అభిప్రాయం . మేము పరిపాలన చేస్తున్న బెంగాల్‌లో కాని, కేరళలో కాని మండలికి సంబంధించి మా అభిప్రాయాలు చెప్పాము. అక్కడ లేదు. ఇక్కడ నేను ఈ విషయం సంబంధించి తెలియచేసేదేమిటంటే ప్రభుత్వం తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించింది కాంగ్రెస్ పక్షం. మ్యానిఫెస్టోలో ప్రకటించిన అంశాలను అమలుపరిచే కార్యక్రమం కొనసాగిస్తున్నారు. ఉచిత విద్యుత్‌ను మ్యానిఫెస్టోలో పెట్టుకున్నారు, దానిని ప్రకటించారు. ఇది కూడా చేస్తామని అంటూ ఈ రోజు తీర్మానం ప్రవేశపెట్టారు. అయితే దీనిని మేము సమర్థించడం లేదు.

SRI Y. RAMAKRISHNUDU: Sir, I am not disputing what is going on in the House. ఎంచేతంటే ప్రభుత్వం చాలా ప్రధానమైన విషయాన్ని తీర్మానం ద్వారా ఇక్కడ ప్రవేశపెట్టారు. రూల్ 80 కింద తీసుకున్నారు. కాని మన సాంప్రదాయాల ప్రకారం ఇటువంటి ముఖ్యమైన స్టాటిట్యూరీ రిజల్యూషన్స్ హౌజ్‌లో ప్రవేశపెట్టే ముందు బి.ఎ.సి.లో పెట్టి చర్చించుకుని ఎప్పుడు పెట్టాలి అనే దానిని నిర్ణయించుకోవాలి. I want to bring it to the notice of the Chair. బి.ఎ.సి.లో పెట్టుకొని ఇవ్వాళ, రేపా అనేది డిసైడ్ చేసుకుంటే బాగుంటుంది. అయినప్పటికీ స్పీకర్‌గారు తనకు ఉన్న అధికారాల ప్రకారం చేశారు, మాకేమి అభ్యంతరం లేదు. అయితే భవిష్యత్‌లో అయినా ఇటువంటివి చేపట్టేటప్పుడు అపోజిషన్‌ను కాన్ఫిడెన్స్‌లో తీసుకోవలసిన అవసరం ఉంది.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : అజెండాలో లేని అంశాలను కూడా మీ టైమ్‌లో టేకప్ చేసారు..

శ్రీ వై. రామకృష్ణుడు : మేము కౌన్సిల్ ఎప్పుడూ పెట్టలేదు. I am expressing my opinion before the Speaker. అధ్యక్షా, రూల్ 80 కింద తమకు అధికారం ఉంది. బిఎసి లో చర్చించుకొని, అపోజిషన్‌ను కూడా కాన్ఫిడెన్స్‌లోకి తీసుకొని చేసి ఉంటే బాగుండేదని మాత్రం నేను ఎక్స్‌ప్రెస్ చేస్తున్నాను.

*శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, వీళ్లు మాట్లాడే పరిస్థితి చూస్తూ ఉంటే బిఎసిలో తీసుకున్న నిర్ణయాలను ఎప్పుడైనా గౌరవించారా? ఎప్పుడైనా సభను గౌరవించారా? కౌన్సిల్‌ను 1985లో రద్దు చేసిన రోజున బిఎసిలో ఉంచారా? ఎందుకు ఈ విధంగా మాట్లాడుతారు? ఏదో ఒక లిటిగేషన్ పెట్టి సభ జరగకుండా చూడాలనే ఉద్దేశ్యంతో చూస్తున్నారు. వీళ్లకు ఎప్పుడూ సభను సజావుగా జరిపించాలని లేదు. జనం చూస్తున్నారు. ఆ జనమే మిమ్మల్ని ఇక్కడి నుండి అక్కడకు పంపించారు, అక్కడి నుండి బయటకే పోతారు . ఇలాగే ప్రవర్తిస్తే మీకు అడ్రస్ ఉండదు.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా what is this? మీరు ఆ ఛైర్‌లో నుండి చూస్తున్నారు, నేను ఏమి మాట్లాడాను, రఘువీరారెడ్డిగారు ఏమి మాట్లాడుతున్నారు?

MR. SPEAKER: That's OK. మీరిద్దరు మంచి మిత్రులు. Please resume your seats.

శ్రీ చాడా వెంకట రెడ్డి : ఈ రోజు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి రోశయ్యగారు శాసన మండలి ఏర్పాటు గురించి ప్రవేశపెట్టిన తీర్మానంపై మాకు ఉన్న అభిప్రాయం ఏమిటంటే సాధారణంగా కేంద్రంలో లోక్‌సభ, రాజ్యసభ ఉన్నాయి. ఇక్కడ గతంలో కూడా శాసనసభ, శాసన మండలి ఉండేవి. అయితే ఎన్.టి. రామారావు రెండవసారి అధికారంలోకి వచ్చిన తరువాత అప్పుడు ఉన్న పరిస్థితుల్లో శాసన మండలిని రద్దు చేశారు. ఎన్నికలకు ముందే తెలుగుదేశం పార్టీ వారు తమ మ్యానిఫెస్టోలో పెట్టుకుని ప్రజల దగ్గరకు వెళ్లారు. ఆ తరువాత ఎన్నికల్లో గెలిచిన తరువాత దానిని రద్దు చేశారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీకి సంబంధించి ఎన్నికల మ్యానిఫెస్టోలో చాల స్పష్టంగా చెప్పారు శాసన మండలిని పునరుద్ధరిస్తామని. అలాగే అనేక వాగ్దానాలు కూడా చేశారు. కొన్ని వాగ్దానాలను ఇప్పటికే నెరవేరుస్తున్నారు. ఏదేమైనా ఈ శాసనమండలి తీర్మానాన్ని మా పార్టీ వ్యతిరేకించడం లేదని నేను ఈ సందర్భంగా తెలియపరుస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, the resolution has been moved by Sri K. Rosaiah, the Hon'ble Minister for Legislative Affairs. I feel the Congress Party seems to be in hurry for formation of the Council and also in fulfilling its promises made to its own leaders rather than rushing to fulfil the promises made by the Leader of the Congress to the people of Andhra Pradesh at the time of elections.

Sir, today is the Birthday of Hon'ble Chief Minister. It is a gift given by him. On behalf of my Party, I give a gift to the Hon'ble Chief Minister by supporting this resolution. I am looking forward from the Birthday Boy - the Hon'ble Chief Minister - Dr. Y.S.Rajasekhar Reddy, in return for fulfilment of promises made by him to the Minorities.

I would like to remind and ask him what will be the fate of his promises of reservation for minorities. When is the Government going to place this Bill? There are so many promises made by the Hon'ble Chief Minister in his Manifesto. The last promise relates to the Minorities. It says, "To establish one ITI, Polytechnic and Residential School for Minorities, as far as possible, in each District of Andhra Pradesh; Special Measures will be taken to provide employment to youth among minorities through A.P.Minorities Finance Corporation by additional allocations in Budget; and it will not only release margin money but also take steps to release loans by the banks to the beneficiaries; Substantial increase in the budget of Minorities Welfare Department; To provide equal opportunities to

* An asterisk before the name indicayes confirmation by the Member.

Minority women, the Congress Party assures to constitute a separate Minority Women Welfare Corporation for their upliftment and improvement of educational, economical and social conditions; and create employment opportunities." So many promises are made in the Manifesto. I request the Hon'ble Chief Minister to take immediate steps to fulfil all these promises.

Among all its promises, the Congress Party reiterates its commitment for revival of bi-camerial system of Legislature. My Party therefore, supports this resolution for revival of Legislative Council.
మ. 2.50

శ్రీ పి. దొరబాబు (పిఠాపురం): అధ్యక్షా, ఈ రోజు కౌన్సిల్ తీర్మానాన్ని రోశయ్య గారు ప్రవేశపెట్టారు. ఆ రోజున ఎన్‌టి రామారావు గారు 1985లో తీసివేస్తూ వుంటే మా పార్టీ దానిని వ్యతిరేకించింది. ఈ రోజు మళ్లీ ఇప్పుడు పునఃప్రారభిస్తూ వుంటే మా పార్టీ తరపున ఈ బిల్లుకు సపోర్టుచేస్తున్నాము.

శ్రీ జి. ముకుంద రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు శాసనసభ వ్యవహారాల మంత్రి రోశయ్య గారు ఎన్నికల సమయంలో కాంగ్రెసు పార్టీ మరియు తెలంగాణా రాష్ట్రీయ సమితి తరపున మా అధ్యక్షుడు చంద్రశేఖరరావు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు శాసన మండలి పునరుద్ధరణ తీర్మానం ప్రవేశ పెట్టినందుకు అభినందనలు తెలియజేస్తూ దీనిని సమర్థిస్తూ, స్వాగతిస్తున్నాము. ముఖ్యంగా 1985వ సంవత్సరంలో, మీకు తెలుసు, శాసన మండలి రద్దు అయింది. అంతకు రెండు సంవత్సరాల ముందు 1983లో జరిగిన ఎన్నికలలో కొత్తగా టి.డి.పి. ప్రభుత్వం ఈ రాష్ట్రంలో అధికారంలోకి రావడం జరిగింది. అప్పుడు శాసన మండలిలో ఉన్న ప్రముఖులు రోశయ్య గారు, నర్సిరెడ్డి గారు, పురుషోత్తమ రెడ్డి గారు వంటి మేధావులు ప్రభుత్వానికి చాలా విలువైన సలహాలు, సూచనలు ఇస్తున్న సందర్భంలో కాంగ్రెసు పార్టీకి కేవలం మెజారిటీ ఉన్నదన్న కారణంతో అప్పుడు శాసన మండలిని రద్దు చేయడం దురదృష్టకరం. నేను మనవి చేసేది, దేశంలో ఈనాడు లోక్‌సభ, రాజ్యసభ ఉన్నాయి. అదే విధంగా లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏర్పాటు వల్ల ఆర్థిక భారం పడుతుందన్న మాట గ్లోబెల్సు ప్రచారం బయట జరుగుతోందన్న విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. గత ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో రిటైర్డు ఎంప్లాయీస్ ను కన్సల్టెంట్స్‌గా పెట్టుకుని వారికి జీతభత్యాలకు దుర్వినియోగం చేసిన దానిలో ఇది ఏ మాత్రం పెద్దది కాదని, ప్రత్యక్ష ఎన్నికలలో ఎన్నిక కాలేని బడుగు, బలహీన వర్గాలు, మేధావులు, కళాకారులు శాసనమండలిలో వారికి అవకాశాలు వస్తాయి కాబట్టి ఈ శాసన మండలి ఏర్పాటు సముచితమని మనవి చేస్తూ ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ జె. కృష్ణారావు (కొల్లాపూర్): అధ్యక్షా, కౌన్సిల్ తీర్మానం పెట్టిన దానిని సమర్థిస్తున్నాను. చట్ట సభలో ప్రజల అవసరాలకు అనుగుణంగా చట్టాలు చేస్తారు. శాసనసభలో గాని, లోక్‌సభలో గాని చాలా బిల్సు, రకరకాలైన ఇతర విషయాలు అన్నింటినీ పూర్తిగా కూలంకషంగా చర్చించలేని పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి సందర్భాలలో పొరబాట్లు జరిగే అవకాశం ఉంటుంది. సమాజంలో ఉన్న, ఇంటిలిజెన్సు, క్రీమీ లేయర్ వాళ్లకు అవకాశాలు రాని పరిస్థితి ఉంది. మేధో సంపత్తి ఉన్నప్పటికీ అవకాశం వచ్చే పరిస్థితి లేదు. ఇటువంటి వాళ్లు ఈ చట్టాలు చేయడంలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఉంది. రాజ్యాంగం ఏర్పాటు చేసినపుడు రాజ్యాంగ నిర్మాతలు అన్ని విషయాలూ కూలంకషంగా చర్చించి, రాజ్యసభ గాని, కౌన్సిల్ గాని ఉండాల్సిన ఆవశ్యకత గురించి చెప్పడం జరిగింది. ప్రతిపక్ష పార్టీల వాళ్లు ఖర్చు అవుతుందని ఆరు కోట్లో ఏడు కోట్లో అవుతుందని ఆ విధంగా సమస్యను లేవనెత్తుతున్నారు. ఒకసారి గత 10 సంవత్సరాల తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలన చూస్తే ఒక్కొక్క స్కీములో కొన్ని వందల, వేల కోట్ల రూపాయల దుబారా జరిగింది. స్కాముప్సు జరిగాయి. పనికి ఆహార పథకం కింద కొన్ని వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం అయ్యాయి. సంవత్సరానికి ఐదారు కోట్ల రూపాయలు ఏ మాత్రం ఆర్థిక భారం కాదు. ప్రజల అభీష్టానికి అనుగుణంగా కౌన్సిల్ ఆవశ్యకత ఉంది. ప్రతిపక్ష పార్టీల వారు చెబుతున్నారు. ఇదేదో ఎన్నికలలో ఓడిపోయిన వారికి పునరావాసం కోసమే అని మాట్లాడుతున్నారు. అది వాస్తవం కాదు. ఈ కౌన్సిల్ ఆవశ్యకత చాలా ఉంది. చట్టాలను కూడా కూలంకషంగా

చర్చించవలసిన అవసరం ఉంది. ఎగువ సభ ఉంటే మేలు జరుగుతుంది. రోశయ్య గారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని సమర్థిస్తున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల్) : అధ్యక్షా, బ్రిటిష్ పార్లమెంటు సిస్టంను ఆధారం చేసుకుని 1956లో లోక్‌సభ, రాజ్యసభ ఏర్పాటయ్యాయి. అదే విధంగా అప్పుడు శాసన సభ, మండలి ఏర్పాటయ్యాయి. 1985లో స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు శాసన మండలిని ఎబాలిష్ చేశారు. 1990లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ చెన్నారెడ్డి గారి మంత్రి వర్గంలో శాసన మండలి తీర్మానం చేస్తే, రాజ్యసభలో ఆమోదం పొందింది. లోక్‌సభ ఆమోదం లేకపోవడం వల్ల బిల్లు లాప్స్ అయింది. ఇప్పుడు మళ్లీ కాంగ్రెసు పార్టీ వారి మానిఫెస్టోలో శాసన మండలిని పునరుద్ధరిస్తామని పెట్టడం జరిగింది. ప్రజలందరూ దీనిని ఆమోదించారు కాబట్టే కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చింది. దీనిని ఆధారం చేసుకుని ఈ తీర్మానాన్ని ఆర్థిక మంత్రి రోశయ్య గారు శాసనసభలో ప్రవేశ పెట్టారు. టీచర్సు, గ్రాడ్యుయేట్స్, మేధావులకు అవకాశం కల్పించి, శాసనమండలి పునరుద్ధరణ తీర్మానాన్ని ప్రతిపక్షం వాళ్లు మద్దతు తెలిపి వుంటే బాగుండేది. శాసన మండలిలో బిల్సు చర్చకు వచ్చే అవకాశం ఉంది. మేధావులకు అవకాశం ఉంటుంది. కాబట్టి వారి సేవలను ఉపయోగించుకుని, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని కోరుతూ తీర్మానాన్ని బలపరుస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎ. రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, ఈవేళ ఆర్థిక శాఖా మంత్రి రోశయ్య గారు ప్రవేశపెట్టిన శాసన మండలి పునరుద్ధరణ జరగాలనే తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తూ, శాసన మండలి పునరుద్ధరించాలనే నిర్ణయం ఈనాడు కొత్తగా తీసుకున్నది కాదని మనవి చేస్తున్నాను. గతంలో 1985లో శాసన మండలి రద్దు అయ్యాక, ఆ తర్వాత వచ్చిన మొట్టమొదటి ఎన్నికలప్పుడే 1989లోనే కాంగ్రెసు పార్టీ ఆనాడు నిర్ణయం చేసి రాబోయే ప్రభుత్వం – మేము అధికారంలోకి వస్తే తప్పకుండా శాసన మండలి పునరుద్ధరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. 1989లో కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చేక 1990లో ఈ శాసన మండలి పునరుద్దరణ చేయాలని ఆనాడు కీ.శే. చెన్నారెడ్డి గారి నాయకత్వంలో ఇదే శాసనసభలో తీర్మానం చేయడం, కేంద్ర ప్రభుత్వ ఆమోదానికి పంపడం జరిగింది. అయితే ఆ తర్వాత కేంద్రంలో లోక్‌సభ, రాజ్యసభలో ఈ బిల్లు పాస్ కాకున్నా తిరిగి అలా ఉండిపోవడంతో ఈ మధ్య శాసన మండలి పునరుద్ధరణ జరగలేదు. అయితే ఈ రోజు తిరిగి శాసన మండలి పునరుద్ధరణ అవసరం లేదని, చాలా వివాదాస్పద చర్చ జరుగుతోంది.
మ. 3 00

అయితే, సభలో ఇప్పటివరకు మాట్లాడిన మిత్రపక్షాలు గానీ, అందరూ కూడా మాట్లాడినవారంతా ఈ శాసనమండలి పునరుద్ధరణకు పూర్తిగా వాళ్లయొక్క మద్దతు తెలిపారు . ఈ సందర్భంలో 1, 2 రెండు విషయాలు తమరిదృష్టికి తేవాలి . భారత రాజ్యాంగంలో స్టేట్ లెజిస్లేచర్ ఏర్పాటుచేసుకోడానికి ఆర్టికల్ 168 క్రింద అవకాశం ఇవ్వడం జరిగింది . ఆర్టికల్ 168 స్టేట్ లెజిస్లేచర్‌కు ఏ విధంగా ఇచ్చారో అదేవిధంగా ఆర్టికల్ 169 క్రింద భారత రాజ్యాంగంలో అవసరమయితే ఏ రాష్ట్రంలో నయినా ఈ శాసనమండలిని కూడా ఏర్పాటుచేసుకోడానికి ఆనాటి భారతరాజ్యాంగం దీనికి అవకాశం ఇవ్వడం జరిగింది . ఒకసారి 1953 లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి ఆంధ్రరాష్ట్రం విడిపోవాలని చేసిన ప్రయత్నాలు, ఆనాటి యూని ల్యాటరల్ సిస్టంలో ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు జరిగింది . ఆ తరువాత భాషా ప్రయుక్త రాష్ట్రాలు కావాలని భారత దేశమంతా రాష్ట్రాల పునర్విభజన జరిగినపుడు 1956 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు యూని లాటరల్ సిస్టం ఉందని ఈ సందర్భ్భంగా తెలియజేస్తున్నాను . ఆ విధంగా యూని లాటరల్ సిస్టం ఆంధ్రప్రదేశ్ లెజిస్టేచర్‌లో రాష్ట్రంలో విస్తృతంగా అన్ని ప్రాంతాలకు న్యాయం జరగాలి, నిపుణులు, మేధావులు, విజ్ఞానవంతులు చాలామంది పెద్దల సహకారంతో రాష్ట్రం పురోభివృద్ధి కావాలని ఆలోచన చేసి రాజ్యాంగంలో ఇచ్చిన 169 ఆర్టికల్‌ను ఆసరాగా చేసుకుని చాలామంది పెద్దలు చేసిన సూచనల మేరకు ఈ యూని లాటరల్ సిస్టం ద్వారా శాసనమండలిని పునరుద్ధరించడం జరిగిందని మనవిచేస్తున్నాను . ఆర్టికల్ 169 ప్రకారం

.సిస్టంలో శాసనమండలిని పునరుద్ధరించి, ఆర్టికల్ 171 ద్వారా ఈ శాసనమండలి ఉండాలనే దానికి నిర్వచనం చేసి భారతరాజ్యాంగంలో పొందుపరచి మనకు ఇచ్చారు . వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని శాసనమండలిని పునరుద్ధరించడం జరిగింది . ఏర్పాటుచేసిన తరువాత 1985 లో రద్దయ్యేనాటికి ఎందరో విజ్ఞానవంతులు, మేధావులు, ప్రతిభ కలిగిన వారు శాసనమండలిలో సభ్యులుగా వున్నారు . మోటూరి హ నుమంత రావుగారు, గొట్టిపాటి బ్రహ్మయ్య , తోటరామస్వామి, సయ్యద్ ముకస్సీర్ షా, మొదలైన నాయకులు ఉండి శాసనమండలి ముందుకు సాగింది . ఈ శాసనసభకు సహకారం అందించి, శాసనసభలో జరిగే ప్రతి చర్చలకు అర్థవంతమైన సలహాలు ఇచ్చేదానికి శాసనమండలి తోడ్పడుతుంది అనేది నిర్వివాదాంశం . 1985లో అప్పుడు ఉన్న ప్రభుత్వం ఈ సిస్టం అవసరం లేదనే ఉద్దేశ్యంతో రద్దు చేయడం జరిగింది . కారణాలు పెద్దలు పురుషోత్తము రెడ్డిగారు, ద్రోణంరాజు సత్యనారాయణ గారు చాలా విపులంగా చెప్పారు . తిరిగి అందులోకి పోదలచలేదు . రాష్ట్రంలో ఈ బై కెమెరా సిస్టంలో శాసనమండలి అవసరం అని తప్పనిసరిగా ఉండాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను . ఆఖరుగా ఒక విషయం . ఈ రోజు ఆలోచిస్తున్నాము . రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి అస్థవ్యస్థం అయిందని చర్చించుకుంటున్నాము . ఆర్థిక బిల్లులు చాలా ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి ఉంది . మొన్నటికి మొన్న 11 వ శాసనసభ రద్దయిన తరువాత ఆర్థిక పరిస్థితి, ఆర్థిక బిల్లు ఏ విధంగా ఆమోదించుకోవాలో తెలియని పరిస్థితిలో గవర్నరుగారి ద్వారా ఆర్డినెన్స్ పాస్ చేయించుకునే పరిస్థితి ఏర్పడింది . ఇప్పుడు ఆర్థికమంత్రి రోశయ్యగారికి పెద్దగా ఇష్టం లేకపోయినా ప్రభుత్వాన్ని సరైన విధానంతో ముందుకు నడపాలనే ఉద్దేశ్యంతో ఆ బిల్లును ఈ సభలో పెట్టి ఆమోదింపజేసుకోవడం జరిగింది . ఈ బై లాటరల్ విధానం చాలా మేల్తైన ప్రభుత్వాన్ని, మేల్తైన శాసనాలను రాష్ట్రప్రజలకు అందించే అవకాశం ఉందని ఈ సందరర్భంగా మనవిచేస్తూ, ఆర్థిక శాఖమంత్రిగారు ఈ తీర్మానం ఏదైతే ప్రతిపాదించారో 1990 లో కూడా ఆర్థిక, లెజిస్లేచర్ శాఖమంత్రిగా రోశయ్యగారు ప్రవేశపెట్టిన తీర్మానం, రెండవసారి కూడా వారి హయాములోనే తీర్మానం సభకు రావడం, దీనిని డెమొక్రసీ, బై కెమెరా సిస్టంలో రూపు తీసుకుని వచ్చేదానికి ఏకోన్ముఖంగా అభినందిస్తూ, అన్ని పక్షాలు స్వాగతించినందుకు, ఈ సభలో వారు ఇటువంటి ప్రతిపాదన తెచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఈ రోజు రాష్ట్ర ముఖ్య మంత్రి డా వై ఎస్ రాజశేఖర రెడ్డిగారి జన్మదినం . జన్మదినం రోజు రాష్ట్రంలో లెజిస్టేచర్ ప్రతిష్టావంతంగా ఉండాలని శాసనమండలి, శాసనసభ రెండూ ఒకేవిధంగా నడిచి రాష్ట్రప్రజానీకానికి మేలు కలిగేవిధంగా శాసనాలు జరగాలనే ఆలోచన చేసి, ప్రత్యేకంగా జన్మదినం రోజు తీర్మానం ప్రతిపాదించడం శుభసూచకమని మనవిచేస్తూ, ఈ రిజల్యూషన్‌కు పూర్తి మద్దతు తెలుపుతూ, స్వాగతం పలుకుతూ, ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ సి . నర్సిరెడ్డి ః అధ్యక్షా, కౌన్సిల్ పునరుద్ధరించుతూ, ఆర్థిక శాఖమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను . నేను కూడా కౌన్సిల్లో రెండు పర్యాయాలు ఉన్నాను . మరి ఈ కౌన్సిల్ ఆ రోజులలో ఎలా ఉండేదో నాలుగు మాటలలో చెప్పదలచుకున్నాను . ఇక్కడ జరిగే లాగా కాకుండా అన్ని పార్టీల ప్రాతినిధ్యం వున్నా రకరకాల రంగాలనుండి ఉపాధ్యాయుల నుండి, గ్రాడ్యుయేట్స్ నుండి ఇతర రంగాల నుండి ప్రాతినిధ్యం వహించే సభ్యులు అక్కడ వుంటారు . పార్టీలతో ప్రమేయం లేకుండా చర్చలు చాలా ఫలవంతమైన చర్చలు జరుగుతాయి . వోటింగ్ వచ్చినపుడు పార్టీలు పాటిస్తారు తప్ప చర్చలలో మాత్రం ఈ చర్చల వలన కలిగే లాభం ఏమిటి ? ఈ బిల్లు వలన ప్రజలకు కలిగే ప్రయోజనం ఏమిటి అని ఏదైనా చర్చ వచ్చినపుడు, ప్రజల అభివృద్ధి, మేలు దృష్టిలో వుంచుకుని మాత్రమే కౌన్సిల్‌లో చర్చలు జరుగుతాయి . రేపు కౌన్సిల్ ఏర్పాటయితే, తప్పకుండా పెద్దలంతా ఉంటారు . ఈ సభకు ఎన్ని అధికారాలున్నా, ఈ సభలో పాస్ చేసిన బిల్స్, తీర్మానాలపై తగిన సలహాలు ఇవ్వడానికి అవకాశం మాత్రమే కౌన్సిల్‌కు అధికారం ఉంటుంది . సభకు ఎప్పటికప్పుడు అవసరమైన సలహాలు చాలా అవసరం అని భావించే వారిలో నేను ఒకడిని . సలహాలు తీసుకుంటే తప్పు లేదు . పెద్దలు అనుభవం కలిగిన వారు చాలా తెలివితేటలు కలిగిన మేధావులు ఇన్‌డైరెక్ట్‌గా ఎలక్ట్ అవుతారు . ప్రభుత్వం ఎలక్ట్ అయ్యే అవకాశం లేని మేధావులను అక్కడకు పంపడం జరుగుతుంది . ఆంధ్రప్రదేశ్‌లో కౌన్సిల్ పునరుద్ధరణకు రోశయ్యగారు ప్రవేశపెట్టిన బిల్లును మనస్ఫూర్తిగా బలపరుస్తున్నానని మనవిచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఏదైతే ఈ రోజు శాసనమండలి తేవడం పట్ల దీనిని వ్యతిరేకిస్తున్నాను . ఇప్పుడు కూడా తెలుగుదేశం పార్టీప్రతిపక్షం ద్వారా ప్రజల ప్రయోజనాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాము . మంచిపనులు చేస్తే తప్పకుండా సహకరించేవారము . అదేవిధంగా ప్రజల పైన భారం పడే చర్యలు ప్రభుత్వం ప్రధాన నిర్ణయాలు తీసుకున్నప్పుడు తప్పనిసరిగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉంది . ఈ విషయం అనేకసార్లు చెప్పాము . మళ్లీ ఒక సారి రీయిటరేట్ చేస్తున్నాము . విధానమండలికి చాలామంది చాలా గట్టిగా సపోర్ట్ చేస్తున్నారు . ఈ నిర్ణయం వలన వారి మనుషులకు మళ్లీ పదవులు వస్తాయి తప్ప రాష్ట్రప్రజలకు లాభం లేదు . మీరే చూడబోతున్నారు . ఈ రోజు శాసనమండలి ఒకసారి చూస్తే , కార్యకర్తలు కొంతమందికి, నాయకులు కొంతమందికి రాజకీయంగా పునరావాసం కల్పిస్తారు తప్ప దీనివలన బ్రహ్మాండంగా శాసనాలు వస్తాయి, రాష్ట్రానికి ప్రయోజనం కలుగుతుంది అనేది వాస్తవం కాదని తెలియజేస్తున్నాను . అందుకే మనం ఒకసారి ఆలోచించుకుంటే ఏ విధంగా ఇవన్నీ జరిగాయో, దేశంలో గానీ, ప్రపంచంలో గానీ ఒకసారి ఎనలైజ్ చేసుకోవలసిన అవసరం ఉంది .

ము.3.10

ఈ రోజు హిస్టారికల్‌గా చూసినా ఇది ఏ మాత్రమూ అవసరం లేదు. ఒకప్పుడు లిటరసీ రేటు ఎక్కువగా వుండేది కాదు, చదువుకునేవారు ఎక్కువ వచ్చేవారు కాదు. ఆ విధంగా శాసన మండలిలో కొంతమంది ఇంటలెక్చువల్స్‌ను తీసుకొచ్చి చర్చించాలనే ఉద్దేశ్యం వుండేది. ఈ రోజు ఈ శాసన సభలో వున్న 294 మంది శాసన సభ్యులలో మంచి క్వాలిటీ వచ్చింది, చదువుకున్న వారు వచ్చారు, బాగా అనుభవం వున్న వారు వచ్చారు. ఇంత కంటే బెటర్‌గా శాసన మండలిలో అనుభవం వున్న వారు వస్తారంటే అది ఏ మాత్రమూ నమ్మశక్యంగా లేదని నేను తెలియజేసుకుంటున్నాను.

ఈ రోజే కాదు, 1918లో మాన్స్‌ఫర్డ్ కమిటీ పరిశీలించింది. అప్పుడు కూడా చాలా సార్లు పరిశీలించి శాసన మండలి వస్తే, శాసనాలు పాస్ కావడంలో డిలే అవుతుందని, ప్రజా ధనం దుర్వినియోగం అవుతుందని చెప్పారు. అదే విధంగా 1930లో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో రాష్ట్రాలు కావాలంటే రెండవ సభ పెట్టుకోవచ్చునని, దీనివల్ల ఏ మాత్రం లాభం వుండదని కాంగ్రెస్ పార్టీ కూడా అపోజ్ చేసింది. ఈవిధంగా ఆలోచిస్తే, 1, 2 సందర్భాలలో, 1934 అక్టోబర్ 26న బాబూ రాజేంద్ర ప్రసాద్ కూడా స్పష్టంగా చెప్పారు. ఆ రోజు అఖిల భారత కాంగ్రెస్ పార్టీ సమావేశంలో 'దీని వల్ల లాభం ఏమీ వుండదు, నష్టం మాత్రమే వుంటుంది, ప్రభుత్వ ధనం దుర్వినియోగం అవుతుంది, శాసనాల ప్రక్రియ ఆలస్యమవుతుందని' చెప్పడం జరిగింది.

ఆ రోజు రాజ్యాంగంలో కూడా దీని ప్రస్తావన రావడానికి గల కారణమేమిటంటే, మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్నికయ్యే సభ్యులలో చాలా మంది చదువుకున్న వారు లేకపోవడం వల్ల, ఆ విషయాలను ఆలోచించి శాసన మండలిని పెట్టుకోవచ్చునని రాజ్యాంగంలో చెప్పిన విషయాన్ని మనం గుర్తు చేసుకోవలసిన అవసరం వుందని నేను తెలియజేసుకుంటున్నాను. 1950 నుంచీ శాసన మండలి బ్రహ్మాండంగా విజయవంతమైంది అనుకుంటే, కేవలం 8 రాష్ట్రాలలోనే రెండు సభలు వచ్చాయి. కాలక్రమేణా 3 రాష్ట్రాలలో శాసన మండలులు రద్దు చేయబడ్డాయి. కేవలం 5 రాష్ట్రాలలోనే శాసన మండలి వుండే పరిస్థితి వస్తోంది.

దీనిని బట్టి మనం అర్థం చేసుకోవచ్చు. నిజానికి ప్రపంచంలో ఎక్కడా కూడా 2 స్థాయిలలో సభలు వున్న దాఖలాలు లేవు. ఆ విధంగా డూప్లికేషన్ అవుతుంది తప్ప ఇంకొకటి కాదు. ఈ రోజు చాలా దేశాలలో దేశ స్థాయిలో రాజ్యసభ ఏర్పాటు చేసుకున్నారు. రాష్ట్ర స్థాయిలో కావాలని ఎక్కడా పెట్టుకోని సందర్భాన్ని ప్రజలకు గుర్తు చేస్తున్నాను. ఈ రోజు శాసన మండలి వల్ల ఆర్థిక భారం పడుతుంది. బిల్లుల ఆమోదంలో కాలయాపన జరుగుతుంది, దగ్గర దగ్గర రు.20 కోట్లు శాసన మండలి వల్ల అధిక భారం పడుతుంది. టైమ్ కన్జ్యూమ్ అవుతుంది. ఈ రోజు ఇక్కడ నుంచి ఒక బిల్‌ను పంపిస్తే అది శాసన మండలికి వెళ్లి అక్కడ

పాస్ కావడం, లేకపోతే, వారు వెనుకకు తిప్పి పంపిస్తే మళ్లీ ఇక్కడ డిస్కషన్‌కు రావడం – ఈ విధంగా కాలయాపన జరుగుతుంది.

ఆర్థికేతర విషయాలలో మండలికి కొన్ని పటిష్టమైన అధికారాలంటూ ఏమీ లేవు. ఆర్థిక బిల్లులు అన్నీ శాసన సభే ఆమోదించే పరిస్థితి వస్తుంది. ఏదైనా ఒక బిల్లు చట్టం కాకుండా ఆపగలిగే శక్తి మండలికి కేవలం 4 మాసాలు మాత్రమే వుంటుంది. ఆ తరువాత ఆటోమేటిక్‌గా అది చట్టమవుతుంది. రాజ్యాంగ సవరణలు వచ్చినా రాష్ట్ర శాసన సభ తప్ప మండలికి ప్రమేయం వుండదు. కడకు ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఎలక్షన్‌లో కూడా వారికి ఓటింగ్ రైట్ లేదు. లిమిటెడ్ పవర్స్ తప్ప ఏ మాత్రమూ ఉపయోగం శాసన మండలి వల్ల లేదు. పెద్ద పెద్ద మేధావులు వస్తారనడానికి కూడా లేదు. శాసన మండలికి లోకల్ బాడీస్ నుంచీ, ఇతర రంగాల నుంచీ నామినేట్ చేసే అవకాశం వుంది.

మన రాష్ట్రానికి సంబంధించి గతంలో ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నామో ఒకసారి ఆలోచించవలసిన అవసరం వుంది. 1958 జూలైలో శ్రీ నీలం సంజీవరెడ్డి గారి నేతృత్వంలో విధాన మండలిని ఏర్పాటు చేసారు. అప్పటి నుంచీ చూస్తున్నాము. ఇది ఒక పునరావాస కేంద్రంగా ఏర్పడింది తప్ప ఇంటలెక్చువల్స్ వచ్చి, పెద్దగా కంట్రిబ్యూట్ చేసిన పరిస్థితులు లేవు. 1978లో చెన్నారెడ్డిగారి ప్రభుత్వం వుండగా, ప్రతిపక్ష నాయకులు చాలా తీవ్రమైన ఆరోపణలు చేస్తే, వారినందరినీ ఏ విధంగా పార్టీలో కలుపుకోడానికి ప్రయత్నం చేసారో నేను చెప్పవలసిన అవసరం లేదు. అది ఒక చరిత్రగా వుంది. అక్కడ, అప్పుడు వున్న వారిలో బాగా అనుభవం వున్న వారు ఇప్పుడు ఇక్కడున్నారు. ఒకసారి గతాన్ని ఆలోచించుకోండి, వాస్తవాలు తెలుస్తాయి. .. నేను మీ పేరు చెప్పలేదు రోశయ్య గారూ.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, బాబుగారు నా పేరు చెబితే నాకేమీ అభ్యంతరం లేదు. ఆయన కౌన్సిల్‌కు ఎందుకు సందేహిస్తున్నారంటే, వారి చరిత్ర అంతా తవ్వి చెబుతానని భయపడుతున్నారు.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, నాకు బాగా తెలుసు. ముఖ్యమంత్రిగారు మాట్లాడరు కాని, మా సైడ్ నుంచి మేము ఏమైనా మాట్లాడితే, సమర్థుడు కాబట్టే రోశయ్య గారిని మాట్లాడనిస్తారు. నేను కామెంట్స్ చేయడం లేదు. ఎందుకంటే ప్రతీసారీ నేను ఇక్కడ ఏమీ చెప్పకపోయినా ఆయనే ఏదో ఒకటి మాట్లాడేస్తారు, పాండమోనియమ్ చేయడం, బురద చల్లడం వంటి కార్యక్రమాలను చేస్తారు, ఇది మంచి పద్ధతి కాదు, హుందాగా వుండాలని తెలియజేసుకుంటున్నాను. నేను ఆయన పేరు ప్రస్తావనకు తేను, తేవడం లేదు.

అదే మాదిరిగా ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రి అయినపుడు, 1983లో ఆ రోజున కూడా ఆలోచించాము. ప్రజలపైన ఆర్థికభారం పడుతుందనే ఉద్దేశ్యంతోనే 1985 మే 31 నాడు శాసన మండలిని రద్దు చేయడం జరిగింది. ఇక్కడ సి.పి.ఎం.వారు ఏ మాత్రం మారలేదు, ఆ రోజు తీసుకున్న నిర్ణయానికి నేడూ కట్టుబడి వున్నారు. అయితే సి.పి.ఐ. వారు మాత్రం మారారు, ఎందుకు మారారో నాకైతే తెలియదు. ఆ రోజు రద్దును సపోర్ట్ చేసారు, ఈ రోజు శాసన మండలికి అనుగుణంగా సపోర్ట్ చేస్తున్నారు. అదే మాదిరిగా ఎం.ఐ.ఎం. వారు ఆ రోజు రద్దును సపోర్ట్ చేసారు, ఈ రోజు వారు కూడా మారారు, శాసన మండలి కావాలని అంటున్నారు.

ఆ రోజు శాసన మండలి కావాలని కాంగ్రెస్ పార్టీ వారు తీర్మానం పాస్ చేస్తే సాక్షాత్తు అప్పటి ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీగారి మీద చాలా వత్తిళ్లు తీసుకు వచ్చారు. ఆయన ఒకటే ఆలోచించి, దీనివల్ల లాభమేమీ లేదని అన్నారు. 1989లో కాంగ్రెస్ పార్టీ వారు అధికారంలోకి వచ్చినపుడు మళ్లీ శాసన మండలి కావాలని చెన్నారెడ్డి గారు 1990 జనవరి 23 నాడు తీర్మానం

ప్రవేశపెట్టారు. ఇది నేను చెప్పడం కాదు, ఆ రోజున కాంగ్రెస్ పార్టీలో వుండే వ్యక్తులే దానిని అపోజ్ చేసారు. ఈనాడు ముఖ్యమంత్రిగా వున్న రాజశేఖర రెడ్డిగారు ఆ రోజున దానిని గట్టిగా అపోజ్ చేస్తూ, శాసన మండలి చేతికి ఆరవ వేలు వంటిదని, బండికి 5వ చక్రం వంటిదని, మీ మనుషులకు పదవులు ఇవ్వడం కోసమే ఈ శాసన మండలిని తెచ్చారని చాలా బిట్టర్‌గా అపోజ్ చేసారు. ఈ రోజున మన దగ్గర చరిత్ర వుంది. అటువంటి ముఖ్యమంత్రి ఇప్పుడు శాసన మండలి కావాలని చెప్పారంటే దాని గురించి ఆలోచించాలని నేను తెలియజేసుకుంటున్నాను.

ఆ రోజున చెన్నారెడ్డి గారి ప్రభుత్వం శాసన మండలి కావాలని తీర్మానం ప్రవేశపెట్టి పంపించిన తరువాత అక్కడ యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్ వుండడం, ఆ బిల్‌ను ఆమోదించకుండా పోవడం జరిగింది. ఇవన్నీ చూసినపుడు చాలా స్పష్టంగా అనేక సందర్భాలలో ఈ శాసన మండలిని ఏర్పాటు చేయాలా వద్దా అనే చర్చలు వచ్చాయి. చాలా మంది అపోజ్ చేసారు. ఇప్పుడు కూడా మీరు ప్రజాభిప్రాయం అన్నారు. ఎలక్షన్ మానిఫెస్టోలో చాలా పాయింట్స్ పెట్టారు. ఇక్కడ వుండే కాంగ్రెస్ నాయకులకు కూడా ఎన్నికల మానిఫెస్టోలో ఏమేమి పెట్టారో తెలియకుండా, అభ్యర్థులకు కూడా తెలియకుండా పెట్టారు. ప్రజలు కొన్ని కారణాలవల్ల మీకు అధికారాన్నిచ్చారు.

ఇటీవలి కాలంలో శాసన మండలి పెడతామని పేపర్లలో వచ్చింది. శాసన మండలి పెడతామని పేపర్లలో వచ్చిన తరువాత, ఎక్కడ చూసినా ప్రజలలో వ్యతిరేకత వస్తోంది. కొన్ని ఒపీనియన్స్ కూడా గేదర్ చేస్తే, రాజకీయ పునరావాస కేంద్రంగా శాసన మండలిని మారుస్తున్నరని ఒక వ్యక్తి అంటే, చట్టాల రూపకల్పనలో తీవ్రమైన జాప్యం జరుగుతుందని ఒకరన్నారు. శాసన మండలి ప్రభుత్వానికి పెనుభారమని ఒకాయన అంటే, రాజకీయ లబ్ది కోసమే శాసన మండలిని పెడుతున్నారని ఒకాయన అన్నారు. శాసన మండలి ఏర్పాటును విరమించుకోవాలని ఒకాయన అంటే, శాసన మండలి ఏర్పాటు ప్రజలపై భారం వేస్తుందని, రాజకీయ పునరావాసం కోసమేనని ఇంకొకాయన అన్నారు. మీ మనషులకు పునరావాసం కల్పించాలి. మీ పార్టీలో కూడా కొంత అన్ ఎంప్లాయ్‌మెంట్ వుంది.

మ.3.20

ఆ విధంగా ఉపాధి కల్పన కోసం వారు పెడుతున్నారుతప్ప మరొకటి కాదు. ఈనాడు ఈ ప్రభుత్వాన్ని అడిగేదేమంటే, మీరు ఎన్ని కల మ్యానిఫెస్టోలో చాలా విషయాలు చెప్పారు. పేదవారికి చాలా హక్కులు ఇచ్చారు. ఈనాడు రు.225 ఫించను ఇస్తామన్నారు. రు.500 కోట్లు ఖర్చు పెట్టి యువతకి కార్పస్‌ఫండ్ మాదిరి పెట్టి బాధ లేకుండా చేస్తామన్నారు. 8 లక్షల ఇళ్లు కడతామని 6 లక్షల ఇళ్లు చూపితే మేము ఇచ్చిన 4 లక్షలు కూడా క్యాన్సిల్ చేస్తూ, దానిలో అడ్జస్ట్ చేసే పరిస్థితికి వచ్చారు. నాలుగున్నర రూపాయల వడ్డీకి డబ్బులు ఇస్తామన్నారు. ఆ విధంగా ఆలోచిస్తే, మొత్తం వారు చాలా స్పష్టంగా చెప్పారు. కమర్షియల్ బ్యాంకుల్లో తీసుకున్నా, కోపరేటివ్స్ లో తీసుకున్నా రు.650 కోట్లు మినిమం కావాలి. కానీ వారు పెట్టింది రు.60 కోట్లు. డ్వాక్రా మహిళలకు ఎవరయితే ఆరు నెలల్లో పూర్తి చేస్తారో వారికి రు.25,000 కార్పస్ ఫండ్ ఇస్తామన్నారు. గ్యాస్ కనెక్షన్స్ ఇస్తామన్నారు. ట్యాక్స్ తగ్గించి రిబేట్ ఇస్తామన్నారు. ఇవన్నీ ఉంటే ప్రజలు కొంటారు. ఈనాడు కరువు విలయతాండవమాడుతోంది. పంటలు వేసుకోకుండా విత్తనాలకు సబ్సిడి ఇవ్వమంటే ఇచ్చేపరిస్థితి లేదు. యం.యస్.పి ఆపరేషన్స్ లేకుండా మిరపకాయలు కొనలేదని మేము ఈ సభలోచెప్పినా వారు వినే పరిస్థితిలో లేరు. ఈ విధంగా చూసినట్లయితే రాష్ట్రంలో అనేక సమస్యలున్నాయి. అనేక సమస్యలున్నప్పుడు ఆ సమస్యలను ప్రక్కదారి పెట్టి ఈ రోజు కౌన్సిల్ విషయాన్ని ఆలోచిస్తున్నారు. ఇది వారికి ప్రియారిటీనాఅని అడుగుతున్నాను. వారికి ప్రాధాన్యతాఅని అడుగుతున్నాను. ముందుగా వారిని వారు ఇచ్చిన హామీలను నెరవేర్చమనండి. నేనేమీ బాధ పడడం లేదు.

ఆ రోజున శ్రీనివాస్‌గారు, గులాంనబీ ఆజాద్‌గారు, రాజశేఖరరెడ్డిగారు ఉన్నారు. 14,000 పోస్టులు ఉన్నాయి. మీరందరూ ఎన్నికల్లో బాగా పని చేయండి. మీరు ఎవరు భయపడవద్దు. ఈ పోస్టులు ఇస్తామని ఆనాడు వారు చెప్పారు. శాసన మండలి బిల్లు తప్పకుండా తెస్తామని, మద్ధతు ఇస్తామని ఆనాడు గులాంనబీ ఆజాద్ చెప్పారు. మొదటి సమావేశంలో చేస్తామని అన్నారు. వారు ఇచ్చిన హామీలు గ్రామా గ్రామాలకు పోయాయి. ప్రతి ఒక్కరికి ఆశ కల్పించి అన్ని పనులు చేస్తామని వారి పనులు చేసే పరిస్థితిలో లేరు కానీ వీరు మాత్రం వారి వారికి ఉద్యోగాలు ఇవ్వడానికి పునరావాసం కల్పించడానికి కంకణం కుట్టకుని పని చేస్తున్నారు. ఇది మంచిది కాదు. అవసరమయితే, వీరు చేసేది కరెక్ట్ అయితే ప్రజలను ఒక్కసారి అడగమనండి. ప్రజాభిప్రాయాన్ని తీసుకోమనండి. దీనిని ఈ రోజు పాస్ చేయవద్దు. శని, ఆదివారాలు వస్తున్నాయి, అందరూ వారి వారి ఊళ్లకు వెళతారు. అక్కడి గ్రామాలకు వెళ్లినప్పుడు ప్రజలకు ఈబిల్లు అవసరమాఅని అడగమంటున్నాను. మేమంతా అడుగుతున్నాము, బిల్లును పెట్టాలని అనుకుంటున్నాము, ప్రతిపక్షనాయకులు వద్దని అనుకుంటున్నారుఅని ప్రజలను అడగమనండి. ప్రజలు ఒప్పుకుంటే ఈ బిల్లును పెట్టమనండి. అవసరమయితే ఒక రెఫరెండం కండక్ట్ చేయమనండి. మరొక్కసారి ప్రజాభిప్రాయాన్ని తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రజాభిప్రాయం తీసుకొని నిర్ణయం చేసినట్లయితే ఏ విధంగా తీసుకున్నా బాధ లేదు.

ప్రజల జీవితాలతో ఆడుకునే విధంగా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసే విధంగా ఉండకూడదు. ఏ విధంగానూ ఉపయోగంలేని ఈ శాసనమండలి బిల్లును ప్రవేశపెట్టడానికి వీలు లేదు. వేలాది రూపాయల నష్టం వాటిల్లుతుంది. ప్రజల మీద ఈ భారాన్ని మోపడం జరుగుతుంది. శాసనమండలి వస్తే సమయం కూడా ఎక్కువ పడుతుంది. అనేక నష్టాలున్నాయి. దీనివల్ల ఎటువంటి లాభం లేదు. కాబట్టి ఇటువంటి బిల్లు అవసరం లేదు. ముఖ్యమంత్రిగారికి, లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్‌గారికి తమ ద్వారా ఈ విషయాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది మొట్టమొదటిసారి కాదు. ఇటీవల కాలంలో చాలా రాష్ట్రాల్లో ఈ విధంగా బిల్లు పాస్ చేసి పంపించినా అక్కడ యాక్సెప్ట్ చేయడం జరగలేదు. అనేక కారణాలవల్ల బిల్లు పార్లమెంట్‌లో , రాజ్యసభలో రిజెక్ట్ కావడం జరుగుతోంది. ఇక్కడేదో చేయడం, అక్కడ రిజెక్ట్ కావడం లేకపోతే వీరి ప్రభుత్వం ఉంది కాబట్టి వీరు అక్కడ పాస్ చేసుకోవచ్చు. కాని ఏది ఏమయినా, ప్రజలు ఎట్టి పరిస్థితిలోనూ దీనిని ఆమోదించరు.

ఇటువంటి ఆమెదం లేని బిల్లును పాస్ చేయడం మంచిది కాదు. దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాము. ఇప్పటికయినా ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోమని, ఈ తీర్మానాన్ని విత్‌డ్రా చేసుకోమని కోరుతున్నాను. ఒకసారి రెఫరెండం ప్రజల ముందు పెట్టాలని , అందరూ ఊళ్లకు వెళతారు కాబట్టి ఒక్కసారి కనుక్కొని రమ్మనమనండి సోమవారమో, మంగళవారమో పాస్ చేసుకుందాము, ఈ సభ ఇంకా 20 రోజుల వరకూ , నెలాఖరు వరకూ కొనసాగుతుంది. అప్పుడు పాస్ చేసుకుందాము. ప్రజలు ఒప్పుకుంటే పాస్ చేసుకుందాము. ప్రజలందరూ ఒప్పుకుంటే మేము కూడా సహకరిస్తాము. దానిలో అబ్జక్షన్ లేదు. ప్రజలు ఒప్పుకోకపోతే మేము వారికి సహకరించే పరిస్థితి లేదు. దయచేసి ఆలోచించమనండి. ప్రజలకు వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవద్దనండి. ప్రజలకు వ్యతిరేక నిర్ణయాలు తీసుకొని మమ్ములను సపోర్ట్ చేయమని అడగవద్దు. ప్రజా ధనాన్ని వారి నాయకులు, కార్యకర్తల కోసం దుర్వినియోగం చేసే విధంగా ఈ శాసనమండలిని తేవద్దని మరొక్కసారి కాంగ్రెస్‌పార్టీవారికి తమ ద్వారా చెబుతున్నాను. మిత్రులు కూడా ఎందుకు సహకరించారో తెలియదు. కరెక్ట్‌గా ఈబిల్లును అందరూ అపోజ్ చేయాలని సిపిఐ, యంఐయంవారు ఇప్పటికే తమ అభిప్రాయాలను మార్చుకుంటారని ఆశిస్తున్నాను. వారు కూడా ఈ బిల్లును అపోజ్ చేయాలని ఆ విధంగా మరొక్కసారి కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ః మా పట్ల ఎంతో గౌరవంతో, అభిమానంతో ఇంత చక్కని సూచనలు ఇచ్చినందుకు ప్రతిపక్షనాయకులను అభినందిస్తున్నాను. మేము ఉచిత విద్యుత్ గురించి ఎంత ఖచ్చితంగా చెప్పామో, లెజిస్లేటివ్ కౌన్సిల్ గురించి అంత ఖచ్చితంగా చెప్పాము. అదీ కాకుండా, చాలా విషయాలతో ప్రజల ముందుకు వెళ్లాము. అలా, ఇలా కాదు, చాలా బ్రహ్మాండంగా ప్రజలు మాకు

ఆమోదాన్ని ఇచ్చారు. మేము వచ్చి రెండు మాసాలు కూడా కాలేదు. చంద్రబాబునాయుడుగారు ఈ రోజు రెఫరెండం పేరుతో, ఇంకోపేరుతో మళ్లీ ప్రజల దగ్గర వెళ్లమంటున్నారు. రెండు మాసాలు కూడా కాలేదు. ఇంకా చాలా సమయం ఉంది. ఈనాడు ప్రజల యొక్క ఆమోదం ఖచ్చితంగా ఉంది. ప్రజల ఆమోదం మేరకే ఈ రోజు ఇన్ని అంశాలు పొందుపరచాము. వేరే అంశాలపైన ఇటువంటి సూచన ఎందుకు వారు చేయలేదు.

కేవలం కౌన్సిల్‌పైన వారు ఎందుకు అంటున్నారు. Council issue, it was a very very prominent issue. మిత్రపక్షాలు మేము అందరం, డిస్‌కస్ చేసి న తరువాత జరిగిన నిర్ణయం. ఇది సమిష్టి నిర్ణయం. కేవలం కాంగ్రెస్ పార్టీ నిర్ణయం కాదు. అందుకు వారు మద్దతు తెలిపారు. ఏ రకమయిన ఆందోళన ఇందులో అవసరం లేదు. వారికెందుకు అంత ఇబ్బందో , వారేమీ వీరి జోలికి రారు. అయిపోయింది. అటువంటి ప్రయత్నం వారిని చేయవద్దంటున్నాను. దీనికి ప్రజామోదం ఉంది . ప్రజలు అడుగుతున్నారు. అన్ని అంశాలపైన అడుగుతున్నారు. దీని మీద అలాగే అడుగుతున్నారు. దీనికి సంబంధించి ఎటువంటి రెఫరెండం అవసరం లేదు. రెఫరెండం సమస్య రాదు. 5 సంవత్సరాల్లో ఇంకా రెండు మాసాలే పూర్తి కాలేదు. ఇంకా 4 సంవత్సరాల 10 నెలలు వారిని ఓపిక పట్టమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: ఈ కౌన్సిల్ తీర్మానాన్ని రోశయ్యగారు ప్రవేశపెట్టారు. దీనికి సంపూర్ణమయిన మద్దతు తెలుపుతూ, ఇది చాలా ఆలోచన చేసి పెట్టింది. కాంగ్రెస్‌పార్టీ మ్యానిఫెస్టోలో కౌన్సిల్ విషయం పేర్కొన్నాము మేధావులకు అవకాశం కల్పించేది. చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వచ్చిన తరువాత, ఎన్నికలు అనేది ఎంత కాస్ట్‌లీ అఫేర్ అయిందో ఈ రాష్ట్రంలో ప్రత్యేకంగా తెలుస్తోంది. ఆర్థికంగా బాగా బలహీనులకు అవకాశం కల్పించేదిగా కౌన్సిల్ ఉంటుంది. అది ఒక సలహా మండలిగా ఉంటుంది. ఖచ్చితంగా దాని వల్ల లాభాలు రాష్ట్రానికి ఉంటాయి. పెద్ద ఖర్చు లేదు. ఆ రోజు వీరు ఒక కన్‌సల్‌టెన్సీకి ఖర్చు పెట్టిన దానిలో రెండు శాతం కూడ ఖర్చు కాదు. ఈ ఖర్చు పెద్ద ఇష్యూ కాదు. వారు నిజంగా సిద్ధాంతపరంగా విభేదిస్తున్నారా? నేను ఒక్కటే అడగదలచాను. ఎన్.టి. రామారావుగారు తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పుడు ఎన్నికల ముందు చంద్రబాబునాయుడుగారు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. నేను ఆ పూర్తి చరిత్రకు పోదలచుకోలేదు. వారు ఓడిపోయారు. ఎన్.టి. రామారావుగారు ప్రభుత్వం ఏర్పాటు చేశారు. ఆ తరువాత జరిగిన పరిణామాల్లో వారు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. మాకు అభ్యంతరం లేదు. వారికి స్వేచ్ఛ ఉంది. ఆ రోజు ప్రత్యక్ష ఎన్నిక కావాలి. నామినేటెడ్ పదవులు మంచిది కాదని విశ్వసించేవారయితే, కర్షక పరిషత్తు ఛైర్మన్‌గా ఆయన వారి మామగారి ప్రాణం తిని ఎందుకు అయ్యారు. అయిన తరువాత మూడు సార్లు హైకోర్ట్‌లో ఇది తప్పు, తప్పు, తప్పుఅని మొట్టికాయ పెడితే మళ్లీ వారు కర్షక పరిషత్ ఛైర్మన్‌గా ఉన్నారు. అప్పుడు ఎందుకు అలాగే కూర్చున్నారు
మ. 3.30

పరోక్షంగా, It is directly related. దేవేందర్ గౌడ్ గారు, మీ నాయకులు మాట్లాడుతున్నప్పుడు మీరు వినలేదు. ఎన్నో సిద్ధాంతాల గురించి మాట్లాడారు. ఇది పునరావాసం కల్పించేది కాదు. అయితే, మీకు ఆ రోజు పునరావాసం కల్పించడానికా ఇచ్చింది. చెప్పండి. మీరు అంగీకరిస్తున్నారా? ఆ విధంగా చూస్తే మంచిది కాదు. ఈ బిల్ ఖచ్చితంగా పాస్ అవుతుంది. కౌన్సిల్ వస్తుంది. పాత సభ అక్కడ రెడీగా ఉంది. మీరు కౌన్సిల్ ఏర్పాటుని వ్యతిరేకిస్తున్నారు. కాబట్టి, మీ పార్టీ వారు ఎమ్.ఎల్.సి.లుగా రారా? ఈ ద్వంద వైఖరి సరైంది కాదు. రోశయ్య గారు ప్రవేశ పెట్టిన రిజల్యూషన్‌ని ఏకగ్రీవంగా ఆమోదిద్దాం. ఆ రోజు మీతో ఉన్న సి.పి.ఐ. ఎమ్.ఐ.ఎమ్. వారు కుడా అంగీకరిస్తున్నారు. వారిని చూసైనా మీ పార్టీ అభిప్రాయాన్ని మార్చుకోండి. ఏదేమైనా కౌన్సిల్ ఏర్పాటు మంచిది. రాష్ట్రాభివృద్ధికి దోహదపడే విధంగా కౌన్సిల్ ఉంటుంది. తెలుగుదేశం పార్టీ అవలంభిస్తున్న ద్వందవైఖరిని నేను సంపూర్తిగా ఖండిస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, ఈ రోజు, శాసన మండలిని పునరుద్ధరించే అత్యంత కీలకమైన రిజొల్యూషన్‌ని సభలో ప్రవేశ పెట్టడం జరిగింది. ఏదైనా ఒక సంస్థని సృష్టించే ముందు, ఆ సంస్థ యొక్క ప్రాధాన్యత ఏమిటి? సంస్థ మూలంగా జరిగే ప్రజా సేవ ఏమిటి? ప్రజలకు ఎంత ప్రయోజనకరంగా ఉంటుందన్న అంశాలపై ఆలోచించాలి. దీని విషయమై రాజ్యాంగ సభలో చాలా డిబేట్ జరిగింది. ఆ రోజు కౌన్సిల్ అవసరమేమిటి? రాజ్య సభ అవసరం ఏమిటి, అని చాలా చర్చ జరిగింది. జరిగిన తరువాత, రాష్ట్ర స్థాయిలో ప్రజలచే ఓటింగ్ ద్వారా ఎన్నిక కాబడిన శాసన సభ్యులను శాసనసభకు పంపిస్తున్నారు. కాబట్టి, ఇటువంటి ఇంకో సభ అవసరం లేదనే సందర్భంలో, చాలామంది పెద్దలు శాసనసభకు వదిలివేయండి, శాసనసభ కౌన్సిల్ కావాలంటే, ఏర్పాటుచేసుకోడానికి, ఆ రోజు, చట్టం చేసుకోడానికి వీలుగా కాన్‌స్టిట్యుషన్‌లో పెట్టడానికి అంగీకరించడం జరిగింది. కాన్‌స్టిట్యూషన్ వచ్చిన తరువాత, 8రాష్ట్రాల్లో మాత్రమే కౌన్సిల్‌కి ఆమోదం తెలిపారు. నేడు 5 రాష్ట్రాల్లోనే కౌన్సిల్ ఉంది. మిగతా చోట్ల లేదు. దాని మూలంగా మనం ఆలోచించాలి. ప్రపంచంలో అనేక ప్రజాస్వామ్య దేశాల్లోనూ, మన కేంద్రంలో రెండు సభలు ఉంటున్నాయి. కానీ, రాష్ట్ర స్థాయిలో ఇటువంటి మండలుల ఏర్పాటుకి ఎవరూ ఇష్టపడలేదు. అటువంటి దానిని మన వారు ఆలోచించడం సబబుగా లేదు. దేశంలోని ఇతర రాష్ట్రాలు, కౌన్సిల్ కావాలని తీర్మానం చేయడం లేదు కదా. కాబట్టి, ఇది పూర్తిగా రాజకీయ పునరావాసం కోసమే చేసుకొంటున్నారని మా నిశ్చితమైన అభిప్రాయం. ఈ రోజు రూ. 20 కోట్ల ప్రజా ధనం ఖర్చు చేయబోతున్నారు. చట్ట సభల్లో బిల్స్ దాదాపుగా నాలుగైదు నెలలు పెండింగ్ పడే అవకాశం ఉంటుంది. ఈ కౌన్సిల్ వల్ల క్రొత్తగా ఒరిగేది ఏమి లేదు. రాజశేఖరరెడ్డి గారి బర్త్‌డే గిఫ్ట్ గా దీన్ని అభివర్ణిస్తున్నారు. ఇంత పెద్ద కాస్ట్‌లీ గిఫ్ట్ ఎందుకు ఇస్తారు. పేద వారు ఉన్నారు. వారికి సంబంధించిన అనేక సమస్యలు ఉన్నాయి. సంవత్సరానికి రూ. 20 కోట్ల భారం పడే కాస్ట్‌లీ గిఫ్ట్ రాష్ట్ర ప్రజలకు ఎందుకు ఇస్తున్నారని అడుగుతున్నాను. నిజంగా బర్త్‌డే గిఫ్ట్ ఇవ్వాలని అనుకొంటే, రూ.225 ల చొప్పున పెన్షన్ ఇస్తామని ప్రజలకు అనేక విషయాలు చెప్పారు. వాటిని అమలు చేయండి. అప్పుడు మిమ్మల్ని పేదలు గుర్తుంచుకొంటారు. మీరు రాజకీయంగా, మీ కార్యకర్తల పునరావాసం కోసం, ఎన్నికల సమయంలో టికెట్ రాని వారు, గొడవపడి ఇబ్బంది పెడతారన్న ఉద్దేశ్యంతో, వారిని శాంతింపజేయడానికి, ఈ కౌన్సిల్ పునరుద్ధరణ కార్యక్రమం చేస్తామని ప్రకటించారే తప్ప, ఈ కౌన్సిల్ పునరుద్ధరణ వల్ల ఒరిగేది ఏమీ లేదు. రఘువీరారెడ్డి గారు చాలా విషయాలు చెప్పారు. నేను వాటిలోకి వెళ్లడం లేదు. ఈ కౌన్సిల్ కాస్ట్‌లీ అఫైర్. దీని వల్ల ఒరిగేది ఏమీ లేదు. ఈ కౌన్సిల్ ఏర్పాటు ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను. దీన్ని రాజశేఖర్‌రెడ్డి గార్కి, బర్త్‌డే గిఫ్ట్‌గా ఇచ్చి, ప్రజలపై, ట్యాక్స్ పేయర్స్‌పై బర్డెన్ వేయకండి. ఈ విషయమై ఆలోచించండి. కావాలంటే మరో నాలుగు రోజులు ఆలోచించండి. మా లీడర్ మంచి సజషన్స్ ఇచ్చారు. వాటి విషయమై ఆలోచించి again you come back to the House. అని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, మిత్రులు చాలా మంది మాట్లాడారు. చాలా మంచి సలహాలు ఇచ్చారు. దీనికి మద్దతు తెలిపిన వారికి, వ్యతిరేకించిన వారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే, మద్దతు తెలిపిన వారు దీని అవసరాన్ని గుర్తించి మద్దతు తెలిపారు. వ్యతిరేకించిన వారు అవసరాన్ని గుర్తించి కూడా లోపల ఒకటి, బయట ఒకటిగా చెప్పారు.

(అంతరాయం)

ఆగండయ్యా. ఎక్కడి గోలయ్యా ఇది. అధ్యక్షా, పత్రికల్లో ప్రముఖంగా ప్రచురితమైన వార్త ఒకటి చెపుతాను. ఒకానొక తెలుగుదేశం పార్టీ స్నేహితుడు రాజ్యసభ సీటుని ఆశించి, నిరాశ చెందితే, తెలుగుదేశం పార్టీ అధినేత ఆయన్ని బుజ్జగించి నీవు నిరాశపడకు, కౌన్సిల్ వస్తుంది, నీకు అక్కడ ఇస్తానని చెప్పినట్లు పత్రికల్లో వచ్చింది. వారుకానీ, వారి నాయకుడు కానీ ఈ వార్తని ఖండించలేదు. అధ్యక్షా, కౌన్సిల్ అవసరమేమిటన్నది చర్చనీయాంశం. దీని విషయమై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. అందరూ ఎకగ్రీవంగా అంగీకరిస్తున్న సమస్య కాదు. దీనిపై రక రకాల అభిప్రాయాలు ఉన్నాయి. చంద్రబాబు నాయుడు గారు కొన్ని అభిప్రాయాలు చదివి వినిపించారు. మీరు చదివి చెప్పిందే వాస్తవమా? కాదు. నేను అనుకూలంగా, వచ్చిన వార్తలను వినిపిస్తాను. వినే ఓపిక ఉండాలి. రాజ్యాంగం లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏర్పాటుకి అవకాశం కల్పించింది. రాష్ట్ర ప్రభుత్వం కోరుకొంటే

ఏర్పాటు చేసుకోవచ్చు. బాబుగారు, దేవేందర్ గౌడ్ గారు రాజ్యాంగంలో కౌన్సిల్ ఏర్పాటు గురించి చెప్పినా, ఎక్కడా కౌన్సిల్ రాలేదని అన్నారు. ఒక విషయం అడుగుతున్నాను. రాజ్యాంగాన్ని ఎన్నిసార్లు సవరించారు. లెఖ్ఖ చెప్పండి. ఎన్నో సవరణలు తెచ్చాము. ఇది అవసరం లేదని అనుభంలో తెలిదే. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 50 సంవత్సరాల కాలంలో దీని అవసరం లేదని గుర్తిస్తే, రాజ్యాంగాన్ని సవరించ వచ్చు. ఎవరు వద్దన్నారు. కానీ రాజ్యాంగంలో కొనసాగుతోంది. మధ్యలో ఒక మాట అన్నారు. చాలా రాష్ట్రాలు తీర్మానాన్ని చేసి పంపించినప్పటికి పార్లమెంట్‌లో రాలేదని చెప్పారు. లెజిస్లేటీవ్ కౌన్సిల్ కావాలని ఆంధ్ర ప్రదేశ్ ఒక్కటే కాదు, ఇతర రాష్ట్రాలు కావాలనే తీర్మానం చేశాయి. వారిని మాతో కలిసి రమ్మని కానీ, వారి ఆలోచనలను మార్చుకొమ్మని, మీ ఆలోచనలకు భిన్నంగా రమ్మని మేము కోరడం లేదు. మీకు ఇష్టం లేకపోతే, మీరు దూరంగా ఉండండి. కౌన్సిల్ లోని లోకల్ బాడీస్‌లో పోటీ చేయకండి. అధ్యక్షా, వెనుకటికి ఒకసారి, బ్రహ్మానందరెడ్డి గారు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు డెయిలీ అలవెన్స్‌ను శాసనసభ పాత భవనంలో పది రూపాయల నుండి రూ. 12.50 లకు పెంపు చేశారు. కొంత మంది ఇలాగే ఇష్టంలేని వారు 25శాతం పెంచడం ఏమిటని ప్రశ్నించారు. బ్రహ్మానందరెడ్డి గారు లేచి రెండున్నర పెంచుతున్నాను. ఇష్టమైన వారు దయచేసి తీసుకోండి, లేని వారు తీసుకోకండి అన్నారు. ఇక చూసుకోండి శాసనసభ స్వరూపమే మారిపోయింది. ఏమిటి, చట్టం నీవు చేస్తావా? నన్ను తీసుకోవద్దు అంటావా. గందరగోళం చేశారు. మీకు అక్కర లేదంటే......

(అంతరాయం)

నేను ఈల్డ్ కావడం లేదు. మీరు మాట్లాడినప్పుడు నేను ఓపికతో విన్నాను. మీరూ వినండి.
మ. 3.40

అధ్యక్షా, లెజిస్లేటివ్ కౌన్సిల్ వల్ల ఉపయోగం ఏమిటంటే, ఇక్కడ జరిగే చర్చలను మెరుగు పరచడానికి అవకాశం ఉంటుంది. ఇందాకా మీకు కొంచెం సందడిలో వినిపించి ఉండకపోవచ్చు. మూడు బిల్సును రిఫర్ చేశాను. వారి కాలంలో వారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు శాసనసభ ఆమోదించి, ప్రెసిడెంట్‌కు ఆమోదం కొరకు పంపితే ఇది సరిగా డ్రాఫ్ట్ కాలేదని తిప్పి పంపితే, మూడు సందర్భాలలో కూడా బిల్సును శాసనసభ పాస్ చేసుకుంది. The Andhra Pradesh Depositors of Financial Establishments (Amendment) Bill, 2001 (L.A. Bill No. 24) of 2001 passed on 29.3.2001.

అధ్యక్షా, దీనిని ప్రెసిడెంట్‌కు పంపించారు. అది సరిగా లేదని రిటర్న్ చేస్తే, తిరిగి 28-2-2003న దానిని బిల్ చేయడం జరిగింది. Act 12 of 2003. The A.P State Commission for SCs/STs Bill, 2001 (L.A. Bill No.50) of 2001. Passed on 23.3.2002,returned by the President and passed again on 26.3.2003, became Act No.9 of 2003. The Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 2000 (L.A. Bill No.8) of 2000. Passed on 1.4.2000, returned by the President and passed again on 31.3.2003. అధ్యక్షా, గ్యాప్ ఎంత ఉందో చూడండి. బిల్లులు పంపించిన తర్వాత రెండేళ్లో మూడేళ్లో పడుతుంది. మళ్లీ రిటర్న్ అయిన తర్వాత మనం పాస్ చేసుకోవచ్చు. నేను మనవి చేసేది, వారికెంతో కోపంగా ఉంది, పది మంది కాంగ్రెసు వాళ్లు శాసన మండలి ఏర్పాటు అయితే దానిలో వస్తుంది, పార్టీ స్ట్రెంగ్త్ బలం పెరుగుతుందని, మనం ఇప్పుడు ఉన్న వాళ్లనే ఎదుర్కోవడం కష్టంగా ఉంది, వాళ్లు ప్లస్ వాళ్లు అయితే మరీ కష్టమని మీకేమైనా బాధ ఉంటే ఉండవచ్చు.

( శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు నుంచి అంతరాయం)

అధ్యక్షా, అటవీ శాఖామంత్రిగా చేసిన ఆయన మన మధ్యకు ఎలా వచ్చాడు? అడవిలో ఉండవలసిన మనిషి . మర్యాద లేదు, సభ్యత లేదు, నాగరికత లేదు. I request you to take appropriate action against him.

MR. SPEAKER: Ayyanna Patrudu garu, please resume your seat.

శ్రీ కె. రోశయ్య: ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడటం, చంద్రబాబు నాయుడు గారు ముసి ముసి నవ్వులు నవ్వుతున్నారు తప్ప వారికేం చెప్పరు. ప్రతిపక్ష నాయకులు గాని, దేవేందర్ గౌడు గారు గాని వారెవరైనా మాట్లాడుతూ వుంటే నేను సావధానంగా వింటాను. ఎందుకంటే, వారి వద్ద నుంచి తెలుసుకోవలసింది ఏమైనా ఉంటే, లేదా ఏదైనా సమాధానం చెప్పవలసి వుంటుందేమో నన్న ఉద్దేశంతో చెవులు రిక్కించి, జాగ్రత్తగా వింటూ కూర్చున్నాను. నేనేమీ కేకలు పెట్టలేదే. నోటికి వచ్చినట్లు మాట్లాడలేదే. సభా సాంప్రదాయాన్ని భగ్నపరచలేదే.

(అంతరాయం)

రామకృష్ణుడు గారూ, మీ మిత్రులకు కొంచెం చెప్పవలసిన రీతిలో చెప్పండి. ఈ విషయంలో భిన్నమైన అభిప్రాయాలు ఉంటాయి. ఉండటానికి వీలుంది. ప్రతిదానికీ ఉంటుంది. ఇది కాదు, అనేకమైన సమస్య లుంటాయి. కాని మనం ఒక తీర్మానం చేసుకోవడంలో మెరుగైన పద్ధతిని ఎన్నుకొన్నాము. ఇందాకా రఘువీరారెడ్డి గారు చెప్పారు. వారికి కర్షక పరిషత్తు కావాలనుకున్నారు. తీర్మానం పెట్టారు. అది వేరే విషయం. ఎన్నో సంవత్సరాల నుంచి రాష్ట్రం ఏర్పడి నప్పటి నుంచి ఎస్టాబ్లిష్డ్ డిపార్టుమెంట్సు ఉన్నాయి. రోడ్స్ అండ్ బిల్డింగ్సు, అగ్రికల్చర్, ఇరిగేషన్ డిపార్టుమెంట్సు ఉన్నాయి. అనేక మైన ఎస్టాబ్లిష్డ్ డిపార్టుమెంట్సు రాష్ట్రాభివృద్ధికి దోహదపడేలా పని చేస్తున్నాయి. నీటి పారుదల ప్రాజెక్టులు, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు నిర్మాణం చేసినటువంటి అనుభవం కలిగిన సమర్థులైన వారు డిపార్టుమెంట్సులో ఉన్నారు. ఉన్నా కూడా, వారంటున్నారు – వాళ్లు చాలరు, కొందరు ఫారెన్ కన్‌సెల్టెంట్స్‌ను తీసుకువచ్చి పెట్టాలి. ఒక్కొక్క దానికి ఒక్కొక్కరిని లింక్ పెట్టారు. ఎంతవరకూ లింకు పెట్టారంటే, వాళ్లకు కోట్లకు కోట్లు ఇచ్చారు. ఒకటీ రెండూ కోట్లు కాదు. బాకీ బాగా ఉంది. ఇప్పుడా బాకీ కట్టాలని అంటున్నారు. అదెక్కడి బాకీ అయ్యా అంటే, చంద్రబాబు నాయుడు మమ్మల్ని పెట్టి వెళ్లారు. ఆయన బాకీ చేసి వెళ్లిపోయారు. బాకీలు నువ్వు కడతావా లేదా అని మా వెంట పడుతున్నారు.

అధ్యక్షా, కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టారు. నేనేమంటున్నానంటే, అది రాష్ట్రానికి ఉపయోగపడుతుందని పెట్టారు. అంతేగాని వేరే ఉద్దేశంతో అనలేదు. అలాగే మేము కూడా లెజిస్లేటివ్ కౌన్సిల్ వస్తే, మెరుగైన చర్చల సరళి ఉంటుందంటున్నాము తప్ప మరొక రకం కాదు. మీరు పెట్టే ఖర్చు పెట్టారు. అదంతా ఉత్పాదకతగా పెట్టారా? మేము పెట్టే దంతా అనుత్పాదక ఖర్చా? వారు లెక్కలు చెప్పారు, ఇరవై కోట్ల రూపాయలని. నా గుండె పగిలింది. ఇది మరీ అంత ఉత్ప్రేక్షగా చెప్పడం మంచిది కాదు. నేను ఒక విషయం చెబుతాను. ఒకానొక కంపెనీకి మాదాపూరులో ఇచ్చిన ల్యాండు ఖరీదు కడితే కౌన్సిల్‌కు మూడు సంవత్సరాలు సరిపోతుంది. ఆ ల్యాండు కాస్టు ఒకచోట డిపాజిట్ చేస్తే, దాని మీద వచ్చే వడ్డీతో కౌన్సిల్ నడిచిపోతుంది. కనుక ఈ కబుర్లు అన్నీ వద్దు. ఖర్చు కాదు, మీకు రాజకీయంగా కౌన్సిల్ రావడం మంచిది కాదు. కౌన్సిల్ ఇష్టం లేదని చెప్పండి. దానికి మాకేమీ అభ్యంతరం లేదు. అంతేకాకుండా, 1983లోనే మేము మొదలు పెట్టామని, చంద్రబాబు నాయుడు గారు దానిని రద్దు చేయాలని చెప్పినట్లు చెబుతున్నారు. వారు మరిచిపోయారు. 1983లో మనమంతా కలిసి కాంగ్రెసులోనే ఉన్నాము. మీరక్కడకు వెళ్లలేదు. కనుక వారు మరిచిపోయి ఉంటారు. ఇంకొకటి, 1978లో లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో నేను అప్పటి ప్రభుత్వం మీద ఆరోపణ చేశానని అన్నారు. ఆరోపణ చేసిన మాట వాస్తవం. నేను వెనకకు పోవడం లేదు. తర్వాత నేను కాంగ్రెసు(ఓ) నుంచి కాంగ్రెసు (ఐ) లోకి వచ్చాను. కాంగ్రెసు విభజన నాడు 1978కి ముందు కాంగ్రెసు (ఐ) కింద కాంగ్రెసు (ఒ) ఉంది. తర్వాత శ్రీమతి ఇందిరా గాంధి కాంగ్రెసు నుంచి వేరై కాంగ్రెసు (ఐ) పెట్టారు. కొంతకాలం నేను కాంగ్రెసు (ఒ)లోనే కొనసాగి, ప్రతిపక్ష నాయకుడిగా కొనసాగేను. ఆనాడున్న పరిస్థితులలో నాకు సబబు అనిపించిన రీతిలో మాట్లాడేను. నేను ఒకటి అడుగుతున్నాను. చంద్రబాబు మాటిమాటికి అంటున్నారని కాదు. నేను చెన్నారెడ్డి మీద పోటీ చేస్తానని ఎప్పుడైనా అన్నానా? ‘ తొడకొట్టి మా మామయ్య ఎక్కడ నిలబడితే అక్కడ నిలబడతాను ’ అని మీరు చెప్పారా లేదా? అధ్యక్షా, ఈ నాడు శ్రీమతి ఇందిరా గాంధీ గారు మరణించి ఉన్నారు. ఆమె

ఆనాడు చంద్ర బాబు నాయుడు గారికి మీరు చెప్పండి, ఆ విధంగా చేయడం మంచిది కాదని అన్నారు. ఆయనకు తెలియకుండా ఏదో మా మీద సవాలు విసిరారని, కాంగ్రెస్ పార్టీ దానిని ఎంకరేజ్ చేయవద్దని ఆమె చెప్పారు తప్ప, బాగుందని చప్పట్లు కొట్టమని చెప్పలేదు.

అందువల్ల కాలక్రమేణా జరిగిన పరిణామాల గురించి మాట్లాడవలసి వస్తే ఏదో ఒకటి మాట్లాడటం కాదు. ' ఔను నేను చెన్నా రెడ్డి గారి గవర్నమెంట్‌లో మంత్రి నయ్యాను. నిజమే.' కానీ ఒకటి గుర్తు పెట్టుకోండి. నేను ఎవరి వద్ద పని చేసినా కూడా, అది చెన్నా రెడ్డి గారు గానీ, జనార్ధన రెడ్డి గారు గానీ, స్వర్గీయ అంజయ్య గారి వద్ద గానీ ఎవరి వద్ద పని చేసినా రాజశేఖర రెడ్డి, చంద్ర బాబు నాయుడు నేనూ అందరం కలసి పని చేశాం ' . అలాగే ఇవ్వాళ రాజశేఖర్ రెడ్డి గారి వద్ద ఉన్నాను. అయినా వారి వలె( ప్రతిపక్ష సభ్యును ఉద్దేశించి ) ముఖ్యమంత్రులకు గోతులు తవ్వడం నేను నేర్చుకోలేదు. వెనుక నుంచి పొడవడం నాకు చేత కాదు. నేను ఏ నాడూ ఆషాడభూతి పాత్ర వేయలేదు. విశ్వాసానికి మారు పేరుగా పెరిగాను. నమ్మిన వారికి విశ్వాసంగా పని చేస్తాను. నమ్మిన పార్టీని బలపరచడానికి పని చేస్తాను. మా పార్టీలో ఒక వేళ ఎక్కడయినా తెలిసో తెలియకో గానీ పొరపాటు జరిగినా , ఆ పొరపాటును సమర్థించడానికి ప్రయత్నం చేయలేదు.

మ.3.50

అధ్యక్షా, సందర్భం చూడండి, నేను చంద్రబాబునాయుడు గురించి విమర్శ చేసినంతవరకు బయట ఉండి ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ ఇప్పుడు లోపలికి వచ్చారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ ఏర్పాటువల్ల కోటానుకోట్లు ఖర్చు, నాన్‌రికరింగ్ ఎక్స్‌పెండిచర్, అంటే బిల్డింగ్ కావాలంటే పాత బిల్డింగ్ ఉండనే ఉంది. కొంచెము లోపల ఇంటీరియర్‌గా మార్చుకోవాలి. అసెంబ్లీ సభ్యులకు ఏ సౌకర్యాలు ఉంటాయో, కౌన్సిలో ఉన్నటువంటి సభ్యులకు కూడా అవే వుంటాయి. మన రాష్ట్రానికి సంవత్సరానికి 49, 50 వేల కోట్ల రూపాయలు ఆదాయం వస్తూవుంటే మనం ఎన్నో ఖర్చులు పెడుతున్నాము. వాటి జోలికి నేను వెళ్లడం లేదు. ఎన్ని ఉపయోగపడుతాయో, ఎన్ని ఉపయోగపడవో కాని కౌన్సిల్ మీద పెట్టబోయో ఖర్చు ఉపయుక్తమైన ఖర్చు, మెరుగైనటువంటి సలహాలు ఇచ్చే దానికి తోడ్పడుతుంది. శాసనసభ, మండలి సమావేశాలు జరిగే రోజుల్లో , వారికి కూడా తెలుసు, అందరికి తెలిసిందే, అనుభవిజ్ఞులైన నర్శిరెడ్డిగారిని అడగండి. శాసన సభలో చర్చ జరుగుతూవుంటే కౌన్సిల్‌లో కూడా జరుగుతూ వుంటుంది. ఇక్కడ 8.30కు సమావేశమైతే అక్కడ కౌన్సిల్‌లో 10.00 గంటలకు సమావేశం జరుగుతుంది. ఇక్కడ 8.30 క్వొశ్చన్ అవర్ కాగానే 15, 20 మంది సభ్యులు పెద్దలు అయినటువంటి వారు తెన్నేటి విశ్వనాథం గారు, స్వర్గీయ వావిలాల గోపాలక్రిష్ణయ్యగారు, బి.వి.సుబ్బారెడ్డిగారు, కౌన్సిల్‌లోకి వచ్చి ఆలపించిన రోజులు ఉన్నాయి. మేధావులు, మహానాయకులైనటువంటి వారు ........................................

(అంతరాయం)

జనార్దనరెడ్డిగారు భోజనం చేసి తేపుతూ వచ్చావు, మాకు ఇంకా ఆకలి అవుతుంది, తేపడానికి మా ఆకలి తీరలేదు. నన్ను మాట్లాడినీ కాసేపు, చర్చలు అక్కడ ఒక స్థాయిలో ఉండేవి, ఎంతో మంది వచ్చి చూసేవారు. చిన్న వయస్సులో ఉన్నప్పుడు లెజిస్లేటివ్ అసెంబ్లీలో చర్చల సరళిని వేసే కొశ్చన్ తీరును తెలుసుకోడానికి అసెంబ్లీ 8.30కు అయితే గ్యాలరీలో 8.25ని వచ్చి కూర్చొనే వాడిని. కనీసం 10 సంవత్సరాలు రెగ్యులర్‌గా విజిటర్‌గా వచ్చే వాడిని. శాసన సభ సమావేశాలు జరిగినపుడు కొందరు సభ్యులు అబ్సెంటు అయివుండవచ్చు కాని లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడైనప్పటికి కూడా వచ్చి కూర్చొని తెలుసుకొనే దానికి అనుకరించే దానికి ఏమి మాట్లాడుతున్నారు, విషయ పరిజ్ఞానం కోసం ప్రయత్నం చేసే వాడిని. ఒకరిని చూసి ఒకరం నేర్చుకొనే వాళ్లం . అందువల్ల అప్పర్ హౌస్ వస్తే , నేను నేర్చుకొని మాట్లాడా, జనార్దనరెడ్డి లాగా ఎక్కడ నేర్చుకోకుండా వచ్చారు, అడ్డగోలుగా బజారులో మాట్లాడినట్లు మాట్లాడుతున్నారు.ఇదీ తేడా, అధ్యక్షా, వారి పేరు తేయలేదు, జనార్దనరెడ్డిగారు అంటే

నీవేనా చాలామంది ఉన్నారు. నేను మనవిచేసేది చాలా అర్థవంతమైన చర్చ జరిగింది.అనుకూలంగా మాట్లాడినటువంటి వారు, ఇది వద్దు అని మాట్లాడినటువంటి వారు, వారి భావాన్ని వ్యక్తం చేశారు తప్ప, వారి పట్ల కాని మరొకరి పట్ల కాని మాకు వ్యతిరేకత లేదు. ఈ రిజల్యూషన్ సభకు ఆమోదం కోసం పెట్టవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఒక సీరియస్ ఇష్యూని సీరియస్‌గా చర్చిస్తారని అనుకున్నాను కాని ఇది లైటర్‌వెయిన్‌లో పిట్ట కథలు చెబుతూ, గత చరిత్ర చెబుతూ కావాలని సబ్జెక్టును డివియేట్ చేస్తారని అనుకోలేదు. ఈ రోజు ఇందిరాగాంధి గురించి మాట్లాడారు. ఆ రోజు ఇందిరాగాంధీగారు రోశయ్యగారితో చెప్పినట్టుగా అవి అన్నీ చూస్తే మన స్థాయికి దిగజారి మనం మాట్లాడినట్లు వుంది తప్పా . నేను డిటేల్సుకు పోవడంలేదు, నేను రోశయ్యగారి విజ్ఞతకే వదిలివేస్తాను, ఆయన మాదిరి నేను మాట్లాడలేను, మాట్లాడను కూడా, కనీసం పద్ధతి ప్రకారం హౌస్‌ని నడుపుకోవాలి. నేను సబ్జెక్టు మీద కన్‌ఫెసడ్ అయ్యాను, వారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు, మాదాపూర్‌లో ఒక కంపెనీకి ఇచ్చినంత వంద సంవత్సరాలు వస్తుందన్నారు. నేను ఈ ప్రభుత్వాన్ని అడిగేది మాదాపూర్‌లో కాని హైద్రాబాదు చుట్టుప్రక్కల కాని కొన్ని ఇండస్ట్రీస్ ఇన్‌వెస్టుమెంటు కోసం ఇచ్చాము.పదే, పదే మీరు చెబుతున్నారు అవి అన్నీ క్యాన్సిల్ చేసేయండి, క్యాన్సిల్ చేసి అమ్మండి, ఆ డబ్బులు తీసుకొచ్చి రాష్ట్రాన్నిమొత్తం అభివృద్ధి చేయండి. మీ మిత్రులు చెప్పారు ఆ రోజు ఫార్మలా వన్ అమ్మి అక్కడ ఫార్మాలా వన్ రాదు కాని దానిని అమ్మి 3 ఎకరాల భూమి ఇస్తామన్నారు. మీరు పదే, పదే కాలయాపన చేయకుండా హైద్రాబాదు చుట్టుప్రక్కల ల్యాండ్స్ ఇచ్చామని అన్నారో ఆ ల్యాండ్స్ మొత్తం అమ్మండి ఆ డబ్బులతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయండి మిమ్ములను ఎవరు వద్దు అన్నారు. అనవసరంగా ప్రజలను మభ్యపెటే పరిస్థితి తేవద్దు అండీ. ఎక్కడెక్కడ ఇచ్చామో, ఎంతమందికి ఇచ్చామో మీ దగ్గర రికార్డ్సు ఉన్నాయి, ఎంక్వైరీ చేస్తామని అంటున్నారు, ఎంక్వైరీ చేయండి, జుడిషియల్ ఎంక్వైరీ వేసుకోండి, ఇంకో ఎంక్వైరీ వేసుకోండి. నిన్న మీరు మాట్లాడారు, ఇదే హౌస్‌లోకి వచ్చి మిమ్ములను అడుక్కొంటే ఎంక్వైరీ తీసివేస్తామని ఇలాంటి మాటలను మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రిగారు ఈ రిజల్యూషన్ ప్రవేశపెడితే చాలా హుందగా వుండేది. దానిని బట్టే అర్థం అవుతుంది. వారు సభా నాయకుడుగా కొన్ని పాలసీ నిర్ణయాలు వారే తీసుకోవాలి. అలాంటి పాలసీ నిర్ణయాలు డైల్యూట్ చేయడం కోసం ఒక జోక్‌ర క్రింద వాళ్లు పోయారు. అయితే ప్రజల ఏదో ఎంటర్‌టైన్‌మెంటు క్రింద ఆనందపడతారు తప్ప తరువాత చాలా సీరియస్‌గా తీసుకుంటారు. నేను జోక్‌ల్ వేయడానికి సిద్ధంగా లేను. ఈ సమస్యను చాలా తీవ్ర సమస్యగా తీసుకుంటాను. కాంగ్రేస్‌పార్టీ మాత్రం చాలా లైటర్‌వెయిన్‌తో ఏదో జోకులు వేసుకుంటూ చాలా తమషాగా తీసుకుంటున్నారు. అది మంచిది కాదు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మళ్లీ ఒకసారి ప్రభుత్వాన్నికోరేది దీనిని పునరాలోచించవలసింది, దీనివల్ల లాభం లేదు ఎవరికి ఉపయోగపడదు. ఆ విధంగా ఆలోచించవలసిందిగా మేము మరొకసారి కోరుతున్నాను.

శ్రీ ఎల్. రాజారావు(పాడేరు): అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్షం వైపు నుంచి ఒక సందర్భంలో ఆర్థిక మంత్రిగారి పేరుపెడుతూ రోశయ్య అని పిల్చినందుకు ఆ సందర్భంలో ఇక్కడ ఉండవలసిన మనిషి కాదు అడవిలో ఉండవలసిన వారు అన్నారు. అసలు ఆ మాటల అర్థం ఏమిటి? అడవుల్లో ఉండవలసిన వాళ్లు మనుష్యులా? వాళ్లు ఎవరు? వాళ్లు ఎలా వుంటారు? ఏ ఉద్దేశ్యంతో అన్నారు? దురాబిమానంతో అన్నారా, దురుదేశ్యంతో అన్నారా? సదాభిప్రాయంతో అన్నారా, మీ ద్వారా వివరణ కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, పెద్దలు రోశయ్యగారు చాలా ఈజీగా చెప్పారు. జాతీయ పార్టీగా మేము మా స్టాండ్ స్పష్టంగా తెలియచేసినాము. దీనిని వ్యతిరేకిస్తున్నామని కాని ఇదే సందర్భంలో ఒక మాట మాత్రం చెప్పదల్చుకున్నాను. ప్రజాస్వామ్యక్రమంలో ఉన్న వాళ్లం , ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉన్న వాళ్లం, కాని వన్‌సైడెడ్ ఏది కూడా ఎవరికి వదలని వాళ్లం అనే విషయాన్ని కూడా గుర్తుంచుకోవలసిన అవసరం అని చెప్పి మనవిచేస్తున్నాను.

సా.4.00

MR. SPEAKER: The question is:

"That this Assembly resolves that the Legislative Council may be created in the State of Andhra Pradesh and that necessary legislation may be passed under clause (1) of Article 169 of the Constitution of India, containing such provisions for the amendment of the Constitution as may be necessary to give effect to the provisions of the law and also such supplemental, incidental and consequential provisions as the Parliament may deem necessary. "

(Pause)

The House divided thus:

| | | |
|---|---|---|
| Ayes | -- | 207 |
| Noes | -- | 44 |
| Neutrals | -- | 5 |

The motion was adopted and the resolution was passed by a majority of the total membership of the Assembly and by a majority of not less than 2/3rd of the members present and voting.
సా.4.10

## ప్రభుత్వ బిల్లు

## 2004, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసులకు నియామకముల క్రమబద్దీకరణ మరియు సిబ్బంది తీరును, వేతన స్వరూపమును హేతుబద్ధముచేయు (సవరణ) బిల్లు

MR.SPEAKER: It is a very small Bill. Ordinance is to be replaced by a Bill. ఇదేమీ కొత్త బిల్లుకాదు. చిన్న బిల్లే.

శ్రీ ఎన్.నర్సింహయ్య: అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించి చెప్పాలంటే ఇది పదివేల మంది ఉద్యోగులకు సంబంధించిన బిల్లు. దీనిపై విస్తృతంగా చర్చ జరగాలి. కాబట్టి మరొక రోజున ఈ బిల్లు పెట్టండి.

శ్రీ ఎమ్. ఎ. గఫూర్: ఆ బిల్లు మీద చర్చ జరగాల్సిందే సార్. ఇప్పుడు చర్చించడానికి ఎవరికీ ఓపిక లేదు కాబట్టి ఇంకో రోజు పెట్టమని చెప్పండి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, కొత్త బిల్ల ఏమీ తీసుకురావడం లేదు. గతంలో ఇచ్చిన ఆర్డినెన్స్‌ను రీప్లేస్ చేస్తూ ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. It is a very small Bill.

శ్రీ ఎన్.నర్సింహయ్య: అధ్యక్షా, దీని మరొక రోజున తీసుకురావచ్చు కదా? ఎందుకంటే దీనిపై చర్చ జరగాలంటున్నాము. ఇంకోరోజున పెట్టండి. ఇప్పుడేం కొంపలు మునిగిపోయాయి? it is not proper.

శ్రీ కె.రోశయ్య: సరే మీ ఇష్టం . స్పీకర్ గారు ఎలా నిర్ణయిస్తే అలాగే.  అధ్యక్షా, నేను గౌరవ సభ్యులకుఒక అపీల్ చేస్తున్నాను. ఇంతవరకు డిమాండ్లను ప్రవేశపెట్టడం జరిగింది కాని వాటిపై చర్చ జరగడం లేదు. కాబట్టికనీసం ప్రధాన డిమాండ్ల మీదనైనా చర్చ తీసుకుందాము.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మేము కనీసం భోజనం  కూడా చేయలేదు. ఇప్పుడు డిమాండ్ల మీద చర్చ చేయడానికి ఎవరికీ ఓపిక లేదు. కాబట్టి ఇంకో రోజున తీసుకోవచ్చు.

MR.SPEAKER:  Going by the mood of the House, the House is adjourned to meet again at 8.30 A.M. tomorrow, Friday the 9th July, 2004.

(The House was adjourned at 4.20 p.m. to meet again at 8.30 a.m. on Friday the 9th July, 2004)